# INDIAN POLITY - పౌర శాస్త్రం

## TET & DSC - స్టడీ మెటీరియల్ (ఆన్‌లైన్‌లో)

### 6th to 10th Standard - డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ - టీచింగ్ మెథడ్స్




**కంటెంట్ రైటర్స్**


బి.కృష్ణారెడ్డి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

బి.సత్యనారాయణ
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

యం.పార్థసారధి రెడ్డి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

యం.భాస్కర రాజు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

వీరంరెడ్డి. గోపికృష్ణ
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

కొమ్ము సుందర్ రాజు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

పి.శివ రాజ్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

పి.మోహన్ రావు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

డి.సైదులు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

ప్రొ॥ కొప్పుల మల్లేష్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

మెరుపుల. నారాయణ
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

వి.కొండల్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్



రచన, సేకరణ : చేయూత ఫౌండేషన్

Free Download

Visit : cheyutha-foundation.org

గ్రూప్ 1, గ్రూప్ 2 ప్రత్యేకం

**ఇండియన్ పాలిటీ**

# రాజ్యాంగ ప్రవేశిక-తాత్విక పునాదులు

ప్రతి ప్రజాస్వామ్య రాజ్యాంగం సాధారణంగా ప్రవేశికతో ప్రారంభమవుతుంది. ఈ పద్ధతి అమెరికా రాజ్యాంగంతో మొదలైంది. భారత రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే ప్రారంభమైంది. ప్రవేశికను 'పీఠిక', 'అవతారిక', 'ముందుమాట', 'ఉపోద్ఘాతం' వంటి పర్యాయపదాలతో వాడుతారు. ప్రవేశికను ఆంగ్లంలో Preamble అంటారు..

ప్రవేశిక రాజ్యాంగం యొక్క లక్ష్యాలను, ఆదర్శాలను, మూలతత్వాన్ని సూచనప్రాయంగా తెలియచేస్తుంది. రాజ్యాంగాన్ని ఏ ఉన్నత ఆశయాలతో రచించారో, ఏ తరహా ప్రభుత్వాన్ని, ఎలాంటి సమాజాన్ని నిర్మించదలచుకున్నారో, మొదలైన అంశాలను స్పష్టీకరిస్తూ రాజ్యాంగ నిర్మాతలు ముందుమాటగా తెలియచేస్తారు.

## ప్రవేశిక-ఆధారం

ప్రపంచంలో ప్రవేశికను కలిగిన మొదటి లిఖిత రాజ్యాంగం అమెరికా. ప్రవేశిక భావాన్ని అమెరికా నుంచి తీసుకున్నప్పటికీ.. అందులోని లక్ష్యాలకు రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్ నెహ్రూ డిసెంబర్ 13, 1946న రచించి ప్రతిపాదించిన "ఆశయాల తీర్మానం" (Objective Resolution) ప్రధాన ప్రాతిపదిక అవుతుంది. ఫ్రెంచి రాజ్యాంగం నుంచి 'స్వేచ్ఛ', 'సమానత్వం', 'సౌభ్రాతృత్వం', 'గణతంత్రం' అనే పదాలు తీసుకున్నారు. ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌లోని ప్రవేశిక కూడా ఆధారంగా చెప్పవచ్చు.

75 సంవత్సరాల ఆజాదీకా అమృతోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా గోడల మీద ప్రవేశికను రాసి పెట్టాలని కేంద్రం ఆదేశించింది. రాష్ట్రపతి స్వయంగా ప్రవేశికను అందరితోపాటు చదివే కార్యక్రమాన్ని 2020లో ప్రారంభించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ సెంటర్ హాల్లో ప్రవేశికను చదివారు.

## ప్రవేశిక-పదజాలం, భావాలు, అర్థవివరణ

భారత రాజ్యాంగ ప్రవేశికలో గొప్ప భావజాలాన్ని ప్రయోగించారు. ప్రతి పదానికి, భావానికి ఒక విశిష్ట అర్థాన్ని, పరమార్థాన్ని ఆపాదించవచ్చు. "భారత ప్రజలమైన మేము" అంటూ.. ప్రవేశిక ప్రారంభమవుతుంది. 'ప్రజలే రాజకీయ అధికారానికి మూలం, ప్రజలే రాజ్యాంగం రచించడం జరిగింది' అని దీని అర్థంగా చెప్పవచ్చు.

## రాజకీయ స్వభావాన్ని తెలియచేసే పదాలు

భారతదేశం ఏ తరహా రాజకీయ వ్యవస్థను ఏర్పర్చుకుంటుందో, దాని స్వభావం ఏమిటో ప్రవేశికలో స్పష్టంగా పేర్కొన్నారు.

### సార్వభౌమత్వం (Sovereignty)

అంటే.. సర్వోన్నత అధికారం అని అర్థం. భారతదేశం అంతర్గతంగా సర్వోన్నత అధికారం, బాహ్యంగా (External Independence and Internal Supremacy) విదేశీ, దౌత్య విధానాల్లో స్వేచ్ఛను కలిగి ఉంటుంది. ఏ బాహ్య శక్తి మన విదేశాంగ విధానాన్ని నియంత్రించలేదు.

### సామ్యవాదం (Socialist)

ఈ పదాన్ని 1976, 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో చేర్చారు. సామ్యవాదం అంటే సమసమాజ స్థాపన. ప్రజల మధ్య ఆర్థిక అంతరాలను క్రమేణా తగ్గించడం. ఉత్పత్తి శక్తులను(Land, labour and capital) ప్రభుత్వం నియంత్రించడం ద్వారా.. సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించకుండా సాధ్యమైనంత వరకు జాతీయం చేయడం.. తద్వారా ప్రజలకు సమాన అవకాశాలతో పాటు వాటిని అందిపుచ్చుకోవటానికి అవసరమైన తోడ్పాటును అందించడం జరుగుతుంది.

### లౌకిక తత్వం (Secular)

ఈ పదాన్ని కూడా 1976, 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికకు చేర్చారు. లౌకిక రాజ్యం అంటే.. మత ప్రమేయం లేని రాజ్యం. అధికార మతం ఉండదు. మత వివక్షత ఉండదు. మతం విషయంలో పౌరులకు స్వేచ్ఛ,సమానత్వం ఉంటాయి. మత పరంగా ఎవరికి ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం కానీ, నష్టం కానీ వాటిల్లదు. అధికార మతం ఉన్న రాజ్యాలను మత స్వామ్య రాజ్యము లేదా Theocratic State అంటారు. ఉదా:పాకిస్థాన్, బంగ్లాదేశ్.

### ప్రజాస్వామ్యం (Democracy)

ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన ఏర్పడిన ప్రభుత్వం, అనగా Government of the people, for the people, by the people అని..ప్రజలే పాలితులు, పాలకులు (People are the rulers and ruled) అని అబ్రహం లింకన్‌చక్కటి నిర్వచనం చెప్పాడు.

భారతదేశంలో పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అమల్లో ఉంది. ఎలాంటి వివక్షత లేకుండా కేవలం నిర్ణీత వయసు ఉన్న పౌరులందరికి ఓటు హక్కు, ప్రభుత్వ పదవులకు పోటీచేసే హక్కును కల్పించారు. పాలన చట్టపరంగా జరుగుతుంది (Rule of law). చట్టబద్ధత లేకుండా ఏ చర్యా చెల్లుబాటు కాదు. ఏ వ్యక్తికీ ప్రత్యేక హోదా లేదా మినహాయింపు సాధారణంగా ఇవ్వడం జరగదు.

రాజకీయ ప్రజాస్వామ్యంతోపాటు ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యాన్ని కూడా సాధించాలని.. లేకుంటే ప్రజాస్వామ్యానికి విలువ ఉండదని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు.

### గణతంత్రం (Republic)

"గణం"అంటే ప్రజలు,తంత్రం అంటే పాలన. ఇది ప్రజా పాలన. వారసత్వ లేదా అధికార హోదాలు ఉండవు. భారత రాష్ట్రపతి, ఇతర ప్రజా పదవులకు.. ప్రజల ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్ణీత కాలానికి ఎన్నికవుతారు. బ్రిటీష్ రాణి, లేదా రాజుల మాదిరిగా వారసత్వ అధికారం ఉండదు.

## సామాజిక ఆశయాలు (Social Objectives)

ప్రవేశికలో కొన్ని ఉదాత్తమైన ఆశయాలను పొందుపరిచారు. ఈ రాజ్యాంగం ద్వారా వాటిని సాకారం చేసుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసారు.

### న్యాయం (Justice)

న్యాయం అంటే.. ఒక సర్వోన్నతమైన సమతా భావన. అసమానతలు, వివక్షతలు లేని ఆదర్శ సమాజాన్ని నిర్మించడం. మూడు రకాలైన న్యాయాలను ప్రస్తావించారు.

### రాజకీయ న్యాయం (Political Justice)

అంటే.. రాజ్య కార్యకలాపాల్లో పౌరులందరూ ఎలాంటి వివక్షతలు లేకుండా పాల్గొనవచ్చు. సార్వజనీన ఓటు హక్కు, పోటీ చేసే హక్కు, ప్రభుత్వ పదవులు చేపట్టే హక్కు, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు, విజ్ఞాపన హక్కు మొదలైనవి రాజకీయ న్యాయ సాధనకు ప్రాతిపదికలుగా పేర్కొనవచ్చు.

### సామాజిక న్యాయం (Social Justice)

సమాజంలో పౌరులందరు సమానులే. జాతి, మత, కుల, లింగ, పుట్టుక అనే తేడాలు లేకుండా.. అందరికీ సమాన హోదాను, గౌరవాన్ని కల్పించడం. అన్ని రకాల సామాజిక వివక్షతలను రద్దు చేయడం. సామాజికంగా వెనుకబడిన వర్గాలు, కులాలు, తెగల అభ్యున్నతికి కృషి చేయడం.

### ఆర్థిక న్యాయం (Economic Justice)

ఆర్థిక అంతరాలను తగ్గించడం, సంపద ఉత్పత్తి, పంపిణీ, వృత్తి, ఉద్యోగాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం,పేదరిక నిర్మూలన, ఆకలి నుంచి విముక్తులను చేయడం. జీవితాన్ని జీవించేందుకు అనువుగా మార్చడం. సామాజిక,ఆర్థిక న్యాయ సమన్వయాన్ని వితరణశీల న్యాయమంటారు.

## ఉన్నత ఆదర్శాలు

### స్వేచ్ఛ (Liberty)

నిజమైన ప్రజాస్వామ్య రాజ్య స్థాపనకు, ఉదాత్త నాగరిక సామాజిక జీవనానికి స్వేచ్ఛాయుత వాతావరణం అనివార్యం. స్వేచ్ఛ అంటే.. నిర్హేతుకమైన పరిమితులు, నిర్బంధాలు లేకుండా, పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. ప్రతి పౌరునికి ఆలోచనలో,భావ ప్రకటనలో, విశ్వాసంలో, ఆరాధనలో స్వేచ్ఛ ఉండి తీరాలి. ఉదా.. మత స్వేచ్ఛ అనేది లౌకిక రాజ్య స్థాపనకు పునాది.

### సమానత్వం (Equality)

ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ఆదర్శం.. సమానత్వం. సమానత్వం అంటే.. అన్ని రకాల అసమానతలను, వివక్షతలను రద్దు చేసి.. ప్రతి వ్యక్తి తనను తాను పూర్తిగా వికాస పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడం.

### సౌభ్రాతృత్వం (Fraternity)

సౌభ్రాతృత్వం అనగా సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర గౌరవం ఉండాలి. అసమానతలు, వివక్షతలు లేనప్పుడు పౌరుల మధ్య సోదరభావం వర్ధిల్లుతుంది. జాతి, మతాలకు అతీతంగా ప్రజలు వ్యవహరించాలి. సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సౌభ్రాతృత్వం అనే భావాన్ని ప్రవేశికలో పొందుపరచాలని ప్రతిపాదించారు.

### స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సంబంధం

స్వేచ్ఛను సమానత్వం నుంచి వేరుచేయలేం. అదేవిధంగా సమానత్వం నుంచి స్వేచ్ఛను విడదీయలేం. అలాగే స్వేచ్ఛ, సమానత్వం అనేవి సౌభ్రాతృత్వం నుంచి వేరుపడలేవు అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వ్యాఖ్యానించారు.

### ఐక్యత, సమగ్రత (Unity & integrity)

ఐక్యతా భావం దేశ ప్రజలు కలిసి ఉండడానికి దోహదపడుతుంది. ఇది ఒక మానసిక ఉద్వేగం.మత, కుల, ప్రాంత వంటి సంకుచిత ఆలోచనలకు అతీతమైన ఆదర్శం. 'సమగ్రత'అనే పదాన్ని1976లో,42 రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు. సమగ్రత ప్రజల మధ్య జాతీయ దృక్పథాన్ని పెంపొందిస్తుంది.

### సమగ్రతను చేర్చవలసిన ఆవశ్యకత

1970 తరువాత దేశంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాదం, వేర్పాటువాదం తలెత్తాయి. దేశ సమగ్రతను దెబ్బతీసేలా మిలిటెంట్ పోరాటాలు జరిగాయి. ఈ నేపథ్యంలో 'సమగ్రత' అనే పదాన్ని ప్రవేశికలో చేర్చాల్సిన పరిస్థితి అనివార్యమైంది.

### ప్రవేశిక సవరణకు అతీతం కాదు

ప్రకరణ 368ను అనుసరించి ప్రవేశికను పరిమితంగా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ప్రవేశిక రాజ్యాంగ మౌలిక నిర్మాణం అనే నిర్వచనం కిందికి వస్తుంది. కాబట్టి దాని సారాంశం (Spirit) మార్చకుండా.. ప్రాముఖ్యతను ద్విగుణీకృతం చేసేలా నిర్మాణాత్మకంగా సవరణలను చేయవచ్చని స్పష్టం చేసింది. దీంతో స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసుల మేరకు 1976లో 42 రాజ్యాంగ సవరణ ద్వారా 'సామ్యవాదం', 'లౌకికవాదం', 'సమగ్రత' అనే పదజాలాన్ని చేర్చారు.




### ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగమా?-వివాదాలు సుప్రీంకోర్టు తీర్పులు

రాజ్యాంగ సారాంశం అంతా ప్రవేశికలో నిక్షిప్తమై ఉంటుంది. అయితే ఇది రాజ్యాంగ అంతర్భాగమా, కాదా అనే అంశంపై సుప్రీంకోర్టు భిన్న తీర్పులను వెలువరించింది. 1960లో బెరుబారి యూనియన్ కేసులో సుప్రీంకోర్టు ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగం కాదని పేర్కొంది. ప్రకరణ 143 ప్రకారం- సలహా పూర్వకమైన అభిప్రాయాన్ని చెప్పింది. 1973లో కేశవానంద భారతి కేసులో.. పూర్తి భిన్నమైన తీర్పు చెబుతూ.. ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగమని వ్యాఖ్యానించింది.1995లో ఎల్ఐసీ ఆఫ్ ఇండియా కేసులో కూడా ఇదే అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశికను ఓటింగ్‌కు పెట్టినపుడు కూడా డా.రాజేంద్రప్రసాద్ "ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగమని" పేర్కొన్నారు. ఈ అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు స్థిరీకరించింది.



-బి.కృష్ణారెడ్డి,
సబ్జెక్ట్ నిపుణులు

## ప్రాక్టీస్ క్వశ్చన్స్

1. భారతదేశంలో రాజ్యాధికారమునకు మూలం?
   ఎ) రాజ్యాంగము బి) పార్లమెంటు
   సి) ప్రజలు డి) రాష్ట్రపతి
2. భారత రాజ్యాంగ పీఠికలో గల పదాలు
   ఎ) సార్వభౌమాధికార, ప్రజాస్వామిక, సామ్యవాద, గణతంత్రరాజ్యం
   బి) సార్వభౌమాధికారం, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యం
   సి) సార్వభౌమాధికారం, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక
   డి) సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక,గణతంత్ర రాజ్యం
3. భారత గణతంత్ర రాజ్యాంగం?
   ఎ) రాజ్యాంగ సభ ద్వారా నిర్మాణం జరిగి, గవర్నర్ జనరల్ ఆమోదం పొందింది.
   బి) బ్రిటీషు పార్లమెంటు ప్రతిపాదించి.. రాజ్యాంగ సభ ద్వారా ఆమోదం పొందింది.
   సి) భారత జాతీయ కాంగ్రెసు ద్వారా ప్రస్తావించి.. రాజ్యాంగ సభ ద్వారా ఆమోదం పొందింది.
   డి) రాజ్యాంగ పరిషత్తు ద్వారా రాయడం జరిగి, స్వీకరించడం జరిగింది.
4. రాజ్యాంగంలోని ఏ భాగం రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను, అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది?
   ఎ) ప్రవేశిక బి)ప్రాథమిక హక్కులు
   సి) ఆదేశ సూత్రాలు డి) అత్యవసర పరిస్థితికి సంబంధించిన ప్రకరణలు
5. 'ప్రవేశిక' భావాన్ని మన రాజ్యాంగకర్తలు ఏ దేశ రాజ్యాంగము నుంచి తీసుకున్నారు?
   ఎ) యు.ఎస్.ఎ బి) యు.కె
   సి) యు.ఎస్.ఎస్.ఆర్ డి) జర్మనీ
6. భారత రాజ్యాంగంలోని'రిపబ్లిక్' అనే పదాన్ని ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
   ఎ) ఫ్రెంచి రాజ్యాంగం బి)జర్మనీ రాజ్యాంగం
   సి) యు.ఎస్.రాజ్యాంగం
   డి) యు.కె. రాజ్యాంగం
7. రాజ్యాన్ని మతం నుంచి వేరుచేయడాన్ని ఏమంటారు?
   ఎ) లౌకిక వాదం బి) సామ్యవాదం
   సి) నాస్తికవాదం డి) సాంఘికన్యాయం
8. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ అధికారాలను పరిమితం చేసేది
   ఎ) రాజ్యాంగం బి) ప్రజలు
   సి) పార్లమెంటు డి) పత్రికలు
9. ప్రవేశికలో ప్రస్తావించిన "సౌభ్రాతృత్వం" అనే ఆదర్శాన్ని పెంపొందించే అంశాలు
   1) ఏక పౌరసత్వం 2) కేంద్రకృత సమాఖ్య 3) ప్రాథమిక హక్కులు 4)ప్రాథమిక విధులు
   ఎ) 1, 2 బి) 1, 3, 4
   సి) 2, 3, 4 డి) 1, 2, 3, 4
10. ప్రవేశికలో పేర్కొన్న 'సమానత్వం' అనేది దేనికి హామీ ఇస్తుంది?
    ఎ) హోదా బి) అవకాశాల్లో
    సి) ఉపాధి డి) ఎ మరియు బి
11. ఈ క్రింది వాటిలో సరైనది?
    ఎ) ప్రవేశిక అధికారానికి ఆధారం కాదు, పరిమితి కాదు
    బి) ప్రవేశిక సవరణకు అతీతం కాదు
    సి) ప్రవేశికను రాజ్యాంగ రచన తరువాత చేర్చారు, ఆఖరున ఆమోదించారు
    డి) పై అన్నీ సరైనవే.
12. ప్రవేశికకు ఈ కింది వాటిలో వేటిని ఆపాదించవచ్చు
    ఎ) రాజ్యాంగానికి అనివార్యమైన భాగం
    బి) రాజ్యాంగ ప్రకరణలను ప్రభావితం చేయదు
    సి) రాజ్యాంగంలోని అంశాలకు సూచనాత్మకమైనది
    డి) పై అన్నీ ఆపాదించలేము
13. ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగం అని, అలాగే కాదనీ పరస్పర భిన్నమైన తీర్పులు ఏ కేసులో సుప్రీంకోర్టు వ్యక్తీకరించింది?
    ఎ) ఎ.కె.గోపాలన్, గోలక్‌నాథ్
    బి) కేశవానంద భారతి, గోలక్‌నాథ్
    సి) మేనకాగాంధీ, మినర్వ మిల్స్
    డి) పైవి ఏవీ కాదు
14. ప్రవేశిక నుంచి ఏమి రాబట్టవచ్చు?
    ఎ) రాజ్యాంగానికి ఆధారం
    బి) ప్రభుత్వ స్వరూపం
    సి) రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు
    డి) పై అన్నీ
15. 'సమగ్రత' అనే పదజాలాన్ని ప్రవేశికలోకి చేర్చడానికి కారణం?
    ఎ) ప్రవేశిక రాజ్యాంగ అంతర్భాగం
    బి) వేర్పాటువాద ఉద్యమాలు
    సి) సుప్రీంకోర్టు తీర్పులు డి) ఎ, సి
16. ప్రవేశికలో సమకాలీన ప్రాముఖ్యతను, వివాదాన్ని సంతరించుకొన్న పదాలు
    ఎ) లౌకికతత్వం, సామ్యవాదం
    బి) ఐక్యత, సమగ్రత
    సి) గణతంత్రం, సార్వభౌమాధికారం
    డి) పై అన్నియు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) సి | 2) డి | 3) డి | 4) ఎ |
| 5) ఎ | 6) ఎ | 7) ఎ | 8) ఎ |
| 9) బి | 10) డి | 11) డి | 12) డి |
| 13) బి | 14) డి | 15) బి | 16) ఎ |

# మొదటి లిఖిత రాజ్యాంగ చట్టం..?

ఏ దేశంలోనైనా పరిపాలన సక్రమంగా జరగడానికి, వివిధ రాజకీయ ప్రక్రియల నిర్వహణకు పటిష్టమైన నియమ నిబంధనలు అత్యవసరం. వీటిని ఆయా దేశాలు తమతమ రాజ్యాంగాల్లో పొందుపరుచుకుంటాయి. పరిపాలనా క్రమంలో రాజ్యాంగంలో అనేక సవరణలు కూడా చోటుచేసుకుంటాయి. అందుకే ప్రతి దేశంలో అక్కడి రాజ్యాంగానికి విశిష్ట స్థానం ఉంటుంది. భారతదేశానికి సంబంధించిన రాజ్యాంగ పరిణామ క్రమాన్ని, సందర్భానుసారంగా రూపొందించిన పలు చట్టాల వివరాలను పోటీ పరీక్షల కోణంలో సమగ్రంగా తెలుసుకుందాం....

### భారత రాజ్యాంగ పరిణామ క్రమం

* ప్రపంచంలో మొదటగా గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి రాజ్యాంగం అనే భావనకు విస్తృతమైన వివరణ ఇచ్చారు. వివిధ దేశాల ప్రభుత్వాలను ఓ నూతన శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరించారు. అందుకే ఇతనిని 'రాజనీతిశాస్త్ర పితామహుడు' అని పిలుస్తారు.
* 1600 సంవత్సరంలో భారతదేశానికి వర్తకులుగా వచ్చిన బ్రిటిషర్లు క్రమంగా ఇక్కడి పరిపాలనా, ఆర్థిక, సామాజిక వ్యవహారాల్లో పెత్తనం ప్రారంభించారు.
* బ్రిటన్ రాణి ఎలిజబెత్ - 1 ఇచ్చిన చార్టర్ ద్వారా బ్రిటిషర్లకు భారత్‌లో వ్యాపారానికి అనుమతి లభించింది. వ్యాపారంతోపాటు 1765 నుంచి బీహార్, బెంగాల్, ఒరిస్సా ప్రాంతాలకు సంబంధించిన ఆర్థిక, న్యాయపరమైన వ్యవహారాల్లో కీలకపాత్ర పోషించారు.
* ఇలా ఒక్కో అధికారాన్ని క్రమంగా హస్తగతం చేసుకొన్న బ్రిటిషర్లు 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు తరవాత భారతదేశ పరిపాలన వ్యవహారాలను తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నారు.

## ఈస్టిండియా కంపెనీ పరిపాలన (1773 - 1858)

### రెగ్యులేటింగ్ చట్టం (1773)

* ఈ చట్టానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. దీని ప్రకారమే మొదటగా ఈస్టిండియా కంపెనీ వ్యవహారాలను బ్రిటిష్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసింది. భారతదేశ మొదటి లిఖిత రాజ్యాంగ చట్టంగా దీనిని పరిగణిస్తారు.
* కేవలం వర్తక వ్యవహారాలు మాత్రమే నిర్వహిస్తున్న తూర్పు భారతదేశ వర్తక సంఘానికి ఈ చట్టం ద్వారా రాజకీయ, పరిపాలనా అధికారాలు సంక్రమించాయి. ఈవిధంగా బ్రిటిష్ ప్రభుత్వం కేంద్రీకృత పాలనకు పునాదులు వేసింది.
* ఈ చట్టానికి సంబంధించిన బిల్లును 1773 మే 18న అప్పటి బ్రిటిష్ ప్రధానమంత్రి 'లార్డ్ నార్త్' పార్లమెంటులో ప్రవేశపెట్టారు.
* బెంగాల్ గవర్నర్ అనే పేరును 'గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్'గా మార్చి అతనికి సహాయ సహకారాలు అందించేందుకు నలుగురు సభ్యుల కార్య నిర్వాహక మండలిని ఏర్పాటు చేశారు. మొదటి గవర్నర్ జనరల్‌గా వారన్ హేస్టింగ్స్ నియమితులయ్యారు.

**కార్య నిర్వాహక మండలి / కలకత్తా కౌన్సిల్ / కౌన్సిల్ ఆఫ్ ఫోర్‌లోని సభ్యులు:**

- కావెరింగ్
- బార్‌వెల్



- ఫిలిప్ ఫ్రాన్సిస్
- మాన్‌సన్

* అప్పటిదాకా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీల గవర్నరు ఇకపై బెంగాల్ గవర్నర్ జనరల్‌కు బాధ్యత వహించాలని నిర్ణయించారు.
* ఈ చట్టం ప్రకారం కలకత్తాలోని ఫోర్ట్ విలియంలో నలుగురు న్యాయమూర్తులతో 'సుప్రీంకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్' (1774)ను ఏర్పాటు చేశారు.

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సర్ ఎలిజా ఇంపే, ఇతర న్యాయమూర్తులుగా రాబర్ట్ ఛాంబర్స్, సీజర్ లైమైస్టర్, జాన్ హైడ్ నియమితులయ్యారు.

### రెగ్యులేటింగ్ చట్ట నిబంధనలు

* కంపెనీ పరిపాలనలో విభాగమైన కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ భారతదేశంలోని రెవెన్యూ, సివిల్, మిలిటరీ సమాచార నివేదికలను ఎప్పటికప్పుడు తెలియజేయాలి.
* ఈ చట్టం ప్రకారం కంపెనీలో పనిచేస్తున్న అధికారులు ప్రజల నుంచి బహుమతులు, లంచాలు తీసుకోకూడదు. అలాగే వీరు వ్యక్తిగత లావాదేవీలను నిర్వహించరాదు.

### 1784 పిట్స్ ఇండియా చట్టం

- బ్రిటన్ ప్రధానమంత్రి 'విలియం పిట్' ఈ చట్టాన్ని ప్రతిపాదించారు. అందుకే దీనిని 'పిట్స్ ఇండియా చట్టం' అని పిలుస్తారు. ఈ చట్టాన్ని చేసినపుడు గవర్నర్ జనరల్ 'వారన్ హేస్టింగ్స్'.
- 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోటుపాట్లను సరిదిద్దడం కోసం ఈ చట్టాన్ని ప్రతిపాదించారు.
- పిట్స్ ఇండియా చట్టానికి ముందే బ్రిటిష్ పార్లమెంటు 1781లో ఒక సవరణ చట్టాన్ని ఆమోదించింది. దీనినే 'యాక్ట్ ఆఫ్ సెటిల్‌మెంట్' అని పిలుస్తారు.
- పిట్స్ ఇండియా చట్టం ప్రకారం తూర్పు భారతదేశ వర్తక సంఘ పరిపాలనలో మొదటగా ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టారు. కంపెనీ వ్యాపార, రాజకీయ కార్యకలాపాలను వేరు చేశారు.
- దీని ప్రకారమే ఇంగ్లండ్‌లో ఆరుగురు సభ్యులతో 'బోర్డ్ ఆఫ్ కంట్రోల్' అనే నూతన విభాగాన్ని ఏర్పాటు చేశారు.
- రాజకీయ, సైనిక, రెవెన్యూ వ్యవహారాల నిర్వహణకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌ను వాణిజ్య వ్యవహారాల కోసం కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్‌ను ఏర్పాటు చేశారు.
- గవర్నర్ జనరల్ కార్య నిర్వాహక మండలిలో సభ్యులను నలుగురి నుంచి ముగ్గురికి తగ్గించారు.
- భారతదేశంలో కొల్ల గొట్టిన ధనాన్ని పంచుకోవడానికే పిట్స్ చట్టాన్ని చేశారని మార్క్స్, ఏంగిల్స్ వెల్లడించారు.

### 1793 చార్టర్ చట్టం

* రెగ్యులేటింగ్ చట్టం ద్వారా కంపెనీకి ఇచ్చిన వ్యాపార గుత్తాధిపత్యాన్ని 1793 చార్టర్ చట్టం ప్రకారం మరో 20 ఏళ్లు పొడిగించారు.
* ఈ చట్ట సమయంలో గవర్నర్ జనరల్ 'కారన్ వాలీస్'.
* దీని ప్రకారమే మున్సిపాలిటీలకు చట్టబద్ధత కల్పించారు.
* బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌లోని సభ్యుల ఖర్చులను, జీత భత్యాలను భారతదేశ రెవెన్యూ నుంచి చెల్లిస్తారు.
* భారత ప్రజల ఆస్తులు, వారసత్వం, వివాహం, హక్కులు, మతానికి సంబంధించి గవర్నర్ జనరల్ చేసే చట్టాలన్నింటినీ పార్లమెంటు చట్టాలతో సమానంగా పరిగణించారు.

### 1813 చార్టర్ చట్టం

* ఈ చట్టం ద్వారా తూర్పు భారతదేశ వర్తక సంఘ ఆధిపత్యానికి పరిమితులు విధించారు. తేయాకు, చైనాతో వ్యాపారం మినహా అన్ని రకాల వర్తకాలను ప్రతి బ్రిటిష్ పౌరుడు నిర్వహించుకొనే వీలు కల్పించారు.
* తూర్పు భారతదేశ వర్తక సంఘాన్ని కేవలం పరిపాలనా పరమైన సంస్థగా మార్చారు.
* భారతీయులకు మత, విద్యాపరమైన అంశాల అధ్యయనం కోసం ఏటా లక్ష రూపాయలు కేటాయించారు.
* భారతదేశంలోకి మిషనరీలు రావడానికి అనుమతి ఇచ్చారు. దీనితో విద్యా సంస్థలు, ఆసుపత్రులు, చర్చ్‌లు ప్రారంభమయ్యాయి. ఇవన్నీ మత మార్పిడులకు ప్రధాన కేంద్రాలుగా మారాయి.
* తూర్పు భారతదేశ వర్తక సంఘంలో భారత పౌరులకు ఉపాధి అవకాశాలను కల్పించారు.
* స్థానిక సంస్థలకు పన్నుల విధింపుతోపాటు ఆ పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకొనే అధికారాలను కూడా కల్పించారు.
* సివిల్ సర్వెంట్లకు శిక్షణ సదుపాయాలను కల్పించారు.

### 1833 చార్టర్ చట్టం

- తూర్పు భారతదేశ వర్తక సంఘానికి 1813 చార్టర్ చట్టం కల్పించిన గుత్తాధికారాలను తొలగించారు.
- 'గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్'ను భారతదేశ గవర్నర్ జనరల్‌గా మార్చారు. భారతదేశానికి మొదటి గవర్నర్ జనరల్ 'విలియం బెంటింక్'
- గవర్నర్ జనరల్ కార్య నిర్వాహక మండలి సభ్యుల సంఖ్యను నలుగురికి పెంచి అందులో ఒక న్యాయ సభ్యునికి ప్రాతినిధ్యం కల్పించారు. ఈ విధంగా ఎంపికైన మొదటి ప్రాతినిధ్య న్యాయ సభ్యుడు మెకాలే.
- సివిల్ సర్వెంట్ల నియామకాల కోసం మొదటగా బహిరంగ పోటీ పద్ధతిని ప్రతిపాదించారు. కానీ ఈ పద్ధతిని కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ వ్యతిరేకించింది.
- ఇండియన్ లా కమీషన్‌ను ఏర్పాటు చేశారు. దీని మొదటి అధ్యక్షుడు మెకాలే.
- బ్రిటిష్ పాలిత భారతదేశంలోని శాసనాధికారాలన్నింటినీ భారత గవర్నర్ జనరల్‌కు కల్పించారు. గతంలో బొంబాయి, మద్రాసు గవర్నర్లకు మాత్రమే ఈ అధికారాలు ఉండేవి.
- ఈ చట్టం భారతదేశంలో వలస రాజ్య స్థాపనకు అవకాశం కల్పించింది. యూరోపియన్ దేశస్థులు భారతదేశానికి రావడానికి, ఆస్తులు సంపాదించడానికి ఉన్న నియమ నిబంధనలను ఈ చట్టం త్రోసిపుచ్చింది.
- ఈ చట్టాన్ని భారతదేశంలో కేంద్రీకృత పరిపాలనకు తుదిమెట్టుగా చెబుతారు.


ఎస్. పార్థసారధి రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ




**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ పాలిటీ**

### 1853 చార్టర్ చట్టం

* దీనిని తుది చార్టర్ చట్టంగా పరిగణిస్తారు. దీని ప్రకారం బ్రిటిష్ పార్లమెంటు అనుమతి ఉన్నంత వరకు మాత్రమే కంపెనీ వ్యాపారాన్ని నిర్వహించుకొనే వీలుంటుంది. గతంలో మాదిరి మరో ఇరవయ్యేళ్లు వ్యాపారం చేసుకోవడానికి వీలు లేదు.
* సివిల్ సర్వెంట్ల నియామకాలకు బహిరంగ పోటీ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీనికోసం నూతన పరీక్షా విధానాన్ని అనుసరించాలని నిర్ణయించారు. ఇందుకు 1854లో మెకాలే కమిటీని ఏర్పాటు చేశారు.
* గవర్నర్ జనరల్ కార్య నిర్వాహక మండలి అధికారాలను శాసన, కార్య నిర్వాహక అధికారాలుగా విభజించారు. శాసనాలు రూపొందించే ప్రక్రియను పార్లమెంటువలె చేపట్టేందుకు 'ఇండియన్ సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. దీనినే మినీ పార్లమెంటుగా పరిగణించారు.
* ఈ చట్టం ప్రకారం కేంద్ర కార్య నిర్వాహక మండలిలో మొదటగా ఆరుగురు స్థానిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించారు.
* లా కమీషన్ సిపారసుల మేరకు 'సివిల్ ప్రొసీజర్ కోడ్ (1859)', 'ఇండియన్ పీనల్ కోడ్ (1860)', 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (1861)'లను రూపొందించారు.
* శాసన నిర్మాణంలో భారతీయులకు తొలిసారి అవకాశం కల్పించారు. అంతిమ నిర్ణయాధికారం మాత్రం గవర్నర్ జనరల్‌కే ఇచ్చారు.

### భారత ప్రభుత్వ చట్టం (1858)

* 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు, భారత రాజ్యాంగ చరిత్రలో నూతన శకానికి నాంది పలికింది. తూర్పు భారతదేశ వర్తక సంఘం పరిపాలన ముగిసి రాజు / రాణి ప్రత్యక్ష పరిపాలన ఆరంభమైంది.
* బ్రిటిష్ రాణి భారతదేశ పరిపాలనా బాధ్యతలను చేపడుతూ ఒక ప్రకటన జారీ చేశారు. దీనినే 'విక్టోరియా మహారాణి ప్రకటన' అంటారు.
* గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా హోదాను 'వైస్రాయ్ ఆఫ్ ఇండియా'గా మార్చారు. భారతదేశానికి మొదటి వైస్రాయ్ 'కానింగ్'.
* ఈ చట్టం ప్రకారం పరిపాలన మొత్తం బ్రిటిష్ రాణి పేరు మీదుగానే నిర్వహించాలి. పిట్స్ ఇండియా చట్టం ప్రకారం ప్రవేశపెట్టిన బోర్డ్ ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్‌ను రద్దు చేశారు.
* రాజు / రాణి ప్రతినిధిగా వైస్రాయ్‌ని నియమించారు. ఇతని కాలపరిమితి అయిదేళ్లు. ఇతనికి సహాయ సహకారాలు అందించేందుకు ఒక నిర్వాహక మండలిని ఏర్పాటు చేశారు.
* 'సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా' అనే నూతన పదవిని ఏర్పాటు చేశారు. ఈ హోదాలో నియమితులైన వారు నేరుగా బ్రిటిష్ పార్లమెంటుకు బాధ్యత వహించే ఏర్పాటు చేశారు. భారతదేశానికి మొదటి కార్యదర్శి చార్లెస్ ఉడ్. ఇతడు బ్రిటిష్ మంత్రి వర్గానికి చెందిన వాడు.
* ఈ చట్టం ప్రకారం వైస్రాయ్, భారత రాజ్య కార్యదర్శికి; భారత రాజ్య కార్యదర్శి, బ్రిటిష్ పార్లమెంటుకు; బ్రిటిష్ పార్లమెంటు, బ్రిటన్ రాణికి బాధ్యత వహించాలి. అంతే కాకుండా వైస్రాయ్ నేరుగా బ్రిటన్ రాణికి బాధ్యత వహించాలి.

# ఏపీ టెట్

## సివిక్స్

COLLECTED BY CHEYUTHA FOUNDATION

★ మొదటి లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి.
ఎ) 1951 - 52లలో జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపొందినవారు: 489
బి) ఈ ఎన్నికల్లో గెలుపొందిన మహిళలు: 22
సి) భారత జాతీయ కాంగ్రెస్ - 364, కమ్యూనిస్టులు, దాని మిత్ర పక్షాలు - 23 స్థానాలు
డి) పైవన్నీ సరైనవే

జవాబు: డి

# 'రాజ్యాంగం' ఏ అంశాన్ని వివరిస్తుంది..?



రచయిత:
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు

### రాజ్యాంగం, పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వం

**1.** రాజ్యాంగానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం ఉన్న దేశం అమెరికా
బి) ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం ఉన్న దేశం భారత్
సి) ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం ఉన్న దేశం ఫ్రాన్స్
డి) అలిఖిత రాజ్యాంగం ఉన్న దేశం బ్రిటన్

**2.** 1946 జులైలో రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికల్లో సరైన అంశాన్ని గుర్తించండి.
ఎ) రాజ్యాంగ సభకు భారత జాతీయ కాంగ్రెస్ నుంచి 202 మంది, ముస్లింలీగ్ నుంచి 73 మంది ఎన్నికయ్యారు.
బి) రాజ్యాంగ సభకు ఎన్నికైన మహిళలు 15 మంది
సి) రాజ్యాంగ సభకు షెడ్యూల్డ్ కులాల (SC) నుంచి ఎన్నికైనవారు 26 మంది
డి) పైవన్నీ సరైనవే

**3.** రాజ్యాంగ సభకు ఎన్నికైన ఏ ప్రముఖ మహిళ భారత్‌లో తొలి మహిళా క్యాబినెట్ మంత్రిగా వైద్య, ఆరోగ్య శాఖను నిర్వహించారు?
ఎ) రాజకుమారి అమృతకౌర్ బి) హంసా మెహతా
సి) విజయలక్ష్మీ పండిట్ డి) దుర్గాభాయ్ దేశ్‌ముఖ్

**4.** రాజ్యాంగ రచన కోసం డా. బి.ఆర్. అంబేడ్కర్ నాయకత్వంలో 1947 ఆగస్టు 29న ఏర్పడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీలో ఉన్న ఏ సభ్యుడు ఆకస్మికంగా మరణించారు?
ఎ) కె.ఎం. మున్షీ బి) సయ్యద్ మహ్మద్ సాదుల్లా
సి) బి.ఎల్. మిట్టల్ డి) డి.పి. ఖైతాన్

**5.** భారత రాజ్యాంగ ప్రవేశికలోని పదాల వరుస క్రమాన్ని గుర్తించండి.
ఎ) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర
బి) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
సి) సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర
డి) సర్వసత్తాక, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర

**6.** కిందివాటిలో సరికానిది గుర్తించండి.
ఎ) రాజ్యాంగ సభ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది
బి) 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారతదేశం గణతంత్రంగా అవతరించింది
సి) 1946 డిసెంబరు 9న జరిగిన రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశానికి డా. సచ్చిదానంద సిన్హా తాత్కాలిక అధ్యక్షుడిగా వ్యవహరించారు
డి) 1950 జనవరి 24న జరిగిన రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశానికి జె.బి.కృపలానీ అధ్యక్షత వహించారు.

**7.** సార్వజనీన వయోజన ఓటు హక్కు, స్వేచ్ఛ, సమానత్వపు హక్కు అనే వాటికి కట్టుబడి ఉన్నట్లు ఏ రాజ్యాంగ తొలి ప్రతిలో ప్రస్తావించారు?
ఎ) మోతీలాల్ నెహ్రూ రిపోర్ట్, 1928
బి) కరాచీ భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానం, 1931
సి) ఎ, బి డి) సైమన్ కమిషన్ రిపోర్ట్, 1928

**8.** 'మన భవిష్యత్ విశ్రాంతి, సుఖాలతో ఉండబోవడం లేదు. భారతదేశానికి సేవ చేయడం అంటే అందులో ఉంటున్న కోట్లాది మంది వ్యధార్థులకు సేవ చేయడమే' అని 1947 ఆగస్టు 15న రాజ్యాంగ సభలో ఎవరు ఉపన్యసించారు?
ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) డా.బి.ఆర్. అంబేడ్కర్
సి) మహాత్మాగాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

**9.** భారతదేశంలో ప్రజాస్వామ్యం కింది ఏ దశలో వర్ధిల్లుతుంది?
ఎ) జాతీయ స్థాయి - పార్లమెంటు
బి) రాష్ట్ర స్థాయి - శాసన సభలు
సి) జిల్లా స్థాయి - స్థానిక ప్రభుత్వాలు
డి) పైవన్నీ సరైనవే

**10.** భారత రాజ్యాంగ సవరణకు సంబంధించి సరికానిది గుర్తించండి.
ఎ) రాజ్యాంగ సవరణ విధానాన్ని దక్షిణాఫ్రికా నుంచి గ్రహించారు
బి) ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంటు 3 పద్ధతుల ద్వారా సవరిస్తుంది
సి) రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది
డి) రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది

**11.** 'గతంలో జరిగిన అన్యాయాలను గుర్తిస్తున్నాం, దేశంలో స్వాతంత్ర్యం, న్యాయం కోసం పోరాడిన వాళ్లను సన్మానిస్తున్నాం, దేశ నిర్మాణానికి, ప్రగతికి పాటుపడిన వాళ్లను గౌరవిస్తున్నాం, దేవుడు ప్రజలను రక్షించుగాక అని ఏ దేశ రాజ్యాంగ ప్రవేశికలో ఉంది?
ఎ) అమెరికా బి) దక్షిణాఫ్రికా
సి) జపాన్ డి) నేపాల్

**12.** 'అన్ని మతాలు, జాతుల వాళ్లు సామరస్యంతో ఉండే భారతదేశం కోసం నేను కృషి చేస్తాను. ఇలాంటి దేశంలో అంటరానితనం అనే శాపం, మత్తు పానీయాలు, మత్తు మందులు అనే శాపం ఉండవు. మహిళలకూ పురుషులతో సమానమైన హక్కులు ఉంటాయి. ఇంతకంటే తక్కువ దానితో నేను సంతృప్తి పడను' అని 1931లో 'యంగ్ ఇండియా' అనే పత్రికలో ఎవరు పేర్కొన్నారు?
ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) మోతీలాల్ నెహ్రూ
సి) డా.బి.ఆర్.అంబేడ్కర్ డి) మహాత్మాగాంధీ

**13.** 'ప్రాథమిక విధులకు' సంబంధించి సరికానిది గుర్తించండి.
ఎ) ఇందిరా గాంధీ ప్రభుత్వం 1976లో 42వ సవరణ ద్వారా రష్యా నుంచి గ్రహించి 10 ప్రాథమిక విధులను రాజ్యాంగానికి చేర్చింది.
బి) ఈ 10 ప్రాథమిక విధులు 1977 జనవరి 3 నుంచి అమల్లోకి వచ్చాయి
సి) ప్రస్తుతం ప్రాథమిక విధుల సంఖ్య 11
డి) ప్రాథమిక విధులు రాజ్యాంగంలోని 3వ భాగంలో ఉన్నాయి.

**14.** భారత రాజ్యాంగానికి ఉన్న ఆధారాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) 1935 భారత ప్రభుత్వ చట్టం అత్యవసర పరిస్థితి అధికారాలు, గవర్నర్ వ్యవస్థ
బి) ఆస్ట్రేలియా గణతంత్ర, అవశిష్ట అధికారాలు
సి) బ్రిటన్ పార్లమెంటరీ విధానం, సమన్యాయపాలన, శాసన నిర్మాణ ప్రక్రియ
డి) అమెరికా ప్రాథమిక హక్కులు, న్యాయ సమీక్ష, మహాభియోగ తీర్మానం

**15.** రాజ్యాంగ ప్రవేశికలోని ప్రధానమైన భావనలకు సంబంధించి సరికానిదానిది గుర్తించండి.
ఎ) సర్వసత్తాక: మన దేశ పరిపాలనను మనమే రూపొందించుకుని, నిర్వహించుకుంటాం
బి) సామ్యవాద: పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.
సి) ప్రజాస్వామ్యం: ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ప్రజలను పాలిస్తారు
డి) లౌకిక: భారతదేశం మతరహితమైందిగా వర్ధిల్లుతుంది

**16.** భారత రాజ్యాంగ ప్రవేశికలోని 'గణతంత్ర' (Republic) అంటే?
ఎ) ప్రభుత్వాధినేత నిర్ణీత పదవీ కాలానికి ఎన్నికవడం
బి) కార్యనిర్వాహక అధికారం ప్రజల్లో ఉండటం
సి) దేశాధినేత నిర్ణీత పదవీ కాలానికి ఎన్నిక కావడం
డి) దేశాధినేత వారసత్వంగా అధికారాన్ని చేపట్టడం

**17.** డా.బి.ఆర్.అంబేడ్కర్ బృందం రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాన్ని 1935 భారత ప్రభుత్వ చట్టానికి జిరాక్స్ కాపీ (నకలు) లాంటిదని ఎవరు విమర్శించారు?
ఎ) మౌలానా హస్రత్ మొహానీ
బి) దామోదర్ స్వరూప్ సేథ్
సి) ప్రొమత్ రంజన్ ఠాకూర్
డి) రోహిణీకుమార్ చౌదరి

**18.** భారత రాజ్యాంగంలోని వివిధ అంశాలకు సంబంధించి సరికానిదానిది గుర్తించండి.
ఎ) ప్రాథమిక హక్కులు 3వ భాగంలో ఉన్నాయి
బి) ఆదేశిక సూత్రాలు 4వ భాగంలో ఉన్నాయి
సి) ప్రాథమిక విధులు 4(ఎ) భాగంలో ఉన్నాయి
డి) అత్యవసర పరిస్థితి అధికారాలు 5వ భాగంలో ఉన్నాయి

**19.** 'రాజ్యాంగం' ఏ అంశాన్ని వివరిస్తుంది?
ఎ) దేశాన్ని ఎలా పరిపాలించాలి?
బి) చట్టాలు ఎలా చేయాలి?
సి) ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది?
డి) పైవన్నీ సరైనవే

**20.** 1946 డిసెంబరు 13న రాజ్యాంగ సభలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన ఉద్దేశాల తీర్మానంలోని (లక్ష్యాలు, ఆశయాల తీర్మానం) అంశాన్ని గుర్తించండి.
ఎ) స్వతంత్ర అధికారాలు ఉన్న అనేక రాష్ట్రాలు ప్రజాస్వామికంగా, స్వతంత్రంగా ఉంటాయి.
బి) భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర దేశంగా ఉంటుంది
సి) స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం పౌరులందరికీ కల్పించాలి
డి) పైవన్నీ సరైనవే

**21.** 'లౌకిక రాజ్యం' లక్షణం కానిది ఏది?
ఎ) మత ప్రమేయం లేనిది బి) మతరహితమైంది
సి) మత వ్యవహారాల్లో తటస్థంగా ఉండేది
డి) రాజ్యానికి అధికారిక మతం లేనిది

**22.** పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధాన లక్షణాన్ని గుర్తించండి.
ఎ) రాజ్యాధినేతకు నామమాత్రపు అధికారాలు ఉంటాయి
బి) ప్రభుత్వాధినేతకు వాస్తవ అధికారాలు ఉంటాయి
సి) ప్రభుత్వం తన కార్యకలాపాలకు పార్లమెంటుకు బాధ్యత వహించాలి.
డి) పైవన్నీ సరైనవే

**23.** డా. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు భారత పార్లమెంటు రూపొందించిన 'ఉచిత నిర్బంధ ప్రాథమిక హక్కు చట్టం, 2009' ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 2009 ఏప్రిల్ 1 బి) 2010 ఏప్రిల్, 1
సి) 2011 ఏప్రిల్, 1 డి) 2012 ఏప్రిల్, 1

**24.** కిందివాటిలో పార్లమెంటుకు సంబంధించి సరికానిది?
ఎ) పార్లమెంటు = రాష్ట్రపతి + రాజ్యసభ + లోక్‌సభ
బి) రాజ్యసభ 1952, ఏప్రిల్ 3న, లోక్‌సభ 1952, ఏప్రిల్ 17న ఏర్పడ్డాయి
సి) పార్లమెంటు తొలి సమావేశం 1952 మే 13న జరిగింది
డి) పార్లమెంటు తొలి సమావేశం 1952 ఏప్రిల్ 18న జరిగింది

**25.** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎంతమంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తే వారి స్థానంలో కొత్తవారు ఎన్నికవుతారు?
ఎ) 1/3 వంతు బి) 2/3 వంతు
సి) 1/4 వంతు డి) 1/2 వంతు

**26.** రాజ్యసభకు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి.
ఎ) రాజ్యసభ పదవీ కాలం శాశ్వతం. రాజ్యసభ సభ్యుడి పదవీ కాలం 6 సంవత్సరాలు
బి) ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న సభ్యుల సంఖ్య 245
సి) కళలు, సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో ప్రావీణ్యం ఉన్న 12 మంది విశిష్ట వ్యక్తులను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు.
డి) పైవన్నీ సరైనవే

**27.** రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించేది?
ఎ) ఉపరాష్ట్రపతి బి) రాష్ట్రపతి
సి) డిప్యూటీ ఛైర్మన్ డి) ప్యానల్ ఛైర్మన్

**28.** వివిధ పదవులకు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసుకు సంబంధించి సరికానిది ఏది?
ఎ) లోక్‌సభ, విధానసభ - 25 సంవత్సరాలు
బి) రాజ్యసభ, విధానపరిషత్ - 30 సంవత్సరాలు
సి) రాష్ట్రపతి పదవికి - 35 సంవత్సరాలు
డి) ఉపరాష్ట్రపతి పదవికి - 30 సంవత్సరాలు

**29.** రాజ్యసభలో వివిధ రాష్ట్రాలకు నిర్దేశించిన స్థానాలకు సంబంధించి సరికానిది గుర్తించండి.
ఎ) ఉత్తర్ ప్రదేశ్ - 31, ఆంధ్రప్రదేశ్ - 11
బి) మధ్యప్రదేశ్ - 11, గుజరాత్ - 11
సి) తెలంగాణ - 8, ఝార్ఖండ్ - 6
డి) సిక్కిం - 1, మేఘాలయ - 1

**30.** లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు నిర్దేశించిన స్థానాలకు సంబంధించి సరికానిది ఏది?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ - 80, మహారాష్ట్ర - 48, పశ్చిమ్ బంగ - 42
బి) ఆంధ్రప్రదేశ్ - 25, రాజస్థాన్ - 25, తెలంగాణ - 17
సి) మిజోరం - 1, సిక్కిం - 1, నాగాలాండ్ - 1
డి) అరుణాచల్‌ప్రదేశ్ - 3, మేఘాలయ - 1, ఝార్ఖండ్ - 2

**31.** రాజ్యసభ ప్రత్యేక అధికారాన్ని గుర్తించండి.
ఎ) ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానాన్ని ముందుగా ఈ సభలోనే ప్రవేశపెట్టాలి.
బి) నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయాలంటే ఈ సభ తీర్మానం అవసరం.
సి) రాష్ట్ర జాబితాల్లో ఉన్న అంశాలపై కేంద్రం శాసనాలు రూపొందించాలంటే ఈ సభ ముందుగా తీర్మానం ఆమోదించాలి.
డి) పైవన్నీ సరైనవే

**32.** ఏ లోక్‌సభ ఎన్నికలను 'చీకటిలో ముందుకు దూకడంగా విమర్శకులు పేర్కొంటే, విశ్వాసంతో కూడిన చర్య అని' ఆశావహులు పేర్కొన్నారు?
ఎ) మొదటి లోక్‌సభ బి) రెండో లోక్‌సభ
సి) ఆరో లోక్‌సభ డి) ఏడో లోక్‌సభ

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-సి | 9-డి | 17-ఎ | 25-ఎ |
| 2-డి | 10-డి | 18-డి | 26-డి |
| 3-ఎ | 11-బి | 19-డి | 27-ఎ |
| 4-డి | 12-డి | 20-డి | 28-డి |
| 5-బి | 13-డి | 21-బి | 29-సి |
| 6-డి | 14-బి | 22-డి | 30-డి |
| 7-సి | 15-డి | 23-బి | 31-డి |
| 8-ఎ | 16-సి | 24-డి | 32-ఎ |

# 42వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పుడు చేశారు?

**ఏపీపీఎస్సీ జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం**




పి. మోహన్‌రావు
లెక్చరర్,
ప్రభుత్వ కళాశాల.


## ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు పార్లమెంట్ సవరణలు - కోర్టు తీర్పులు - ప్రస్తుత పరిస్థితి

1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ ఘర్షణకు కింది అంశాలు కారణమయ్యాయి.

1. ప్రాథమిక హక్కులకు న్యాయస్థానాల రక్షణ ఉండటం, నిర్దేశిక నియమాలకు న్యాయస్థానాల రక్షణ లేకపోవడం. (13(2), 37 అధికరణలు)
2. ప్రాథమిక హక్కులను భంగపరిచే శాసనాలు గానీ, వాటిని పూర్తిగా లేదా కొంత వరకైన గానీ తగ్గించే శాసనాలను రాజ్యం చేయరాదని, ఒక వేళ చేస్తే 13(2) అధికరణకు భిన్నంగా ఉంటుంది.
3. దేశ పాలనలో నిర్దేశిక నియమాలు మౌలికపరమైనవి. శాసనాలను రూపొందించడంలో ఇవి ప్రాథమికంగా ఉండాలని, వాటిని మార్గ నిర్దేశకాలుగా తీసుకోవాలని 37వ అధికరణ పేర్కొంది. కాని ఇవి కోర్టులచే అమలుకాలేవు.

**ఘర్షణ ప్రారంభం:** ప్రాథమిక హక్కులు, నిర్దేశిక నియమాలు పరస్పరం సంబంధం కలిగి ఉంటాయి. అయితే ఈ సంబంధాల్లో ఒడిదుడుకులు ఏర్పడి, రెండింటిలో వేటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనే సమస్య ఉత్పన్నమైంది. దీంతో పార్లమెంట్, సుప్రీంకోర్టు మధ్య ఘర్షణలకు దారి తీసింది. ఈ పరిణామాలను జె.ఆర్. శివాలిక్.. 'డైనమిక్స్ ఆఫ్ ఇండియన్ గవర్నమెంట్ అండ్ పాలిటిక్స్' అనే గ్రంథంలో వివరించారు. దీన్ని మొత్తం అయిదు దశల్లో పేర్కొన్నారు.

1950లో మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశ సూత్రాల్లోని 46వ నిబంధన ప్రకారం బలహీనవర్గాలకు మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో కొన్ని సీట్లు రిజర్వు చేస్తూ ఒక ఆదేశాన్ని జారీ చేసింది.

### మొదటి దశ: 1960 - 66

ఎ) **చంపకం దొరైరాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసు(1951):**
మద్రాసు ప్రభుత్వం జారీచేసిన రిజర్వేషన్ల ఉత్తర్వులను చంపకం దొరైరాజన్ అనే విద్యార్థిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆదేశిక సూత్రాల్లోని 46వ నిబంధన ప్రకారం, సాంఘికంగా విద్యాపరంగా వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలను కాపాడటానికి కేటాయించినట్లు మద్రాస్ ప్రభుత్వం తమ వాదనను వినిపించింది. దీంతో మద్రాస్ ప్రభుత్వ వాదనను చెల్లదని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ప్రాథమిక హక్కులైన 14వ నిబంధనకు (సమాన అవకాశాలు) వ్యతిరేకమని తీర్పు చెప్పింది. దీంతో బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా అభివృద్ధి చెందే మార్గం ఆగిపోయింది.

బి) **కామేశ్వరీ సింగ్ వర్సెస్ బిహార్ కేసు (1951):** ఈ కేసులో బిహార్ ప్రభుత్వం చేసిన భూ సంస్కరణల చట్టం రాజ్యాంగబద్ధంగా లేదని, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉందని ఆ చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇలాంటి పరిస్థితుల్లో రిజర్వేషన్లు కొనసాగించడానికి, భూ సంస్కరణలను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం.. భారత రాజ్యాంగానికి మొదటి రాజ్యాంగ సవరణ (1951) చేశారు.

**మొదటి రాజ్యాంగ సవరణ చట్టం - 1951:** ఈ సవరణ ద్వారా ఆస్తి హక్కు ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రాథమిక హక్కుల్లో రెండు అధికరణలు చేర్చారు. అదే విధంగా వెనకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు కొనసాగించడానికి మరో అధికరణను తీసుకొచ్చారు. ఈ సవరణ ద్వారా ఈ కింది క్లాజులు చేర్చారు.

ఎ) 31ఎ ప్రకరణ ప్రకారం జమీందారీ విధానాన్ని రద్దుపరిచే శాసనాలు ప్రాథమిక హక్కుల్లోని ఆస్తిహక్కుకు విరుద్ధంకాదు. సామాజిక అభివృద్ధికి వ్యక్తుల ప్రైవేట్ ఆస్తులను రాజ్యం స్వాధీనం చేసుకోవచ్చు.

బి) 32(బి) ప్రకరణ ప్రకారం అప్పటి వరకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన భూ సంస్కరణ చట్టాలు చెల్లుతాయి. అవి రద్దు కావు. కొత్తగా రాజ్యాంగానికి తొమ్మిదో షెడ్యూల్ చేర్చారు. ఇది న్యాయ సమీక్ష పరిధి కిందకురాదు.

సి) 15(4) అధికరణ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీల విద్యా విషయాల్లో కొన్ని సీట్లు రిజర్వేషన్ ద్వారా ఇవ్వవచ్చు. (ఇది ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం కాదు)

**నోట్:** మొదటి రాజ్యాంగ సవరణ చట్టం చేసిన మార్పులతో సుప్రీంకోర్టు వైఖరిలో కొంత మార్పు వచ్చింది.

**శంకరీ ప్రసాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1951):** ఈ కేసులో మొదటి రాజ్యాంగ సవరణ సార్థకతను ప్రశ్నించారు. అయితే 368 ప్రకరణ ప్రకారం ప్రాథమిక హక్కులను కూడా సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

**జమీందారీ వర్గాలు (1952):** మొదటి రాజ్యాంగ సవరణ చెల్లదని జమీందారీ వర్గాలు కూడా సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అయితే వారి వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జమీందారీలు రద్దు, భూ సంస్కరణ చట్టాలు చెల్లుతాయని తీర్పు చెప్పింది. అయితే ఇదే కేసులో భూములను తీసుకొనేటప్పుడు చెల్లించే 'నష్ట పరిహారం' న్యాయంగా ఉండాలని పేర్కొంది.

**బెల్లా బెనర్జీ వర్సెస్ పశ్చిమ బెంగాల్ (1954):** ఈ కేసులో మార్కెట్ విలువ ప్రకారం 'నష్టపరిహారం' చెల్లించాలనేదే ఉద్దేశం. నష్ట పరిహారం అంటే న్యాయమైన నష్టపరిహారమని సుప్రీంకోర్టు ప్రకటించింది.

**నోట్:** మార్కెట్ విలువను బట్టి నష్టపరిహారం ఇచ్చి ఆస్తి స్వాధీనం చేసుకోవడాన్ని సమస్యలతో కూడిన విషయంగా పరిగణించారు. అదే విధంగా సుప్రీంకోర్టు తీర్పును అధిగమించడానికి రాజ్యాంగానికి 4వ సవరణ చేశారు.

**4వ రాజ్యాంగ సవరణ చట్టం (1955):** ఈ సవరణ చట్టం ప్రకారం పౌరుల ఆస్తిని సామాజిక ఉపయోగానికి స్వాధీనం చేసుకున్నప్పుడు ఎంత నష్టపరిహారం ఇవ్వాలనేది ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. దీన్ని ప్రశ్నించే హక్కు న్యాయస్థానాలకు లేదని సవరణ చేశారు. దీనిద్వారా 31ఎ అధికరణ పరిధిని పెంచారు.

**ఎం.హెచ్. ఖురేషి వర్సెస్ బిహార్ (1958):** ఈ కేసులో నిర్దేశిక నియమాలను అమలుపరిచే శాసనాలు ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడం లేదా వాటి పరిధిని తగ్గించేలా ఉండకూడదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**కేరళ, మద్రాస్ భూసంస్కరణ చట్టాలపై తీర్పు (1964):** ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన భూసంస్కరణ చట్టాలు 'భూ కమతాలపై' పరిమితులు విధించాయి. ఈ రెండు చట్టాలూ చెల్లవని సుప్రీంకోర్టు ప్రకటించింది.

**నోట్:** రాష్ట్రాలు చేసే భూ సంస్కరణ చట్టాలను రక్షించడానికి, రైతుల వ్యవసాయ భూములకు నష్ట పరిహారం చెల్లించడంలో ఉన్న సమస్యలను అధిగమించడానికి 17వ రాజ్యాంగ సవరణ చట్టం (1964) చేశారు.

**17వ రాజ్యాంగ సవరణ చట్టం (1964):** ఈ సవరణ చట్టం రెండు అంశాలను రాజ్యాంగంలో చేర్చింది.

1. రాష్ట్రాలకు చెందిన 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చింది.
2. వ్యవసాయ భూములను కూడా మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసుకోవచ్చు.

**సజ్జన్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్: (1964):** ఈ కేసులో 17వ రాజ్యాంగ సవరణ సార్థకతను ప్రశ్నించారు. ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ సవరణ చెల్లుబాటు అవుతుందని పేర్కొంది.

### రెండో దశ

**గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ (1967):** ఈ కేసులో గోలక్‌నాథ అనే వ్యక్తి 1, 4, 17 రాజ్యాంగ సవరణలను చేయడానికి పార్లమెంట్‌కు ఉన్న అధికారాన్ని వాటి సార్థకతలను ప్రశ్నించారు. దీంతో ఆస్తి హక్కుతో సహా ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంట్‌కు అధికారం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. రాజ్యాంగంలోని 13(2) అధికరణ ప్రకారం చెల్లదని తీర్పు చెప్పింది. ఈ తీర్పుతో పార్లమెంట్‌కు, సుప్రీంకోర్టు మధ్య సంఘర్షణ ప్రారంభమైంది.

**నోట్:** పై కేసులో ఉన్నత న్యాయస్థానం తీర్పుతో ప్రాథమిక హక్కులు.. నిర్దేశిక నియమాలపై కొంతమేర పై చేయి సాధించాయి. ఈ తీర్పును అధిగమించడానికి పార్లమెంట్‌కు ఉన్న అధికారాలతో రాజ్యాంగానికి 24, 25 రాజ్యాంగ సవరణలు చేశారు.

**24 రాజ్యాంగ సవరణ చట్టం (1971):** ఈ సవరణ రెండు అంశాలను చేర్చింది.

1. దీని ద్వారా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో సహా ఏ భాగాన్నైనా సవరించే హక్కు పార్లమెంట్‌కు కల్పించింది.
2. రాజ్యాంగ సవరణ బిల్లులపై రాష్ట్రపతి తప్పనిసరిగా సంతకం చేయాలి.

**25వ రాజ్యాంగ సవరణ చట్టం (1971):** ఈ సవరణ ద్వారా రాజ్యాంగానికి కొత్తగా 31సి అధికరణను చేర్చారు. దీని ప్రకారం రెండు క్లాజులు కలిపారు.

1. నిర్దేశిక నియమాలు 39బి, సి అమలు చేసేటప్పుడు ప్రాథమిక హక్కులు 14, 19, 31కి విరుద్ధంగా ఉన్నా చెల్లుతాయి.
2. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్న వీటిని న్యాయస్థానంలో ప్రశ్నించరాదు. అంటే న్యాయ సమీక్షను అదుపు చేశారు.

**నోట్:** 24, 25 రాజ్యాంగ సవరణల తర్వాత పార్లమెంట్‌కు, ప్రభుత్వానికి అపరిమితమైన అధికారాలు లభించి, ప్రాథమిక హక్కులకు ప్రాణంలాంటిదైన స్వేచ్ఛా హక్కు హరించుకుపోయే ప్రమాదం నెలకొంది. దీంతో కేరళకు చెందిన కేశవానంద భారతి రెండు సవరణలను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

### మూడో దశ

**కేశవానంద భారతి కేసు (1973):** ఈ కేసులో కేరళ ప్రభుత్వ భూ సంస్కరణల చట్టాన్ని కేశవానందభారతి ప్రశ్నించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కింది తీర్పులను వెలువరించింది.

1. ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. నిర్దేశిక నియమాలైన 39బి, సి ప్రకరణలు, ప్రాథమిక హక్కులై 14, 19, 31పై ఆధిక్యత కలిగి ఉంటాయని పేర్కొంది.
2. ఏ సవరణ చేసినా రాజ్యాంగ 'మౌలిక స్వరూపం' మార్చరాదు.
3. 31సి నిబంధనలోని రెండో క్లాజును కొట్టివేసింది. కారణం న్యాయ సమీక్ష అనేది న్యాయస్థానాలకు ఉంటుందని చెప్పింది.
4. నష్టపరిహారం ప్రభుత్వం ఇష్టారీతిన కాకుండా తీసుకునే ఆస్తి విలువకు కొంత సంబంధం ఉండాలి.

**నోట్:** పై తీర్పును అధిగమించడానికి 42వ రాజ్యాంగ సవరణ చట్టం చేశారు.

### నాలుగో దశ: 1976 - 79

**42వ రాజ్యాంగ సవరణ చట్టం (1976):** ఈ సవరణ ద్వారా చేసిన మార్పులు:

1. అన్ని నిర్దేశిక నియమాలు (39(బి), (సి) నే కాకుండా) ప్రాథమిక హక్కులైన 14, 19, 31పై ఆధిక్యత కలిగి ఉంటాయి.
2. 368 నిబంధన కింద చేసే సవరణలను న్యాయ స్థానాల్లో ప్రశ్నించరాదు.
3. సుప్రీంకోర్టు, హైకోర్టులకు న్యాయ సమీక్షను తగ్గించారు.

**44వ రాజ్యాంగ సవరణ చట్టం (1978):** అనేక వివాదాలనంతరం ఆస్తి హక్కును ప్రాథమిక హక్కు నుంచి తొలగించారు. 12వ భాగంలో 300ఎ నిబంధనలో చట్టబద్ధమైన హక్కుగా పరిగణించారు.

**1980 తర్వాత మినర్వా మిల్స్ వర్సెస్ మద్రాస్ ప్రభుత్వం(1980):**
ఈ కేసులో సుప్రీంకోర్టు కింది విధంగా తీర్పు చెప్పింది.

1. 368 ప్రకరణ చేసే సవరణలను న్యాయ సమీక్ష చేయవచ్చు.
2. 39(బి), (సి) నిర్దేశిక నియమాలు మాత్రమే ప్రాథమిక హక్కులైన 14, 19 ప్రకరణలపై ఆధిక్యతను కలిగి ఉంటాయి. మిగతా అన్ని నిర్దేశిక నియమాలు ప్రాథమిక హక్కులకు లోబడి ఉండాలి.

**ముగింపు:** ప్రస్తుతం ఆదేశిక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులు కొంత ప్రాధాన్యం పొందాయి. దీన్నిబట్టి ఆదేశిక సూత్రాలను అమలే చేయనసరం లేదని భావించరాదు. రాజ్యాంగం మౌలిక స్వరూపానికి భంగం కలగకుండా పార్లమెంట్ ఆదేశిక సూత్రాలు అమలుకు ప్రాథమిక హక్కులను సవరించవచ్చు. అదే విధంగా న్యాయస్థానాలకు న్యాయ సమీక్షాధికారం ఉండటం ప్రజాస్వామ్య దేశాల్లో అత్యవసరం.

గమనిక: 2017 నవంబర్ 22న 'విద్య'లో ప్రచురితమైన చరిత్రలో 11వ ప్రశ్నను 'హరప్పా నాగరికత విలసిల్లిన ప్రాంత భౌగోళిక విస్తరణలో దక్షిణ చివరన ఉన్న నగరం - దైమాబాద్'గా చదువుకోగలరు.
2017 నవంబర్ 21న 'విద్య'లో ప్రచురితమైన వరల్డ్ హిస్టరీలో 17వ ప్రశ్నను 'అమెరికాలో స్టాంపుల చట్టాన్ని అమలు చేసిన సంవత్సరాన్ని-*1765*'గా చదువుకోగలరు.






# 42వ రాజ్యాంగ సవరణతో చేర్చిన పదం?

## అభ్యాస ప్రశ్నలు

**1. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపినపుడు రాష్ట్రపతి..?**
1. తప్పనిసరిగా ఆమోదించాలి
2. నిలుపుదల చేయవచ్చు
3. రెండో సారి కూడా నిలుపుదల చేయవచ్చు
1) 1, 2 2) 2, 3 3) 1 4) 2

**2. రాష్ట్ర శాసనసభ స్పీకర్ తన రాజీనామా పత్రాన్ని ఎవరికి పంపుతారు?**
1) గవర్నర్ 2) ముఖ్యమంత్రి
3) డిప్యూటీ స్పీకర్ 4) రాష్ట్రపతి

**3. కంటోన్మెంట్ చట్టాన్ని ఎప్పుడు చేశారు?**
1) 1924 2) 1960 3) 1952 4) 1920

**4. ఓటు హక్కు వయసుని 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించిన 61వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**
1) 1988 2) 1989 3) 1990 4) 1991

**5. భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాల్లో ఒకటైనా స్వతంత్ర న్యాయ శాఖ అనే అంశాన్ని ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?**
1) బ్రిటిష్ రాజ్యాంగం 2) ఐరిష్ రాజ్యాంగం
3) అమెరికా రాజ్యాంగం 4) కెనడా రాజ్యాంగం

**6. ముద్దాయి అయిన ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని నిర్బంధం చేయకూడదని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?**
1) ప్రకరణ 20 (1) 2) ప్రకరణ 20 (2)
3) ప్రకరణ 20 (3) 4) ప్రకరణ 22

**7. జాతీయ అత్యవసర పరిస్థితికి సంబంధించి కింది వ్యాఖ్యానాల్లో సరికానిది?**
1. జాతీయ అత్యవసర పరిస్థితిని దేశంలో ఏదేని కొంత ప్రాంతం వరకు మాత్రమే విధించే అవకాశం ఉంది
2. రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని విధించేందుకు ప్రధాని సలహా సరిపోతుంది. కేబినెట్ లిఖిత పూర్వక అనుమతి అవసరం లేదు.
1) 1 2) 2 3) రెండూ సరికాదు
4) రెండూ సరైనవి

**8. అవశిష్ట శాసన అధికారాల గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ?**
1) ప్రకరణ - 248 2) ప్రకరణ - 249
3) ప్రకరణ - 250 4) ప్రకరణ - 251

**9. చంపకం దొరై రాజన్ కేసు (1951)లో సుప్రీం కోర్టు పేర్కొన్న అంశాల్లో సరైంది?**
1. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలకు మధ్య సంఘర్షణ ఏర్పడితే ప్రాథమిక హక్కులే వర్తిస్తాయి
2. రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కులను సవరించడం కుదరదు
1) 1 2) 2 3) రెండూ సరైనవి 4) రెండూ సరికావు

**10. రాజ్యాంగ సవరణకు సంబంధించిన బిల్లుల అంశాల్లో సరైనవి?**
1. వీటిని రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి
2. వీటికి రాష్ట్రపతి ముందస్తు అనుమతి అవసరం
3. ఉభయ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు
1) 1, 2 2) 2, 3 3) అన్నీ సరైనవే 4) ఏదీ సరికాదు

**11. మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్?**
1) నరహరిరావు 2) కె.సి. నియోగి
3) సుకుమార్ సేన్ 4) ఎన్.కె. సింగ్

**12. కింది వారిలో రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవిని నిర్వహించిన వారు?**
1) ఎస్. రాధాకృష్ణన్, హమీద్ అన్సారీ
2) శంకర్ దయాళ్ శర్మ, ఎస్. రాధాకృష్ణన్
3) ఎస్. రాధాకృష్ణన్, ఆర్. వెంకట్రామన్
4) ఎస్. రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్

**13. 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా సవరించారు?**
1) 61వ రాజ్యాంగ సవరణ
2) 86వ రాజ్యాంగ సవరణ



3) 91వ రాజ్యాంగ సవరణ
4) 95వ రాజ్యాంగ సవరణ

**14. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసును ఎప్పుడు అఖిల భారత సర్వీసుగా చేశారు?**
1) 1950 2) 1963 3) 1966 4) 1972

**15. కింది వాటిలో సరైంది?**
1. రాజమన్నార్ కమిటీ నియామకం - 1969
2. ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం - 1983
3. సర్కారియా కమీషన్ నియామకం - 1973
1) 1 మాత్రమే 2) 1, 2 మాత్రమే
3) 2, 3 మాత్రమే 4) అన్నీ సరైనవి

**16. భారత ఆగంతక నిధికి సంబంధించి కింది వాటిలో సరైంది?**
1. ఆగంతక నిధి చట్టాన్ని 1950లో చేశారు
2. ఆగంతక నిధి రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఉంటుంది
3. ఆధికారపరమైన చెల్లింపులన్నీ ప్రభుత్వం ఆగంతక నిధి నుంచి చేస్తుంది
1) 1, 3 మాత్రమే 2) 2, 3 మాత్రమే
3) 3 మాత్రమే 4) ఏవీ సరికాదు

**17. రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తిని గవర్నర్‌గా నియమించాలంటే ఎంత వయసు ఉండాలి?**
1) 30 సంవత్సరాలు వచ్చి ఉండాలి
2) 35 సంవత్సరాలు నిండి ఉండాలి
3) 35 సంవత్సరాలు వచ్చి ఉండాలి
4) 30 సంవత్సరాలు నిండి ఉండాలి

**18. అంచనాల సంఘం గురించి కింది వాటిలో సరైంది?**
1. అంచనాల సంఘ సభ్యులందరూ రాజ్యసభకు చెందిన వారై ఉంటారు
2. అంచనాల సంఘ సభ్యుల పదవీకాలం రెండు సంవత్సరాలు
3. అంచనాల సంఘంలో మంత్రులు సభ్యులుగా ఉండకూడదు
1) 1, 3 మాత్రమే 2) 2, 3 మాత్రమే
3) 3 మాత్రమే 4) ఏవీ సరికాదు

**19. "కంటోన్మెంట్ ప్రాంతాల ఏర్పాటు అంశాన్ని ఏ జాబితాలో పేర్కొన్నారు?**
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట జాబితా

**20. సభా కార్యక్రమాలు నిర్వహించడానికి ఉండాల్సిన కోరం?**
1. సభలోని సభ్యులలో 3 శాతం (సభాధ్యక్షునితో కలిపి)
2. సభలోని సభ్యులలో 3శాతం (సభాధ్యక్షునితో కాకుండా)
3. సభలోని సభ్యులలో 10శాతం (సభాధ్యక్షునితో కలిపి)
4.సభలోని సభ్యులలో 3శాతం (సభాధ్యక్షునితో కాకుండా)

**21. పంచాయతీలలో సీట్ల రిజర్వేషన్ గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణ?**
1) 243 - సి 2) 243 - డి 3) 243 - ఇ 4) 243 - ఎఫ్

**22. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదటి ఛైర్మన్?**
1) H.K. కృపలానీ 2) M.C. సెతల్వాద్
3) H.J. కానియా 4) K.C. నియోగి

**23. రాజ్యాంగ నిర్మాణ సభ కేంద్ర రాజ్యాంగ కమిటీ ఛైర్మన్?**
1) B.R. అంబేద్కర్ 2) బాబూ రాజేంద్రప్రసాద్
3) వల్లభాయి పటేల్ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**24. అఖిల భారత సర్వీస్‌లు, కేంద్ర సర్వీస్‌లు, రాష్ట్ర సర్వీస్‌ల గురించి తెలిపే రాజ్యాంగ ప్రకరణలు (ప్రకరణ 308 నుంచి 314 వరకు) జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి వర్తించవని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?**
1) ప్రకరణ - 308 2) ప్రకరణ - 310
3) ప్రకరణ - 312 4) ప్రకరణ - 314

**25. రాష్ట్రపతి ఎన్నికలలో భాగం అయినప్పటికీ మహాభియోగ తీర్మానంలో భాగం కాని వారు?**
1) లోక్‌సభలో ఎన్నికైన సభ్యులు
2) రాజ్యాసభలో ఎన్నికైన సభ్యులు
3) రాష్ట్ర విధానసభ సభ్యులు
4) రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులు

**26. మొదటి లోక్‌సభ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?**
1) 1952 మే 11 2) 1952 మే 12
3) 1952 మే 13 4) 1952 మే 14

## ఏపీపీఎస్సీ ప్రత్యేకం

## ఇండియన్ పాలిటీ

**27. ఒకవేళ ప్రధానమంత్రి పార్లమెంట్ ఎగువ సభలోని సభ్యుడైతే?**
1) దిగువ సభలో బడ్జెట్ చర్చలలో మాట్లాడడానికి వీలు లేదు
2) ఎగువ సభలో మాత్రమే ప్రకటనలు ఇవ్వాలి
3) అవిశ్వాస తీర్మానంలో తనకు తాను అనుకూలంగా ఓటు వేయరాదు
4) ప్రధానమంత్రిగా ప్రమాణం చేసిన 6 నెలల వ్యవధిలో దిగువ సభ సభ్యుడిగా ఎన్నికవ్వాలి

**28. రాజ్యాంగంలోని ఏ ప్రకరణ న్యాయ సమీక్ష గురించి తెలుపుతుంది?**
1) ప్రకరణ - 12 2) ప్రకరణ - 13
3) ప్రకరణ - 14 4) ప్రకరణ - 15

**29. భారతదేశంలో అతి స్వల్పకాలం అమల్లో ఉన్న బ్రిటీష్ రాజ్యాంగ ప్రయోగం?**
1) భారత కౌన్సిల్ చట్టం - 1861
2) భారత కౌన్సిల్ చట్టం - 1892
3) భారత కౌన్సిల్ చట్టం - 1909
4) భారత ప్రభుత్వ చట్టం - 1919

**30. కింది వాటిలో ఏ హక్కును డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగానికి హృదయం, ఆత్మగా వర్ణించాడు?**
1) ఆస్తి హక్కు 2) సమానత్వపు హక్కు
3) మత స్వాతంత్ర్యపు హక్కు
4) రాజ్యాంగ పరిహారపు హక్కు

**31. భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?**
1) మొదటి రాజ్యాంగ సవరణ
2) 8వ రాజ్యాంగ సవరణ
3) 9వ రాజ్యాంగ సవరణ
4) 42వ రాజ్యాంగ సవరణ

**32. కింది వాటిలో ఏ హైకోర్టుకి అండమాన్ - నికోబార్ దీవుల భూభాగంపై భౌగోళిక అధికార పరిధి ఉంది?**
1) మద్రాసు 2) ఆంధ్రప్రదేశ్ 3) కోల్‌కతా 4) ఒడిషా

**33. రాష్ట్రపతితో ఎవరు ప్రమాణ స్వీకారం చేయిస్తారు?**
1) ఉప రాష్ట్రపతి
2) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి 4) ప్రధానమంత్రి


వీరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




**34. భారతదేశ శాసన నిర్మాణ ప్రక్రియలో భారతీయులకు మొదటిసారిగా ప్రాతినిథ్యం కల్పించిన చట్టం?**
1) భారత కౌన్సిల్ చట్టం - 1861
2) భారత కౌన్సిల్ చట్టం - 1892
3) భారత కౌన్సిల్ చట్టం - 1909
4) భారత కౌన్సిల్ చట్టం - 1919

**35. రాజ్యాంగ సవరణ పద్ధతిని ఏ దేశం నుంచి గ్రహించారు?**
1) ఆస్ట్రేలియా 2) బ్రిటన్
3) దక్షిణాఫ్రికా 4) అమెరికా

**36. 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం భారత రాజ్యాంగ ప్రవేశికకు చేర్చిన పదం?**
1) లౌకిక 2) సమగ్రత
3) సామ్యవాదం 4) పైవన్నీ

**37. భారత రాజ్యాంగ ప్రకరణ - 21లో తెలిపిన జీవించే హక్కు కింది హక్కుల్లో కూడా భాగం?**
1. వ్యక్తిగత గోప్యత హక్కు
2. పరిశుభ్రమైన వాతావరణ సౌలభ్య హక్కు
3. ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు
4. ఆరోగ్య హక్కు
1) పైవన్నీ 2) 1, 4 మాత్రమే
3) 2, 4 మాత్రమే 4) 1, 2, 4 మాత్రమే

**38. రాజ్యాంగ ప్రకరణ 45లో ఎన్ని సంవత్సరాలు నిండే వరకు పిల్లలకు విద్యా బోధన సమకూర్చడానికి రాజ్యం కృషి చేయాలి అని పేర్కొన్నారు?**
1) 7 2) 14 3) 6 4) 12

**39. అంతరాష్ట్ర మండలి ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?**
1) సర్కారియా కమిషన్ 2) రాజమన్నార్ కమిటీ
3) మొదటి పాలనా సంస్కరణల కమిషన్
4) పైవన్నీ

**40. భారతదేశం ఇతర దేశాలతో చేసుకునే అన్ని ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?**
1) పార్లమెంట్ 2) ప్రధానమంత్రి
3) రాష్ట్రపతి
4) ఒప్పందంలో ఉండే అంశాన్ని బట్టి మారుతుంది

**41. లోక్‌సభ మొదటిగా ఎప్పుడు ఏర్పాటైంది?**
1) 1952 ఫిబ్రవరి 17 2) 1952 మార్చి 17
3) 1952 ఏప్రిల్ 17 4) 1952 మే 17

**42. "జిల్లా ప్రణాళికా కమిటీని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?**
1) ప్రకరణ - 243 ZD 2) ప్రకరణ - 234 ZD
3) ప్రకరణ - 243 ZE 4) ప్రకరణ - 243 ZE

**43. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?**
1) పార్లమెంట్ 2) రాష్ట్రపతి
3) ప్రధానమంత్రి 4) అటార్నీ జనరల్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 10) 4 | 19) 1 | 28) 2 | 37) 1 |
| 2) 3 | 11) 2 | 20) 3 | 29) 3 | 38) 3 |
| 3) 1 | 12) 1 | 21) 2 | 30) 4 | 39) 4 |
| 4) 2 | 13) 3 | 22) 1 | 31) 1 | 40) 3 |
| 5) 3 | 14) 3 | 23) 4 | 32) 3 | 41) 3 |
| 6) 3 | 15) 1 | 24) 1 | 33) 2 | 42) 1 |
| 7) 2 | 16) 3 | 25) 3 | 34) 1 | 43) 2 |
| 8) 1 | 17) 2 | 26) 3 | 35) 3 | |
| 9) 1 | 18) 3 | 27) 3 | 36) 4 | |

జనరల్ స్టడీస్

పాలిటీ

COLLECTED BY CHEYUTHA FOUNDATION

భారత రాజ్యాంగంలోని III వ భాగంలో 12 నుంచి 35 వరకు ఉన్న నిబంధనల్లో ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. ఇవి న్యాయార్హమైనవి (న్యాయస్థానాల ద్వారా కాపాడుకోవచ్చు). ప్రాథమిక హక్కుల్లో కొన్ని భారతీయులతోపాటు విదేశీయులకు కూడా వర్తిస్తాయి. ప్రాథమిక హక్కులు పార్లమెంట్, ప్రభుత్వం, న్యాయస్థానాల మధ్య వివాదాలకు, ఆధిపత్యానికి, రాజ్యాంగ సవరణలకు కారణమయ్యాయి.

# రాజ్యాంగానికి ప్రాణం లాంటి హక్కు..?



రచయిత:
ఎం. భాస్కర్ రాజు
విషయ నిపుణులు

### ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చే నాటికి 7 ప్రాథమిక హక్కులు ఉన్నాయి. అయితే 1978లో 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించి 300 - A నిబంధనలో చట్టబద్ధ హక్కుగా చేర్చారు. దీని ద్వారా ప్రభుత్వానికి ఈ హక్కును సులభంగా సవరించడానికి అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ప్రాథమిక హక్కుల సంఖ్య 6 కు తగ్గిపోయింది.

భారత రాజ్యాంగంలోని 12వ నిబంధన రాజ్యం అనే పదానికి అర్థాన్ని వివరిస్తుంది. 13వ నిబంధన శాసనం అంటే ఏమిటో విశదీకరిస్తుంది. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా చేసే చట్టాలు చెల్లవు అని తెలుపుతోంది. 33వ నిబంధన ద్వారా ప్రాథమిక హక్కులను వర్తింపచేయడంలో సైన్యం, పోలీస్, ఇంటెలిజెన్స్, కౌంటర్ ఇంటెలిజెన్స్, టెలీకమ్యూనికేషన్స్ మొదలైన వర్గాలకు సంబంధించి పార్లమెంట్ పరిమితులను విధించగలదు. 34వ నిబంధన ప్రకారం సైనిక శాసనం, లేదా మార్షల్ లా అమల్లో ఉంటే ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించవచ్చు. 35వ నిబంధన ప్రకారం ప్రాథమిక హక్కులను సవరించే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంది.

### సమానత్వపు హక్కు

- రాజ్యాంగంలోని 14 నుంచి 18 వరకు ఉన్న నిబంధనలు సమానత్వపు హక్కును వివరిస్తాయి.
- 14వ నిబంధన చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందని, చట్టం అందరికీ సమాన రక్షణ కల్పిస్తుందని తెలియజేస్తుంది.
- 15వ నిబంధన పబ్లిక్ స్థలాలను వినియోగించుకోవడంలో మతం, జాతి, కులం, లింగ, జన్మస్థలం అనే 5 రకాల వివక్షలను నిషేధించింది. అయితే ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా చేసిన మొదటి రాజ్యాంగ సవరణలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు లేదా షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధి కోసం ప్రత్యేక సౌకర్యాలు, మినహాయింపులు కల్పించవచ్చని పేర్కొంది. అదేవిధంగా 2005లో చేసిన 93వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మైనారిటీ సంస్థలు మినహా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థలన్నింటిలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు లేదా షెడ్యూల్డ్ కులాలు, తెగలకు కొన్ని మినహాయింపులు లేదా సదుపాయాలు కల్పించవచ్చు.
- 16వ నిబంధన ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని మతం, జాతి, కులం, లింగం, వంశం, జన్మస్థలం, నివాసస్థానం అనే 7 రకాల వివక్షలను చూపకూడదని పేర్కొంది.
- 17వ నిబంధన ప్రకారం అంటరానితనం నిషేధం. అయితే ఇది అమల్లోకి రావడానికి పార్లమెంట్ చట్టం చేయాల్సి ఉంటుంది. కాబట్టి పార్లమెంట్ 'అస్పృశ్యతా నేరచట్టం 1955'ని రూపొందించింది. తర్వాత దీన్ని 'పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1976'గా మార్పు చేశారు. అంతేకాకుండా షెడ్యూల్డ్ కులాలు, తెగల హక్కులను సమర్థంగా కాపాడటానికి, వారిపై జరిగే దాడులను అరికట్టడానికి 'అకృత్యాల నిరోధక చట్టం 1989'ని అమలు చేస్తున్నారు.
- 18వ నిబంధన సైనిక, విద్యాపరమైన బిరుదులు మినహా ఇతర బిరుదులు స్వీకరించడాన్ని నిషేధించింది. (1954 నుంచి జారీ చేస్తున్న భారతరత్న, పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ లాంటి పురస్కారాలను వారి సేవలకు గుర్తింపుగా ఇస్తారు. వాటిని పేరుకు ముందుగాని, చివరగాని వాడుకోకూడదు.)

### స్వేచ్ఛా హక్కు

- అనేక వివాదాలకు కారణమైన ఈ హక్కు గురించి రాజ్యాంగంలోని 19 నుంచి 22 వరకు ఉన్న నిబంధనల్లో వివరించారు.
- 19వ నిబంధన ప్రకారం 6 రకాల స్వేచ్ఛలు కల్పించారు. వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటన స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశం కావడం, సంస్థలు, సంఘాలు ఏర్పాటు చేసుకోవడం, సంచరించే స్వేచ్ఛ, స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవడం, నచ్చిన వృత్తిని స్వీకరించే స్వేచ్ఛ ప్రజలకు కల్పించారు.
- 20వ నిబంధన నేరం - శిక్ష నుంచి రక్షణ పొందే హక్కును వివరిస్తుంది. నేరం జరిగిన సమయంలో అమల్లో ఉన్న చట్టం ప్రకారమే శిక్షలు విధించాల్సి ఉంటుంది. ఒక నేరానికి ఒకటి కంటే ఎక్కువసార్లు శిక్షించకూడదు. తనకు వ్యతిరేకంగా తానే సాక్ష్యం చెప్పాలని నిందితుడిని ఒత్తిడి చేయకూడదు.
- 21వ నిబంధన వ్యక్తి ప్రాణం, స్వేచ్ఛల రక్షణకు సంబంధించింది. చట్టం నిర్ధారించిన పద్ధతిలో తప్ప ఇతర ఏ పద్ధతిలోనూ వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు హాని కలిగించకూడదు. (రాజ్యాంగంలో అతి చిన్న నిబంధన, దీన్ని అత్యవసర పరిస్థితుల్లో కూడా రద్దు చేయడానికి ప్రభుత్వానికి అధికారం లేదు.)
- 21(A) నిబంధనను 2002లో 86వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు. దీని ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత.
- 22వ నిబంధన అరెస్టు, నిర్బంధాల నుంచి నిందితులకు రక్షణ కల్పిస్తుంది. అరెస్టు చేయడానికి లేదా నిర్బంధించడానికి ఉన్న కారణాలను సంబంధిత వ్యక్తికి తెలియజేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా న్యాయస్థానంలో తన తరపున స్వయంగా వాదించుకోవడానికి లేదా న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే హక్కు నిందితుడికి ఉంటుంది. అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల లోపల సమీపంలోని కోర్టులో హాజరుపరచాలి.

### పీడన నిరోధక హక్కు

- రాజ్యంగంలోని 23, 24 నిబంధనలు వ్యక్తి హోదా, ఆత్మ గౌరవాన్ని పెంచి, దోపిడీకి గురికాకుండా చూడటానికి పొందుపరిచారు. అయితే ఇవి అమల్లోకి రావడానికి పార్లమెంట్ చట్టం చేయాల్సి ఉంటుంది.
- 23వ నిబంధన ప్రకారం చట్ట విరుద్ధంగా మనుషులను అమ్మడం, కొనడం, వెట్టిచాకిరి, నిర్బంధంగా పనిచేయించడం, వ్యభిచారం, దేవదాసి లేదా జోగిని పద్ధతులు నిషేధం. దీనికోసం పార్లమెంట్ అనేక చట్టాలు చేసింది. **ఉదా:** వెట్టిచాకిరి నిషేధ చట్టం 1976, అనైతిక కార్యకలాపాల నిషేధ చట్టం 1976 మొదలైనవి.
- 24వ నిబంధన ప్రకారం 14 సంవత్సరాల్లోపు వయసు ఉన్న పిల్లలతో కర్మాగారాలు, గనులు, ఇతర ప్రమాదకరమైన ఉత్పత్తులకు సంబంధించిన పనులు చేయించడం నిషేధం. దీనికి అనుగుణంగా పార్లమెంట్ అనేక చట్టాలు చేసింది. ఉదాహరణకు ఫ్యాక్టరీల చట్టం 1948, గనుల చట్టం 1952, బాలకార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టం 1986 మొదలైనవి.

### మత స్వాతంత్ర్యపు హక్కు

- రాజ్యాంగంలో 25 నుంచి 28 వరకు ఉన్న నిబంధనలు మత స్వాతంత్ర్యపు హక్కును వివరిస్తాయి. ప్రభుత్వ పరిపాలనలో మత ప్రమేయం ఉండదు. అయితే అన్ని మతాలను సమానంగా ఆదరిస్తుంది. సహాయం చేస్తుంది.
- 25వ నిబంధన ప్రకారం ప్రజలు తమ అంతరాత్మ ఆదేశం ప్రకారం తమకు ఇష్టమైన మత విశ్వాసాన్ని స్వీకరించడానికి, అనుసరించడానికి, ప్రచారం చేసుకోవడానికి హక్కు ఉంది. ఇతర మతాల వారిని బలవంతంగా తమ మతంలోకి చేర్చుకునే హక్కు లేదు.
- మత సంస్థలను స్థాపించుకోవడానికి, అవి స్థిర చర ఆస్తులను కలిగి ఉండటానికి హక్కు ఉందని 26వ నిబంధన తెలియజేస్తుంది.
- 27వ నిబంధన మతం పేరుతో పన్నులు వసూలు చేయడాన్ని నిషేధించింది. అయితే ఫీజులు లేదా ఛార్జీలు వసూలు చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదు.
- 28వ నిబంధన ప్రకారం ప్రభుత్వ నిధులతో నిర్వహించే విద్యా సంస్థల్లో మతబోధ చేయడం నిషేధం.

### సాంస్కృతిక, విద్యా విషయక హక్కు

- రాజ్యాంగంలోని 29, 30 నిబంధనల ద్వారా మత, భాషాపరమైన అల్ప సంఖ్యాకులు తమ మతాన్ని, భాషను, లిపిని, సంస్కృతిని కాపాడుకోవడానికి, అభివృద్ధి చేసుకోవడానికి ప్రత్యేకంగా ఈ హక్కును కల్పించారు.
- 29వ నిబంధన ప్రకారం ఏ వర్గం వారైనా తమ భాష, లిపి, సంస్కృతిని కాపాడుకోవడానికి, అభివృద్ధి చేసుకోవడానికి హక్కు ఉంది. అదే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న లేదా ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో మతం, జాతి, కులం, భాష లాంటి కారణాలతో ప్రవేశం నిరాకరించకూడదు.
- 30వ నిబంధన ప్రకారం తమ మతం లేదా భాషా ప్రాతిపదికపై అల్ప సంఖ్యాక వర్గాలు ప్రత్యేక విద్యా సంస్థలను స్థాపించి నిర్వహించుకోవచ్చు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడంలో వివక్ష చూపకూడదు.

### ఆస్తి హక్కు

- 31వ నిబంధనను ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు.

### రాజ్యాంగ పరిరక్షణ హక్కు

- రాజ్యాంగంలోని 32వ నిబంధన రాజ్యాంగ పరిరక్షణ హక్కును తెలియజేస్తుంది. ఇది ఇతర ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించే హక్కు. అందుకే డా. బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగ పరిరక్షణ హక్కును 'రాజ్యాంగానికి ప్రాణం, హృదయం' అని వర్ణించారు.
- 32వ నిబంధన ప్రకారం ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే నేరుగా సుప్రీంకోర్ట్‌ను ఆశ్రయించవచ్చు. సుప్రీంకోర్ట్ హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియోరరి, కో - వారెంటో అనే 5 రకాల రిట్లను జారీచేయడం ద్వారా ప్రాథమిక హక్కులను రక్షించగలదు. (226వ నిబంధన ప్రకారం హైకోర్టులు ప్రాథమిక హక్కుల రక్షణ కోసం రిట్లను జారీ చేయగలవు).
- పైన తెలిపిన ప్రాథమిక హక్కులు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు, వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరోధిస్తాయి. అయితే ప్రాథమిక హక్కులు పొందడంలో దుర్వినియోగం కాకూడదనే ఉద్దేశంతో వీటిపై అనేక పరిమితులు విధించారు.

## నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో భారతీయులకు పౌరహక్కులు కల్పించాలని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ / బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మొదటి భారతీయుడు?
   1) రాజా రామ్మోహన్‌రాయ్
   2) కందుకూరి వీరేశలింగం
   3) దాదాభాయ్ నౌరోజీ 4) మహదేవ్ గోవింద్ రనడే
2. అతి ప్రాచీనమైన రిట్ ఏది?
   1) హెబియస్ కార్పస్ 2) మాండమస్
   3) ప్రొహిబిషన్ 4) కో-వారెంటో
3. ప్రాథమిక హక్కుల నుంచి తొలగించిన రాజ్యాంగ నిబంధన/ నిబంధనలు?
   A. 19వ నిబంధనలోని క్లాజ్ (1)f
   B. 31వ నిబంధన
   C. 29వ నిబంధన D. 13వ నిబంధన
   1) A, B, C సరైనవి 2) B, C, D సరైనవి
   3) A, B సరైనవి 4) అన్నీ సరైనవి
4. కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| a. రిట్లు | i. 15వ నిబంధన |
| b. 5 రకాల వివక్షలపై నిషేధం | ii. 32వ నిబంధన |
| c. బాలకార్మిక వ్యవస్థ నిషేధం | iii. 21వ నిబంధన |
| d. జీవించే హక్కు | iv. 24వ నిబంధన |

   1) a-ii, b-iii, c-i, d-iv
   2) a-ii, b-i, c-iv, d-iii
   3) a-ii, b-iv, c-iii, d-i
   4) a-iv, b-iii, c-i, d-ii
5. సమానత్వపు హక్కులోని 14వ నిబంధన ప్రకారం 'అందరూ సమానులే' అనే నిబంధన నుంచి, కింది వారిలో 361వ నిబంధన ఎవరికి మినహాయింపులను కల్పించింది?
   a. రాష్ట్రపతి b. ప్రధానమంత్రి
   c. రాష్ట్ర గవర్నర్ d. లోక్‌సభ స్పీకర్
   1) a, b సరైనవి 2) a, d సరైనవి
   3) a మాత్రమే సరైంది 4) a, c సరైనవి
6. సుప్రీంకోర్ట్ అధికారాలకు భంగం కలగకుండా ఒక చట్టం ద్వారా స్థానిక, జిల్లా కోర్టులకు కూడా రిట్లు జారీచేసే అధికారాన్ని పార్లమెంట్ కల్పించవచ్చని తెలిపే రాజ్యాంగ నిబంధన?
   1) 32 (1) 2) 32 (2) 3) 32 (3) 4) 32 (5)
7. మహిళలు, బాలల సంక్షేమం కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం కాదని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?
   1) 16 (3) 2) 15 (2) 3) 15 (4) 4) 15 (3)
8. మతపరమైన, భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాలు తమ భాష, లిపి, సంస్కృతి పరిరక్షణకు, అభివృద్ధికి విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకునే హక్కును కల్పించిన రాజ్యంగ నిబంధన ఏది?
   1) 25వ నిబంధన 2) 30వ నిబంధన
   3) 29వ నిబంధన 4) 27వ నిబంధన
9. భారత రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పటికీ ప్రాథమిక హక్కుల్లో రద్దుకాని రాజ్యాంగ నిబంధనలు?
   1) 20, 21 2) 19, 20 3) 19, 21 4) 21, 22
10. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా విద్యాహక్కును ప్రాథమిక హక్కుగా మార్చారు?
   1) 89వ రాజ్యాంగ సవరణ చట్టం 2003
   2) 85వ రాజ్యాంగ సవరణ చట్టం 2002
   3) 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002
   4) 84వ రాజ్యాంగ సవరణ చట్టం 2001
11. ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది ఏ నిబంధన/ నిబంధనలను అమలు చేయడానికి పార్లమెంట్ చట్టం చేయాల్సి ఉంటుంది?
   1) 17 2) 23 3) 24 4) పైవన్నీ
12. 368వ నిబంధన ప్రకారం పార్లమెంట్ చేసే రాజ్యాంగ సవరణ చట్టాలు కూడా 13వ నిబంధనలోని శాసనం లేదా చట్టం పరిధిలోకి వస్తాయని ఏ కేసులో సుప్రీంకోర్ట్ తీర్పు చెప్పింది?
   1) కేశవానందభారతి vs కేరళ ప్రభుత్వం
   2) గోలక్‌నాథ్ vs పంజాబ్ ప్రభుత్వం
   3) ఇందిరాసహాని vs కేంద్ర ప్రభుత్వం
   4) శంకరీప్రసాద్ vs కేంద్ర ప్రభుత్వం
13. ఏ వ్యక్తినీ తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని బలవంతం చేయకూడదని తెలిపే రాజ్యాంగ నిబంధన?
   1) 20 (1) 2) 20 (2)
   3) 20(3) 4) 21 A
14. రాజ్యాంగంలోని 18 (2) వ నిబంధన కింది ఏ అంశాన్ని తెలియజేస్తుంది?
   1) భారత పౌరులు విదేశీ బిరుదులను స్వీకరించకూడదు
   2) భారత పౌరులు విదేశీ బిరుదులను స్వీకరించవచ్చు
   3) రాష్ట్రపతి అనుమతితో విదేశీ బిరుదులను స్వీకరించవచ్చు 4) ఏదీకాదు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1 | 4-2 | 7-4 | 10-3 | 13-3 |
| 2-1 | 5-4 | 8-2 | 11-4 | 14-1 |
| 3-3 | 6-3 | 9-1 | 12-1 | |

# విదేశీయులకు కూడా వర్తించే ప్రాథమిక హక్కు ఏది?

COLLECTED BY CHEYUTHA FOUNDATION

## ఇండియన్ పాలిటీ

1. భారత రాజ్యాంగ ప్రవేశిక?
   1) భారత రాజ్యాంగానికి మూలం
   2) పార్లమెంట్ సవరించలేదు
   3) సాధించాల్సిన ఆశయాలను సూచిస్తుంది
   4) రాజ్యాంగంలో భాగం కాదు
2. రాజ్యాంగ ప్రవేశికకు 'లౌకిక' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
   1) 32వ 2) 39వ
   3) 42వ 4) 44వ
3. భారతదేశంలోని ఒక రాష్ట్ర సరిహద్దుని మార్చే ప్రక్రియ ఏ ప్రకరణలో ఉంది?
   1) 1 2) 2 3) 3 4) 4
4. న్యాయ సమీక్ష అధికారానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) న్యాయ సమీక్ష అనేది భారత రాజ్యాంగంలోని మౌలిక స్వరూపం
   2) బ్రిటన్‌లోని ఉన్నత న్యాయస్థానానికి న్యాయ సమీక్షాధికారం లేదు
   3) Marbury Vs Madsion అనే కేసు న్యాయ సమీక్ష విధానానికి మాతృక
   4) భారత న్యాయస్థానాలకున్న న్యాయ సమీక్షాధికారం అపరిమితమైంది
5. ఒక రాష్ట్ర గవర్నర్‌ను ఎవరి సలహాపై రాష్ట్రపతి తొలగిస్తారు?
   1) కేంద్ర క్యాబినేట్ సలహాపై
   2) లోకాయుక్త సలహాపై
   3) అడ్వకేట్ జనరల్ సలహాపై
   4) రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాపై
6. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై నియమించిన సర్కారియా కమిషన్ (1983 - 87) చేసిన సూచనల్లో సరి కానిది?
   1) ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేముందు అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలించిన తరవాత చివరి మార్గంగా రాజ్యాంగ ప్రకరణ 356ను ఉపయోగించాలి
   2) ఒక రాష్ట్ర బిల్లును రాష్ట్రపతి ఆమోదించకపోతే దానికి గల కారణాలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి తెలపాలి
   3) రాష్ట్ర శాసన సభలో మెజారిటీ ఉన్నంతకాలం ఆ ప్రభుత్వాన్ని గవర్నర్ రద్దు చేయరాదు
   4) పన్నులకు సంబంధించిన అవశిష్ట అధికారాలు ఉమ్మడి జాబితాలో ఉండాలి.
7. జాతీయ మహిళల కమిషన్‌కి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1) జాతీయ మహిళల కమిషన్ చట్టం - 1990 ప్రకారం దీనిని 1992లో ఏర్పాటు చేశారు
   2) ఈ కమిషన్‌కి ఒక ఛైర్ పర్సన్, అయిదుగురు సభ్యులను కేంద్రం నియమిస్తుంది
   3) సభ్యుల్లో కనీసం ఒక ఎస్సీ , ఒక ఎస్టీ సభ్యులు ఉండాలి.
   4) ఛైర్ పర్సన్, ఇతర సభ్యులను రాష్ట్రపతి తొలగిస్తారు
8. కింది వాటిలో సరైంది?
   1. 1961లో జాతీయ సమగ్రతా మండలి ఏర్పడింది. దీనికి అధ్యక్షుడు కేంద్ర హోంశాఖ మంత్రి
   2. 1992లో జాతీయ మత సామరస్య సంస్థ ఏర్పడింది. ఇది కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నియంత్రణలో పనిచేస్తుంది
   1) 1 2) 2
   3) రెండూ సరైనవే 4) రెండూ కావు
9. భారతదేశంలో నివశించే విదేశీయులకు వర్తించే ప్రాథమిక హక్కు?
   1) భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా సంచరించి స్థిర నివాసం ఏర్పరచుకొనే స్వేచ్ఛ
   2) ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో భారతీయులతో సమాన అవకాశం
   3) జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ
   4) పైవేవీ వర్తించవు
10. ఒక ప్రభుత్వ అధికారి విధులను విస్మరిస్తే అతడికి విధులు నిర్వహించాల్సిందిగా ఉన్నత న్యాయస్థానం జారీ చేసే రిట్?
    1) మాండమస్ 2) కో- వారంటో
    3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరి
11. భారతదేశ పౌరసత్వ హక్కును నియంత్రించే అధికారం ఎవరికి ఉంది?
    1) క్యాబినేట్ 2) సుప్రీంకోర్టు
    3) పార్లమెంట్ 4) ఎవరికీ లేదు
12. భారతదేశంలో జాతి వివక్షతను ప్రత్యేకంగా నిషేధించే రాజ్యాంగ ప్రకరణలు ఏవి?
    1) 14, 15 2) 15, 16
    3) 16, 17 4) 17, 18
13. ఏ స్వేచ్ఛపై దేశ భద్రత కారణం మీద సహేతుక పరిమితులు విధించవచ్చు?
    1) వాక్కు, భావ ప్రకటన 2) సంచార స్వేచ్ఛ
    3) సంస్థ / సంఘం 4) శాంతియుత సమావేశం
14. అత్యవసర పరిస్థితి ప్రకటించిన వెంటనే ఏ ప్రకరణ తనంతట తానే తాత్కాలికంగా రద్దవుతుంది?
    1) 14 2) 19 3) 21 4) 32

**వీరంరెడ్డి గోపీకృష్ణ**
డైరెక్టర్,
జీ. కె. పబ్లికేషన్స్



15. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం దేని ఆధారంగా ఒక వర్గాన్ని అల్ప సంఖ్యాక వర్గంగా ప్రకటిస్తారు?
    1) మతం, జాతి రెంటిలో ఏదైనా
    2) మతం, భాష రెంటిలో ఏదైనా
    3) భాష, కులం రెంటిలో ఏదైనా 4) మతం
16. కింది ప్రాథమిక హక్కుల్లో దేనిని అత్యవసర పరిస్థితిలో తాత్కాలికంగా రద్దు చేయకూడదు?
    1) ప్రకరణ 19 కింద ఉన్న 6 స్వేచ్ఛలు
    2) ప్రకరణలు 32, 226ల కింద ఉన్న రాజ్యాంగ పరిహారపు హక్కు
    3) ప్రకరణలు 20, 21ల కింద ఉన్న హక్కులు
    4) ప్రకరణలు 21, 22ల కింద ఉన్న హక్కులు
17. స్వతంత్ర భారత మొదటి న్యాయశాఖా మంత్రి?
    1) జవహర్‌లాల్ నెహ్రూ 2) బి.ఆర్. అంబేద్కర్
    3) అబుల్ కలాం ఆజాద్ 4) వల్లభాయ్ పటేల్
18. భారత రాష్ట్రపతికి ఉన్న ఆర్డినెన్స్ జారీ అధికారం దేనిలో భాగం?
    1) రాజ్యాంగాధికారం 2) కార్య నిర్వహణాధికారం
    3) శాసనాధికారం 4) అర్ధ న్యాయాధికారం
19. భారత రాజ్యాంగం ప్రకారం యుద్ధం లేదా శాంతిని ప్రకటించే అధికారం ఎవరికి ఉంది?
    1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
    3) పార్లమెంట్ 4) రక్షణ మంత్రి
20. భారతదేశం వంటి దేశాలకు సరిపడే ఉత్తమ సమాఖ్య నమూనా?
    1) కేంద్రీకృత సమాఖ్య 2) సహకార సమాఖ్య
    3) బేర సమాఖ్య 4) విరుద్ధ సమాఖ్య
21. 'సమాఖ్య' అనే పదం దేనిని సూచిస్తుంది?
    1) అధికార సమ్మేళనం 2) అధికార విభజన
    3) అధికార వేర్పాటు 4) ఏదీ కాదు
22. ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో ఎప్పుడు చేర్చారు?
    1) 1972 2) 1975 3) 1976 4) 1978
23. శాసన ప్రతిపాదనలను ఎవరి ద్వారా రాష్ట్రపతికి తెలపాలని భారత రాజ్యాంగం నిర్దేశించింది?
    1) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి
    2) న్యాయమంత్రి
    3) లోక్‌సభ స్పీకర్& రాజ్యసభ ఛైర్మన్
    4) ప్రధానమంత్రి
24. కేంద్ర మంత్రుల జీత భత్యాలను ఎలా నిర్ణయిస్తారు?
    1) క్యాబినెట్ సచివాలయం ద్వారా
    2) ఆర్థిక మంత్రాలయం ద్వారా
    3) పార్లమెంట్ ద్వారా
    4) పార్లమెంట్ వ్యవహారాల మంత్రాలయం ద్వారా
25. కేంద్ర కార్య నిర్వాహక అధికారం ఎవరిది?
    1) ప్రధానమంత్రి 2) కేంద్ర మంత్రిమండలి
    3) కేంద్ర క్యాబినేట్ 4) భారత రాష్ట్రపతి
26. ఏ క్యాబినెట్ కమిటీని 'సూపర్ క్యాబినెట్'గా అభివర్ణిస్తారు?
    1) పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ
    2) రాజకీయ వ్యవహారాల కమిటీ
    3) ఆర్థిక వ్యవహారాల కమిటీ
    4) నియామకాల కమిటీ
27. లోక్‌సభ సచివాలయం ఎవరి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంటుంది?
    1) లోక్‌సభ స్పీకర్ 2) ప్రధానమంత్రి కార్యాలయం
    3) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
    4) గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
28. ఏ విషయంలో రాజ్యసభకు లోక్‌సభతో సమాన అధికారం ఉంటుంది?
    1) ప్రభుత్వాన్ని తొలగించడంలో
    2) కోత తీర్మానాలు చేయడంలో
    3) నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటులో
    4) రాజ్యాంగాన్ని సవరించడంలో
29. ఒక రాజ్యసభ సభ్యుడిని ఆ సభకు డిప్యూటీ ఛైర్మన్‌గా ఎవరు ఎంపిక చేస్తారు?
    1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
    3) రాజ్యసభ 4) రాజ్యసభ, లోక్‌సభ
30. ఒక బిల్లును ద్రవ్య బిల్లు అని ఎవరు నిర్ణయిస్తారు?
    1) రాష్ట్రపతి 2) ఆర్థికమంత్రి
    3) లోక్‌సభ స్పీకర్ 4) రాజ్యసభ ఛైర్మన్
31. ప్రజా పద్దుల సంఘం ఛైర్మన్‌ను ఎవరు నియమిస్తారు?
    1) లోక్‌సభ స్పీకర్ 2) రాజ్యసభ ఛైర్మన్
    3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి
32. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ఏవిధంగా పెంచవచ్చు?
    1) రాజ్యాంగ సవరణ ద్వారా
    2) పార్లమెంట్ చట్టం చేయడం ద్వారా
    3) రాష్ట్రపతి ఆదేశం ద్వారా
    4) సుప్రీంకోర్టు కొలీజియం ద్వారా
33. ఎవరి సిఫారసులు లేకుండా ఎన్నికల కమిషనర్‌ని పదవి నుంచి తొలగించలేరు?
    1) రాష్ట్రపతి 2) పార్లమెంట్
    3) సుప్రీంకోర్టు
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
34. ఎన్నికల జాబితా తయారీ ఎవరి బాధ్యత ?
    1) పార్లమెంట్ 2) రాష్ట్రపతి
    3) రాష్ట్ర ప్రభుత్వం 4) ఎన్నికల సంఘం
35. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
    1) రాష్ట్రపతి 2) గవర్నర్
    3) రాష్ట్ర శాసన సభ 4) పార్లమెంట్
36. భారతదేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1687 2) 1801
    3) 1799 4) 1887
37. కింది వాటిలో దేనికి సంబంధించి భారత రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధన లేదు?
    1) ఆర్థిక సంఘం
    2) అంతర్ రాష్ట్ర మండలి
    3) నూతన అఖిల భారత సర్వీసు
    4) జాతీయాభివృద్ధి మండలి
38. భారత ప్రభుత్వ ప్రధాన న్యాయాధికారి ఎవరు?
    1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    2) కేంద్ర న్యాయశాఖా మంత్రి
    3) ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    4) భారత అటార్నీ జనరల్
39. భారత పార్లమెంటరీ వ్యవస్థ ప్రవేశపెట్టిన వినూత్న చర్చా ప్రక్రియ? (0. ours)
    1) ప్రశ్నా సమయం 2) శూన్య సమయం
    3) తీర్మానాలు 4) అధ్యక్షుని ప్రసంగం
40. ఆర్థిక అత్యవసర సమయంలో రాష్ట్ర శాసన సభ ఆమోదించిన ద్రవ్య బిల్లులు ఎవరి పరిశీలనకు రిజర్వ్ చేస్తారు?
    1) గవర్నర్ 2) ప్రధానమంత్రి
    3) పార్లమెంట్ 4) రాష్ట్రపతి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 9. 3 | 17. 2 | 25. 4 | 33. 4 |
| 2. 3 | 10. 1 | 18. 3 | 26. 2 | 34. 4 |
| 3. 3 | 11. 3 | 19. 1 | 27. 1 | 35. 2 |
| 4. 4 | 12. 2 | 20. 2 | 28. 4 | 36. 1 |
| 5. 1 | 13. 1 | 21. 2 | 29. 3 | 37. 4 |
| 6. 4 | 14. 2 | 22. 3 | 30. 3 | 38. 4 |
| 7. 4 | 15. 2 | 23. 4 | 31. 1 | 39. 2 |
| 8. 2 | 16. 3 | 24. 3 | 32. 2 | 40. 4 |



### నిద్రలేమి సమస్య తొలగాలంటే..

నిద్రలేమి సమస్యను తొలగించుకోవాలంటే.. 1.ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడంతోపాటు, ఒకే వేళకు లేవాలి. 2.నిద్రకు గంట ముందు నుంచే ఇంట్లో తక్కువ కాంతి ఉండేలా చూసుకోవాలి. మొబైల్, టీవీ స్క్రీన్‌లను చూడొద్దు. 3.పడక గదిలో చల్లటి వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలి. 4.నిద్రకు ఉపక్రమించే ముందు కాఫీ లాంటి కెఫెన్ పదార్థాలు తీసుకోవద్దు. 5.నిద్ర రాకపోతే, ఫోన్ చేతిలోకి తీసుకోకుండా కళ్లు మూతలు పడేవరకూ పుస్తకం చదవండి.

– మాథ్యూ వాకర్,
న్యూరో సైన్స్ ప్రొఫెసర్



### పనిలో ఉత్సాహం తగ్గకూడదంటే..

లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళిక ఎంత ముఖ్యమో, రోజులు గడిచేకొద్దీ ఆరంభంలో ఉన్న ఉత్సాహం ఆవిరి కాకుండా పని చేయడమూ అంతే అవసరం. అందుకోసం లక్ష్యసాధన దిశగా మీ పనితీరును కొలవ గలిగే స్పష్టమైన మైలురాళ్లను నిర్దేశించుకోండి. ఒక్కో మైలురాయిని నిర్దేశిత సమయంలో చేరుకోగానే ఆనందంగా వేడుక చేసుకోండి. దీనివల్ల తర్వాతి దశను పూర్తి చేయడానికి నూతనోత్సాహంతో పనిచేస్తారు. ఒకవేళ అనుకున్న సమయంలో ఆ ప్రక్రియను పూర్తి చేయలేకపోతే మీ పనితీరును సమీక్షించుకుని అవసరమైన మార్పులు చేసుకోండి.

– బాలు గొరడె, ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు

# ఆర్టికల్ 35 (ఎ)లో ఉన్న అంశాలు..?

## ఇండియన్ పాలిటీ

**జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం**



ఏరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్


**1. కింది వ్యాఖ్యానాల్లో సరైంది?**

1. పార్లమెంట్ ఉభయ సభలు జాతీయ అత్యవసర పరిస్థితి విధింపును ప్రత్యేక మెజారిటీతో, రాష్ట్రపతి పాలన ప్రకటనను సాధారణ మెజారిటీతో ఆమోదించాలి.
2. పార్లమెంట్ ఉభయ సభలు జాతీయ అత్యవసర పరిస్థితి విధింపును నెల రోజుల్లో, రాష్ట్రపతి పాలన ప్రకటనను రెండు నెలల్లో ఆమోదించాలి.

1) 1 2) 2
3) రెండూ సరైనవి 4) రెండూ సరికావు

**2. రాష్ట్రపతి నియమించే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కి సంబంధించి కిందివాటిలో సరికానిది?**

1. కేంద్ర ప్రభుత్వ జమా ఖర్చులను ఆడిట్ చేస్తారు. ఆ ఆడిట్ రిపోర్టులను రాష్ట్రపతికి పంపిస్తారు
2. రాష్ట్ర ప్రభుత్వ జమా ఖర్చులను ఆడిట్ చేసే అధికారం ఇతనికి లేదు
3. ప్రత్యేక సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వ జమా ఖర్చులు ఆడిట్ చేస్తే ఆ ఆడిట్ రిపోర్టులను కూడా రాష్ట్రపతికి పంపిస్తారు
4. ఆడిట్ రిపోర్టుల గురించి రాజ్యాంగ ప్రకరణ - 151 తెలియజేస్తుంది

1) పైవన్నీ సరి కాదు 2) 2
3) 3, 4 4) 2, 3

**3. కింది వారిలో నిర్ణయాత్మక ఓటు ఎవరికి ఉంటుంది?**

1) లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్
2) రాజ్యసభ ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్
3) లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్
4) పైవారందరికీ

**4. షెడ్యూల్డ్ తెగల సలహా మండలిలో 20 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఎంతమంది రాష్ట్ర శాసన సభకు చెందిన షెడ్యూల్డ్ తెగలవారు?**

1) 1/2 వంతు 2) 2/3 వంతు
3) 3/4 వంతు 4) 1/4 వంతు

**5. రాజ్యాంగ సవరణకి సంబంధించి కింది వ్యాఖ్యానాల్లో సరికానిది?**

1. భారత రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 124 సార్లు సవరించారు
2. రాజ్యాంగానికి చేసిన మొదటి సవరణ చట్టం ద్వారా 9వ షెడ్యూల్‌ను చేర్చారు
3. 124వ సవరణ చట్టం ద్వారా అగ్ర వర్ణాల్లోని ఆర్థిక బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు కల్పించారు.
4. రాజ్యాంగ సవరణ బిల్లుని పునః పరిశీలనకి పంపే అధికారం రాష్ట్రపతికి ఉంది

1) 1, 3 2) 1, 4
3) 1, 3, 4 4) అన్నీ సరైనవే

**6. కింది వ్యాఖ్యానాల్లో సరికానిది/వి?**

1. అంతర్రాష్ట్ర జల వివాదానికి సంబంధించి రాష్ట్ర శాసన సభ చట్టం చేసే అధికారాన్ని భారత రాజ్యాంగ ప్రకరణ - 262 కల్పించింది.
2. అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టం - 1956 ప్రకారం 1969లో కృష్ణా, గోదావరి జలాల వివాద ట్రిబ్యునళ్లు ఏర్పాటయ్యాయి
3. అంతర్రాష్ట్ర జల వివాద ట్రిబ్యునల్ ఛైర్మన్, ఇతర సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు

1) 1 2) 1, 2 3) 2, 3 4) 1, 3

**7. భారత రాజ్యాంగ ప్రకరణ - 324 (2) ప్రకారం ఎన్నికల సంఘంలో గల సభ్యులు?**

1) ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఇతర ఎన్నికల కమిషనర్లు
2) ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, కనీసం ఇద్దరు ఇతర ఎన్నికల కమిషనర్లు
3) ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరికి మించకుండా ఇతర ఎన్నికల కమిషనర్లు
4) ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, కాలానుగుణంగా రాష్ట్రపతి నిర్ణయించిన సంఖ్య మేకు ఇతర ఎన్నికల కమిషనర్లు

**8. ఓటింగ్ ప్రక్రియలో ఉపయోగించే 'VVPAT' అంటే?**

1) Voter Verifiable Paper Audit Trail
2) Valid Voter Paper Audit Trail
3) Voter Verifiable Public Account Trail
4) Voter Verifiable Public Audit Trail

**9. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు లోక్‌సభ, రాష్ట్ర శాసన సభల్లో సీట్ల రిజర్వేషన్‌కి సంబంధించిన రాజ్యాంగ సవరణ?**

1) 8వ రాజ్యాంగ సవరణ (1960)
2) 24వ రాజ్యాంగ సవరణ (1971)
3) 79వ రాజ్యాంగ సవరణ (1999)
4) 95వ రాజ్యాంగ సవరణ (2009)

**10. కింది వాటిలో భారతదేశంలో అత్యంత శక్తివంతమైన ప్రభావిత వర్గం?**

1) వ్యాపార వర్గం 2) కార్మిక
3) మత సంస్థ 4) విద్యార్థి సంఘం

**11. కింది వాటిలో ఏ హక్కును భారత రాజ్యాంగంలో పేర్కొనలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ప్రాథమిక హక్కుల్లో భాగంగా వ్యక్తీకరించారు?**

1) గోప్యత హక్కు 2) చట్టం ముందు సమానత్వం
3) అంటరానితనాన్ని రద్దు చేయడం
4) సంఘాలు ఏర్పాటు చేసుకొనే హక్కు

**12. ప్రవేశిక అనేది రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?**

1) ఎల్ఐసీ ఆఫ్ ఇండియా కేసు
2) కేశవానంద భారతి కేసు
3) బెరుబారి యూనియన్ కేసు 4) పైవన్నీ

**13. భారత రాజ్యాంగ ప్రకరణ 35 (ఎ) గురించి కింది వాటిలో సరైంది?**

1. 1954లో జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్ సలహా ప్రకారం అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ఉత్తర్వు ద్వారా దీనిని రాజ్యాంగానికి చేర్చారు
2. 1954లో రాష్ట్రపతి ఉత్తర్వు భారత రాజ్యాంగ ప్రకరణ - 370 (1)(డి) ద్వారా జారీ చేశారు.
3. జమ్ము కశ్మీర్‌లో శాశ్వత నివాసితులను నిర్ణయించి వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక హక్కులు కల్పించే పూర్తి స్వేచ్ఛ జమ్ము కశ్మీర్ శాసన సభకు ఉంటుంది.

1) 1, 2 2) 2, 3 3) 1, 3 4) అన్నీ సరైనవే

**14. రాష్ట్రపతి ఎన్నికల గణానికి, ఉప రాష్ట్రపతి ఎన్నికల గణానికి తేడా?**

1. ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు
2. నామినేటెడ్ పార్లమెంట్ సభ్యులు
3 రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు

1) 1, 2 2) 2, 3 3) 1, 3 4) 1, 2, 3

**15. ఆంధ్రప్రదేశ్‌లోని నియోజక వర్గాల సంఖ్యను ఎప్పుడు పెంచుతామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది?**

1) 2020
2) 2020 తరవాత చేపట్టే మొదటి జనాభా లెక్కల సేకరణ తరవాత
3) 2026
4) 2026 తరవాత చేపట్టే మొదటి జనాభా లెక్కల సేకరణ తరవాత

**16. కింది వాటిలో ఏ విషయంలో లోక్‌సభకు ప్రత్యేక అధికారం ఉంది?**

1. అత్యవసర పరిస్థితి విధించుట
2. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టుట
3. ద్రవ్య బిల్లును ప్రవేశపెట్టుట
4. రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానాన్ని ప్రవేశపెట్టుట

1) 1, 2 2) 2, 3 3) 3, 4 4) 1, 2, 3

**17. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో పేర్కొన్న ఉమ్మడి జాబితా గురించి కింది వాటిలో సరికానిది?**

1) విద్య, అడవులు, అటవీ జంతువుల సంరక్షణ అనే అంశాలను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ జాబితాలో చేర్చారు
2) ఈ జాబితాలోని ఏదైనా ఒక అంశంపై చట్టం చేసే ముందు కేంద్రం రాష్ట్రాలను సంప్రదించాలని సర్కారియా కమిషన్ సూచించింది
3) ఏదైనా ఒక అంశానికి చెందిన విషయాలు రాష్ట్ర, ఉమ్మడి జాబితా రెంటిలో పేర్కొన్నట్లయితే అది రాష్ట్ర జాబితా అంశంగా పరిగణించాలి
4) ఈ జాబితాలోని అంశంపై కేంద్ర ప్రభుత్వ చట్టానికి విరుద్ధంగా చేసిన రాష్ట్ర చట్టం రాష్ట్రపతి ఆమోదం మేరకు ఆ రాష్ట్రంలో చెల్లుతుంది

**18. కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1) ఇది శాశ్వత, స్వతంత్ర్య సంస్థ (రాజ్యాంగ ప్రకరణ 324)
2) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్ ఎన్నికలను నిర్వహిస్తుంది
3) ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లకు సమాన నిర్ణయాధికారం ఉంటుంది
4) పార్లమెంట్ ఉభయ సభలకు, రాష్ట్ర శాసన సభల ఎన్నికలకు ఓటర్ల జాబితాను తయారు చేస్తుంది.

**19. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల వివాదాలను పరిష్కరించే అధికారం, సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలోకి వస్తుంది?**

1) ప్రాథమిక అధికార పరిధి
2) అప్పీళ్ల అధికార పరిధి 3) సలహా అధికార పరిధి
4) న్యాయ సమీక్షాధికారం

**20. సభ్యుల సంఖ్యకు సంబంధించి కింది వాటిలో ఏ కమిషన్ మిగిలినవాటితో భిన్నంగా ఉంది?**

1) జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్
2) జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్
3) జాతీయ మహిళా కమిషన్
4) భిన్నంగా ఏమీ లేదు. పై మూడు కమిషన్లలో సభ్యుల సంఖ్య సమానం

**21. ఒక రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ లేదా ఇతర సభ్యులను ఎవరు తొలగించవచ్చు?**

1) సుప్రీంకోర్టు నివేదిక ఆధారంగా గవర్నర్
2) సుప్రీంకోర్టు నివేదిక ఆధారంగా రాష్ట్రపతి
3) పార్లమెంట్ తీర్మానం ఆధారంగా గవర్నర్
4) పార్లమెంట్ తీర్మానం ఆధారంగా రాష్ట్రపతి

**22. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవికి సంబంధించి సరికానిది?**

1. భారతదేశంలో ఇతడు అత్యున్నతమైన న్యాయాధికారి
2. భారత రాజ్యాంగ ప్రకరణ 76, ఈ పదవిని తెలుపుతుంది
3. ఈ పదవికి నియమిత పదవీకాలం అంటూ ఏమీ లేదు. రాష్ట్రపతి అభీష్టం మేరకు పదవిలో కొనసాగుతాడు

1) అన్నీ సరైనవే 2) 3
3) 2 4) అన్నీ సరికాదు

**23. పంచాయతీ రాజ్ చట్టాన్ని అనుసరించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పంచాయతీ సర్పంచ్ పదవి కోసం పోటీ చేయడానికి ఎవరు అనర్హులు?**

1) కనీసం పదోతరగతి విద్యార్హత లేనివారు
2) కనీసం ఎనిమిదో తరగతి విద్యార్హత లేనివారు (గిరిజన ప్రాంతాల్లో)
3) ఒక బిడ్డను దత్తత ఇచ్చినప్పటికీ మూడో బిడ్డకు జన్మనిచ్చినవారు
4) రెండో వివాహం చేసుకొన్నవారు

**24. ఆరవ షెడ్యూల్లో పేర్కొన్న రాష్ట్రాల్లో స్వయం ప్రతిపత్తి జిల్లాలను ఎవరు ఏర్పాటు చేస్తారు?**

1) రాష్ట్రపతి 2) పార్లమెంట్
3) గవర్నర్ 4) రాష్ట్ర శాసన సభ

**25. 124వ రాజ్యాంగ సవరణ బిల్లు (103వ రాజ్యాంగ సవరణ చట్టం)కు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1) ప్రకరణ - 15 (6), 16 (6)లు నూతన రాజ్యాంగానికి చేరుస్తారు
2) ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి ముందు 17 రాష్ట్రాలు ఆమోదించాయి
3) ఈ బిల్లుకు లోక్‌సభలో అనుకూల ఓట్ల సంఖ్య 323, రాజ్యసభలో అనుకూల ఓట్ల సంఖ్య 165
4) 2019 జనవరి 12న రాష్ట్రపతి ఆమోదం పొందింది.

**26. అంతర్రాష్ట్ర మండలికి సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1. ప్రజా సంక్షేమాన్ని పెంపొందించవచ్చని రాష్ట్రపతి భావించిన సందర్భంలో రాజ్యాంగ ప్రకరణ 263 ప్రకారం రాష్ట్రపతి ఏర్పాటు చేస్తారు
2. రాజ్యాంగ ప్రకరణ - 263 ప్రకారం శావ్వత అంతర్రాష్ట్ర మండలి (అంతర ప్రభుత్వ మండలి) ని ఏర్పాటు చేయాలని సర్కారియా కమిషన్ తన నివేదికలో పేర్కొంది
3. 1990 మే 28న జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా దీనిని ఏర్పాటు చేశారు. దీనికి ఛైర్మన్ ప్రధానమంత్రి

1) 1 2) 2 3) 3 4) అన్నీ సరైనవే

**27. 'ప్రజాస్వామ్య సామ్యవాదం' ఉద్దేశం?**

1) శాంతియుత మార్గాల ద్వారా సామ్యవాదం తీసుకురావడం
2) హింసాత్మక మార్గాల ద్వారా సామ్యవాదం తీసుకురావడం
3) శాంతియుత, హింసాత్మక మార్గాల ద్వారా సామ్యవాదం తీసుకురావడం
4) ప్రజాస్వామ్య మార్గాల ద్వారా సామ్యవాదం తీసుకురావడం

**28. 44వ రాజ్యాంగ సవరణ (1978) ద్వారా తొలగించిన రాజ్యాంగ ప్రకరణలు?**

1) ప్రకరణ - 19 (1) (డి), ప్రకరణ - 31
2) ప్రకరణ - 19 (1) (ఇ), ప్రకరణ - 31
3) ప్రకరణ - 19 (1) (ఎఫ్), ప్రకరణ - 31
4) ప్రకరణ - 19 (1) (ఎఫ్), ప్రకరణ - 300 ఎ

**29. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయసేవా పీఠాల ఏర్పాటుకు ఉద్దేశించిన 'న్యాయ సేవా ప్రాధికార సంస్థ చట్టం' ను ఎప్పుడు చేశారు?**

1) 1985 2) 1986 3) 1987 4) 1989

**30. పార్లమెంటులో పబ్లిక్ బిల్లు, ప్రైవేటు బిల్లులను ప్రవేశపెట్టాలంటే ఎన్ని రోజుల ముందుగా నోటీస్ ఇవ్వాలి? (వరసగా)**

1) 15 రోజులు, నెల రోజులు
2) 7 రోజులు, 15 రోజులు
3) 7 రోజులు, నెల రోజులు
4) 15 రోజులు, నెల రోజులు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 7. 4 | 13. 4 | 19. 1 | 25. 2 |
| 2. 4 | 8. 1 | 14. 2 | 20. 3 | 26. 4 |
| 3. 3 | 9. 2 | 15. 4 | 21. 2 | 27. 4 |
| 4. 3 | 10. 1 | 16. 2 | 22. 4 | 28. 3 |
| 5. 3 | 11. 1 | 17. 3 | 23. 3 | 29. 3 |
| 6. 4 | 12. 3 | 18. 2 | 24. 3 | 30. 3 |

# విద్యా హక్కును పొందుపరచిన ఆర్టికల్..?

## ప్రాథమిక హక్కులు

### కారుణ్య మరణం

- 2011లో పింకి వీరాని అనే జర్నలిస్ట్ / సామాజిక కార్యకర్త, అరుణా షాన్‌బాగ్ అనే నర్సు తరఫున సుప్రీంకోర్టులో కేసు వేశారు.
- బొంబాయి ఎడ్వర్డ్ ఆసుపత్రిలో అరుణా షాన్‌బాగ్ లైంగిక దాడికి గురై కోమాలోకి వెళ్ళింది. ఇలా ఆమె కోమాలో 37 ఏళ్లుగా విషమ పరిస్థితిలో ఉండడం బాధాకరంగా ఉందని కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పింకి సుప్రీంకోర్టును కోరారు.
- ఈ కేసులో సుప్రీంకోర్టు కారుణ్య మరణాన్ని నిరాకరించింది. ప్రత్యేక పరిస్థితుల్లోనే పాసివ్ కారుణ్య మరణాన్ని అనుమతిస్తామని పేర్కొంది.

### 21వ నిబంధన- ఎ.కె. గోపాలన్ కేసు (1950)

- పౌరుల ప్రాథమిక హక్కులను హరించే 'Preventive Detention Act' ను 1950లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- ప్రముఖ మార్క్సిస్ట్ పార్లమెంటేరియన్ ఎ. కె. గోపాలన్ ఈ చట్టానికి సంబంధించిన చట్టబద్ధతను ప్రశ్నించారు. 21 వ నిబంధన పౌర స్వేచ్ఛకు సంబంధించి రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటి కేసు
- PDA తో తనను అరెస్ట్ చేయడం వల్ల 19వ నిబంధనలోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందని గోపాలన్ సుప్రీంకోర్టులో వాదించారు.
- ఈ కేసులో గోపాలన్ ప్రధానంగా PDA చట్టం అనేది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వాదించారు.
- సుప్రీంకోర్టు ఈయన వాదనను తిరస్కరిస్తూ 21వ నిబంధన ప్రకారం స్వేచ్ఛను చట్టబద్ధంగా తీసివేసి నిర్బంధించినపుడు 19వ నిబంధనలోని హక్కులు వర్తించవని అభిప్రాయం వ్యక్తం చేసింది.
- అంటే సుప్రీంకోర్టు ఈ కేసులో సహజ న్యాయ సూత్రాలను వాటి ప్రాధాన్యాన్ని గుర్తించుటకు తిరస్కరించింది.

### 21 (A)

- ఇది Right to Education (RTE) కు సంబంధించింది.
- 6 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచితంగా, నిర్బంధంగా ప్రాథమిక విద్యను అందించాలి.
- ఈ అంశాన్ని గతంలో 45వ నిబంధన - నిర్దేశిక నియమంగా పేర్కొనేది.
- అయితే 86వ రాజ్యాంగ సవరణ 2002 ప్రకారం ఈ అంశాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించారు.
- ప్రస్తుతం 45వ నిబంధనలో ఆరేళ్లలోపువారికి ఉచిత పూర్వ ప్రాథమిక విద్యను అందించాలి అనే కొత్త అంశాన్ని చేర్చారు.
- 21(A) నిబంధనకు 51(A) నిబంధనలోని 11వ ప్రాథమిక విధిని అనుసంధానించారు. దీని ప్రకారం 6 - 14 ఏళ్లలోపు బాల బాలికలకు ప్రాథమిక విద్యను అందించడం తల్లిదండ్రుల బాధ్యత.
- 86AA (2006) కు సంబంధమున్న నిబంధనలు: 21 (A), 45, 51 (A)

### విద్యా హక్కు చట్టం

- దీనికి 2009 జూలై 2, 20 తేదీల్లో ఉభయ సభల ఆమోదం లభించింది. ఆగస్టు 26న రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

### ముఖ్యాంశాలు

- ఒకటవ తరగతి నుంచి అయిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వారు నివసిస్తున్న ప్రదేశానికి ఒక కిలోమీటరు పరిధిలో పాఠశాల ఉండాలి.
- ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిష్పత్తి 1:30గా ఉండాలి.
- ఈ చట్టం అమలుకు అయ్యే వ్యయం కేంద్ర, రాష్ట్రాల నిష్పత్తి 65 : 35.
- ప్రైవేటు పాఠశాలలు తమ మొత్తం విద్యార్థుల సంఖ్యలో 25% బలహీన వర్గాల వారికి ఇవ్వాలి.
- ప్రైవేటు పాఠశాలల్లో ఈ కోటా కింద ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు.
- ఈ చట్టానికి సంబంధించి పలు కేసులు ఉన్నాయి.

### Society For Unaided Pvt Schools Case (Rajastan)

- RTE ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో 25% సీట్లను పేదవారికి ఇవ్వాలి. ఈ నిబంధన 2012 ఏప్రిల్ 12 నుంచి అమల్లోకి వచ్చింది.
- వీటిలో రిజర్వేషన్ల వర్గీకరణ ఈ విధంగా ఉంది
  - హెచ్ఐవి బాధిత పిల్లలు, అనాథలకు 5%
  - ఎస్సీ కులాల వారి పిల్లలకు 10%
  - ఎస్టీ కులాలవారి పిల్లలకు 4%
  - ఓబీసీ కులాలవారి పిల్లలకు 6%

  అయితే వీరికి వార్షిక ఆదాయం రూ.60,000 లోపు ఉండాలి.

### ఉన్ని కృష్ణన్ కేసు, మోహినీ జైన్ కేసు (1992)

- ఆరు నుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలకు విద్యా హక్కు అనేది జీవించే హక్కులో, వ్యక్తి గౌరవాన్ని పొందే హక్కులో అంతర్భాగమనీ, దీనిని ప్రాథమిక హక్కుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.
- ఒక విద్యా సంస్థను గుర్తించి అనుబంధించు హక్కు ప్రాథమిక హక్కు కానందున ఏ విద్యా సంస్థ దీనిని ప్రాథమిక హక్కుగా క్లయిమ్ చేయరాదు.



### శ్యామ్ సుందరం కేసు (2011)

- బాలలకు ప్రమాణాలతో కూడిన విద్యను వారి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందించాలని తీర్పు చెప్పింది.

### 22వ ఆర్టికల్

- అక్రమ అరెస్టులు, నిర్బంధాల నుంచి ఈ ఆర్టికల్ రక్షణ కల్పిస్తుంది
- ఈ ప్రకరణ ప్రకారం చట్టబద్ధంగా అరెస్ట్ చేసేందుకు కొన్ని ప్రాతిపదికలు పాటించాలి. అవి

**22 (1)**

- ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే కారణం తెలపాలి
- అలాగే న్యాయవాదిని సంప్రదించుకొనే అవకాశం ఇవ్వాలి.

**22 (2)**

- అరెస్ట్ చేసిన 24 గంటలలోపు దగ్గరలోని న్యాయస్థానం/ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరచాలి.

**22 (3)**

- ఈ రక్షణలు శత్రుదేశ పౌరులకు అలాగే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారికి వర్తించవు.

**22 (4)**

- ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టయిన వారిని మూడు నెలలకు మించి నిర్బంధంలో ఉంచరాదు.
- PDA కింద ఏర్పడిన అడ్వైజరీ బోర్డు సలహాపై మూడు నెలల కంటే ఎక్కువ రోజులు నిర్బంధంలో ఉంచవచ్చు. దీనిని 44 AA (1978) ప్రకారం 2 నెలలకు తగ్గించారు.
- ఈ సలహా సంఘంలో సంబంధిత రాష్ట్ర మాజీ హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడిగాను, పక్క రాష్ట్రాల్లోని హైకోర్టు మాజీ న్యాయమూర్తులు ఇద్దరు సభ్యులుగా వ్యవహరిస్తారు.

**22 (5)**

- PDA కింద అరెస్టయిన వారి అరెస్ట్‌కు గల కారణాలను సాధ్యమైనంత త్వరగా తెలపాలి.
- తద్వారా బాధితులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్ వేసుకొనే అవకాశాన్ని పొందుతారు.

## జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

**22 (6)**

- 'ప్రజా శ్రేయస్సు దృష్ట్యా' PDAకు గల కారణాలను వెల్లడించకుండా ఉండేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంది.

**22 (7)**

- పైన పేర్కొన్న క్లాజులతో సంబంధం లేకుండా పార్లమెంట్ మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధించే విధంగా శాసనాలు రూపొందించవచ్చు.

### ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు - వివరణలు

- సాధారణంగా నిర్బంధాలు రెండు రకాలు. అవి:
  - శిక్షించే చట్టాలు
  - నివారక చట్టాలు




ఎస్. పార్థసారధి రెడ్డి

డైరెక్టర్, ఎస్.పి.రెడ్డి పబ్లికేషన్స్


- శిక్షించే చట్టాల్లో ముద్దాయి నేరం నిరూపితమై కోర్టు విధించిన శిక్షను అమలు పరచేందుకు నిర్బంధిస్తారు.
- నివారక చట్టాల్లో దేశ రక్షణ, శాంతి భద్రతల దృష్ట్యా నిందితుడిని లేదా అనుమానితుడిని విచారణ లేకుండా నేరం చేస్తారేమోననే అనుమానంతో ముందుగానే నిర్బంధిస్తారు.
- భారత ప్రభుత్వం భారత సార్వభౌమాధికారం, సమగ్రత, శాంతి భద్రతలను పరిరక్షించే నిమిత్తం అవసరమైనపుడు నివారక, నిర్బంధ చట్టాలను రూపొందిస్తూ అనవసరమనిపించినపుడు వాటిని రద్దు చేస్తుంది.

### కొన్ని ముఖ్యమైన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు

- **PDA:** Preventive Detention Act
  - రూపకల్పన - 1950
  - రద్దు - 1969
- **MISA:** Maintenance of Internal Security Act (అంతర్గత భద్రతా చట్టం)
  - రూపకల్పన - 1971 (ఇందిరాగాంధీ ప్రభుత్వం)
  - సవరణ - 1976
  - రద్దు - 1978
- **NASA:** National Security Act (జాతీయ భద్రతా చట్టం)
  - రూపకల్పన - 1980
  - సవరణ - 1984
  - ప్రముఖ బిజెపి యువ నాయకుడు వరుణ్ గాంధీ, 2009లో సాధారణ ఎన్నికల సందర్భంగా వివాదాస్పదమైన వ్యాఖ్యలను చేసినందుకుగాను యుపి ప్రభుత్వం ఈ చట్టం ప్రకారమే అతనిని నిర్బంధించింది.
- **ESMA:** Essential Services Maintenance Act (అత్యవసర సేవల నిర్వహణ చట్టం)
  - రూపకల్పన: 1981
  - ఇప్పటికీ కొనసాగుతుంది
- **TADA:** Terrorist and Disruptive Activities Act (ఉగ్రవాద, కల్లోల కార్యక్రమాల నివారణ చట్టం)
  - రూపకల్పన: 1985
  - రద్దు: 1995

---

## సత్పురుషుల స్నేహం

క్షీరేణాత్మగతో దకాయహి గుణా దత్తాః పురాతేఖిలాః
క్షీరోత్తాపమ వేక్ష్య తేన పయసాస్వాత్మా కృశానో హుతః
గన్తుం పావక మున్మన స్తదభవ ద్దృష్ట్వాతు మిత్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్రి పునాస్త్వీదృశీ...

అనే ఈ శ్లోకంలో మంచివారితో చెలిమి గురించి తన నీతిశతకంలో భర్తృహరి వివరించాడు. దాన్ని...




క్షీరము మున్ను నీటికొసగెన్ స్వగుణంబులు దన్నుజేరుటన్
క్షీరముతప్తమౌట గని చిచ్చురికెన్ వెతచే జలంబు, దుర్వార సుహృద్విపత్తిగని వహ్ని జొరం జనె దుగ్ధమంతలో
నీరముగూడి శాంతమగు నిల్చు మహాత్ముల మైత్రి యీగతిన్... అనే పద్య రూపంలో ఏనుగు లక్ష్మణకవి తెలుగులోకి అనువదించాడు.

**భావం:** పాలలో నీరు కలిసినప్పుడు... తన తెల్లదనాన్ని, తియ్యదనాన్ని నీటికి ఇచ్చి... నీటితో పాలు మైత్రి చేసుకుంటాయి. పాలను కాచుతున్నప్పుడు... పాలు మరిగిపోవడాన్ని సహించలేక... నీరు పైకి లేచి ఆవిరైపోతుంది. తనను స్నేహితుడు విడిచి వెళ్ళిపోతున్నాడనే వేదనతో... పాలు పొంగి మంటల్లో పడిపోవడానికి ప్రయత్నిస్తాయి. అప్పుడు పాల మీద నీరు పడితే (చల్లితే)... తనను మిత్రుడు మళ్ళీ కలిశాడన్న సంతోషంతో పాలు ఊరట పొంది వెనక్కు తగ్గుతాయి. మహాత్ములతో స్నేహం కూడా ఈ విధంగానే ఉంటుంది. మిత్రులకు కష్టం వచ్చినప్పుడు, దూరమైనప్పుడు తల్లడిల్లుతారు. వారు తిరిగి తమను చేరుకున్నప్పుడు సంతోషపడతారు.

---

అవగాహన

## ఒత్తిడి చిత్తు

మానసిక ఒత్తిడి పలు రకాల రుగ్మతల రూపంలో శరీరాన్ని చిత్తు చేస్తుంది. కాబట్టి ఒత్తిడి మీద ఓ కన్నేసి ఉంచి, ఎప్పటికప్పుడు వదిలించుకుంటూ ఉండాలి.

- **శారీరక రుగ్మతలు:** ఒత్తిడి వల్ల రుగ్మతలు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. మరీ ముఖ్యంగా వంశపారంపర్యంగా సంక్రమించే మధుమేహం, హృద్రోగాలు లాంటి రుగ్మతలు మరికొంత ముందుగానే మొదలవుతాయని శాస్త్రీయంగా రుజువైంది. ఒత్తిడి మూలంగా తలెత్తే రక్తపోటు, రక్తపోటు మూలంగా గుండె పోటు, గుండె విఫలమవడం, గుండె కండరాలు దెబ్బతినడం, స్ట్రెస్ కార్డియోమయోపతీ...ఇలా ఒత్తిడి ప్రభావం పరోక్షంగా గుండె మీద పడుతుంది. రక్తపోటు మూలంగా మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయి.
- **ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి:** ఒత్తిడితో కూడిన జీవనశైలితో జీవించేవారు అన్నిటికంటే ముందు ఒత్తిడిని తగ్గించే విధానాలు అనుసరించాలి. వాటితో పాటు 35 ఏళ్ల దాటిన ప్రతి వ్యక్తీ, ఏడాదికోసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇందుకోసం సాధారణ వైద్యులను సంప్రతించినా సరిపోతుంది. రక్తపోటు, మధుమేహం, గుండె పనితీరు తెలిపే పరీక్షలతో ముందుగానే రాబోయే రుగ్మతలను కనిపెట్టవచ్చు. మరీ ముఖ్యంగా వంశపారంపర్యంగా మధుమేహం, రక్తపోటు, హృద్రోగాలు సంక్రమించే వీలున్న వ్యక్తులు మరింత అప్రమత్తంగా ఉండాలి.



# విద్యాలయాల్లో మతబోధనను నిషేధించిన ఆర్టికల్..?

## ప్రాథమిక హక్కులు

- 22వ నిబంధనకు సంబంధించి మూడు ముఖ్యమైన కేసులు జరిగాయి. అవి
  - ఎ. కె. గోపాలన్ కేసు
  - అబ్దుల్ సమర్థ కేసు
  - జోగీందర్ కుమార్ కేసు

### ఎ.కె. గోపాలన్ కేసు (1950)

- ఈ కేసులో సుప్రీంకోర్టు కొన్ని ముఖ్యమైన సూచనలు చేసింది.
- ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నపుడు అతనికి, అరెస్ట్ చేస్తున్న కారణాలను తెలియజేయడం సంబంధిత పోలీస్ అధికారి బాధ్యత.
- అరెస్టయిన వ్యక్తి తన వాదనను వినిపించేందుకు అవకాశం ఇవ్వాలి
- దీనిని లాటిన్ భాషలో 'Audi Alteram Partem' గా భావిస్తారు. అంటే 'Listen to the other side' అని అర్థం.
- అంటే అభియోగం మోపిన వ్యక్తికి తన నిర్దోషిత్వ వాదనను వినిపించే అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

### అబ్దుల్ సమర్థ కేసు (1962)

- అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లో సమీప కోర్టులో హాజరు పరచకపోతే, 24 గంటలు దాటిన వెంటనే ఆ వ్యక్తిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు వెల్లడించింది.

### జోగీందర్ కుమార్ కేసు

- ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినపుడు ఆ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు గానీ స్నేహితులకుగానీ సంబంధిత వ్యక్తులకు గానీ తెలపాలని సుప్రీంకోర్టు సూచించింది.

### పీడనాన్ని నిరోధించే హక్కు

- ఈ హక్కుకు సంబంధించిన సమాచారం అంతా 23, 24 నిబంధనల్లో పొందుపరిచారు.
- ఈ నిబంధనల్లో మహిళలు, బాలికలు, వెట్టిచాకిరి సంబంధిత సమాచారాన్ని వివరించారు.

### 23వ ఆర్టికల్

- స్త్రీలు, బాలికల అమ్మకం, నిర్బంధంగా అవమానకరమైన పనులను ప్రోత్సహించడం, వెట్టిచాకిరి, వ్యభిచారం, జోగిని లేదా దేవదాసీ లేదా మాతంగి వంటి పద్ధతులను 23 ఆర్టికల్ ప్రకారం నిషేధించారు.

### 23(1)

- మానవులతో వ్యాపారం, బలవంతపు వెట్టిచాకిరి (బేగార్)ని ఈ నిబంధన నిషేధిస్తుంది
  వ్యక్తుల ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఏ పనీ చేయించరాదు.
- పై చర్యలకు పాల్పడినవారు పార్లమెంట్ చేసిన చట్టాల ప్రకారం శిక్షార్హులు అవుతారు.
- బేగార్ అంటే వెట్టి చాకిరి. దీనిని ఉత్తర భారతదేశంలో 'హాలీ' అంటారు. అంటే ఎలాంటి పారితోషికం లేకుండా వ్యక్తుల చేత పనిచేయించుకోవడం
- వెట్టిని నిర్మూలించేందుకు 1976లో 'వెట్టి చాకిరి నిషేధ చట్టం' వచ్చింది.
- స్త్రీల వ్యాపార నిర్మూలనకు 1956లో 'స్త్రీలు, బాలికల అవినీతి వ్యాపార నిషేధ చట్టం' వచ్చింది. దీనినే PITA గా పరిగణిస్తారు. PITA అంటే Prevention of Immoral Trafficking Act .
- కనీస వేతనాల చట్టాన్ని 1948, 1976లో సవరించారు.
- ఈ నిబంధన స్వయంగా అమల్లోకి రాదు. పార్లమెంట్ చట్టం చేయాలి.

### 23(2)

- ప్రజా ప్రయోజనం కోసం పౌరులపై, ప్రభుత్వ ఉద్యోగులపై నిర్బంధ సేవలను విధించవచ్చు. దీనిని దోపిడీ కింద పరిగణించరు.



ఎస్. పార్థసారథి రెడ్డి
డైరెక్టర్, ఎస్.పి.రెడ్డి పబ్లికేషన్స్

### 23వ నిబంధన కేసులు

- 23వ నిబంధన కింద ముఖ్యంగా రెండు కేసులు నమోదయ్యాయి. అవి
  - పీపుల్స్ యూనియన్ కేసు
  - విశాల్ జీత్ కేసు

### పీపుల్స్ యూనియన్ కేసు (1982)

- ఈ కేసు ఏషియాడ్ కేసుగా ప్రసిద్ధి పొందింది
- ఏషియాడ్ ప్రాజెక్ట్ కోసం నియమించిన కార్మికుల్లో ప్రతి ఒక్కరి వేతనం నుంచి ఒక రూపాయి చొప్పున తగ్గించి బట్వాడా చేయడం 23వ నిబంధనకు విరుద్ధమని ఇది వెట్టి చాకిరి కిందికి వస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది.

## జనరల్ స్టడీస్
## ఇండియన్ పాలిటీ
## ప్రత్యేకం

### విశాల్ జీత్ కేసు (1990)

- మనుషుల క్రయ విక్రయాలు అనే పరిధిలో 'దేవదాసీలు' కూడా చేరతారని సుప్రీంకోర్టు వెల్లడించింది.

### 24వ ఆర్టికల్

- బాల కార్మిక నిషేధం గురించి ఈ ఆర్టికల్‌లో పేర్కొన్నారు
- పద్నాలుగేళ్లలోపు బాల బాలికలు కఠినమైన శ్రమతో కూడిన పనులు చేయరాదు.
- గనులు, కర్మాగారాల్లో పనిచేయకూడదు
- ఈ నిబంధన స్వయంగా అమల్లోకి రాదు. దీనికి సంబంధించి పార్లమెంట్ చట్టం చేయాలి
- భారత ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను నిషేధించుటకు అనేక చట్టాలను రూపొందించింది. అవి
  - బాల బాలికల చట్టం (1938)
  - కర్మాగారాల చట్టం (1948)
  - గనుల చట్టం (1952)
  - బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం (1986)
  - వ్యాపార నౌకల చట్టం (1958)
  - మోటారు రవాణా కార్మికుల చట్టం (1951)
  - తోట కార్మికుల చట్టం (1951)
  - అప్రెంటీస్ చట్టం (1961)
  - బీడీ, సిగరెట్ కార్మికుల చట్టం ( 1966)
  - బాల కార్మిక హక్కులు, కమిషన్ల చట్టం (2005)
- 2005లో చేసిన బాల కార్మిక హక్కులు, కమిషన్ల చట్టం ప్రకారం జాతీయ, రాష్ట్ర స్థాయి బాల బాలికల కోసం ప్రత్యేక కమిషన్లను ఏర్పాటు చేశారు.
- ఇవి 2006 అక్టోబరు 10 నుంచి అమల్లోకి వచ్చాయి.
- వీటిని హెచ్.ఎస్. గురుపాద కమిటీ సిపారసు చేసింది.

### 24వ నిబంధన కేసులు

- ఈ నిబంధన కింద కూడా రెండు కేసులు నమోదయ్యాయి. అవి
  - ఎం.సి. మెహతా కేసు
  - బందువా ముక్తి మోర్చా కేసు

### ఎం.సి. మెహతా కేసు (1997)

- పద్నాలుగేళ్లలోపు బాలలను ఏ రకమైన ప్రమాదకర పరిశ్రమల్లో కానీ ఇతర పనుల్లో కానీ నియమించ కూడదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.
- బాలబాలికలకు సవివరమైన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు రూపొందించింది.



- పునరావాస నిధిని ఏర్పాటు చేయాలని తెలిపింది

### బందువా ముక్తి మోర్చా కేసు (1997)

- ఈ కేసులో కూడా సుప్రీంకోర్టు పై తీర్పునే చెబుతూ బాలబాలికలకు విద్య, పౌష్టికాహారం అందించాలని పేర్కొంది.
- బాలల సంరక్షణకు ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపింది.
- బాల కార్మికులను పనిలోకి తీసుకొనే యజమానులకు రూ.20,000 జరిమానా విధించాలని పేర్కొంది.

### 25వ ఆర్టికల్

- ఈ ఆర్టికల్‌లో మత స్వాతంత్ర్యపు హక్కు గురించి వివరించారు.
- పౌరుల మత స్వేచ్ఛ సంబంధిత సమాచారాన్ని ఈ ఆర్టికల్ తెలియజేస్తుంది.

### 25 (1)

- భారత పౌరులందరూ తమ మనోభీష్టం ప్రకారం ఏ మతాన్నయినా అవలంభించవచ్చు. ఆ మతాన్ని ఆచరించ వచ్చు. ప్రచారం చేసుకోవచ్చు. వీటికి సంబంధించిన పూర్తి స్వేచ్ఛ పౌరులకు ఉంటుంది.

### 25 (2)

- ఈ నిబంధన ప్రకారం ప్రజల శాంతికి, నైతికతకు, ప్రజారోగ్యానికి భంగం కలిగించకూడదు.
- ఈ అంశాలకు సంబంధించి ఎటువంటి అవరోధం ఎదురైనా ప్రభుత్వం పరిమితులు విధించవచ్చు.
- ప్రభుత్వం మత విషయాలను నియంత్రించవచ్చు
- హిందూ మతంలో కొన్ని సంస్కరణలు చేపట్టవచ్చు
  ఉదాహరణకు తమిళనాడులో జల్లికట్టు నిషేధం, ఆంధ్రప్రదేశ్‌లో కోడి పందేల నిషేధం, గోవధ నిషేధం వంటివి చట్టబద్ధమైనవి.
- 25(2)(ఎ), 25(2)(బి) నిబంధనల్లో పేర్కొన్న హిందువులు అనే పదంలో సిక్కులు, జైనులు, బౌద్ధులు కూడా సమ్మిళితమై ఉన్నారు.
- 25వ నిబంధన బలవంతపు మత మార్పిడులను నిషేధిస్తోంది.
- బలవంతపు మత మార్పిడులను నిషేధించిన రాష్ట్రాలు ఒడిశా (1967), రాజస్థాన్, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్
- సిక్కు మతస్థులు తలపాగా, కత్తి ధరించడం అనేవి సిక్కు సాంప్రదాయంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు తెలిపింది.

### 26వ ఆర్టికల్

- ఈ నిబంధన, మత వ్యవహారాల నిర్వహణ స్వేచ్ఛను అందిస్తుంది.
- ఏ మతస్థులైనా తమకు సంబంధించిన మత సంస్థలను, ధార్మిక సంస్థలను స్థాపించుకొని నిర్వహించుకోవచ్చు.
- స్థిర, చరాస్తులను సంపాదించుకోవచ్చు.

### 27వ ఆర్టికల్

- మత ప్రాతిపదికపై ప్రజల నుంచి పన్నులు వసూలు చేయరాదని ఈ నిబంధన తెలుపుతుంది
- ప్రత్యేక మత వ్యాప్తికి మత పోషణకు ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడం నిషిద్ధమని ఈ ఆర్టికల్‌లో వివరించారు.

#### హేతుబద్ధ పరిమితులు

- మత కల్లోల పరిస్థితుల్లో మత కట్టడాలకు నష్టం వాటిల్లితే వాటిని పునర్నిర్మించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.
- మత ప్రాతిపదికపై ప్రత్యేక సేవలు అందించినందుకు గాను ప్రజల నుంచి ప్రభుత్వం ప్రత్యేక రుసుం వసూలు చేయవచ్చు.
  ఉదాహరణకు దేవాలయాల్లో ప్రత్యేక దర్శనాల కోసం, సేవల కోసం అక్కడి సిబ్బంది రుసుం వసూలు చేయడం.

### 28వ ఆర్టికల్

- విద్యాలయాల్లో మత బోధనను ఈ ఆర్టికల్ నిషేధిస్తుంది.
- 28(1) నిబంధన ప్రకారం ప్రభుత్వ విద్యాలయాల్లో, ప్రభుత్వ సహాయంతో నడిచే విద్యాలయాల్లో మతారాధన నిషిద్ధం.
- 28 (2) నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్వహిస్తున్న దేవాదాయ, ధర్మాదాయ సంస్థల్లో ప్రత్యేక మత బోధన చేయవచ్చు
  ఉదాహరణకు శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ
- 28 (3) నిబంధన ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థల్లో ఒక వ్యక్తి ఐచ్ఛికంగా తప్ప ప్రత్యేక మత ప్రార్థన లేదా బోధనలో పాల్గొనమని ఒత్తిడి చేయరాదు.

#### హేతుబద్ధ పరిమితులు

- మత సంస్థలు తమ మత అభివృద్ధి కోసం నెలకొల్పే మదర్సాలు, క్రిస్టియన్ మిషనరీలు, వేద పాఠశాలల్లో మత బోధ చేసుకోవచ్చు.
- భారతదేశం ఒక లౌకిక దేశం అనే భావనకు 28 (2) నిబంధన అడ్డం పడుతుంది
- లౌకికత్వం అనే పదాన్ని రాజ్యాంగంలో పొందుపరచక ముందు రాజ్యాంగంలో 25-28 నిబంధనలు లౌకికత్వం గురించి పేర్కొనేవి.

#### మత స్వేచ్ఛ - కేసులు

- బిజో ఇమాన్యువల్ కేసు (1986)లో జాతీయ గీతం పాడటం వారి మత విశ్వాసానికి విరుద్ధమవుతుందని నిరూపించగల్గితే ఆ గీతాన్ని ఆలపించమని ఏ వ్యక్తినీ ఒత్తిడి చేయరాదని సుప్రీంకోర్టు వివరించింది.
- స్టాలిన్ కేసు (1977)లో మధ్యప్రదేశ్ ప్రభుత్వం మత మార్పిడులను నిషేధిస్తూ చేసిన చట్టం రాజ్యాంగ బద్ధమేనంటూ సుప్రీంకోర్టు సమర్థించింది. అంటే బలవంతపు మత మార్పిడులు నిషిద్ధమని వివరించింది.
- ఎస్ పి మిట్టల్ కేసు (1983)లో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ హిందూ మతంలోని ఉప శాఖలైన పీఠాలు, మఠాలు వంటివి మత సంస్థల పరిధిలోకి వస్తాయి. కానీ ఆర్య సమాజం, అరబిందో సమాజం వంటివి మత సంస్థల కిందికి రావు అని వివరించింది.

# గోవధను నిషేధించిన రాజ్యాంగ ప్రకరణ..?

## అభ్యాస ప్రశ్నలు

1. కింది వాటిలో సరికానిది?
   ఎ. అవిశ్వాస తీర్మానం, విశ్వాస తీర్మానాలను లోక్‌సభ లోనే ప్రవేశపెట్టాలి
   బి. లోక్‌సభ కోత తీర్మానాలను ఆమోదిస్తే ప్రభుత్వం రాజీనామా చేయాలి
   1) ఎ 2) బి 3) రెండూ సరికాదు
   4) రెండూ సరైనవే
2. 2005లో పార్లమెంట్ రూపొందించిన సమాచార హక్కు చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 2005 అక్టోబరు 12 2) 2007 జూన్ 15
   3) 2005 జూన్ 15 4) 2007 అక్టోబరు 12
3. రాష్ట్రపతి పదవికి సంబంధించి కింది వాటిలో సరైంది?
   ఎ. రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లు మాత్రమే రాష్ట్రపతి పదవిలో కొనసాగుతాడు
   బి. రాజ్యాంగ ప్రకరణ - 143 ప్రకారం రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేస్తారు
   1) ఎ 2) బి సి) రెండూ సరైనవి
   డి) రెండూ సరికావు
4. కింది వాటిలో సరైంది?
   ఎ. రాజ్యాంగ ప్రకరణ 48 - ఏ ప్రకారం పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణి సంరక్షణ చేయాలి
   బి. రాజ్యాంగ ప్రకరణ - 49 ప్రకారం అంతర్జాతీయ శాంతి రక్షణకు కృషి చేయాలి
   1) రెండూ సరైనవి 2) 1 3) 2
   4) రెండూ సరికావు
5. భూ పరిమితి చట్టాలు, జమిందారీ వ్యవస్థ రద్దు అనేవి ఏ షెడ్యూల్‌లో ఉన్నాయి?
   1) 11వ షెడ్యూల్ 2) 10వ షెడ్యూల్
   3) 9వ షెడ్యూల్ 4) 12వ షెడ్యూల్
6. పార్లమెంట్ సభా సమావేశాలను 'ప్రోరోగ్' చేసే అధికారం ఎవరికి ఉంది?
   1) రాష్ట్రపతి 2) లోక్‌సభ స్పీకర్
   3) రాజ్యసభ ఛైర్మన్ 4) లోక్‌సభ సెక్రటరీ జనరల్
7. కింది వాటిలో తప్పుగా పరిగణించేది ఏది?
   ఎ. సీఏజీ పదవీ కాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు
   బి. అటార్నీ జనరల్ పదవీ కాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు
   1) ఎ 2) బి 3) రెండూ సరికాదు
   4) రెండూ సరైనవి
8. మెట్రోపాలిటన్ ప్రణాళికా కమిటీని సూచించే రాజ్యాంగ ప్రకరణ?
   1) 243 - ZD 2) 243 - ZE
   3) 243 - ZF 4) 243 - ZG
9. జాతీయ వెనకబడిన తరగతుల కమిషన్ అధ్యక్షుడి పదవీకాలం?
   1) మూడేళ్లు 2) నాలుగేళ్లు
   3) అయిదేళ్లు 4) ఆరేళ్లు
10. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య, హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య రెంటినీ నిర్ణయించే అధికార పదవి / సంస్థ?
    1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 2) రాష్ట్రపతి
    3) పార్లమెంట్ 4) ఎవరూ కాదు
11. 'Asian Drama' గ్రంథ రచయిత?
    1) నాని పాల్కీవాలా 2) డి.డి. బసు
    3) గున్నార్ మిర్థాల్ 4) గ్రాన్ విల్లే ఆస్టిన్
12. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ కింది వాటిలో వేటిని ఆమోదించింది?
    ఎ. జాతీయ గీతం బి. జాతీయ గేయం
    సి. జాతీయ జెండా
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) పైవన్నీ
13. భారత రాజ్యాంగం ఇప్పటి వరకు 22 భాషలు గుర్తించింది. అయితే వీటిలో క్రింది ఏ భాష లేదు?
    1) ఉర్దూ 2) ఇంగ్లీష్
    3) తెలుగు 4) సంస్కృతం
14. సిక్కిం పరిపాలనకు సంబంధించి ప్రత్యేక అంశాలతో కూడిన ప్రకరణ?
    1) 371 - D 2) 371 - E
    3) 371 - F 4) 371 - G
15. మూల రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక హక్కులు ఉండేవి?
    1) 5 2) 6 3) 7 4) 8
16. 'గోవులు, ఇతర పెంపుడు జంతువుల వధను నిషేధించాలి' అని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?
    1) ప్రకరణ - 44 2) ప్రకరణ - 46
    3) ప్రకరణ - 48 4) ప్రకరణ - 50
17. 'ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే ముందు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి మెజారిటీ నిరూపించుకునే అవకాశం ఇవ్వాలి' అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?
    1) ఎస్.ఆర్. బొమ్మై 2) గోలక్‌నాథ్
    3) సజ్జన్ సింగ్ 4) శంకరీ ప్రసాద్
18. నియోజక వర్గాల సరిహద్దులను మార్చే పద్ధతిని ఏమంటారు?
    1) ఫిలిబస్టరింగ్ 2) గెర్రిమాండరింగ్
    3) గ్యాలప్ పోల్ 4) ఏదీ కాదు

## ఏపీపీఎస్సీ ప్రత్యేకం
## ఇండియన్ పాలిటీ

19. 'అంచనాల కమిటీ'లో ఎంతమంది సభ్యులు ఉంటారు?
    1) లోక్‌సభ 15, రాజ్యసభ 15
    2) లోక్‌సభ 20, రాజ్యసభ 10
    3) లోక్‌సభ 30, రాజ్యసభ 0
    4) లోక్‌సభ 22, రాజ్యసభ 8
20. కేంద్ర నిఘా సంఘం ఎప్పుడు ఏర్పడింది?
    1) 1968 2) 1964
    3) 1950 4) 1972
21. ఆర్థిక సంఘం చేసిన ప్రతీ సిఫార్సుని పార్లమెంట్‌లో ప్రతీ సభ ముందు ఉండేటట్లు ఎవరు చూస్తారు?
    1) కేంద్ర ఆర్థిక మంత్రి 2) ప్రధానమంత్రి
    3) రాష్ట్రపతి 4) స్పీకర్
22. 'అంతర్జాతీయ శాంతిని, భద్రతను పెంపొందించాలి' అని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?
    1) నిబంధన 49 2) నిబంధన 50
    3) నిబంధన 51 4) నిబంధన 51 - ఎ
23. భారత రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
    1) అమెరికా 2) ఐర్లాండ్
    3) కెనడా 4) రష్యా
24. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లో ఉన్నపుడు ఆ రాష్ట్ర బడ్జెట్‌ను ఎవరు ఆమోదిస్తారు?
    1) గవర్నర్ 2) రాష్ట్రపతి
    3) పార్లమెంట్ 4) రాష్ట్ర అసెంబ్లీ
25. రాజ్యసభ ఛైర్మన్ పదవీ కాలం?
    1) అయిదేళ్లు 2) నాలుగేళ్లు
    3) ఆరేళ్లు 4) మూడేళ్లు
26. హైకోర్టు తరవాత ఉన్న న్యాయస్థానాలను ఏమని పిలుస్తారు?
    1) మున్సిఫ్ కోర్టులు 2) జిల్లా కోర్టులు
    3) సబార్డినేట్ కోర్టులు 4) ఏదీ కాదు
27. అశోక్ మెహతా కమిటీని ఏ ప్రభుత్వం ఏర్పాటు చేసింది?
    1) ఇందిరా గాంధీ 2) రాజీవ్ గాంధీ
    3) మొరార్జీ దేశాయ్ 4) ఎవరూ కాదు
28. లోకాయుక్త తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
    1) రాష్ట్ర శాసన సభ 2) ముఖ్యమంత్రి
    3) రాష్ట్రపతి 4) గవర్నర్
29. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు మొదటగా పార్లమెంట్‌లో ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1996 2) 1998
    3) 2000 4) 2002
30. అరుణాచల్‌ప్రదేశ్‌కు సంబంధించిన రాజ్యాంగ నిబంధన?
    1) 371 - A 2) 371 - D
    3) 371 - F 4) 371 - H
31. రాష్ట్రపతి ప్రసంగాన్ని ఎవరు తయారు చేస్తారు?
    1) క్యాబినెట్ 2) అటార్నీ జనరల్
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) ఎవరూ కాదు



32. కింది వారిలో ఎవరు రాజ్యాంగ పరిషత్‌లో సభ్యులు కాదు?
    1) మహ్మద్ అలీ జిన్నా 2) కె.ఎం. మున్షీ
    3) ఆచార్య కృపలానీ 4) శ్యాంప్రసాద్ ముఖర్జీ
33. పార్లమెంట్ ఆమోదం లేకుండా రాష్ట్రపతి పాలన ఎంతకాలం కొనసాగించవచ్చు?
    1) నెల 2) రెండు నెలలు
    3) మూడు నెలలు 4) ఆర్నెల్లు
34. ఉప రాష్ట్రపతిని తొలగించే తీర్మానాన్ని ముందుగా ఏ సభలో ప్రవేశపెట్టాలి?
    1) లోక్‌సభలో 2) రాజ్యసభలో
    3) పార్లమెంట్‌లో ఏ సభలోనైనా
    4) పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో
35. వ్యవసాయంపై పన్ను ఎవరు విధించగలరు?
    1) కేంద్ర ప్రభుత్వం 2) రాష్ట్ర ప్రభుత్వం
    3) కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలు
    4) ఎవరూ విధించలేరు
36. సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంలో వెనకబాటుతనానికి కులం ఒక కారణంగా తీసుకోవచ్చని పేర్కొంది?
    1) సుహాస్ కత్తి 2) ఇందిరా సహానీ
    3) శ్రేయా సింఘాల్ 4) ఎం.సీ. మెహతా
37. ఒక కొత్త రాష్ట్రం ఏర్పడినపుడు రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో మార్పులు చేస్తారు?
    1) మొదటి షెడ్యూల్ 2) రెండవ షెడ్యూల్
    3) మూడవ షెడ్యూల్ 4) నాలుగవ షెడ్యూల్
38. ప్రధానమంత్రి సచివాలయం అనే పేరును ఏ సంవత్సరంలో ప్రధానమంత్రి కార్యాలయం అని మార్చారు?
    1) 1975 2) 1977
    3) 1978 4) 1981
39. భారతదేశంలో ఎన్నిసార్లు ఆర్థిక అత్యవసర స్థితిని విధించారు?
    1) 1 2) 2 3) 3
    4) ఎప్పుడూ విధించలేదు


వీరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




40. సాధారణంగా ఏ రోజున ప్రైవేటు మెంబర్ బిల్లులు లోక్‌సభలో చర్చకు వస్తాయి?
    1) సోమవారం 2) బుధవారం
    3) శుక్రవారం 4) శనివారం
41. ఆంధ్రప్రదేశ్‌లో ఒక గ్రామంలో ఇంటిపన్ను ఎవరు కట్టించుకుంటారు?
    1) గ్రామసభ 2) గ్రామ పంచాయతీ
    3) మండల పరిషత్ 4) జిల్లా పరిషత్
42. కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తిని మొదటగా సిఫారసు చేసింది ఎవరు?
    1) సర్కారియా కమిషన్
    2) రాజ మన్నార్ కమిషన్
    3) వెంకటాచలయ్య కమిషన్ 4) పూంఛీ కమిషన్
43. కింది వాటిలో ఏది ప్రాథమిక బాధ్యత కాదు?
    1) జాతీయ పతాకాన్ని గౌరవించడం
    2) ప్రభుత్వ ఆస్తులను కాపాడడం
    3) ఒక మతాన్ని ప్రోత్సహించడం
    4) అవసరమైనపుడు దేశ రక్షణకై సేవలు అందించడం
44. కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ జీతం ఎవరితో సమానంగా ఉంటుంది?
    1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    2) సుప్రీంకోర్టు న్యాయమూర్తి
    3) భారత ప్రభుత్వ కార్యదర్శి
    4) హైకోర్టు న్యాయమూర్తి
45. భారతదేశంలో అత్యంత సీనియర్ ప్రభుత్వ ఉద్యోగి ఎవరు?
    1) లోక్‌సభ సెక్రటరీ జనరల్ 2) ప్రధాన కార్యదర్శి
    3) క్యాబినెట్ కార్యదర్శి 4) ప్రధానమంత్రి
46. భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ మానవ అక్రమ రవాణాను నిషేధిస్తుంది?
    1) ప్రకరణ 17 2) ప్రకరణ 18
    3) ప్రకరణ 23 4) ప్రకరణ 24
47. రాజ్యాంగ పరిషత్ ముద్రికపై ఏ జంతువు బొమ్మ ఉంటుంది?
    1) పావురం 2) సింహం
    3) బెంగాల్ టైగర్ 4) ఏనుగు
48. 1946 డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో లక్ష్యాల తీర్మానాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?
    1) జవహర్‌లాల్ నెహ్రూ 2) వల్లభాయ్ పటేల్
    3) కె.ఎం. మున్షీ 4) బీ.ఆర్ అంబేద్కర్
49. భారత రాజ్యాంగ ప్రకరణ 21లో పేర్కొన్న జీవించే హక్కులో ఏది భాగం కాదు?
    1) జీవనోపాధి హక్కు
    2) పీడన విముక్తి హక్కు 3) చనిపోయే హక్కు
    4) గౌరవం పొందే హక్కు
50. భారత ఎన్నికల సంఘం మొదటగా ఎప్పుడు బహుళ సభ్య సంస్థగా మారింది?
    1) 1987 2) 1988
    3) 1989 4) 1990

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 4 | 11. 3 | 21. 3 | 31. 1 | 41. 2 |
| 2. 1 | 12. 1 | 22. 3 | 32. 1 | 42. 1 |
| 3. 4 | 13. 2 | 23. 2 | 33. 2 | 43. 3 |
| 4. 2 | 14. 3 | 24. 3 | 34. 2 | 44. 2 |
| 5. 3 | 15. 3 | 25. 1 | 35. 2 | 45. 3 |
| 6. 1 | 16. 3 | 26. 3 | 36. 2 | 46. 3 |
| 7. 2 | 17. 1 | 27. 3 | 37. 1 | 47. 4 |
| 8. 2 | 18. 2 | 28. 4 | 38. 2 | 48. 1 |
| 9. 1 | 19. 3 | 29. 1 | 39. 4 | 49. 3 |
| 10. 4 | 20. 2 | 30. 4 | 40. 3 | 50. 3 |

# ఏ సవరణను మినీ రాజ్యాంగం అంటారు..?

## అభ్యాస ప్రశ్నలు

1. ఏ చట్టం ద్వారా 'నీరు' ప్రాంతీయ ప్రభుత్వ పరిధిలో చేరింది?
   1) భారత కౌన్సిల్ చట్టం - 1909
   2) భారత ప్రభుత్వ చట్టం - 1919
   3) భారత ప్రభుత్వ చట్టం - 1935
   4) భారత స్వాతంత్ర చట్టం - 1947
2. భారత రాజ్యాంగపు మూల ప్రతులు ఎన్ని ?
   1) 1 2) 2 3) 3 4) 4
3. పార్లమెంట్‌లో 'వాయిదా తీర్మానం' ఎప్పుడు ప్రవేశ పెడతారు?
   1) బిల్లులో పేర్కొనని అంశాలను చర్చించేందుకు
   2) సమావేశాలను మరుసటి రోజుకి వాయిదా వేసేందుకు
   3) అతి ముఖ్యమైన అంశాలను చర్చించేందుకు
   4) సమావేశాలను మూడు నెలల పాటు వాయిదా వేసేందుకు
4. కింది వాటిలో ఏ రాజ్యాంగ సవరణను 'మినీ రాజ్యాంగం' అంటారు?
   1) 42 2) 44 3) 86 4) 39
5. జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?
   1) కేంద్ర ఆర్థిక మంత్రి 2) కేంద్ర వాణిజ్య మంత్రి
   3) భారత ప్రధానమంత్రి 4) భారత రాష్ట్రపతి
6. రాజ్యాంగ ముసాయిదా కమిటీలో ఎంతమంది సభ్యులు ఉన్నారు?
   1) 5 2) 6 3) 7 4) 8
7. సాధారణంగా పార్లమెంట్‌లో ఏ సమావేశాలు తక్కువ కాల వ్యవధితో ఉంటాయి?
   1) బడ్జెట్ సమావేశాలు
   2) శీతాకాల సమావేశాలు
   3) వర్షాకాల సమావేశాలు
   4) అన్ని సమావేశాలు ఒకే కాల వ్యవధితో ఉంటాయి
8. ఒక రాష్ట్ర శాసన సభలో సభ్యుల ప్రవర్తనను స్పీకర్ నియంత్రిస్తాడు అని తెలిపే రాజ్యాంగ ప్రకరణ?
   1) 170 2) 178
   3) 181 4) 179
9. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను అయిదేళ్లు పొడిగించారు?
   1) 61 2) 64
   3) 67 4) 68
10. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
    1) సభ అధ్యక్షుడు 2) రాష్ట్రపతి
    3) కేంద్ర ఎన్నికల సంఘం 4) సుప్రీంకోర్టు
11. ఆదేశిక సూత్రాల్లోని ఏ ప్రకరణను ఉపయోగించి మద్యపాన నిషేధం విధించవచ్చు?
    1) ప్రకరణ - 44 2) ప్రకరణ - 45
    3) ప్రకరణ - 46 4) ప్రకరణ - 47
12. భారత పార్లమెంట్ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?
    1) 1952 మే 11 2) 1952 మే 12
    3) 1952 మే 13 4) 1952 మే 14

## ఏపీపీఎస్సీ ప్రత్యేకం
## ఇండియన్ పాలిటీ

13. 'ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం' ఏ జాబితాలో పేర్కొన్నారు?
    1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట జాబితా
14. 1956 చివరి నాటికి భారతదేశంలో 14 రాష్ట్రాలు ఉండేవి. ఆ తరవాత ఏర్పడిన వాటిలో తప్పుగా జతపరచినవి ఏవి?
    1) గుజరాత్ - 1960 2) నాగాలాండ్ - 1963
    3) హర్యానా - 1966 4) సిక్కిం - 1971
15. ఏదైనా దిగువ కోర్టు తన పరిధిని అతిక్రమించి కేసు విచారణ చేసి తీర్పు చెప్పినపుడు ఆ తీర్పును రద్దు చేసి కేసును పైస్థాయి కోర్టుకు బదిలీ చేయమని ఇచ్చే ఆదేశం?
    1) మాండమస్ 2) ప్రొహిబిషన్
    3) సెర్షియోరరి 4) కో వారంటో
16. ఆంధ్రప్రదేశ్ శాసన సభకు పనిచేసిన మొదటి మహిళా స్పీకర్?
    1) రుక్మిణీ లక్ష్మీపతి 2) ముత్తు లక్ష్మీ రెడ్డి
    3) ప్రతిభా భారతి 4) చంద్రమతి దేవి
17. 1985లో ఆంధ్రప్రదేశ్‌లో రద్దు చేసిన విధాన పరిషత్‌ను, ఏ చట్టం ద్వారా పునరుద్ధరించారు?
    1) ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ చట్టం - 2005
    2) ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ చట్టం - 2006
    3) ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ చట్టం - 2007
    4) ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ చట్టం - 2008
18. శాసన నిర్మాణ ప్రక్రియలో మొదటగా భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించిన చట్టం?
    1) భారత కౌన్సిల్ చట్టం - 1861
    2) భారత కౌన్సిల్ చట్టం - 1892
    3) భారత కౌన్సిల్ చట్టం - 1909
    4) భారత ప్రభుత్వ చట్టం - 1919
19. కేంద్ర స్థాయిలో ద్విసభా పద్ధతిని ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు?
    1) భారత కౌన్సిల్ చట్టం - 1909
    2) భారత ప్రభుత్వ చట్టం - 1919
    3) భారత ప్రభుత్వ చట్టం - 1935
    4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947
20. రాష్ట్ర స్థాయిలో ద్విసభా పద్ధతిని ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు?
    1) భారత కౌన్సిల్ చట్టం - 1909
    2) భారత ప్రభుత్వ చట్టం - 1919
    3) భారత ప్రభుత్వ చట్టం - 1935
    4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947
21. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం నియమించిన థార్ కమిషన్‌లో ఏ వ్యక్తి సభ్యుడు కాదు?
    1. పన్నాలాల్ 2. నారాయణ్‌లాల్ 3. కుంజ్రూ
    1) 1 2) 2 3) 3 4) అందరూ
22. కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి గల ప్రత్యేక ప్రతిపత్తిని తెలిపే భారత రాజ్యాంగ ప్రకరణ?
    1) 239 - AA 2) 371 - A
    3) 371 - C 4) 371 - F
23. 44వ రాజ్యాంగ సవరణ (1978)కి ముందు జాతీయ అత్యవసర విధింపు, పార్లమెంట్‌చే ఎంత కాలంలోపు ఆమోదం పొందాలి?
    1) నెల 2) రెండు నెలలు
    3) మూడు నెలలు 4) ఆరు నెలలు
24. కింది వ్యాఖ్యానాల్లో సరైంది?
    1) రాజ్యాంగ పరంగా ప్రధానమంత్రి పార్లమెంటులో ఏ సభలోనైనా సభ్యుడు కావచ్చు
    2) బ్రిటన్‌లో ప్రధానమంత్రి పార్లమెంట్‌లోని దిగువ సభలో తప్పక సభ్యుడై ఉండాలి
    1) 1 2) 2
    3) రెండూ సరైనవి 4) రెండూ సరి కావు


ఏరంరెడ్డి గోపీకృష్ణ



డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్


25. జాతీయ అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంతర్గత కల్లోలాలు అనే పదం స్థానంలో 'సాయుధ తిరుగుబాటు' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
    1) 37 2) 39
    3) 42 4) 44
26. ఏ బిల్లును భారత పార్లమెంటులోని ప్రతీ సభ ప్ర త్యేక మెజారిటీతో వేర్వేరుగా ఆమోదించాలి?
    1) ఆర్థిక బిల్లు 2) ద్రవ్య బిల్లు
    3) సాధారణ సభ 4) రాజ్యాంగ సవరణ బిల్లు
27. భారత సమాఖ్య, ఏ దేశం ఆధారంగా ఏర్పడింది?
    1) రష్యా 2) అమెరికా
    3) కెనడా 4) బ్రిటన్
28. భారతదేశంలోని మహిళా ముఖ్యమంత్రుల్లో అత్యధిక కాలం పనిచేసింది?
    1) సుచేతా కృపలాని 2) శశికళ కకోద్కర్
    3) జయలలిత 4) షీలా దీక్షిత్
29. భారతదేశంలోని మహిళా ముఖ్యమంత్రుల్లో అతి తక్కువ కాలం పనిచేసింది?
    1) జానకి రామచంద్రన్ 2) సుష్మా స్వరాజ్
    3) ఉమా భారతి 4) సయేదా అన్వరా
30. భారత పౌరసత్వ చట్టాన్ని ఎప్పుడు చేశారు?
    1) 1950 2) 1955
    3) 1956 4) 1962

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 8. 3 | 15. 3 | 22. 1 | 29. 1 |
| 2. 2 | 9. 4 | 16. 3 | 23. 2 | 30. 2 |
| 3. 3 | 10. 2 | 17. 1 | 24. 3 | |
| 4. 1 | 11. 4 | 18. 1 | 25. 4 | |
| 5. 1 | 12. 3 | 19. 2 | 26. 4 | |
| 6. 3 | 13. 2 | 20. 3 | 27. 3 | |
| 7. 2 | 14. 4 | 21. 3 | 28. 4 | |



### పిల్లలతో నాణ్యమైన సమయం గడపండి

పిల్లలతో తల్లిదండ్రులు ఎంత సమయం గడుపుతున్నారన్నది కాదు.. వారితో ఎంత నాణ్యమైన సమయం గడుపుతున్నారన్నదే ముఖ్యం. పిల్లలతో ఉన్నప్పుడు పరధ్యానంగా ఉండకండి. ఫోన్ పక్కన పడేయండి. వారితో హుషారుగా మాట్లాడుతూ.. వారి చిన్న చిన్న విజయాలను మెచ్చుకుంటూ గడపండి. అప్పుడు ప్రతి క్షణం మధుర జ్ఞాపకంగా మారుతుంది.

– జొనాథన్, పేరెంటింగ్ కోచ్



### బహుమతులంటే వస్తువులే కాదు

పిల్లలకు మీరిచ్చే బహుమతులు ఖరీదైన వస్తువుల రూపంలోనే ఉండాల్సిన అవసరం లేదు. అమూల్యమైన అనుభూతులను, అనుభవాలను కానుకగా ఇవ్వండి. వారిని విహార, విజ్ఞాన యాత్రలకో, మీ పూర్వీకుల జ్ఞాపకాలతో ముడిపడిన చోటుకో తీసుకెళ్లి వాటిని పరిచయం చేయండి. మీరిచ్చే వస్తువులు పాతపడొచ్చు కానీ ఇలాంటి జ్ఞాపకాలు జీవితాంతం వారికి ఆనందాన్నిస్తాయి.

– కెన్నీ, పర్సనల్ ఫైనాన్స్ మెంటార్



### మీ మెదడు ఓ సూపర్ కంప్యూటర్

మీ మెదడు సూపర్ కంప్యూటర్ లాంటిది. దాని సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలంటే పుస్తకాలు చదువుతుండాలి. పాడ్‌కాస్ట్‌లు వింటుండాలి. విభిన్న అనుభవాలను ప్రోది చేసుకోవాలి. అలాగే బ్యాటరీని కాపాడుకోవాలంటే రోజూ 8 గంటలు నిద్రపోవడం, ప్రకృతిలో గడపడంతోపాటు డిజిటల్ మాధ్యమాల వినియోగాన్ని తగ్గించుకోవాలి. హార్డ్‌డ్రైవ్‌ను శుభ్రం చేయాలంటే ధ్యానం చేయడంతో పాటు ఆత్మావలోకనం చేసుకోవాలి.

– నావల్ రవికాంత్, వ్యాపారవేత్త



### మీరు మానసిక బానిసత్వంలో ఉన్నారా?

సామాజిక మాధ్యమాలు దైనందిన జీవితంలో భాగమైన ప్రస్తుత ప్రపంచంలో మనకు తెలియకుండానే మన మనసులను కలుషితం చేస్తున్నారు. మనకు తెలియనివారు వారి ఎజెండాతో మన ప్రమేయం లేకుండానే మనల్ని మానసిక బానిసలుగా మార్చుకుంటున్నారు. నిరంతరం రాజకీయ, మత, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెడుతూ మన భావోద్వేగాలతో ఆడుకుంటున్నారు. వాటికి ప్రతిస్పందించే క్రమంలో వాదనలకు దిగుతూ చాలా మంది సమయాన్ని వృధా చేసుకోవడంతో పాటు తమ జీవిత లక్ష్యాలపై దృష్టిని కోల్పోతున్నారు. మీరూ అలాంటి వారి చేతిలో కీలుబొమ్మగా మారారేమో ప్రశ్నించుకోండి.

– డాన్ కో, మైండ్ కోచ్

# ప్రాథమిక హక్కులు

ఇండియన్ పాలిటీ

## ప్రాథమిక హక్కులు

- ➢ భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఏ భాగంలో పేర్కొన్నరు?
- ➢ మూడవ భాగంలో ఏయే నిబంధనలు ప్రాథమిక హక్కుల గురించి పేర్కొంటున్నవి?
- ➢ ఆర్టికల్ 12 నుంచి 35 నిబంధనలు ఆర్టకల్ 12 దేనిని గురించి పేర్కొంటుంది?
- ➢ రాజ్యం గురించి నిర్వచిస్తుంది ప్రాథ మిక హక్కులకు వ్యతిరేకమైన చట్టాలు చెల్లనేరవు అని చెప్పే నిబంధన ఏది?
- \- ఆర్టికల్ 13
- ➢ న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష అధికారం అందించే నిబంధన ?
- \- ఆర్టికల్ 13

  భారతదేశంలో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం?
- \- అత్యవసర పరిస్థితి సమయంలో రాష్ట్రపతి తాత్కాలికంగా రద్దు చేయగలరు.

  ప్రాథమిక హక్కులపై చట్టాలు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?

  \- పార్లమెంట్
- ➢ భారత రాజ్యాంగం ప్రస్తుతం ఎన్ని రకాల ప్రాథమిక హక్కులను కల్పించింది?
- \- 6 రకాలు అవి
  1. సమానత్వపు హక్కు
  2. స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కు
  3. పీడనను నిరోధించే హక్కు
  4. మత స్వేచ్ఛా హక్కు
  5. విద్యా, విషయక సాంస్కృతిక హక్కు
  6. రాజ్యాంగ పరిహారపు హక్కు

## సమానత్వపు హక్కు

(ఆర్టికల్ 14 నుంచి 18):

**ఆర్టికల్ 14:** చట్టం ముందు అందరూ సమానులే

**మినహాయింపు:** రాష్ట్రపతి, గవర్నర్‌లకు దీని నుంచి మినహాయింపులు వర్తిస్తాయి.

**ఆర్టికల్ 15:** జాతి, కుల, మత, లింగ, జన్మ లేదా ప్రాంతీయ అనే 5 రకాల వివక్షతలు నిషేధం

\- భారతదేశంలో ఈ ఐదు రకాల వివక్షతలు చూపరాదు. ప్రభుత్వంకూడా ఈ వివక్షతల ఆధారంగా అవకాశాలు నిరాకరించటం చేయరాదు.

**ఆర్టికల్ 16:** కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల్లో అందిరికీ సమాన అవకాశాలు

\- కాని వెనుకబడిన వర్గాల వారికి, మహిళలకు ప్రత్యేకంగా ఇచ్చే అవకాశాలను వివక్షగా భావించరాదు. ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వారికి ఉద్యోగ అవకాశాల విషయంలో రిజర్వేషన్లకు వెసులుబాటు ఉంది.

**ఆర్టికల్ 17:** అస్పృశ్యత నిషేధం

\- ఈనిబంధన నిరపేక్షమైనది. అంటరానితనం పాటిస్తే 1976 పౌర హక్కుల ప్రకారం శిక్షార్హులు అవుతారు. ఈ చట్టం ప్రకారం అస్పృస్యత పాటిస్తే ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులు.

**ఆర్టికల్ 18:** బిరుదులు నిషేధం



## స్వేచ్ఛాస్వాతంత్ర్యపు హక్కు

**ఆర్టికల్ 19:** ఆరు రకాల వ్యక్తిగత స్వేచ్ఛలు పేర్కొంటుంది.

19(1ఎ)- భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ

19(1బి)- ఆయుధాలు దరించకుండా శాంతి యుతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవటం

19(1సి)- ఒక సమూహంగా ఏర్పడి సంఘాలు ఏర్పాటు చేసుకోవటం

19 (1డి): దేశంలో ఏ ఏ ప్రాంతంలోనైనా సంచరించే స్వేచ్ఛ

19 (1ఎఫ్): దేశంలో ఎక్కడైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ

గమనిక: 1. పైన చెప్పిన నిబంధనలకు కొన్ని పరిమితులు కూడా ఉంటాయి.

2\. 19 (1ఇ)- ఆస్తిని సంపాదించటం, ఖర్చు చేయుట అనే నిబంధనను తొలగించి 12 వ భాగంలో 300ఏ నిబంధనలో చేర్చటం జరిగింది.



**ఆర్టికల్ 20:** చట్టం నుంచి రక్షణ పొందే హక్కు

\- ఒక వ్యక్తి చేసిన పని చట్ట పరంగా నేరం అయితేనే శిక్షించాలి.

\- ఒక నేరానికి ఒకసారి మాత్రమే శిక్ష విధించాలి

\- నేరానికి తగిన శిక్షనే విధించాలి.

**ఆర్టికల్ 21:** వ్యక్తి ప్రాణానికి స్వేచ్ఛకు గల రక్షణ హక్కు (చట్టం నిర్ధారించిన పద్ధతిలో స్వేచ్ఛ)

\- దీనినే జీవించే హక్కు అని కూడా అంటారు.

**ఆర్టికల్ 22:** అరెస్టు, నిర్బంధం నుంచి రక్షణ పొందే హక్కు

\- అరెస్టు చేసిన వ్యక్తికి కారణం తెలియచేయాలి.

\- అరెస్టు చేసినవ్యక్తిని 24 గంటల్లోగా సమీప కోర్టులో హాజరు పరచాలి

\- తనను తాను వాదించుకునే వీలు లేదా న్యాయ వాది సౌకర్యం కల్పించాలి.

గమనిక: దేశంలో అత్యవసర పరిస్థితి ఉన్నప్పుడు వెంటనే రద్దు అయ్యే నిబంధన ఆర్టికల్ 19.

\- ఎలాంటి పరిస్థితిల్లోనూ , ఎప్పటికీ రద్దుకాని నిబంధన ఆర్టికల్ 20, 21.

## పీడనను నిరోధించే హక్కు

**ఆర్టికల్ 23:** మనుషుల క్రయ విక్రయాలు నిషేదం, వెట్టిచాకిరి నిషేదం

\- జోగిని, మాతాంగి, దేవదాసి, స్త్రీలను అగౌర్వ పరచటం వంటిచర్యలు నిషేదం

**ఆర్టికల్ 24:** బాల కార్మిక వ్యవస్థ నిషేదం

\- 6 నుంచి 14 సంవత్సరాల వయసు ఉన్న బాలబాలికలతో పనులు చేయించటం, ప్రమాదకర గనులలో పనిచేయించటం నిషేదం.

## మతస్వేచ్ఛ హక్కు

**ఆర్టికల్ 25:** పౌరులు వారి ఆత్మరాత్మ ప్రభోదానుసారం తమకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు, పాటించవచ్చు.

**ఆర్టికల్ 26:** మతాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు, మతాభివృద్ధికి సంస్థలు స్థాపించుకోవచ్చు.

**ఆర్టికల్ 27:** మతం పేరుతో బలవంతంగా పన్నులు వసూలు చేయటం నిషేదం.

**ఆర్టికల్ 28:** ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న విద్యాలయాలలో మతబోద నిషేధం

## విద్యా విషయక సాంస్కృతిక హక్కు

**ఆర్టికల్ 29:** అల్ప సంఖ్యాక వర్గాల వారు తమ భాష, లిపి, సంస్కృతిని కాపాడుకునే స్వేచ్ఛ

**ఆర్టికల్ 30:** అల్ప సంఖ్యాక వర్గాల వారు తమ బాష, లిపి, సంస్కృతిని పరిరక్షించుకునేందుకు సంస్థలు స్థాపించుకోవచ్చు.

గమనిక:

**ఆర్టికల్ 31:** - ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించి 12వ భాగంలోని 300ఏ నిబంధనలో చేర్చారు.

## రాజ్యాంగ పరిహారపు హక్కు

ఇది రాజ్యాంగానికి ఆత్మ వం టిది. పౌరుల ప్రాథమిక హక్కు లకు భంగం కలిగినప్పుడు

**ఆర్టికల్ 32:** ప్రకారం సుప్రీంకోర్టు, ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టులు ఐదు రకాల రిట్లు జారి చేసి వాటిని పరిరక్షిస్తాయి. అవి
1. హెబియస్ కార్పస్
2. మాండమస్
3. ప్రొహిభిషన్
4. కోవారెంట్
5. సెర్షియోరరి

## 5 రకాల రిట్లు

**హెబియస్ కార్పస్:** నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లో కోర్టుకు హాజరు పర చాలని కోర్టు జారీ చేసే ఆజ్ఞ.

**మాండమస్:** మేము ఆజ్ఞాపిస్తున్నాం అని అర్థం. ఎవరైనా ప్రభుత్వ అధికారి తమ ప్రాథమిక బాధ్యతను విస్మరించినప్పుడు వాటిని నిర్వర్తించాలని కోర్టు జారీ చేసే ఆజ్ఞ.

**కో వారాంటో:** ఏ అధికారంతో అని అర్థం, ఒక వ్యక్తిగాని, సంస్థగానీ అధికారాలు చెలాయిస్తుంటే ఏ అధికారంతో చెలాయిస్తున్నారు అని కోర్టు జారీ చేసే రిట్టు.

**ప్రొహిబిషన్:** దిగువ కోర్టు తన అధికార పరిధిలో లేని విషయాన్ని గురించి విచారిస్తున్నప్పుడు దానిని నిలిపి వేయాలని పైకోర్టు కింది కోర్టుకు జారీ చేసేరిట్.

**సెర్షియోరరి:** ఇది కూడా కింది కోర్టులు లేదా ట్రిబ్యునళ్లకు పైకోర్టు జారీ చేస్తుంది. కింది కోర్టులు లేదా ట్రిబ్యునళ్లు వెలువరించిన ఉత్తర్వులను రద్దు చేసి బదిలీ చేయడానికి దీనిని జారీ చేస్తారు.




సీహెచ్. కళ్యాణ్ చక్రవర్తి

డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
దిల్‌సుఖ్‌నగర్ సెల్-8121111303




# ఇండియన్ పాలిటీ

## భారత రాజ్యాంగం .. ముఖ్యమైన కేసులు

**చంపకం దొరైరాజన్ వర్సెస్ స్టేట్ఆఫ్ మద్రాస్ (1951) -**
విద్యాసంస్థల్లో వెనకబడిన తరగతులకు రిజర్వేషన్స్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పు ఆధారంగా చేసుకుని మొదటి రాజ్యాంగ సవరణ చేయబడింది.

**గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ (1967)-**
ప్రాథమిక హక్కులను పార్లమెంట్ మార్చలేదని సుప్రీమ్ కోర్ట్ తీర్పులో వెల్లడించింది.

**కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1973)**
పార్లమెంట్ రాజ్యాంగంలోని ఏ అంశాన్నైనా మార్పు చేసే అధికారాన్ని కలిగి ఉందని తీర్పునిచ్చింది. కానీ, రాజ్యాంగ మౌలిక లక్షణాలు (బేసిక్ స్ట్రక్చర్ థియరీ)ని చెప్పి, ఏ రాజ్యాంగ సవరణ అయినా దీనికి విఘాతం కలిగించరాదని పేర్కొంది.

**ఇందిరా గాంధీ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసు "(1975)**
39వ రాజ్యాంగ సవరణను సుప్రీమ్ కోర్టు కొట్టివేసింది. ప్రజాస్వామ్యం, న్యాయ సమీక్షలు బేసిక్ స్ట్రక్చర్‌లో భాగమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

**మేనకా గాంధీ కేసు (1978)**
21వ అధికరణకు విస్తృత అర్థాన్ని కల్పించి మరిన్ని హక్కులను దానిలో చేర్చింది. ప్రజల సహజ న్యాయ సూత్రాలను ప్రభుత్వం గర్తించాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

**మినర్వామిల్స్ కేసు (1980) -**
సామాజిక సంక్షేమం కోసం చేపట్టే నిర్దేశిక సూత్రాల అమలు ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది.

**కేహర్ సింగ్ కేసు (1984)-**
మరణ శిక్ష అమలును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది.

**ఇందిరా సహానీ కేసు (1992)-**
మండల్ కమిషన్ ఉత్తర్వులు రాజ్యాంగ బద్ధమేనని చెప్పింది. క్రిమీలేయర్‌ను ఓబీసీ రిజర్వేషన్‌లలో అమలు చేయాలనీ తీర్పునిచ్చింది.

**ఎస్ఆర్‌బొమ్మై కేసు (1994)-**
356వ అధికరణ కింద రాష్ట్రపతి పాలన రాష్ట్రాల్లో విధించడంపై మార్గ దర్శకాలను విడుదల చేసింది.

**సరళ ముద్గల్ కేసు (1995)-**
మొదటి భార్యకు విడాకులివ్వకుండా రెండో వివాహం చేసుకోవడం చట్టవిరుద్ధం అనీ, శిక్షార్హం అనీ చెప్పింది.

**విశాఖ కేసు (1997) -**
కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మార్గ దర్శకాలను విడుదల చేసింది.

**సమతకేసు (1997)-**
షెడ్యూల్ ప్రాంతాల్లోని గిరిజనుల భూమిని ప్రైవేటు వ్యక్తులకు,సంస్థలకు ఇవ్వరాదని చెప్పింది.




### వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా రాజ్యాంగ మౌలిక అంశాలు

- జ్యాతి ఐక్యత, సమగ్రత
- న్యాయసమీక్ష
- రాజ్యాంగ సంక్షేమ స్వభావం
- రాజ్యాంగ లౌకికత్వం
- రాజ్యాంగ ఆధిక్యం
- సార్వభౌమ, గణతంత్ర, ప్రజాస్వామ్య వ్యవస్థ
- పార్లమెంటరీ వ్యవస్థ
- రాజ్యాంగ సమాఖ్య స్వరూపం
- సామాజిక, ఆర్థిక న్యాయం
- స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న న్యాయవ్యవస్థ
- హేతుబద్ధత
- శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్య అధికారం
- వ్యక్తి స్వేచ్ఛ, ఆత్మగౌరవం
- న్యాయాన్ని పొందే హక్కు
- ప్రాథమిక హక్కులు, నిర్దేశిక నియమాల మధ్య సమన్వయం
- సమాన హోదా, సమాన అవకాశాలు
- వైయక్తిక స్వేచ్ఛ

**గమనిక:**
**ఇందిరాగాంధీ వర్సెస్ రాజ్‌నారాయణ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబితూ న్యాయస్థానం కేసును బట్టి రాజ్యాంగ మౌలిక లక్షణం నిర్ణయిస్తుందని వెల్లడించింది.**

### రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతం

1967 గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, ఆర్టికల్ 368 ప్రకారం ప్రాథమిక హ క్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదని, వాటిని సవరించాలంటే ప్రత్యేకంగా రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేయాలని తీర్పునిచ్చింది. అనంతరం ఈ తీర్పును అధిగమించేందుకు పార్లమెంట్ 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేసింది.

1973 కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అంశాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని, కానీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని పేర్కొంది. ఈ తీర్పునే రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ప్రవచించిన కేసుగా పేర్కొంటారు.

1980 మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఈ అంశాలను మౌలిక స్వరూప లక్షణాలుగా పేర్కొన్నారు. అవి

1. పార్లమెంట్‌కు ఉన్న రాజ్యాంగ సవరణాధికారం
2. న్యాయసమీక్ష
3. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సమతౌల్యం

1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్లమెంట్ సుప్రీంకోర్టు న్యాయసమీక్ష అధికారంపై పరిమితులు విధించింది. దీనిని సవాలు చేస్తూ 1980లో మినర్వామిల్స్ సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ జుడిషియల్ రివ్యూ (న్యాయసమీక్ష)ను పరిమితం చేసే అధికారం పార్లమెంటుకు లేదని 42వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆ అంశాన్ని కొట్టేసింది. న్యాయ సమీక్ష అనేది రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు పేర్కొంది.




**సీహెచ్. కళ్యాణ్ చక్రవర్తి**
డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
దిల్‌సుఖ్‌నగర్, సెల్-8121111303


## ప్రాథమిక విధులు

- విధి అనగా ఏమిటి?
- ఒక వ్యక్తి ఇతరుల కోసం నిర్వర్తించవలసిన పని లేదా బాధ్యత అని అర్థం

### భారత రాజ్యాంగం - ప్రాథమిక విధులు

- ప్రాథమిక విధులను ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
- రష్యా
- ఏ కమిటీ సిఫార్సుల మేరకు ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో చేర్చారు?
- సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ
- ప్రాథమిక విధులు రాజ్యాంగంలో ఏ భాగంలో ఉన్నవి?
- 4ఎ భాగంలో (51ఎ నిబంధన)
- ప్రారంభంలో ఎన్ని ప్రాథమిక విధులు చేర్చారు?
- పది విధులు
- 11వ ప్రాథమిక విధిని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
- 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002
- ఎప్పటి నుంచి విధులు అమల్లోకి వచ్చాయి?
- 1977, జనవరి 3

### ప్రథమిక విధులు- లక్షణాలు

- ప్రాథమిక విధులకు న్యాయ సంరక్షణ లేదు. ఇవి నేరుగా అమలులోకి రావు.
- వీటి అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాలు చేయాలి
- ప్రాథమిక విధులు కేవలం పౌరులకు మాత్రమే వర్తిస్తాయి.
- కొన్ని ప్రాథమిక విధులను భారత సనాతన సాంప్రదాయాలు, మత విలువలు, పురాణాల ఆధారంగా తీసుకున్నారు.



### ప్రాథమిక విధులు (ఆర్టికల్ 51ఎ)

1. రాజ్యాంగానికి కట్టుబడి ఉండి, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించటం
2. జాతీయ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో గల ఉన్నత ఆదర్శాలను పాటించడం
3. భారతదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను, సమగ్రతను పరిరక్షించటం
4. దేశ రక్షణకు, జాతీయ సేవకు సదా సన్నద్ధంగా ఉండటం
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ, వైవిధ్యాలకు అతీతంగా సోదరభావాన్ని, స్ఫూర్తిని పెంపొందించటం, స్త్రీల గౌరవాన్ని భంగపరిచే ఆచారాలను త్యజించటం
6. భారత మిశ్రమ సంస్కృతిని, ఔన్నత్యాన్ని, సంప్రదాయాన్ని గౌరవించి పరిరక్షించటం
7. అడవులు, సరస్సులు, నదులు వన్య ప్రాణులతో సహా ప్రకృతిలోని పరిసరాలను కాపాడటం, అభివృద్ధి చేయటం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవ జిజ్ఞాసని, పరిశోధన, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించుకోవడం
9. ప్రజల ఆస్తిని సంరక్షించడం, హింసను విడనాడటం
10. తమ వ్యక్తిగత, సమిష్టి చర్యల ద్వారా ప్రతి కార్యరంగంలోనూ అత్యున్నత స్థానాన్ని పొందడానికి కృషి చేస్తూ దేశ అత్యున్నత అభ్యుదయానికి తోడ్పడటం
11. 6 నుంచి 14 ఏళ్ల లోపు బాలబాలికలకు విద్యావకాశాలు కల్పించే బాధ్యతను తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుడు నిర్వర్తించడం.



# ఆదేశిక సూత్రాలు




### ఆదేశిక సూత్రాలు

ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వేచ్ఛ, రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి ఉద్దేశిస్తే, ఆదేశిక సూత్రాలు ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడానికి ఉద్దేశించినవి.

### మూలాలు

- ➢ స్పెయిన్ రాజ్యాంగంలో ఏ పేరుతో ఆదేశ సూత్రాలు ఉన్నాయి?
- \- డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషల్ పాలసీ
- ➢ ఐర్లాండ్ ఆదేశిక సూత్రాలను ఏ దేశం నుంచి గ్రహించింది?
- \- స్పెయిన్
- ➢ భారతదేశం ఏ దేశం నుంచి ఆదేశిక సూత్రాలను గ్రహించింది?
- \- ఐర్లాండ్
- ➢ 1935 భారత ప్రభుత్వ చట్టంలో ఆదేశిక సూత్రాలను ఏపేరుతో పొందుపరిచారు?
- \- ఇనుస్ట్రుమెంట్స్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్
- ➢ ఎవరి నాయకత్వంలోని బృందం 1945 లో చేసిన తీర్మానాల ఆధారంగా మన రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు?
- \- సర్ తేజ్ బహదూర్‌సప్రూ
- ➢ సంక్షేమ రాజ్యస్థాపనలో నిమగ్నమైన మనదేశంలో నిర్దేశిక నియమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరదీపికలుగా పని చేస్తాయని పేర్కొన్నవారు?
- \- ఎం.సి.సెతల్వాడ్
- ➢ భారత రాజ్యాంగాన్ని ఒక సామాజిక పత్రంగా అభివర్ణించినవారు?
- \- గ్రాన్‌విల్ ఆస్టిన్
- ➢ దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాలని నిర్దేశించినది?
- \- రాజ్యాంగ ప్రవేశిక
- ➢ ఆదేశ సూత్రాలను మన రాజ్యాంగం లోని ఏ భాగంలో పేర్కొన్నారు?
- \- 4వ భాగం
- ➢ ఏయే నిబంధనలు ఆదేశ సూత్రాలను గురించి పేర్కొంటున్నవి?
- \- ఆర్టికల్స్ 36 నుంచి 51

### ఆదేశిక సూత్రాలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు

**1. సామ్యవాద నియమాలు**
- ఆర్టికల్ 38,39,41,42,53

**2. గాంధేయ నియమాలు**
- ఆర్టికల్స్ 40, 46, 47, 48, 49

**3. ఉదారవాద నియమాలు**
ఆర్టికల్స్ 44, 45, 50, 51

### ఆదేశిక సూత్రాలు

(4వ భాగం- నిబంధనలు)

**ఆర్టికల్ 36:** రాజ్యం గురించి నిర్వచిస్తుంది

**ఆర్టికల్ 37:** న్యాయ సంరక్షణ లేకపోవడం వల్ల న్యాయస్థానాలను ఆశ్రయించే వీల్లేదు

**ఆర్టికల్ 38:** ప్రభుత్వాలు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలి.

**ఆర్టికల్ 39:** సంపద వికేంద్రీకరించాలి. వనరులు దేశ ప్రజలందరి సమష్టి ప్రయోజనం కోసం వినియోగించాలి.

**ఆర్టికల్ 39ఎ:** పౌరులందరికీ సమానంగా జీవన సదుపాయాలు కల్పించాలి.

**ఆర్టికల్ 39బి:** దేశంలోని వనరులు, పంపిణీ, యాజమాన్యం సమాజ అభివృద్ధికి దోహద పడేలా నిర్వహించాలి.

**ఆర్టికల్ 39సి:** సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడాలి.

**ఆర్టికల్ 39డి:** స్త్రీ, పురుషుల సమాన పనికి, సమాన వేతనం కల్పించాలి.

**ఆర్టికల్ 39ఇ:** కార్మికులు,స్త్రీలు, పురుషులకు వారి శారీరక దారుఢ్యానికి మించి పనులు అప్పగించరాదు

**ఆర్టికల్ 39ఎఫ్:** బాలలు స్వేచ్ఛాయుత, గౌరవప్రదమైన వాతావరణంలో వికాసం చెందడానికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి.

**ఆర్టికల్ 40:** గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.

**ఆర్టికల్ 41:** వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులకు జీవనభృతిని కల్పించాలి. పనిహక్కును కల్పించాలి.

**ఆర్టికల్ 42:** మాతా, శిశు సంక్షేమం కోసం కృషి చేయాలి. సరైన పనివాతావరణం కల్పించాలి. హేతుబద్ధమైన పనివాతావరణం సృష్టించేందుకు తోడ్పడాలి. ప్రసూతి సౌకర్యాలు కల్పించాలి.

**ఆర్టికల్ 43:** వ్యక్తి, సహకార ప్రాతిపదికలపై చిన్నతరహా కుటీర పరిశ్రమలను నెలకొల్పాలి. కార్మికుల వికాసానికి కృషిచేయాలి.

**ఆర్టికల్ 44:** దేశంలో నివసించే పౌరులందరికీ ఒకేరకమైన ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

**ఆర్టికల్ 45:** 14 ఏళ్లలోపు బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించేలా ప్రభుత్వాలు కృషి చేయాలి.

**ఆర్టికల్ 46:** విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక వసతులు కల్పించాలి.

**ఆర్టికల్ 47:** ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు కృషిచేయాలి. మద్యపానాన్ని, మత్తు పానియాలను నిషేదించాలి.

**ఆర్టికల్ 48:** వ్యవసాయం, పాడి పరిశ్రమలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తిని సాధించడం. పశువులు, గోవుల వధను నిషేధించడం.

**ఆర్టికల్ 48ఎ:** పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం కోసం కృషి చేయాలి.

**ఆర్టికల్ 49:** భారతీయుల ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వానికి చిహ్నంగా నిలిచే పురాతన కట్టడాలు, శిల్పసంపదను సంరక్షించడం.

**ఆర్టికల్ 50:** న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించేందుకు కార్యనిర్వహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయాలి.

**ఆర్టికల్ 51:** ప్రపంచ దేశాలతో స్నేహ, సహాయ, సహకార సంబంధాలను మనదేశం నెలకొల్పడంతోపాటు ప్రతి భారతీయుడు ప్రపంచశాంతి కోసం కృషి చేయాలి.

### అదనంగా చేర్చిన ఆదేశిక సూత్రాలు

➢ 39ఎ- 42వ రాజ్యాంగ సవరణ 1976 ద్వారా రాజ్యాంగంలో చేర్చారు.

\- పేదలు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలి.

**ఆర్టికల్ 43ఎ:** దీనిని 42వ సవరణ ద్వారా 1976లో చేర్చారు.

\- ఈ ఆర్టికల్ ప్రకారం పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి.

**ఆర్టికల్ 48ఎ:** 42వ సవరణ చట్టం ద్వారా 1976లో చేర్చారు. ఈ ఆర్టికల్ ప్రకారం పర్యావరణం, అడవులు, వన్యమృగాల సంరక్షణకు కృషిచేయాలి.

**ఆర్టికల్ 38(2):** దీనిని 44వ సవరణ ద్వారా 1978లో చేర్చారు. దీని ప్రకారం ఆదాయాలు, అవకాశాలు, స్థాయిలు, సౌకర్యాల్లో అసమానతలు తగ్గించాలి.

**ఆర్టికల్ 43బి:**
దీనిని 97వ సవరణ ద్వారా 2011లో చేర్చారు. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వం సహకార సంఘాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడానికి, వాటికి స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి కృషి చేయాలి.

### లక్షణాలు

- ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేదు
- ఇవి స్వయంగా అమల్లోకి రావు
- ఈ సూత్రాలు కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలకు మార్గదర్శకాలు మాత్రమే.
- వీటిని న్యాయస్థానాల ద్వారా అమలు చేయటం సాధ్యం కాదు.
- ఆర్థిక సమానత్వాన్ని సాధించి, సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించి, సంక్షేమ రాజ్యాన్ని సాధించడం వీటి లక్ష్యం.
- ప్రవేశికలోని ఆశయాలకు ఇవి ఆచరణ రూపాన్నిస్తాయి.
- శాసనసభకు, కార్యనిర్వాహక శాఖకు స్నేహితుడిగా వ్యవహరిస్తాయి.
- సమగ్ర ఆర్థిక, సామాజిక, రాజకీయ,ప్రజాస్వామ్య సమాజ ఏర్పాటుకు దోహదం చేస్తాయి.

### ఇతర భాగాల్లో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు

**16వ భాగంలో - ఆర్టికల్ 335:**

ప్రభుత్వం కల్పించే అవకాశాల్లో ఏ వర్గా నికైనా సరైన ప్రాతినిధ్యం లభించలేదని భావించినప్పుడు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టవచ్చు.

**17వ భాగంలో- ఆర్టికల్ 350ఎ:**

మాతృభాషలో విద్యాబోధనకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలను జారీ చేయవచ్చు.

**17వభాగం- ఆర్టికల్ 351:**

హిందీని జాతీయ భాషగా అభివృద్ధి పరచడానికి కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయవచ్చు.



సీహెచ్.
కళ్యాణ్ చక్రవర్తి
డైరెక్టర్ ర్యాంక్ ఫస్ట్ అకాడమీ,
దిల్‌సుఖ్‌నగర్ సెల్-8121111303

# జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటి

## రెండో ప్రపంచ యుద్ధానంతరం పరిణామాలు

**డి.యస్.సి ప్రత్యేకం**

☛ శాంతి పట్ల తన నిబద్ధతను చాటటానికి జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించిన సూత్రాలు ?
- పంచశీల సూత్రాలు

### పంచశీల సూత్రాలు

1. ఒకరి సర్వసత్తాకతను, భౌగోళిక సమగ్రతను మరొకరు గౌరవించటం
2. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోక పోవటం
3. దాడులకు దిగకపోవటం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవటం
4. అంతర్జాతీయ సంబంధాలతో పరస్పర గౌరవం, సహకారాల కోసం కృషి చేయటం
5. శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహించటం

☛ చైనా, పాకిస్తాన్, శ్రీలంక,బంగ్లాదేశ్‌లతో భారతదేశ సంబంధాలను ప్రభావితం చేసినది?
- పంచశీల సూత్రాలు

☛ 1949లో చైనా స్వరూపం?
- కమ్యూనిస్టు గణతంత్ర రాజ్యం

☛ సైద్ధాంతిక విబేధాలు ఉన్నప్పటికీ ఏ సమావేశంలో పాల్గొనటానికి చైనాకి భారత దేశం సహాయ పడింది?
- బాండుంగ్ సమావేశం

☛ పంచశీల ఒప్పందంపై చైనా, భారతదేశాలు ఎప్పుడు సంతకాలు చేశాయి?
- 1954 ఏప్రిల్ 29న

☛ చైనా, భారత్‌ల మధ్య ఏ ప్రాంతం స్వతంత్ర బఫర్ ప్రాంతంగా ఉండేది?
- టిబెట్

☛ ఎప్పుడు టిబెట్‌ను చైనా కలిపేసుకుంది?
- 1950లో

☛ ఏయే ప్రాంతాలను చైనా తమ ప్రాంతాలుగా పేర్కొంది?
- లడఖ్ ప్రాంతంలోని ఆక్సాయి-చిన్ ప్రాంతం, అరుణాచల్ ప్రదేశ్‌లోని చాలా ప్రాంతం.

☛ భారదేశంతో చేసుకున్న శాంతి ఒప్పందాలను భంగ పరుస్తూ ఎప్పుడు భారతదేశంపై చైనా దండెత్తింది?
- 1962 అక్టోబర్

☛ భారత్ పాక్‌ల మధ్య కాశ్మీర్ కోసం తొలిసారిగా ఎప్పుడు యుద్ధం జరిగింది?
- 1947-48 మధ్య

☛ 1947-48 యుద్ధం తర్వాత కాశ్మీర్ ఎలా ఏర్పడింది?
- పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్, భారతదేశంలోని జమ్మూకాశ్మీర్‌గా

☛ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను, భారతదేశంలోని కాశ్మీర్‌ను ఏ రేఖ విడదీస్తుంది?
- వాస్తవాధీన రేఖ

☛ 1965లో భారతదేశ ప్రధాని ఎవరు?
- లాల్ బహదూర్ శాస్త్రి

☛ 1965లో పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్న సైనిక నియంత ఎవరు?
- జనరల్ ఆయుబ్ ఖాన్

☛ ఈ కాలంలో భారత్, పాక్ దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పించిన ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఎవరు?
- యుథాంట్

☛ 1966లో భారత్,పాక్ దేశాల ప్రధానులు ఏ ఒప్పందంపై సంతకాలు చేశారు? తాష్కెంట్ ఒప్పందం



☛ పాకిస్తాన్ తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని ఎప్పుడు ఎదుర్కొంది?
- 1970 ఆరంభంలో

☛ ఈ కాలంలో పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని ఎన్నికలకు ఆదేశించిన సైనిక నియంత ఎవరు?
- జనరల్ యాహ్యాఖాన్

☛ 1970 ఎన్నికల్లో పశ్చిమ పాకిస్తాన్లో జుల్ఫికర్ ఆలీ భుట్టో గెలవగా తూర్పు పాకిస్తాన్‌లో ఎవరి నాయకత్వంలో ఆవామీ లీగ్ విజయం సాధించింది?
- షేక్ ముజిబుర్ రహ్మాన్

☛ ముజిబుర్ రెహమాన్ మద్దతుదారులు ఏ పేరుతో విముక్తి పోరాటాన్ని చేపట్టారు?
- ముక్తి బాహిని

☛ 1971లో తూర్పు పాకిస్తాన్ విముక్తి చెంది ఏ దేశంగా ఏర్పడింది?
- బంగ్లాదేశ్ అనే స్వతంత్ర దేశంగా జుల్ఫికర్ ఆలి భుట్టో, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నేతృత్వంలో ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం?
- సిమ్లా ఒప్పందం

☛ 1999లో భారత్,పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంఏది?
- కార్గిల్ యుద్ధం

☛ 1971లో భారతీయ సైనికుల సహాయంతో పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ అనే స్వతంత్ర దేశంగా ఏర్పడి, భారతదేశంతో ఎన్ని సంవత్సరాల శాంతి ఒప్పందం చేసుకుంది?
- 25 సంవత్సరాల శాంతి ఒప్పందం

☛ భారత్, బంగ్లాదేశ్‌లకు మధ్య విభేదాలు ఏవి?
- బ్రహ్మాపుత్ర, గంగానదీ జలాల పంపకం..

☛ భారతదేశానికి దక్షిణాన హిందూ మహాసముద్రంలో ఉన్న ద్వీపదేశం శ్రీలంక ఎప్పుడు స్వాతంత్ర్యం పొందింది?
- 1948లో

☛ నల్లజాతి అమెరికన్లు సమానత్వానికి ఎప్పుడు పోరాటం చేశారు?
- 1960

☛ మాంటగోమెరీలో సంవత్సరం పాటు నల్లజాతీయులు ఎవరి నేతృత్వంలో ఏడాదిపాటు బస్సులను బహిష్కరించారు?
- మార్టిన్ లూథర్ కింగ్

☛ 2లక్షలకు పైగా ప్రజలు ఎప్పుడు వాషింగ్టన్‌కి ప్రదర్శనగా వెళ్లి పౌరహక్కుల చట్టాన్ని చేయాల్సిందిగా కోరారు?
- 1963 ఆగస్టు 28న

☛ యూఎస్ఎస్ఆర్‌లో సోషలిస్టు వ్యవస్థకు అంతం పలకాలని ప్రయత్నించిన అణుశాస్త్రవేత్త ఎవరు?
- అలెగ్జాండర్ సోల్జ నిత్సన్

☛ వియత్నాం యుద్ధంలో వియత్నంకు జరిగిన నష్టం?
- 8 లక్షల మంది సైనికులు, 30 లక్షల పైరులను కోల్పోయింది.

☛ వియత్నాంలో ఎలాంటి యుద్ధ పంథాని అనుసరించారు?
- గెరిల్లా యుద్ధ పంథాని

☛ ఏ యుద్ధం తర్వాత దేశాలు అణ్వాయుధాల నిల్వలలో ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి?



భోపాల్ గ్యాస్ దుర్ఘటన

- వియత్నాం

☛ 1991లో ఏ ఒప్పందం దేశాలు సంతకాలు చేశాయి?
- వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (స్ట్రాటజిక్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రిటీ)

☛ 1990ల నుంచి ప్రపంచీకరణ, నయా ఉదారవాదం అన్న పేర్లతో సంభవిస్తున్న ప్రపంవ్యాప్త ఆర్థిక, రాజకీయ మార్పుల వల్ల ఎలాంటి ప్రజల జీవితాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి?
- ఎటువంటి సదుపాయాలు లేని ప్రజల జీవితాలు

☛ అలస్కా దగ్గర సముద్ర గర్భంలో అమెరికా 1971 లో చేపట్టిన అణు పరీక్షలకు వ్యతిరేకంగా యూరపులో జరిగిని ఉద్యమం?
- గ్రీన్‌పీస్ ఉద్యమం

☛ అనంత వైవిధ్యతతో కూడిన జీవాన్ని భూమి పోషించే శక్తిని కాపాడటం అనేది ఏఉద్యమం లక్ష్యం?
- గ్రీన్‌పీస్ ఉద్యమం

☛ కాలక్రమంలో గ్రీన్‌పీస్ ఉద్యమం ఏ భావనను ముందుకు తీసుకొచ్చింది?
- సుస్థిర అభివృద్ధి

☛ భోపాల్ గ్యాస్ దుర్ఘటన ఎప్పుడ జరిగింది?
- 1984లో

☛ ప్రపంచంలోనే అతి పెద్ద పారిశ్రామిక దుర్ఘటనగా దేనికి పేరు ?
- భోపాల్ గ్యాస్ దుర్ఘటన

☛ ఏ కంపెనీ నుంచి రాత్రి సమయంలో విషవాయువు వెలువడటంతో దుర్ఘటన జరిగింది?
- యూనియన్ కార్బైడ్ కంపెనీ

☛ యూనియన్ కార్బైడ్ కంపెనీని ఏ కుపెనీ కొనుగోలు చేసింది?
- డౌ కంపెనీ

☛ 1980లో విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ కేంద్రం (సెంటర్ ఫర్ సైన్సు, ఎన్విరాన్‌మెంట్)ను ఎవరు స్థాపించారు?
- అనిల్ అగర్వాల్

☛ సెంటర్ ఫర్ సైన్స్ మరియు ఎన్విరాన్‌మెంట్ మొట్ట మొదటి ప్రచురణ ఏది?
- భారతదేశ పర్యారవణ స్థితిపై పౌరుల నివేదికలు 1982

☛ సైలెంట్ వ్యాలీ ఉద్యమం ఎప్పుడు జరిగింది?
- 1973 నుంచి 1985

☛ సైలెంట్ వ్యాలీలో ప్రవహిస్తున్న రెండు నదులపై ఆనకట్టలు కడితే జాలా జీవజాతులు అంతరించపోతాయని, దీనికి వ్యతిరేఖంగా కేరళలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పోరాడినది?
- కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్

☛ తీవ్ర నిరిసనల నేపథ్యంలో చివరికి ప్రభుత్వం నిర్మాణాన్ని విరమించుకుని సైలెంట్ వ్యాలీని ఎప్పుడు జాతీయ పార్కుగా ప్రకటించింది?
- 1985లో

☛ సైలెంట్ వ్యాలీలో అరుదైన జాతులలో ఒక రకమైన కోతి?
- సింహపు తోక కోతి (లయన్ టేల్డ్ మకాక్)

☛ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు సారాని అధికారికంగా నిషేధించారు?
- 1993 అక్టోబర్

☛ సంపూర్ణ మధ్యపాన నిషేధాన్ని ఎప్పుడు విధించారు?
- 1995లో

☛ మణిపూర్ రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేస్తూ రాజు ఎప్పుడు భారతదేశంలో ఒప్పందంపై సంతకం చేశాడు?
- 1949లో

☛ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం ఎప్పుడు చేయబడింది?
- 1958

☛ మైటై భాషలో మైరా పైబీ అంటే?
- కాగడాల పట్టుకున్న వాళ్లు అని అర్థం

☛ 1970ల చివరి కాలంలో తాగి బజారులో గొడవ చేయకుండా నివారించటానికి మొదలైన ఉద్యమం?
- మైరా పైబీ

☛ 1980ల ఆరంభంలో మణిపురి స్వాతంత్ర్యానికి మొదలైన సాయుధ ఉద్యమాన్ని ఎదుర్కోటానికి భారతీయ సైన్యాన్ని పెద్ద ఎత్తున పంపించటంతో ఏ ఉద్యమంగా మారింది?
- మానవ హక్కుల ఉద్యమం

# జనరల్ స్టడీస్-ఇండియన్ పాలిటీ

## డి.యస్.సి ప్రత్యేకం

డిఎస్సీ సోషల్ స్టడీస్ కంటెంట్‌లోని .. 1975 నుంచి 1985 మధ్య భారత ప్రజా స్వామ్యం - రాజకీయ పరిస్థితులు వంటి అంశాలను వివరించే బిట్‌బ్యాంక్..

## బిట్ బ్యాంక్



☛ 1977 మార్చి 26న ఆరవ లోక్‌సభకు ఎవరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
- నీలం సంజీవరెడ్డి

☛ నీలం సంజీవరెడ్డి ఆరవ రాష్ట్రపతిగా ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేశారు?
- 1977 జులై 25న

☛ మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్, ఇందిరా గాంధీ ప్రధాన మంత్రులుగా ఏర్పాటు చేసి మూడు ప్రభుత్వాలతో పనిచేసిన రాష్ట్ర పతి?
- నీలం సంజీవరెడ్డి

### 1970లలో ప్రతిపక్షరాజకీయ పార్టీలు

- భారతీయ లోక్ దళ్
- కాంగ్రెస్ (ఓ)
- భారతీయ కమ్యునిస్టు పార్టీ (మార్కిస్టు)
- కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా
- ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె)
- జనసంఘ్
- శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడీ)

☛ భారతీయ లోక్‌దళ్ (బిఎల్‌డీ) ప్రధానంగా ఏ రాష్ట్రంలో ఉంది?
- ఉత్తరప్రదేశ్

☛ ఇందిరాగాంధీ విధానాలను వ్యతిరేకించిన కాంగ్రెస్‌లోని సాంప్రదాయవాద వర్గం ?
- కాంగ్రెస్ (ఓ)

☛ జాతీయ స్థాయిలో ఏ పార్టీ పెను భూ సంస్కరణలకు, కార్మిక సంఘాలు, సోషలిస్టు విధానాలకు కృషి చేసింది?
- భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

☛ ద్రవిడ మున్నేట్ర కజగం ప్రధానంగా ఏ రాష్ట్రంలోని పార్టీ?
- తమిళనాడు

☛ జనసంఘ్ హిందూ జాతీయవాది పార్టీ, ప్రధానంగా ఏ రాష్ట్రాలకు పరిమితమై ఉంది?
- ఉత్తరాది రాష్ట్రాలకు

☛ పంజాబ్‌కి పరిమితమై సిక్కుల కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న పార్టీ ఏది?
- శిరోమణి అకాలీ దళ్ పార్టీ

☛ గురుద్వారాల ఆధారంగా సంఘటితమై ఉన్న పార్టీ ఏది?
- శిరోమణి అకాలీ దళ్ పార్టీ

☛ మొదటి కాంగ్రెసేతర ప్రధాన మంత్రి ఎవరు?
- మొరార్జీ దేశాయ్

☛ 1980లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చింది?
- కాంగ్రెస్

☛ రాజ్యాంగంలోని 356 అధికరణం ప్రకా రం రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాన్ని పాలించలేక పోతోందని గవర్నర్ భావించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని తొల గించాలని, అవసరమైతే శాసన సభను రద్దు చెయ్యమని ఎవరికి సిఫారసు చేయవచ్చు?
- రాష్ట్రపతికి

☛ కేంద్ర ప్రభుత్వం 356 అధికారాన్ని ప్రయో గించటానికి ఎప్పుడు సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చింది?
- 1994లో

☛ ఎన్టీ రామారావు ఎప్పుడు తన తెలుగు దేశం పారీని సాపించాడు?
- 1982లో తన 60వ పుట్టినరోజు నాడు

☛ ఎన్టీ రామారావు పేదలకోసం ప్రవేశపెట్టిన ప్రధాన పథకాలు ఏవి?
- రూ.2 కిలో బియ్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం
- మద్యపాన నిషేదం

☛ ఎన్టీ రామారావు విదేశాలకు వైద్యం కోసం వెళ్లినప్పుడు తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్ కి పార్టీ ఫిరాయించి ముఖ్యమంత్రిగా నియమితులయినది ఎవరు?
- నాదెండ్ల భాస్కరరావు

☛ అస్సాంలో అస్సామీ భాషతో పాటు ఎక్కువగా మాట్లాడే మరో భాష?
- బెంగాలీ

☛ 1984లో రాజీవ్ గాంధీ చొరవతో కేంద్ర ప్రభుత్వంతోపాటు అస్సాం ఒప్పందంపై సంతకాలు చేసినది?
- ఆల్ అస్సాం స్టూడెంట్ యూనియన్ (ఎఎస్ఎస్‌యూ)

☛ భర్మా ప్రస్తుత పేరు ?
- మయన్మార్

☛ పంజాబ్‌లో, కేంద్రంలో జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1978లో కొన్ని తీర్మానాలు చేసి వాటిని అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన పార్టీ ఏది?
- అకాలీ దళ్

☛ 1980లో పంజాబ్‌లో ఏ ప్రభుత్వాన్ని రద్దు చేసి తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో, సిక్కులు వివక్షతకు గురవుతున్నారన్న భావన పెరిగింది?
- అకాలీ దళ్ ప్రభుత్వాన్ని

☛ పంజాబ్‌లో తీవ్రవాద సిక్కుల బృందానికి ఎవరు నాయకత్వం వహించారు?
- భింద్రేస్ వాలా

☛ భింద్రేన్ వాలా వేర్పాటు వాదాన్ని ప్రచారం చేస్తూ సిక్కులకు ఏ పేరుతో ప్రత్యేక దేశం కావాలని కోరాడు?
- ఖలిస్తాన్

☛ సిక్కులకు పవిత్ర స్థలంగా పేర్కొనే దేవాలయం ఏది?
- స్వర్ణదేవాలయం

☛ భారతదేశం 1970-80ల మధ్య ఏ రంగాలలో విజయాలను సాధించింది?
- సాంకేతిక, సహకార రంగాలలో

☛ ఎప్పుడు ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హత్యకు గురయింది?
- 1984

☛ రాజీవ్ గాంధీ ప్రధాని అయిన తర్వాత శిరోమణి అకాలీ దళ్‌తో చర్చలు జరిపి ఎవరితో ఒప్పందం కుదర్చుకున్నాడు?
- శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు సంత్ లాంగో వాల్‌తో

☛ ఎప్పుడు జరిగిన సమావేశంలో అకల్ తఖ్త్ వద్ద ఖలిస్తాన్‌ను ఉద్యమకారులు స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు?
- 1986లో

☛ రాజీవ్ గాంధీ ఏయే రాష్ట్రా ల్లో శాంతి ప్రక్రియలు చేశాడు?
- పంజాబ్, అస్సాం, మిజోరంతో పాటు పొరుగుదేశమైన శ్రీలంకలో

☛ రాజీవ్ గాంధీ ఎప్పుడు సరళీకృత ఆర్థిక విధానం వైపు మొగ్గు చూపాడు?
- 1985లో

☛ ఉత్తరప్రదేశ్, హర్యానాలోని రైతులు ఎవరి నాయకత్వంలో పోరాటం చేశారు?
- మహేంద్రసింగ్ తికాయత్

☛ మహారాష్ట్ర రైతులు ఎవరి నాయకత్వంలో పోరాటం చేశారు?
- శరత్ జోషి

☛ ఏ ఎన్నికల్లో కాంగ్రెసేతర రాజకీయ శక్తులకు పరిపాలన, రాజకీయ రంగాలలో అవినీతి అన్నది ప్రధాన ప్రచార అంశం అయింది?
- 1989 ఎన్నికల్లో

☛ 1989 ఎన్నికల్లో ఎవరి నేతృత్వంలోని జనతా దళ్‌తో మొద టి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది?
- విపి సింగ్

☛ 1989 నుంచి జాతీయ స్థాయిలో ఏర్పడిన ప్రభుత్వాలన్నీ ?
- సంకీర్ణ లేదా మైనారిటీ ప్రభుత్వాలే..

☛ భారత కమ్యూనిస్టు పార్టీ, ఫార్వార్డ్ బ్లాక్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మా ర్క్సిస్టు) వంటివి 1977లో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఎన్నికల్లో గెలిచి సిపిఎం కి చెందిన ఎవరి నాయకత్వంలో వామ పక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు?
- జ్యోతి బసు

☛ పశ్చిమ బెంగాల్‌లోని జ్యోతి బసు ప్రభుత్వం ముందుగా చేపట్టినది?
- అసంపూర్తిగా ఉండిపోయిన భూ సంస్కరణలను

☛ 1978 జూన్‌లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కౌలుదార్ల పేర్లను నమోదు చేసి, వాళ్ల హక్కులను కాపాడటానికి చేపట్టిన ఆపరేషన్ ఏది?
- ఆపరేషన్ బర్గా

☛ కౌలుదార్లను బెంగాలులో ఏమంటారు?
- బర్గాదార్లు

### ఆపరేషన్ బర్గా ఫలితాలు

- కౌలుదార్లను భూస్వాములు బలవంతంగా తొలగించే వీలు లేకుండా పోయింది. పంటలో న్యాయమైన వాటా కౌలుదారుకి దక్కేలా ప్రభుత్వం చూస్తుంది.
- ఆపరేషన్ బర్గా ఫలితంగా పశ్చిమ బెంగాల్‌లో వ్యవసాయ ఉత్పత్తి 30 శాతం దాకా పెరిగింది.
- ఆపరేషన్ బార్గా, పంచాయతీ రాజ్ వ్యవస్థ అమలు వల్ల వామ పక్షానికి గ్రామీణ జనాభాలో గణనీయమైన మద్దతు లభించింది.

☛ స్థానిక స్వపరిపాలనకు రాజ్యాంగ గుర్తింపునిస్తూ ఎప్పుడు పి.వి నరసింహారావు ప్రభుత్వ బిల్లు రూపొందించింది?
- 1992

☛ ఏ రాజ్యాంగ సవరణ గ్రామ స్థాయిలో స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలను కల్పించారు?
- 73వ రాజ్యాంగ సవరణ

☛ బిజేపీ నాయకుడు ఎల్.కె అద్వాని 1990లో ఎక్కడ నుంచి ఎక్కడికి రథయాత్ర చేశారు?
- సోమనాథ్ నుంచి అయోధ్య

☛ ఎక్కడ అద్వానీని అరెస్టు చేయ డంతో రథయాత్ర ముగిసింది?
- బిహార్‌లో అరెస్టు చేయడంతో

☛ ఏ సంవత్సరంలో ఆయోధ్యలోని మసీదును ధ్వంసం చేశారు?
- 1992

☛ భారత దేశం ఎప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది?
- 1991లో

☛ 1992లో ఎవరి నేతృత్వంలో ఏర్ప డిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించటానికి అం తర్జాతీయ ద్రవ్యనిధితో సంప్రదిం పులు నిర్వహించింది?
- పివి నరసింహారావు



# జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటి

## డి.యస్.సి ప్రత్యేకం

- అక్రమ రవాణా నిరోధక చట్టం ఎప్పుడు చేశారు?
  - 1956 (సవరణ 2006)
- అక్రమ రవాణా నేరానికి ఎన్ని సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తారు?
  - 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష నుంచి జీవిత ఖైదు వరకు

### వరకట్న నిషేధ చట్టం 1961

- కట్నం ఇవ్వటం, కట్నం తీసుకోవటం లేదా ఈ రెంటికీ తోడ్పడటం అనేవి ఈ చట్టం ప్రకారం నేరం.
- ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 5 సంవత్సరాలు

### డ్రైవింగ్ లైసెన్స్ రకాలు

- లెర్నర్ లైసెన్స్- ఇది తాత్కాలికమైనది, డ్రైవింగ్ నేర్చుకొనుటకు 6 నెలల కాలపరిమితితో దీనిని జారీ చేస్తారు.
- శాశ్వత లైసెన్స్- తాత్కాలిక లైసెన్స్ జారీ చేసిన ఒక నెల తరువాత నుంచి శాశ్వత లైసెన్స్ 20 సంవత్సరాల కాల పరిమితితో పొందుటకు అర్హత లభిస్తుంది.

### లెర్నర్ లైసెన్స్ పొందుటకు అవసరమైన ధృవ పత్రాలు

- నివాస ధృవీకరణ: రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, పన్ను చెల్లింపు రశీదు, జీవిత బీమా, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డులలో ఏదో ఒకటి
- వయస్సు ధృవీకరణ: పాఠశాల ధృవీకరణ, పాస్ పోర్టు, పుట్టిన తేదీ ధృవీకరణ, ఆధార్ కార్డు, పాన్‌కార్డులలో ఏదో ఒకటి
- 50 సి.సి కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న వాహనాలను నడుపుటకు ఉండవలసిన కనీస వయసు ఎంత?
  - 18 సంవత్సరాలు
- వస్తువులు, మనుషుల రవాణాకు ఉపయోగించే వాహనాలను నడుపుటకు ఉండాల్సిన కనీస వయసు ఎంత?
  - 25 సంవత్సరాలు
- లైసెన్స్ పొందుటకు సమర్పించవలసినది?
  - ఫారం 1, 1ఎ, 2, 3లను నింపి పాస్ పోర్టు ఫోటోలతో సమర్పించాలి.
- లైసెన్స్ పొందుటకు నిర్వహించే టెస్టు?
  - లెర్నర్‌టెస్ట్, వర్ణ అంధత్వ పరీక్షలు
- శాశ్వత లైసెన్స్ ఎలా పొందుతారు?
  - లెర్నర్ లైసెన్స్ పొందిన 30 రోజుల తరువాత నుంచి 180 రోజుల లోపుగా దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత చోదక పరీక్షలు నిర్వహించి వారి ట్రాఫిక్ నియమ నిబంధనల పరిజ్ఞానంను పరిశీలించి శాశ్వత లైసెన్స్ ఇస్తారు.
- లైసెన్స్ రద్దు చేసే అధికారం ?
  - ప్రాంతీయ ట్రాన్స్ పోర్టు అధికారి లైసెన్సులను రద్దు చేయగల అధికారం కలిగి ఉంటాడు.





తప్పకుండా జైలు శిక్ష, 15000 రూపాయల జరిమానా లేదా కట్నం విలువ, ఈ మొత్తంలలో ఏది ఎక్కువైతే అది జరిమానాగా విధించబడును.

- వివాహం అయిన తర్వాత అమ్మాయిని వేధించడం, తిట్టడం, కొట్టడం, ఒక్కోసారి చంపివేయటం, కొన్ని సార్లు బాధలు భరించలేక స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవటం వంటివి ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.
- గృహహింస రూపాలు ఏవి?
  - లైంగిక అత్యాచారం
  - భౌతిక అత్యాచారం
  - మానసిక క్షోభకు గురిచేసే మాటలనడం
  - మానసిక అత్యాచారం
  - ఆర్థిక అత్యాచారం

### నిర్భయ చట్టం

- లైంగిక అత్యాచార నియంత్రణకు ఎవరి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది?
  - జె.ఎస్ వర్మ
- జె.ఎస్ వర్మ కమిటీ సూచించిన అంశాల ప్రాతిపదికన భారత రాష్ట్రపతి ఎప్పుడు ఆర్డినెన్స్ జారీ చేశాడు?
  - 2013, ఫిబ్రవరి 2న
- కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ స్థానంలో చేసిన చట్టం ఏది?
  - నిర్భయ చట్టం (క్రిమినల్ న్యాయ సవరణ చట్టం - 2013)
- నిర్భయ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
  - 2013, ఏప్రిల్ 3

### ఆర్డినెన్స్ ముఖ్యాంశాలు

- కనీసం 20 సంవత్సరాలు జైలు శిక్ష
- ఫిర్యాదులు కోసం మహిళా పోలీసుల నియామకం
- బాధితుల వ్యక్తిగతంగా పోలీసు అధికారుల ముందు ఉపస్థితి కావలసిన అవసరం లేదు
- మహిళలపై యాసిడ్ దాడి సందర్భంలో జరిగిన పెనుగులాటలో దాడి చేసిన వారు మరణించినా మహిళకు ఎలాంటి శిక్షలేదు
- ఫిర్యాదు, విచారణ సందర్భంగా బాధితుల కోరిక మేరకు వీడియో చిత్రీకరణకు అవకాశం కల్పించబడింది.

### లోక్ అదాలత్

- లోక్ అదాలత్ అంటే ?
  - ప్రజాన్యాయ స్థానం
- లోక్ అదాలత్ ఎందుకు?
  - బీద, బలహీన వర్గాల వారికి న్యాయ సహాయం అందుబాటులో తేవడం కోసం, వారికి సామాజిక ఆర్థిక న్యాయాలు కల్పించడం కోసం ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలని వీటిని ఏర్పాటు చేశారు.
- 1976లో భారత రాజ్యాంగానికి ఏ అధికరణ జతచేసి బీద, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలని నిశ్చయించారు?
  - 39ఎ

### ప్రమాదాలు

- భారతదేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదంలో దాదాపు ఎంత మంది చనిపోతున్నారు?
  - 80 వేల మంది
- ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారిలో భారతదేశశాతం?
  - 13 శాతం
- రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారిలో సగం కంటే ఎక్కువ ఏ వయసు వారు ఉన్నారు?
  - 15 నుంచి 44 ఏళ్ల మధ్య ఉన్న వారు
- 2000 సంవత్సరంలో ప్రమాదాల కారణంగా స్థూల దేశీయోత్పత్తి (జిడిపీ)లో ఎంత శాతం నష్టం వచ్చింది?
  - 3 శాతం
- దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏ నెలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుపుతారు?
  - జనవరిలో
- 2006లో రోడ్డు భద్రతా వారోత్సవాలకు ఏ అంశాన్ని ఎంచుకున్నారు?
  - ప్రమాదాలు లేకుండా ఉండటమే రోడ్డు భద్రత
- 2007లో రోడ్డు భద్రతా వారోత్సవాలకు ఎంచుకున్న అంశం ఏది?
  - స్పీడ్ డౌన్ సేవ్‌లైవ్స్
- 1985 జూన్ 23న ఎయిర్ ఇండియా విమానం పేలిపోవడానికి కారణం?
  - కనిష్క- 182 బాంబు
- ప్రతి సంవత్సరం అగ్ని ప్రమాదాల కారణంగా చనిపోతున్నవారు సుమారుగా?
  - 30000
- సాధారణంగా వేడిమి, ఇంధనం, ప్రాణవాయువు కలిసిన ప్పుడు సంభవించేది?
  - అగ్నిప్రమాదం
- అగ్ని మాపక సిబ్బంది టోల్ ఫ్రీ నంబర్ ఎంత?
  - 101
- టెర్రరిస్టు ఉగ్రవాదం) అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
  - ఫ్రెంచ్
- ట్రాఫిక్ అంటే?
  - ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి వెళ్లటం
- వాహనాలు ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి వెళ్లడాన్ని ఏమని అంటారు?
  - రోడ్ ట్రాఫిక్
- ట్రాఫిక్ నియమ నిబంధనలు సరళంగా, స్పష్టంగా వివరించి తెలియజేయడాన్ని ఏమంటారు?
  - ట్రాఫిక్ విద్య
- రోడ్డును ఎక్కువగా ఉపయోగిస్తున్న వారిలో ఎక్కువగా ఉన్నది?
  - కౌమారదశ వయసు కలగిన పిల్లలే
- ఎక్కువ తీవ్రమైన ప్రమాదాలకు, కొన్ని సార్లు మరణాలకు ముఖ్య కారణం ?
  - రోడ్డు ప్రమాదాలు

కూసు ఫరీద్ చౌదరి



# రాష్ట్ర శాసనాలు రద్దుచేసే అధికారం ఎవరికి ఉంది?



బి. కృష్ణారెడ్డి
డైరెక్టర్
క్లాస్-1 స్టడీ సర్కిల్,
హైదరాబాద్.

**ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం**

**జనరల్ స్టడీస్ | పాలిటీ**

1. కిందివాటిలో ఏడో షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో ఉన్న అంశం ఏది?
   ఎ) గనులు, చమురు క్షేత్రాల్లో పనిచేసే శ్రామికులు, వారి భద్రతను క్రమబద్ధీకరించడం
   బి) వ్యవసాయం సి) మత్స్య పరిశ్రమ
   డి) ప్రజా ఆరోగ్యం
2. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
   1. దేశ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంటు చట్టం చేసేందుకు తీర్మానం చేసే అధికారం రాజ్యసభకు మాత్రమే ఉంది.
   2. అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించిన తీర్మానాలను లోక్‌సభ మాత్రమే ఆమోదిస్తుంది.
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) రెండూ సరైనవి డి) ఏదీకాదు
3. భారత రాజ్యాంగం ప్రకారం కింది వాటిలో సరికాని జత ఏది?
   ఎ) అడవులు - ఉమ్మడి జాబితా
   బి) స్టాక్ ఎక్స్ఛేంజ్ - ఉమ్మడి జాబితా
   సి) పోస్టాఫీస్ సేవింగ్స్ - కేంద్ర జాబితా
   డి) ప్రజా ఆరోగ్యం - రాష్ట్ర జాబితా
4. సామాజిక, ఆర్థిక ప్రణాళికలు ఏ జాబితాలో ఉన్నాయి?
   ఎ) ఉమ్మడి జాబితా బి) రాష్ట్ర జాబితా
   సి) కేంద్ర జాబితా డి) అవశిష్ట జాబితా
5. రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్య నిర్వహణాధికారాన్ని కేంద్ర కార్య నిర్వహణాధికారికి ఎలాంటి ఆవరోధం, ప్రమాదం ఏర్పడని విధంగా మాత్రమే వినియోగించుకోవాలని తెలియజేసే అధికరణం ఏది?
   ఎ) 257 బి) 258
   సి) 355 డి) 356
6. కిందివాటిలో కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలు చేసి రాష్ట్రాలకు ఇచ్చే పన్ను ఏది?
   ఎ) ఎగుమతి, దిగుమతి సుంకాలు
   బి) స్టాంపు డ్యూటీ
   సి) ఆదాయ పన్ను
   డి) రైలు చార్జీలపై విధించే పన్ను
7. శాంతి భద్రతలు ఏ జాబితాకు చెందినవి?
   ఎ) రాష్ట్ర జాబితా బి) కేంద్ర జాబితా
   సి) ఉమ్మడి జాబితా డి) ఏదీకాదు
8. అవశిష్ట అధికారం ఎవరికి ఉంటుంది?
   ఎ) కేంద్రం బి) రాష్ట్రం
   సి) రాష్ట్రపతి డి) ఏదీకాదు
9. భారత, అమెరికా సమాఖ్యలకు ఉన్న సాధారణ లక్షణం ఏది?
   ఎ) ఏక పౌరసత్వం
   బి) రాజ్యాంగంలో మూడు జాబితాలు
   సి) ద్వంద్వ న్యాయ వ్యవస్థ
   డి) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడానికి ఒక సమాఖ్య న్యాయ వ్యవస్థ
10. భారత రాజ్యాంగం సమాఖ్యపూరితమని తెలియజేసేది?
    ఎ) లిఖిత, దృఢ రాజ్యాంగం
    బి) స్వతంత్ర న్యాయవ్యవస్థ
    సి) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన
    డి) పైవన్నీ
11. భారత దేశంలోని రాష్ట్రాల మధ్య సహకారం సమన్వయాలకు ఉన్న రాజ్యాంగేతర, చట్టపరంకాని సాధనాలు ఏవి?
    1. జాతీయాభివృద్ధి మండలి
    2. గవర్నర్ల సమావేశం
    3. మండల కౌన్సిళ్లు
    4. అంతర్రాష్ట్ర మండలి
    ఎ) 1, 2 బి) 1, 2, 3
    సి) 3, 4 డి) 4
12. ఆదాయ పన్ను విధింపు, వసూలు, పంపిణీకి సంబంధించి కిందివాటిలో సరైంది?
    ఎ) కేంద్రం విధించి, వసూలు చేసి, ఆ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది
    బి) అన్ని పన్నులను కేంద్రమే విధించి, వసూలు చేసిన మొత్తాన్ని ఖర్చు చేస్తుంది
    సి) అన్ని పన్నులను కేంద్రం విధించి, వసూలు చేసిన మొత్తాన్ని రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది
    డి) ఆదాయపు పన్నుపై వసూలు చేసిన సర్‌చార్జీని మాత్రం కేంద్రం రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది
13. కింది వారిలో ఎవరిని భారత ప్రభుత్వ సివిల్ సర్వీస్ ముఖ్య అధికారిగా భావించవచ్చు?
    ఎ) హోం శాఖ కార్యదర్శి
    బి) కేబినెట్ కార్యదర్శి
    సి) సిబ్బంది శాఖా కార్యదర్శి
    డి) ప్రధానమంత్రి కార్యదర్శి
14. భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలనా సంస్కరణల కమిషన్ మొదటి అధ్యక్షుడు?
    ఎ) గుల్జారీలాల్ నందా
    బి) టి.టి.కృష్ణమాచారి
    సి) మొరార్జీ దేశాయ్
    డి) ఇందిరా గాంధీ
15. కింది వాటిలో దేనిపై ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకరణ 311 కింద ఇచ్చిన సంరక్షణ వర్తించదు?
    ఎ) సస్పెండ్ చేసేటప్పుడు
    బి) హోదా తగ్గించినప్పుడు
    సి) తొలగించినప్పుడు
    డి) బర్తరఫ్ చేసినప్పుడు
16. కేంద్ర, రాష్ట్ర సంబంధాల అధ్యయనం కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిషన్ అధ్యక్షుడు?
    ఎ) జస్టిస్ ఎం.ఎం.పూంచి
    బి) వి.కె.దుగ్గల్ సి) ధీరేంద్ర సింగ్
    డి) మాధవీ మీనన్
17. జంతు హింస నిషేధం రాజ్యాంగంలోని ఏ జాబితాలో ఉంది?
    ఎ) యూనియన్ జాబితా
    బి) రాష్ట్ర జాబితా సి) ఉమ్మడి జాబితా
    డి) ఏదీకాదు
18. భారత సమాఖ్య విధానాన్ని ఏకకేంద్ర విధానంగా ఎప్పుడు మార్చొచ్చు?
    ఎ) పార్లమెంటు నిశ్చయించినపుడు
    బి) రాష్ట్ర శాసనసభ తీర్మానం రూపొందించినప్పుడు
    సి) సాధారణ ఎన్నికల సమయంలో
    డి) జాతీయ అత్యవసర పరిస్థితిలో
19. అఖిల భారత సర్వీసులను ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్‌లను రద్దు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ?
    ఎ) కాకా కలేల్కర్ కమిషన్
    బి) ఖేర్ కమిషన్
    సి) రాజమన్నార్ కమిషన్
    డి) సర్కారియా కమిషన్
20. కేంద్రం, రాష్ట్రాల అధికార విభజన వివాదాలు పరిష్కరించడానికి ఉపయోగించే సూత్రాలు?
    ఎ) డాక్ట్రిన్ ఆఫ్ కలరబుల్ లెజిస్లేషన్
    బి) డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్లైడ్ పవర్స్
    సి) డాక్ట్రిన్ ఆఫ్ హార్మోనియస్ కన్‌స్ట్రక్షన్
    డి) పైవన్నీ
21. ప్రభుత్వ విత్తంపై పార్లమెంటు నియంత్రణ చేసే పద్ధతి?
    ఎ) బడ్జెట్ బి) ఆర్థిక బిల్లు
    సి) అనుమతి ఉపక్రమణ బిల్లు
    డి) పైవన్నీ
22. కేంద్ర సంఘటిత నిధి నుంచి నిధులను తీసుకునేందుకు ఎవరు ప్రతిపాదన చేయాలి?
    ఎ) రాష్ట్రపతి
    బి) పార్లమెంటు
    సి) కేంద్ర ఆర్థిక మంత్రి
    డి) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
23. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలు దేని పైన ఆధారపడతాయి?
    1) రాజ్యాంగ ప్రకరణలు
    2) సంప్రదాయాలు, వాడుకలు
    3) న్యాయస్థానాల వ్యాఖ్యానాలు
    4) సంప్రదింపులు, చర్చలు
    ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
    సి) 3, 4 డి) 1, 3, 4
24. కింది ఏ కమిషన్ కేంద్రం, రాష్ట్రాల సంబంధాలను సమీక్ష చేయలేదు?
    ఎ) ఎం.ఎన్. పుంఛీ బి) రాజమన్నార్
    సి) సర్కారియా డి) దంత్‌వాలా
25. కింది ఏ అంశాలు రాష్ట్ర జాబితాలోకి రావు?
    ఎ) శాంతి భద్రతలు బి) మైనింగ్
    సి) జైళ్లు డి) క్రిమినల్ ప్రొసీజర్లు
26. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలకు కారణం కానిది?
    ఎ) గవర్నర్ల నియామకం
    బి) రాష్ట్రపతి పాలన
    సి) గ్రాంట్ల మంజూరు
    డి) అఖిల భారత సర్వీసులు
27. సహకార సమాఖ్య అంటే ఏమిటి?
    ఎ) రాష్ట్రాల ప్రాధాన్యతలు గుర్తించడం
    బి) కేంద్రంపై ఆధారపడడం
    సి) రాష్ట్రాలు అడిగిన సహాయాన్ని కేంద్రం అందించడం
    డి) పరస్పర ఆధార, ప్రాధాన్యతలు
28. సహకార సమాఖ్యను పెంపొందించే ప్రకరణలు?
    ఎ) ప్రకరణ 252 బి) ప్రకరణ 258
    సి) ప్రకరణ 258ఎ డి) పైవన్నీ
29. కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభ తిరస్కరిస్తే....?
    ఎ) బడ్జెట్‌ను మార్పు చేసి తిరిగి ప్రవేశపెడతారు
    బి) కేంద్ర ఆర్థిక మంత్రి రాజీనామా చేస్తారు
    సి) ప్రధానమంత్రి, మంత్రి మండలి రాజీనామా చేస్తుంది
    డి) రాష్ట్రపతి నిర్ణయం మేరకు పరిస్థితి ఉంటుంది
30. రాజ్యాంగంలో ప్రస్తావించకుండా ఆ తర్వాత కాలంలో అమల్లోకి వచ్చిన పన్నులు?
    ఎ) కార్పొరేట్ ట్యాక్స్ బి) గిఫ్ట్ ట్యాక్స్
    సి) సర్వీసు ట్యాక్స్ డి) పైవన్నీ
31. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను ఎవరు నియమిస్తారు?
    ఎ) గవర్నర్
    బి) ముఖ్యమంత్రి
    సి) భారత రాష్ట్రపతి
    డి) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
32. కింది వాటిలో శాసనమండలి లేని రాష్ట్రం ఏది?
    ఎ) మహారాష్ట్ర బి) రాజస్థాన్
    సి) కర్ణాటక డి) బీహార్
33. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం ప్రస్తుత సిక్కిం ఏ జోన్‌లో ఉంది?
    ఎ) సెంట్రల్ జోన్ బి) నార్తర్న్ జోన్
    సి) ఈస్టర్న్ జోన్ డి) నార్త్ ఈస్టర్న్ జోన్
34. కింది వాటిలో గవర్నర్ నియామకానికి వర్తించని అర్హత?
    ఎ) అతడు/ఆమె భారత పౌరుడై ఉండాలి.
    బి) అతడు/ఆమె వయసు 30 ఏళ్లకు తక్కువ ఉండొద్దు.
    సి) అతడు/ ఆమె పార్లమెంటు లేదా రాష్ట్ర శాసన సభల్లో సభ్యులై ఉండొద్దు.
    డి) అతడు/ఆమె ఆదాయం లభించే ఏ ఇతర పదవిలో ఉండొద్దు.
35. రాష్ట్ర శాసనసభలో ఏ రాజకీయ పక్షానికీ మెజారిటీ రానప్పుడు ముఖ్యమంత్రి ఎన్నికకు గవర్నర్ ప్రధానంగా పరిశీలించవలసిన విషయం?
    ఎ) స్థిరమైన మెజారిటీ పొందే అవకాశమున్న యోగ్యుడైన వ్యక్తిని వెతకడం
    బి) రాష్ట్ర శాసన సభలో అతి పెద్ద రాజకీయ పార్టీ
    సి) పార్టీలతో ఏర్పడ్డ అతిపెద్ద కూటమి
    డి) పార్టీ కార్యక్రమానికి దాని సభ్యుల విధేయత
36. రాష్ట్రాల్లో ఆగంతుక నిధి ఎవరి నియంత్రణలో ఉంటుంది?
    ఎ) రాష్ట్ర గవర్నర్
    బి) రాష్ట్ర ఆర్థిక మంత్రి
    సి) రాష్ట్ర ముఖ్యమంత్రి
    డి) రాష్ట్ర మంత్రిమండలి
37. గవర్నర్‌కు ఏం ఆపాదించలేం?
    ఎ) నిర్ణీత పదవీకాలం బి) పదవీ భద్రత
    సి) నిర్ణీత జీతం డి) ఎ, బి
38. గవర్నర్‌ను అభిశంసించే అధికారం ఎవరికి ఉంది?
    ఎ) పార్లమెంట్ బి) రాష్ట్ర అసెంబ్లీ
    సి) సుప్రీంకోర్టు
    డి) ఎవరూ అభిశంసించలేరు
39. రాష్ట్ర శాసనాలు రద్దుచేసే అధికారం ఎవరికి ఉంది?
    ఎ) ముఖ్యమంత్రి
    బి) రాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీ సభ్యుల ఆమోదం, పార్లమెంటు ఆమోదం
    సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
40. Doctrine of Pleasure ఎవరికి వర్తించదు?
    ఎ) గవర్నర్ బి) అటార్నీ జనరల్
    సి) అడ్వకేట్ జనరల్ డి) పైవన్నీ
41. ఈ కింది వాటిలో ఇప్పటి వరకు మహిళా ముఖ్యమంత్రి లేని రాష్ట్రం?
    ఎ) కర్ణాటక బి) కేరళ
    సి) ఒడిశా డి) పైవన్నీ
42. గవర్నర్ వేతనాన్ని ఎవరు నిర్ణయిస్తారు?
    ఎ) రాష్ట్రపతి బి) పార్లమెంట్
    సి) రాష్ట్ర శాసనసభ డి) రాజ్యాంగం
43. ప్రస్తుత రాష్ట్రపతి ఎన్నికల గురించి సరైన అంశం?
    ఎ) పదిహేనవ ఎన్నిక
    బి) ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేల ఓటు విలువ-159
    సి) తెలంగాణ ఎమ్మెల్యేల ఓటు విలువ -132
    డి) పైవన్నీ

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 2) ఎ | 3) బి | 4) ఎ | 5) ఎ |
| 6) డి | 7) ఎ | 8) ఎ | 9) డి | 10) డి |
| 11) ఎ | 12) ఎ | 13) బి | 14) సి | 15) ఎ |
| 16) ఎ | 17) బి | 18) డి | 19) సి | 20) డి |
| 21) డి | 22) బి | 23) ఎ | 24) డి | 25) డి |
| 26) డి | 27) డి | 28) డి | 29) సి | 30) డి |
| 31) ఎ | 32) బి | 33) డి | 34) బి | 35) ఎ |
| 36) ఎ | 37) డి | 38) డి | 39) డి | 40) ఎ |
| 41) డి | 42) బి | 43) డి | | |



**మీకు, విజయానికి మధ్య దూరం తగ్గాలంటే..**

ఓపిక అనేది అన్నివేళలా మంచిదేమీ కాదు. దాన్ని సాకుగా వాడుకొని పనులు వాయిదా వేయకూడదు. గడువు తగ్గించుకొని, వేగంగా పనులు పూర్తిచేయడం నేర్చుకోండి. అప్పుడే మీ పూర్తిస్థాయి శక్తి సామర్థ్యాలు మీకు తెలుస్తాయి. లక్ష్యసాధన కోసం వడివడిగా కదిలితే.. తక్కువ సమయంలోనే అనేక విషయాలు నేర్చుకోవచ్చు. అసాధ్యమనుకున్న పనుల కోసం ప్రయత్నించినప్పుడు మీకు, విజయానికి మధ్య దూరం తగ్గుతుంది!

– గ్రెగ్ మెక్‌కియోన్, రచయిత



**ప్రారంభించడం కంటే.. దీర్ఘ కాలం కొనసాగించడమే కష్టం!**

'ఒక పనిని కొనసాగించడం కంటే దాన్ని ప్రారంభించడమే చాలా కష్టం' అనేది భ్రమ! వాస్తవమేంటంటే- కేవలం కొన్ని నెలలపాటు కష్టపడి పనిచేయడం, కొన్ని వారాలు వ్యాయామం చేయడం, ఏ కార్యం పైనైనా స్వల్పకాలం శ్రద్ధపెట్టడం సులువే. దీర్ఘకాలంపాటు వాటిని కొనసాగించడమే చాలా కష్టం. చాలామంది తమకు అవసరమైన డబ్బు సమకూరగానే పనిని ఆపేస్తుంటారు. కొంత బరువు తగ్గగానే వ్యాయామం మానేస్తుంటారు. స్వల్ప విజయం దక్కగానే సంతృప్తి చెందుతుంటారు. తాత్కాలిక విజయాలు ఎన్ని వచ్చినా.. క్రమశిక్షణతో పనిని సుదీర్ఘకాలం కొనసాగించినప్పుడే అసలైన గెలుపును రుచి చూడొచ్చు. అలాంటివారికే తెలుస్తుంది.. పనిని ప్రారంభించడం కన్నా దీర్ఘకాలం దాన్ని కొనసాగించడం ఎంత కష్టమో!

– లీలా హర్మేజీ, వ్యాపారవేత్త

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం!



**అన్నీ పోటీ పరీక్షల్లోనూ పాలిటీ ప్రధానమైన విభాగం. దీని నుంచి ప్రశ్నలు రాని పరీక్ష లేదంటే అతిశయోక్తి కాదు. అందుకే అభ్యర్థులు పాలిటీపై కచ్చితంగా పట్టు సంపాదించాలి. ముఖ్యంగా పార్లమెంటు ప్రస్తావనలో ప్రజలు ఆకాంక్షలకు రూపమైన లోక్ సభ ఏర్పాటు, స్పీకర్, సభ్యుల అర్హతల గురించి పూర్తిగా తెలుసుకోవాలి.**

## వీఆర్‌వో, గ్రూప్ - 4, ఆర్‌ఆర్‌బీ ప్రత్యేకం

## ఇండియన్ పాలిటీ

### భారత పార్లమెంట్ - లోక్‌సభ

కేంద్ర ప్రభుత్వ సర్వోన్నత శాసన నిర్మాణ సంస్థ భారత పార్లమెంట్. లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతిని కలిపి పార్లమెంట్ (79వ అధికరణ) అంటారు. రాష్ట్రపతి పార్లమెంట్‌లో అంతర్భాగం. రాజ్యాంగంలోని 5 భాగంలో 79 నుంచి 122 వరకు ఉన్న అధికరణలు పార్లమెంట్ నిర్మాణం, అధికారాలు, విధుల గురించి వివరిస్తాయి.

పార్లమెంట్‌లోని దిగువ సభను లోక్‌సభ (House of the People) అంటారు. ఇందులో రాజ్యాంగం ప్రకారం




రచయిత:
ఎం. భాస్కర్ రాజు
విషయ నిపుణులు


గరిష్ఠంగా 552 మంది ఉండవచ్చు. 550 మందిని జనాభా ఆధారంగా విభజించిన ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ఆంగ్లో ఇండియన్ వర్గం నుంచి ఇద్దరిని రాష్ట్రపతి నియమించవచ్చు. అయితే ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నుంచి 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాబట్టి ప్రస్తుతం ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న సభ్యులు 543 మంది, ఆంగ్లో ఇండియన్లకు సరైన ప్రాతినిధ్యం లేనప్పుడు ఆ వర్గం నుంచి ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు. ప్రస్తుత సభ్యుల సంఖ్య 545. ఎన్నికలు రహస్య ఓటింగ్ పద్ధతిలో జరుగుతాయి. ప్రస్తుతం అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్ నుంచి 80 మందికి, సిక్కిం, మిజోరాం, నాగాలాండ్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరికి మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. కేంద్రపాలిత ప్రాంతమైన జాతీయ రాజధాని ఢిల్లీకి ఏడుగురు, మిగిలిన 6 కేంద్రపాలిత ప్రాంతాలకు ఒకరు చొప్పున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 25, తెలంగాణ నుంచి 17 మంది లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

#### లోక్‌సభ అభ్యర్థి అర్హతలు

a) భారత పౌరుడై ఉండాలి.
b) 25 సంవత్సరాల వయసు నిండి ఉండాలి.
c) ఆదాయం వచ్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పదవిలో ఉండకూడదు.
d) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి

- లోక్‌సభ సభ్యులు రాష్ట్రపతి లేదా రాష్ట్రపతి నియమించిన అధికారి ద్వారా ప్రమాణ స్వీకారం చేస్తారు. సాధారణంగా రాష్ట్రపతి నియమించిన ప్రోటెం స్పీకర్ (Pro Tem Speaker) ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సంప్రదాయం ప్రకారం సభలో అత్యధిక అనుభవం ఉన్న సీనియర్‌ను ప్రోటెం స్పీకర్‌గా నియమిస్తారు. ప్రోటెం స్పీకర్‌తో రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. స్పీకర్ 10 మంది సభ్యులతో ప్యానల్ స్పీకర్ల జాబితాను రూపొందిస్తారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ అందుబాటులో లేని సమయంలో ప్యానల్ స్పీకర్ సభకు అధ్యక్షత వహిస్తారు. ఆయన కూడా అందుబాటులో లేకపోతే సభ సభ్యులు తమలో నుంచి ఒకరిని తాత్కాలిక స్పీకర్‌గా నియమించుకుంటారు.
- ప్రధానమంత్రి లోక్‌సభకు నాయకుడిగా వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి రాజ్యసభ సభ్యుడైతే ఆయన రాజ్యసభ నాయకుడిగా వ్యవహరిస్తూ, లోక్‌సభలో సభ్యత్వం ఉన్న తన మంత్రివర్గ సహచరుడిని లోక్‌సభ నాయకుడిగా నియమిస్తారు.
- ప్రస్తుత లోక్‌సభలో (16వ లోక్‌సభ) 38 పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్న ఏ పార్టీ కనీసం 10 శాతం స్థానాలు పొందలేకపోవడంతో ప్రతిపక్ష పార్టీ నాయకుడి హోదాను పొందలేకపోయాయి. అయితే ఇది రాజ్యాంగబద్ధ పదవి కాదు. పార్లమెంటరీ సంప్రదాయం మాత్రమే.
- లోక్‌సభలోని సభ్యులు ఎన్నుకున్న స్పీకర్ ఆ సభకు అధ్యక్షత వహిస్తారు. స్పీకర్ లేని సమయంలో డిప్యూటీ స్పీకర్ లేదా ఉప సభాపతి సభకు అధ్యక్షత వహిస్తారు. ప్రస్తుతం సుమిత్రా మహాజన్ స్పీకర్‌గా, యం.తంబిదురై డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరిస్తున్నారు.
- లోక్‌సభ సభ్యులు తమ రాజీనామా పత్రాన్ని లోక్‌సభ స్పీకర్‌కు రాయవలసి ఉంటుంది. స్పీకర్ సంతృప్తి మేరకు వాటిని ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.
- స్పీకర్ అనుమతి లేకుండా సభ సమావేశాలకు 60 రోజులు గైర్హాజరు అయితే వారి సభ్యత్వం రద్దవుతుంది.

**నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ:** 10 సంవత్సరాలకు ఒకసారి జరిగే జనాభా లెక్కల సేకరణ తర్వాత పార్లమెంట్ నియమించే నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజక వర్గాల సంఖ్యను పెంచడం లేదా ప్రాదేశిక సరిహద్దులను మార్చడం, షెడ్యూల్డ్ కులాలు, తెగల నియోజక వర్గాలను నిర్ణయిస్తుంది. ప్రస్తుతం లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు 84, షెడ్యూల్డ్ తెగలకు 47, మొత్తం 131 (24.03%) స్థానాలను రిజర్వు చేశారు.

**లోక్‌సభ కాలపరిమితి:** సభ సమావేశమైన మొదటి రోజు నుంచి 5 సంవత్సరాలు అంతకంటే ముందు కూడా ప్రధానమంత్రి సిఫారసుపై రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేయగలరు. అంతేకాకుండా జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు లోక్‌సభ గడువును అదనంగా ఒక సంవత్సరం పొడిగించవచ్చు.

### లోక్‌సభ స్పీకర్

రాజ్యాంగంలో 93 నుంచి 97 వరకు ఉన్న అధికరణలు స్పీకర్ పదవి గురించి వివరిస్తాయి. లోక్‌సభకు స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. స్పీకర్ లేని సమయంలో డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. బ్రిటీష్ పాలనా కాలంలో 1921 వరకు కేంద్ర శాసన మండలికి గవర్నర్ జనరల్ అధ్యక్షత వహించేవారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా కేంద్ర శాసన మండలికి ప్రెసిడెంట్ (స్పీకర్), డిప్యూటీ ప్రెసిడెంట్ (డిప్యూటీ స్పీకర్) పదవులను ఏర్పాటు చేశారు. ఇది 1921 నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమయంలో ఫ్రెడరిక్ వైట్ ప్రెసిడెంట్‌గా, సచ్చిదానంద సిన్హా (వైస్ ప్రెసిడెంట్)డిప్యూటీ స్పీకర్‌గా నియమితులయ్యారు. కేంద్రశాసన మండలికి విఠల్‌భాయ్ జె.పటేల్ మొదటిసారిగా ఎన్నికైన ప్రెసిడెంట్ (స్పీకర్). 1935 భారత ప్రభుత్వ చట్టం ఈ పేర్లను స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా మార్చినప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమే అమల్లోకి వచ్చాయి.

- లోక్‌సభ సభ్యులు తమలో నుంచి ఒకరిని స్పీకర్‌గా, మరొకరిని డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ ఎన్నిక తేదీని రాష్ట్రపతి నిర్ణయిస్తారు. కానీ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తేదీని స్పీకర్ నిర్ణయిస్తారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవి ప్రమాణ స్వీకారం అనేది ప్రత్యేకంగా ఉండదు.
- లోక్‌సభ రద్దు అయినప్పటికీ తిరిగి లోక్‌సభ ఏర్పడేంతవరకూ స్పీకర్ పదవిలో కొనసాగుతారు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ జీతభత్యాలను భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
- స్పీకర్‌కు లోక్‌సభలో నిర్ణాయక ఓటు హక్కు ఉంటుంది.
- స్పీకర్ లోక్‌సభను తాత్కాలికంగా వాయిదా వేయగలరు.
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. స్పీకర్ లేని సందర్భంలో డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు.
- ఒక బిల్లును ద్రవ్య బిల్లా లేదా సాధారణ బిల్లా అని నిర్ణయించే అంతిమ అధికారం లోక్‌సభ స్పీకర్‌కే ఉంటుంది.
- లోక్‌సభ సభ్యులకు సంబంధించి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయడంలో స్పీకర్ అంతిమ నిర్ణయం తీసుకుంటారు. అయితే స్పీకర్ నిర్ణయం సుప్రీంకోర్ట్ న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తుంది

### నమూనా ప్రశ్నలు

**1.** 'వెస్ట్ మినిస్టర్' తరహా పార్లమెంట్ అంటే?
1) జర్మనీ తరహా పార్లమెంట్
2) వెస్ట్ మంత్రి మండలి
3) వెస్ట్ మినిస్టర్ అనే ప్రాంతంలో ఉన్న బ్రిటీష్ పార్లమెంట్
4) ఏదీకాదు

**2.** భారతదేశానికి అధ్యక్ష తరహా ప్రభుత్వాన్ని కాదని పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని భారత రాజ్యాంగ నిర్మాతలు అనుసరించడానికి కారణం?
a. బ్రిటీష్ పాలనాకాలం నుంచి ప్రజలకు పరిచయం ఉండటం
b. బాధ్యతాయుత ప్రభుత్వం
c. పార్లమెంట్, మంత్రి మండలి మధ్య వివాదాలకు అవకాశం
d. వివిధ రాష్ట్రాల మధ్య భిన్నత్వం ఎక్కువగా ఉండటం
1) a, c సరైనవి
2) a, b, c సరైనవి
3) a, b, c, d సరైనవి
4) a మాత్రమే సరైంది

**3.** లోక్‌సభ స్పీకర్ ఏ సందర్భంలో నిర్ణాయక ఓటు కంటే ముందే మొదటి ఓటింగ్‌లో పాల్గొనవచ్చు?
1) స్పీకర్‌ను తొలగించే తీర్మానం
2. రాజ్యాంగ సవరణ బిల్లు
3) ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం
4) ఏదీకాదు

**4.** లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ఎవరి పేరు మీద ప్రవేశపెడతారు?
1) ఆర్థికమంత్రి 2) ప్రధానమంత్రి
3) రాష్ట్రపతి 4) మంత్రిమండలి

**5.** రాజ్యసభ ఆమోదించిన సాధారణ బిల్లును లోక్‌సభ ఎంతకాలంలో ఆమోదించాలి?
1) 6 నెలలు 2) 14 రోజులు
3) నెల రోజులు 4) కాల పరిమితి లేదు

**6.** కింది జాబితాల్లోని అంశాలను జతపరచండి.

| List A | List B |
|---|---|
| a. వైస్ ఛాంబర్ | 1. 102వ అధికరణ |
| b. అవిశ్వాస తీర్మానం | 2. రాజ్యసభ |
| c. రాజ్యసభలో రాష్ట్రాల ప్రాతినిధ్యం | 3. లోక్‌సభ |
| d. పార్లమెంట్ సభ్యుల అనర్హతలు | 4. IV షెడ్యూల్ |

1) a-3 b-1 c-2 d-4
2) a-3 b-1 c-4 d-2
3) a-2 b-3 c-4 d-1
4) a-2 b-3 c-1 d-4

**7.** ఏ విషయాల్లో లోక్‌సభకు, రాజ్యసభకు సమాన అధికారాలు ఉంటాయి?
a. రాజ్యాంగ సవరణ బిల్లు
b. రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానం
c. సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులపై అభిశంసన
d. జాతీయ అత్యవసర పరిస్థితి
1) a, b, c సరైనవి 2) a, b, d సరైనవి
3) a, c సరైనవి 4) అన్నీ సరైనవే

**జవాబులు**

1) 3 2) 3 3) 1 4) 3 5) 4 6) 3 7) 4

# ఏపీ టెట్

## సివిక్స్

★ రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికారాలను విభజించారు. ఈ మూడు జాబితాల్లో లేని అంశాలను అవశిష్టాధికారాలు అంటారు.

★ చిత్తు రాజ్యాంగ నిర్మాతగా పేరొందిన బెనగళ నరసింగరావు రాజ్యాంగ పరిషత్‌కు సలహాదారుడిగా వ్యవహరించారు.

★ మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చును పర్యవేక్షించడానికి ఆర్టికల్ 148 ప్రకారం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG) ఏర్పాటు చేశారు.

COLLECTED BY CHEYUTHA FOUNDATION

# సుప్రీంకోర్టు ఏర్పాటులోని ఆంతర్యం...?

1. భారత్‌లో 'న్యాయవ్యవస్థకు పితామహుడి'గా ఎవరిని పేర్కొంటారు?
ఎ) వారన్ హేస్టింగ్స్ బి) కారన్ వాలీస్
సి) చార్లెస్ మెట్‌కాఫ్ డి) రిప్పన్

2. 1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం 1774 లో మన దేశంలో తొలి సుప్రీంకోర్టును ఎక్కడ నెలకొల్పారు?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) న్యూఢిల్లీ డి) కలకత్తా

3. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
ఎ) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేది రాష్ట్రపతి
బి) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించేది పార్లమెంట్
సి) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు
డి) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు

4. రాజ్యాంగ నిర్మాతలు సుప్రీంకోర్టును ఏర్పాటు చేయడంలో ఉన్న ఆంతర్యాన్ని గుర్తించండి.
ఎ) ప్రాథమిక హక్కుల సంరక్షణ
బి) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడం
సి) రాజ్యాంగ ఆధిక్యతను కాపాడటం
డి) పైవన్నీ సరైనవే

5. 'కోర్ట్ ఆఫ్ రికార్డ్' (Court of record) అంటే ...?
ఎ) సుప్రీంకోర్టులో ఉండే రికార్డులు
బి) సుప్రీంకోర్టు వివిధ కేసుల్లో ఇచ్చిన తీర్పుల సారాంశం
సి) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వివరాల సారాంశం
డి) సుప్రీంకోర్టు ఏర్పాటుకు సంబంధించి ఆంగ్లేయుల కాలంనాటి రికార్డులు

6. ప్రజాప్రయోజన వ్యాజ్యం (Public Interest Litigation - PIL) కు సంబంధించి సరికానిది ఏది?
ఎ) ఇందులో ప్రజల సమష్టి ప్రయోజనాలు ఇమిడి ఉంటాయి.
బి) ఈ భావన తొలిసారిగా అమెరికాలో ఆవిర్భవించింది.
సి) ఈ భావనకు మనదేశంలో విస్తృత ప్రాచుర్యం కల్పించింది జస్టిస్ పి.ఎన్. భగవతి.
డి) ఈ భావనను బ్రిటన్ నుంచి గ్రహించారు.

7. ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించిన రాష్ట్రంలో వాస్తవ కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించేది?
ఎ) రాష్ట్రపతి బి) గవర్నర్
సి) ముఖ్యమంత్రి డి) ప్రత్యేక కార్యదర్శి

8. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన న్యాయ సలహాదారుడిగా పేరొందిన 'అడ్వకేట్ జనరల్'ను ఎవరు నియమిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) సుప్రీంకోర్టు
సి) గవర్నర్ డి) హైకోర్టు

9. ముఖ్యమంత్రి పదవికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) మన దేశంలో తొలి మహిళా ముఖ్యమంత్రి సుచేతా కృపలానీ
బి) మన దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి - దామోదరం సంజీవయ్య
సి) మన దేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసింది - జ్యోతిబసు
డి) మన దేశంలో పదవిలో ఉండగా మరణించిన తొలి ముఖ్యమంత్రి - వై.ఎస్. రాజశేఖర రెడ్డి

10. వివిధ రాష్ట్రాల విధానసభ సభ్యులకు సంబంధించి సరికానిది ఏది?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ - 403 బి) పశ్చిమ్ బంగ - 294
సి) తెలంగాణ - 119 డి) మహారాష్ట్ర - 275

11. తెలంగాణ విధానసభకు సంబంధించి సరికానిది ఏది?
ఎ) ఎస్సీ వర్గాలకు కేటాయించిన స్థానాలు: 19
బి) ఎస్టీ వర్గాలకు కేటాయించిన స్థానాలు: 12
సి) గవర్నర్ నామినేట్ చేసిన ఆంగ్లో ఇండియన్ - స్టీఫెన్‌సన్
డి) విధానసభ స్పీకర్ - కె.స్వామిగౌడ్

12. రాష్ట్ర శాసనసభ సమావేశాల నిర్వహణకు ఉండాల్సిన కోరం ఎంత?
ఎ) 1/3 బి) 1/10 సి) 2/3 డి) 1/4

13. 'లోక్ అదాలత్'కు సంబంధించి సరైన వివరణను గుర్తించండి.
ఎ) దీన్ని సంచార న్యాయస్థానం అంటారు
బి) తక్కువ ఖర్చుతో త్వరితగతిన న్యాయం అందించడం దీని లక్ష్యం
సి) న్యాయస్థానాల్లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసుల సత్వర విచారణకు ఉద్దేశించారు
డి) పైవన్నీ సరైనవే

14. అవినీతిని నిరోధించాలనే లక్ష్యంతో ఏ కమిటీ సిఫారసుల మేరకు 1964 లో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు?
ఎ) కె. సంతానం కమిటీ బి) సతీష్‌చంద్ర కమిటీ
సి) వి.కె. షుంగ్లూ కమిటీ డి) చతుర్వేది కమిటీ

15. కింద పేర్కొన్న అంశాల్లో సరికానిది ఏది?
ఎ) జాతీయస్థాయిలో అవినీతిని విచారించే స్వయం ప్రతిపత్తి సంస్థ - లోక్‌పాల్
బి) రాష్ట్ర స్థాయిలో అవినీతిని విచారించే స్వయం ప్రతిపత్తి సంస్థ - లోకాయుక్త
సి) లోకాయుక్తను 1970 లో ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రం - ఒడిశా
డి) లోకాయుక్తకు ఛైర్మన్‌గా వ్యవహరించేది - హైకోర్టు న్యాయమూర్తి

16. ప్రపంచ బ్యాంక్ అభిప్రాయం ప్రకారం 'సుపరిపాలన' భావనలో పరస్పర సంబంధం ఉన్న 3 అంశాల్లో లేనిది?
ఎ) ఆర్థికాంశం బి) రాజకీయాంశం
సి) సాంకేతిక అంశం డి) పాలనా అంశం

17. 32 ప్రభుత్వ సేవలను ఒకేచోట అందించే లక్ష్యంతో FRIENDS (Fast Reliable Instant Efficient Network for Disbursement of Service) ను ప్రారంభించిన రాష్ట్రం ఏది?
ఎ) తెలంగాణ బి) కేరళ
సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

18. ప్రభుత్వ సేవలకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో ఉన్న 'ఇ-గవర్నెన్స్'కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) కర్ణాటక - భూమి బి) కేరళ - అక్షయ
సి) తమిళనాడు - రాని డి) మహారాష్ట్ర - పరమ్

19. మన దేశంలో జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1992 అక్టోబరు 12 బి) 1993 అక్టోబరు 12
సి) 1994 అక్టోబరు 12 డి) 1995 అక్టోబరు 12

20. సబార్డినేట్ కోర్టులకు సంబంధించి కిందివాటిలో సరైంది గుర్తించండి.
ఎ) మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టు - రూ.2,000 జరిమానా, రెండేళ్ల జైలుశిక్ష
బి) రెండో తరగతి మేజిస్ట్రేట్ కోర్టు - రూ.5,00 జరిమానా, ఒక సంవత్సరం జైలుశిక్ష
సి) మూడో తరగతి మేజిస్ట్రేట్ కోర్టు - రూ.100 జరిమానా, 6 నెలల జైలుశిక్ష
డి) పైవన్నీ సరైనవే

21. సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారి (PIO) ఎన్ని రోజుల్లోగా ఇవ్వాలి?
ఎ) 14 రోజులు బి) 30 రోజులు
సి) 60 రోజులు డి) 90 రోజులు

22. ప్రజాభిప్రాయ ప్రచార సాధనంగా దేన్ని పరిగణించవచ్చు?
ఎ) పత్రికలు, రాజకీయ పార్టీలు
బి) సంఘాలు, ప్రజావేదికలు
సి) విద్యాలయాలు, ఆకాశవాణి డి) పైవన్నీ

23. 'రాజకీయ పక్షాలను ప్రజాభిప్రాయ ప్రకటనా దళారులు' అని ఎవరు వ్యాఖ్యానించారు?
ఎ) లోవెల్ బి) మాకియవెల్లి
సి) మెకైవర్ డి) హెచ్.జె. లాస్కి



రచయిత
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు

24. 'బిల్ ఆఫ్ రైట్స్' (Bill of Rights) పేరుతో ప్రాథమిక హక్కులను ఏ దేశ రాజ్యాంగంలో పేర్కొన్నారు?
ఎ) బ్రిటన్ బి) జపాన్
సి) అమెరికా డి) దక్షిణాఫ్రికా

25. 'పత్రికా స్వేచ్ఛ'ను మన రాజ్యాంగం ఏ ప్రాథమిక హక్కులో అంతర్భాగంగా పేర్కొంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వేచ్ఛా, స్వాతంత్ర్య హక్కు
సి) విద్యా, సాంస్కృతిక హక్కు
డి) రాజ్యాంగ పరిహార హక్కు

26. కింద పేర్కొన్న వివిధ చట్టాల రూపకల్పన - సంవత్సరాలకు సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.
ఎ) వెట్టిచాకిరీ నిషేధ చట్టం, 1976
బి) కనీస వేతనాల అమలు చట్టం, 1976
సి) ఫ్యాక్టరీల చట్టం, 1948 డి) గనుల చట్టం, 1955

27. ప్రాథమిక హక్కుల రక్షణకు న్యాయస్థానాలు జారీచేసే 5 రకాల రిట్లలో న్యాయస్థానాలు న్యాయస్థానాలపైనే జారీ చేసే రిట్స్ ఏవి?
ఎ) హెబియస్‌కార్పస్, సెర్షియోరరి
బి) ప్రొహిబిషన్, సెర్షియోరరి
సి) మాండమస్, ప్రొహిబిషన్
డి) కోవారెంటో, సెర్షియోరరి

28. ప్రాథమిక విధులకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) స్వరణ్‌సింగ్ కమిటీ సిఫారసుల మేరకు రష్యా నుంచి 10 విధులను గ్రహించారు.
బి) వీటిని రాజ్యాంగంలో 4 (A) భాగంలో చేర్చారు.
సి) ప్రస్తుతం ప్రాథమిక విధుల సంఖ్య 11
డి) ప్రాథమిక విధులను పాటించకపోతే న్యాయస్థానాలు శిక్షిస్తాయి

29. మన దేశంలో ప్రాథమిక విధుల దినోత్సవంగా ఏ రోజును పాటిస్తున్నారు?
ఎ) జనవరి 3 బి) ఫిబ్రవరి 3
సి) మార్చి 3 డి) ఏప్రిల్ 3

30. ఆదేశిక సూత్రాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
ఎ) వీటిని ఐర్లాండ్ నుంచి గ్రహించారు.
బి) వీటిని రాజ్యాంగంలోని 4 వ భాగంలో పేర్కొన్నారు.
సి) వీటిద్వారా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించవచ్చు
డి) వీటికి న్యాయస్థానాల రక్షణ ఉంది.

31. పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలని నిర్దేశిస్తున్న ఆర్టికల్ ఏది?
ఎ) ఆర్టికల్ 38 (A) బి) ఆర్టికల్ 39 (A)
సి) ఆర్టికల్ 41 (A) డి) ఆర్టికల్ 42 (A)

32. DWACRA ను విస్తరించండి.
ఎ) Development of Women And Children in Rural Areas
బి) Development of Workers And Companies in Rural Areas
సి) Development of Wages And Candidates in Rural Areas
డి) Development of Workers And Children in Rural Areas

33. ఆర్టికల్ 44 లో పేర్కొన్న 'ఉమ్మడి పౌరస్మృతి' (Common Civil Code) ను అనుసరిస్తున్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) గోవా బి) కేరళ సి) కర్ణాటక డి) సిక్కిం

34. 1946 లో ఏర్పడిన రాజ్యాంగ సభకు తాత్కాలిక అధ్యక్షుడిగా, ఫ్రెంచ్ సంప్రదాయాన్ని అనుసరించి ఎవరు వ్యవహరించారు?
ఎ) డా. సచ్చిదానంద సిన్హా బి) ఫ్రాంక్ ఆంటోని
సి) డా. బాబూ రాజేంద్రప్రసాద్
డి) డా. బి.ఆర్. అంబేడ్కర్

35. డా. బి.ఆర్. అంబేడ్కర్ బృందం రూపొందించిన రాజ్యాంగం '1935 భారత ప్రభుత్వ చట్టానికి జిరాక్స్ కాపీలా ఉంది' అని ఎవరు పేర్కొన్నారు?
ఎ) దామోదర్ స్వరూప్ సేథ్
బి) రోహిణి కుమార్ చౌదరి
సి) మౌలానా హస్రత్ మొహాని
డి) ప్రొమథ్ రంజన్ ఠాగూర్

36. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ పరిషత్‌లో ఉన్న సభ్యుల సంఖ్య ఎంత?
ఎ) 389 బి) 299 సి) 289 డి) 366

37. '1950 జనవరి 26 నుంచి మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశిస్తున్నాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది గానీ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉంటుంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
ఎ) డా. బి.ఆర్. అంబేడ్కర్
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్
డి) మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్

38. 'భగవంతుడు ప్రజలను రక్షించుగాక' అని ఏ దేశ రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్నారు?
ఎ) జపాన్ బి) అమెరికా
సి) దక్షిణాఫ్రికా డి) నేపాల్

39. రాజ్యాంగ పరిషత్ రచన కోసం ఏర్పాటు చేసిన కమిటీలు - వాటి అధ్యక్షులకు సంబంధించి సరికానిది గుర్తించండి.
ఎ) కేంద్ర రాజ్యాంగ కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
బి) ప్రాథమిక హక్కుల సలహా సంఘం - సర్దార్ వల్లభాయ్ పటేల్
సి) అల్పసంఖ్యాక వర్గాలపై ఏర్పడిన కమిటీ - హెచ్.సి. ముఖర్జీ
డి) రాజ్యాంగ సలహా సంఘం - డా. బి.ఆర్. అంబేడ్కర్

40. భారత రాజ్యాంగ 'ప్రవేశిక' (Preamble) కు సంబంధించి సరైంది ఏది?
ఎ) భారత రాజ్యాంగ ప్రవేశికతో ప్రారంభం అవుతుంది
బి) ప్రవేశికను సవరించవచ్చు ఇది రాజ్యాంగంలో అంతర్భాగం
సి) ప్రవేశికకు న్యాయస్థానాల రక్షణ లేదు
డి) పైవన్నీ సరైనవే

41. 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలోని అంశాలను గుర్తించండి.
ఎ) ఆర్టికల్స్ 395 బి) షెడ్యూళ్లు -8
సి) భాగాలు -22 డి) పైవన్నీ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1–బి | 12–బి | 23–ఎ | 34–ఎ |
| 2–డి | 13–డి | 24–సి | 35–సి |
| 3–సి | 14–ఎ | 25–బి | 36–బి |
| 4–డి | 15–డి | 26–డి | 37–ఎ |
| 5–బి | 16–సి | 27–బి | 38–సి |
| 6–డి | 17–బి | 28–డి | 39–డి |
| 7–బి | 18–డి | 29–ఎ | 40–డి |
| 8–సి | 19–బి | 30–డి | 41–డి |
| 9–డి | 20–డి | 31–బి | |
| 10–డి | 21–బి | 32–ఎ | |
| 11–డి | 22–డి | 33–ఎ | |

# ఏపీ టెట్

## సివిక్స్

COLLECTED BY CHEYUTHA FOUNDATION

✪ 'మరింత మెరుగైన సంయుక్త దేశంగా ఏర్పాటు చేయడానికి, న్యాయస్థాపనకు దేశంలో శాంతి వెల్లివిరిసేలా చేయడానికి రాబోయే తరాలు స్వేచ్ఛను అనుభవించడానికి ఈ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేస్తున్నాం' అని ఏ దేశ రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్నారు?

1) అమెరికా 2) జపాన్
3) నేపాల్ 4) దక్షిణాఫ్రికా

జవాబు: 1

# ఉద్దేశాల తీర్మానంలోని సారాంశం..?



రచయిత
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు

### భారత రాజ్యాంగం

1. 1946 డిసెంబరు 13 న రాజ్యాంగ పరిషత్‌లో 'ఉద్దేశాల తీర్మానాన్ని' ఎవరు ప్రవేశపెట్టారు?
   1) జవహర్‌లాల్ నెహ్రూ
   2) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
   3) డా. బాబూ రాజేంద్రప్రసాద్ 4) కె.ఎం. మున్షీ

2. 1928 లో ఎవరి అధ్యక్షతన మరో 8 మంది భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుల బృందం భారత్‌కు అవసరమైన తొలి రాజ్యాంగ రచనకు ప్రయత్నించారు?
   1) సర్దార్ వల్లభాయ్ పటేల్
   2) చిత్తరంజన్ దాస్ 3) మోతీలాల్ నెహ్రూ
   4) డా. బి.ఆర్. అంబేద్కర్

3. 'భారతదేశాన్ని అన్ని రకాల దాస్యం నుంచి, పోషణ నుంచి విముక్తి చేసే రాజ్యాంగం కోసం నేను కృషి చేస్తాను' అని గాంధీజీ ఏ పత్రికలో వ్యాఖ్యానించారు?
   1) హరిజన్ 2) యంగ్ ఇండియా
   3) మదరిండియా 4) స్వదేశీ

4. 1931 లో సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన ఎక్కడ జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భవిష్యత్ భారత రాజ్యాంగం ఎలా ఉండాలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు?
   1) కాన్పూర్ 2) బెల్గాం 3) అలహాబాద్ 4) కరాచీ

5. భారత రాజ్యాంగ నిర్మాణానికి ప్రేరణ కల్పించిన అంశం ఏది?
   1) ఫ్రెంచి విప్లవ ఆదర్శాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం
   2) రష్యా, చైనాలలోని సోషలిస్ట్ విప్లవ మూలమైన సామాజిక, ఆర్థిక సమానతలు
   3) అమెరికా రాజ్యాంగంలోని 'బిల్ ఆఫ్ రైట్స్' పేరుతో ఉన్న ప్రాథమిక హక్కులు
   4) పైవన్నీ సరైనవే

6. 'భారతదేశంలో అంటరానితనం అనే శాపం, మత్తుపానీయాలు, మత్తు మందులు అనే శాపం ఉండకూడదు' అని ఎవరు ఆకాంక్షించారు?
   1) గాంధీజీ 2) డా. బి.ఆర్. అంబేద్కర్
   3) జ్యోతిబా పూలే 4) నెహ్రూ

7. 1946 లో ఏర్పడిన రాజ్యాంగ సభ/ రాజ్యాంగ పరిషత్‌కు సంబంధించి సరికానిది గుర్తించండి.
   1) తాత్కాలిక అధ్యక్షుడిగా డా. సచ్చిదానందసిన్హా వ్యవహరించారు
   2) శాశ్వత అధ్యక్షుడిగా డా. రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు
   3) భారత జాతీయ కాంగ్రెస్ నుంచి 202 మంది ఎన్నికయ్యారు
   4) రాజ్యాంగ సభకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగాయి

8. 1947 ఆగస్ట్ 29 న డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన రాజ్యాంగ ముసాయిదా కమిటీలో లేని సభ్యులను గుర్తించండి.
   1) ఎ. కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం. మున్షీ
   2) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్
   3) కె.టి. షా 4) సయ్యద్ మహ్మద్ సాదుల్లా

9. డా. బి.ఆర్. అంబేద్కర్ బృందం రూపొందించిన ముసాయిదా రాజ్యాంగంలోని ఆర్టికల్స్, షెడ్యూల్స్‌ను గుర్తించండి.
   1) ఆర్టికల్స్ 245, షెడ్యూళ్లు 7
   2) ఆర్టికల్స్ 395, షెడ్యూళ్లు 8
   3) ఆర్టికల్స్ 315, షెడ్యూళ్లు 8
   4) ఆర్టికల్స్ 288, షెడ్యూళ్లు 8

10. రాజ్యాంగ పరిషత్‌కు సలహాదారుడిగా ఎవరు వ్యవహరించారు?
    1) డా. బి.ఆర్. అంబేద్కర్
    2) హెచ్.వి.ఆర్. అయ్యంగార్
    3) బెనగళ నరసింగరావు
    4) ఎ. కృష్ణస్వామి అయ్యర్

11. కింద పేర్కొన్న ఏ సుప్రీంకోర్టు కేసును రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంత కేసుగా పేర్కొంటారు?
    1) కేశవానంద భారతి కేసు
    2) ఎస్.ఆర్. బొమ్మై కేసు
    3) గోలక్‌నాథ్ కేసు 4) చంపకం దొరై కేసు

12. కింద పేర్కొన్న ఏ అంశాన్ని రాజ్యాంగ మౌలిక అంశంగా సుప్రీంకోర్టు పేర్కొంది?
    1) సర్వసత్తాక, ఉన్నతమైన రాజ్యాంగం
    2) న్యాయం, సంక్షేమ రాజ్యం
    3) ప్రభుత్వ నిర్మాణం, సమాఖ్య లక్షణం
    4) పైవన్నీ సరైనవే

13. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం రాష్ట్రాల శాసన సభలకు బ్రిటిష్ ఇండియాలో ఎప్పుడు ఎన్నికలు జరిగాయి?
    1) 1935 2) 1937 3) 1938 4) 1939

14. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
    1) మన రాజ్యాంగం పరిపాలనాపరమైన సమాఖ్యను ఏర్పరచింది
    2) భారతదేశం రాష్ట్రాల సముదాయంతో ఏర్పడింది
    3) రాజ్యాంగం మన దేశానికి పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యాన్ని ప్రసాదించింది
    4) పార్లమెంటరీ విధానాన్ని అమెరికా నుంచి గ్రహించారు

15. రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టిన 'ఉద్దేశాల తీర్మానంలోని' సారాంశాన్ని గుర్తించండి.
    1) స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం పౌరులందరికీ కల్పించాలి.
    2) భారతదేశం సర్వసత్తాక, గణతంత్రంగా వర్ధిల్లాలి.
    3) ప్రపంచ శాంతి కోసం, మానవులందరి సంక్షేమం కోసం భారతదేశం పాటుపడుతుంది.
    4) పైవన్నీ సరైనవే

16. రాజ్యాంగ సభకు ఎన్నికవని ప్రముఖులను గుర్తించండి.
    1) గాంధీజీ, మహ్మద్ అలీ జిన్నా
    2) నెహ్రూ, వల్లభాయ్ పటేల్
    3) భోగరాజు పట్టాభి సీతారామయ్య, కె.ఎం. మున్షీ
    4) సరోజినీ నాయుడు, సుచేతా కృపలానీ

17. 'మనకున్న సామాజిక, ఆర్థిక చట్టం కారణంగా ఒక మనిషి, ఒక విలువ అనే సూత్రాన్ని అమలుచేయలేం. ఈ వైరుధ్యాలు ఎక్కువ కాలం కొనసాగితే మన రాజకీయ ప్రజాస్వామ్యమే ముప్పులో పడుతుంది' అని రాజ్యాంగ సభ సమావేశంలో వ్యాఖ్యానించింది?
    1) జవహర్‌లాల్ నెహ్రూ
    2) సర్దార్ వల్లభాయ్ పటేల్
    3) డా. బి.ఆర్. అంబేద్కర్ 4) గాంధీజీ

18. 'భిన్నత్వంలో ఏకత్వంగా ఇక్కడ నివసిస్తున్న వాళ్లందరికీ ఈ దేశం చెందుతుందని విశ్వసిస్తున్నాం. దేవుడు ప్రజలను రక్షించు గాక' అని ఏ దేశ రాజ్యాంగ ప్రవేశికలో ఉంది?
    1) భారత్ 2) నేపాల్
    3) అమెరికా 4) దక్షిణాఫ్రికా

19. రాజ్యాంగ ప్రవేశికను రాజ్యాంగానికి 'హృదయం'గా అభివర్ణించింది ఎవరు?
    1) కె.సి. వేర్ 2) డా. బి.ఆర్. అంబేద్కర్
    3) కె.ఎం. మున్షీ 4) కె.టి. షా

20. భారత రాజ్యాంగం ప్రవేశికతో మొదలవుతుంది. ప్రవేశిక 'భారత ప్రజలమైన మేము' అనే పదాల సముదాయంతో ప్రారంభమవుతుంది. భారత ప్రజలమైన మేము అంటే....?
    1) రాజ్యాంగ సభ సభ్యులు
    2) భారత్‌లోని వయోజన ఓటర్లు
    3) భారత్‌లోని పెద్దలు
    4) భారత్‌లోని పిల్లలు, పెద్దలు అందరూ అని అర్థం

21. 'భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాల జోక్యం అనుమతించబడదు' అని రాజ్యాంగ ప్రవేశికలోని ఏ పదం తెలియజేస్తుంది?
    1) సామ్యవాద 2) సర్వసత్తాక
    3) గణతంత్ర 4) ప్రజాసామ్య

22. భారతదేశం సర్వసత్తాక రాజ్యంగా ఎప్పుడు అవతరించింది?
    1) 1930 జనవరి 26 2) 1947 ఆగస్టు 15
    3) 1949 నవంబరు 26 4) 1950 జనవరి 26

23. భారతదేశంలో ధనిక, పేద వర్గాల మధ్య వ్యత్యాసాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాజ్యాంగ ప్రవేశికలోని ఏ పదం తెలియజేస్తుంది?
    1) సర్వసత్తాక 2) గణతంత్ర
    3) సార్వభౌమ 4) సామ్యవాద

24. మన దేశంలో 'మినీ రాజ్యాంగంగా' పేరొందిన 42 వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని 1976 లో ఏ ప్రధాని కాలంలో చేశారు?
    1) మొరార్జీ దేశాయ్ 2) చరణ్‌సింగ్
    3) ఇందిరాగాంధీ 4) రాజీవ్‌గాంధీ

25. మన దేశంలో 'సామ్యవాద' కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన కీలకమైన చర్య ఏది?
    1) రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్‌లలో భారీ ఇనుము, ఉక్కు కర్మాగారాల స్థాపన
    2) ఇందిరాగాంధీ ప్రభుత్వం 1970 లో రాజభరణాల రద్దు చేయడం
    3) మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఆస్తి హక్కును తొలగించడం
    4) పైవన్నీ

26. భారత రాజ్యాంగ ప్రవేశికను 1976 లో 42 వ సవరణ ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం సవరించి, ప్రవేశికకు చేర్చిన పదాల సముదాయంలో లేనిది గుర్తించండి.
    1) సర్వసత్తాక 2) సామ్యవాద
    3) లౌకిక 4) సమగ్రత

27. భారత రాజ్యాంగ ప్రవేశికలోని లౌకిక అంటే...?
    1) మత ప్రమేయం లేనిది
    2) మత వ్యవహారాల్లో తటస్థంగా ఉండేది
    3) మత ప్రాతిపదిక మీద ప్రభుత్వాలు ఏర్పడవు
    4) పైవన్నీ సరైనవే

28. మన దేశంలోని వివిధ మతవర్గాల జనాభాకు సంబంధించి సరికానిది ఏది?
    1) హిందువులు - 80% 2) ముస్లింలు - 13%
    3) క్రైస్తవులు - 2% 4) సిక్కులు - 3%

29. భారతదేశంలో అధికారానికి మూలంగా పరిగణించేది?
    1) పార్లమెంట్ 2) ప్రజలు
    3) ప్రభుత్వ శాసనాలు
    4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

30. ప్రభుత్వ రూపాల్లో 'ప్రజాస్వామ్య ప్రభుత్వం' అత్యున్నతమైందిగా ఎవరు పేర్కొన్నారు?
    1) రూసో 2) అరిస్టాటిల్
    3) మాకియవెల్లి 4) కౌటిల్యుడు

31. ప్రజాస్వామ్యానికి సంబంధించి కిందివాటిలో సరైంది గుర్తించండి.
    1) ప్రజాస్వామ్యంలో పాలకులు, పాలితులు ప్రజలే
    2) ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ప్రజల తరపున ప్రభుత్వాన్ని నడుపుతారు
    3) పరోక్ష ప్రజాస్వామ్యాన్ని ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అంటారు.
    4) పైవన్నీ సరైనవే

32. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎన్నికవ్వాలి అని రాజ్యాంగ ప్రవేశికలోని ఏ పదం నిర్దేశిస్తుంది?
    1) సార్వభౌమ 2) ప్రజాస్వామ్య
    3) గణతంత్ర 4) సర్వసత్తాక

33. రాజ్యాంగ ప్రవేశికలోని వివిధ భావనలకు సంబంధించి సరైంది గుర్తించండి.
    1) సమన్యాయం అంటే సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయం
    2) స్వేచ్ఛ అంటే ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వేచ్ఛ
    3) సమానత్వం అంటే కులం, మతం, భాష, నివాస ప్రదేశంతో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు
    4) పైవన్నీ సరైనవే

34. భారతదేశం ఎప్పుడు గణతంత్రంగా అవతరించింది?
    1) 1947 ఆగస్టు 14 2) 1950 జనవరి 26
    3) 1949 నవంబరు 26 4) 1950 ఆగస్టు 15

35. రాజ్యాంగ సభ సభ్యులు రాజ్యాంగంపై ఎప్పుడు సంతకాలు చేశారు?
    1) 1947 ఆగస్ట్ 15 2) 1949 ఆగస్ట్ 15
    3) 1950 జనవరి 24 4) 1950 జనవరి 26

36. 1949 నవంబరు 26 న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రాజ్యాంగం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
    1) 1949 నవంబరు 26 2) 1950 జనవరి 24
    3) 1950 జనవరి 26 4) 1950 ఆగస్టు 15

37. రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు వాటి అధ్యక్షులకు సంబంధించి సరికానిది గుర్తించండి.
    1) గిరిజన ప్రాంతాలపై ఏర్పడిన కమిటీ - గోపీనాథ్ బార్డోలోయ్
    2) ప్రాథమిక హక్కుల సలహా సంఘం - సర్దార్ వల్లబాయ్ పటేల్
    3) నియమావళి కమిటీ, సారథ్య సంఘం - డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    4) అల్ప సంఖ్యాక వర్గాల కమిటీ - సయ్యద్ మహ్మద్ సాదుల్లా

38. 1950 జనవరి 24 న జరిగిన రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఏది?
    1) జాతీయగీతంగా జనగణమన
    2) జాతీయ గేయంగా వందేమాతరం
    3) తొలి రాష్ట్రపతిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నిక
    4) పైవన్నీ సరైనవే

39. జవహర్‌లాల్ నెహ్రూ మంత్రిమండలిలో వివిధ మంత్రులు - వారి శాఖలకు సంబంధించి సరికానిది గుర్తించండి.
    1) సర్దార్ వల్లభాయ్ పటేల్ - గృహ మంత్రి
    2) బాబూ జగ్జీవన్‌రామ్ - కార్మిక మంత్రి
    3) జాన్‌మథాయ్ - ఆర్థిక మంత్రి
    4) జైరాందాస్ దౌలత్‌రాం - ఆరోగ్య మంత్రి

40. 2011 వరకు మన రాజ్యాంగానికి జరిగిన సవరణలు ఎన్ని?
    1) 91 2) 94 3) 97 4) 101

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1 | 10-3 | 19-2 | 28-4 | 37-4 |
| 2-3 | 11-1 | 20-4 | 29-2 | 38-4 |
| 3-2 | 12-4 | 21-2 | 30-2 | 39-4 |
| 4-4 | 13-2 | 22-2 | 31-4 | 40-3 |
| 5-4 | 14-4 | 23-4 | 32-3 | |
| 6-1 | 15-4 | 24-3 | 33-4 | |
| 7-4 | 16-1 | 25-4 | 34-2 | |
| 8-3 | 17-3 | 26-1 | 35-3 | |
| 9-3 | 18-4 | 27-4 | 36-3 | |

# ఏపీ టెట్

## సివిక్స్

COLLECTED BY CHEYUTHA FOUNDATION

❂ శాసనసభలో సభ్యత్వం లేకుండానే శ్రీలేఖ అనే మహిళ రాష్ట్ర మంత్రిగా నియమితులయ్యారు. ఆమె ఎంత కాలంలోగా శాసనసభకు ఎన్నిక కాకపోతే మంత్రి పదవిని కోల్పోతారు?

ఎ) 3 నెలలు బి) 4 నెలలు సి) 6 నెలలు డి) 12 నెలలు — జవాబు: సి

❂ ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధిస్తే వెంటనే రద్దయ్యేది?

ఎ) విధాన సభ బి) విధాన పరిషత్ సి) గవర్నర్ పదవి డి) రాష్ట్ర ప్రభుత్వం — జవాబు: డి

# జిల్లా కలెక్టర్ పదవిని ఎవరి కాలంలో ప్రవేశపెట్టారు?



రచయిత
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు

### గ్రామీణ, పట్టణ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక హక్కులు

**1.** భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?
ఎ) చార్లెస్ హాబ్‌హౌస్ బి) లార్డ్ రిప్పన్
సి) లార్డ్ కర్జన్ డి) వినోబాభావే

**2.** బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సు చేసిన మూడంచెల పంచాయతీ రాజ్ విధానంలో లేనిదాన్ని గుర్తించండి.
ఎ) గ్రామ పంచాయతీ బి) పంచాయతీ సమితి
సి) మండల పరిషత్ డి) జిల్లా పరిషత్

**3.** స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రాధాన్యాన్ని గుర్తించండి.
ఎ) స్థానిక పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
బి) ప్రజాస్వామ్యం బలోపేతం, పరిపాలనా వికేంద్రీకరణ
సి) ప్రజల్లో రాజకీయ చైతన్యం తేవడం
డి) పైవన్నీ సరైనవే

**4.** 'గ్రామసభ'లో సభ్యులుగా ఎవరుంటారు?
ఎ) సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు
బి) గ్రామ పంచాయతీలో ఉన్న మొత్తం జనాభా
సి) గ్రామ పంచాయతీలో ఉన్న రిజిస్టరైన ఓటర్లు
డి) సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జనాభా

**5.** గ్రామసభ, గ్రామపంచాయతీ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు?
ఎ) జిల్లా పంచాయతీ అధికారి
బి) గ్రామంలో ఉన్న సీనియర్ సిటిజన్
సి) సీనియర్ వార్డు సభ్యుడు
డి) సర్పంచ్

**6.** 'గ్రామసభ' అధికారాల్లో లేనిది ఏది?
ఎ) ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక
బి) గ్రామ పంచాయతీ పనుల పర్యవేక్షణ
సి) గ్రామ స్థాయిలో శాసనసభలా వ్యవహరించడం
డి) పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితా రూపకల్పన

**7.** 73 వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రతను కల్పించిన ప్రధాని ఎవరు?
ఎ) రాజీవ్‌గాంధీ బి) వి.పి. సింగ్
సి) పి.వి. నరసింహారావు డి) వాజ్‌పేయి

**8.** 'అమ్మపేట' గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైన యశస్విని అనే అమ్మాయి కనీస వయసు ఎంతై ఉంటుంది?
ఎ) 18 సంవత్సరాలు బి) 21 సంవత్సరాలు
సి) 25 సంవత్సరాలు డి) 30 సంవత్సరాలు

**9.** గ్రామ పంచాయతీలో ఉండే కనిష్ఠ, గరిష్ఠ వార్డుల సంఖ్యను గుర్తించండి.
ఎ) 5, 19 బి) 5, 20 సి) 5, 21 డి) 5, 22

**10.** గ్రామ పంచాయతీ విధిని గుర్తించండి.
ఎ) జనన మరణాల రికార్డుల నిర్వహణ
బి) పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రక్షిత తాగునీటి సరఫరా
సి) చౌక ధరల దుకాణాల నిర్వహణ
డి) పైవన్నీ సరైనవే

**11.** ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకూ గ్రామ పంచాయతీలకు బదిలీ చేయని అంశం ఏది?
ఎ) సంత/ మార్కెట్ మీద అధికారం, భూమి అభివృద్ధి
బి) అటవీ ఉత్పత్తులు, కుటీర పరిశ్రమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ
సి) పేదలకు గృహ నిర్మాణం, పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు, విద్యుత్ డి) పైవన్నీ

**12.** కిందివాటిలో ఆంధ్రప్రదేశ్‌లో ఆదర్శ గ్రామ పంచాయతీ కానిది ఏది?
ఎ) జేగురుపాడు బి) అమ్మపేట
సి) రావులపాలెం డి) పాండురంగాపురం

**13.** ఏ గ్రామ పంచాయతీ గ్రామసభ ద్వారా 18 కమిటీలను ఏర్పాటుచేసి, గ్రామస్తులందరూ ఏదో ఒక కమిటీలో తప్పనిసరిగా సభ్యుడిగా ఉండే విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాతినిధ్య ప్రభుత్వానికి ఆదర్శంగా నిలుస్తుంది?
ఎ) పాండురంగాపురం బి) గొలుగొండ
సి) కొత్తమల్లంపేట డి) అమ్మపేట

**14.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.
ఎ) భారత్‌లో గ్రామీణ ప్రభుత్వాలను చోళులు అభివృద్ధి చేశారు
బి) భారత్‌లో పట్టణ పాలనను మౌర్యులు అభివృద్ధి చేశారు
సి) గ్రామ పంచాయతీల ఏర్పాటును ఆర్టికల్ - 40 నిర్దేశిస్తుంది
డి) గ్రామ పంచాయతీ సమావేశాలు సంవత్సరానికి రెండు సార్లు జరగాలి

**15.** మండల పరిషత్ అధికార, విధులను గుర్తించండి.
ఎ) ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, పర్యవేక్షణ
బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై పర్యవేక్షణ
సి) మండల పరిషత్ పరిధిలో అంతర్గత రహదారుల అభివృద్ధి
డి) పైవన్నీ సరైనవే

**16.** జిల్లా పరిషత్‌కు కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఎన్ని స్థాయీ సంఘాలు ఉంటాయి?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

**17.** జిల్లా పరిషత్‌కు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కలెక్టర్ బి) సి.ఇ.ఒ సి) డి.ఆర్.ఒ డి) ఛైర్మన్

**18.** మన దేశంలో 1772 లో జిల్లా కలెక్టర్ పదవిని ఎవరి కాలంలో ప్రవేశపెట్టారు?
ఎ) వారన్ హేస్టింగ్స్ బి) కారన్‌వాలీస్
సి) రిప్పన్ డి) లిట్టన్

**19.** పురపాలక సంఘాలలో చెత్తను సేకరించడం, తొలిగించడం మొదలైన పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని ఏమంటారు?
ఎ) ఔట్ సోర్సింగ్ బి) కాంట్రాక్టింగ్
సి) సబ్ కాంట్రాక్టింగ్ డి) స్వచ్ఛ కాంట్రాక్టింగ్

**20.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ మున్సిపాలిటీ చెత్తను సమర్థంగా నిర్వహించడం ద్వారా సంవత్సరానికి రూ. 15 లక్షల ఆదాయాన్ని పొందుతుంది?
ఎ) నర్సీపట్నం బి) తెనాలి
సి) తుని డి) నర్సాపురం

**21.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) భీమునిపట్నం ఆంధ్రప్రదేశ్‌లోని మొదటి పురపాలక సంఘం
బి) భీమునిపట్నం మున్సిపాలిటీ విజయనగరం జిల్లాలో ఉంది
సి) భీమునిపట్నం మున్సిపాలిటీని 1861 లో స్థాపించారు
డి) 2011 లో భీమునిపట్నం మున్సిపాలిటీ 150 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది

**22.** భారతదేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను 1687 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) కలకత్తా బి) ఢిల్లీ
సి) బాంబే డి) మద్రాస్

**23.** కిందివాటిలో పట్టణ వ్యవస్థలకు సంబంధించి సరైన దాన్ని గుర్తించండి.
ఎ) మున్సిపాలిటీలో ఓటర్ల ద్వారా ఎన్నికయ్యే వార్డు సభ్యుడు కౌన్సిలర్
బి) మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్‌ల నుంచి ఎన్నికయ్యే సభ్యుడు కార్పొరేటర్
సి) మున్సిపాలిటీ ఛైర్మన్‌ను కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌ను కార్పొరేటర్లు ఎన్నుకుంటారు
డి) పైవన్నీ సరైనవే

**24.** మన దేశంలో సాయుధ దళాలకు పౌర సదుపాయాలను కల్పించేవి?
ఎ) మిలటరీ బోర్డులు
బి) త్రివిధ దళాల బోర్డులు
సి) కంటోన్మెంట్ బోర్డులు
డి) రక్షక దళాల బోర్డులు

**25.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ 'ఆంధ్రప్రదేశ్ ధూమపాన నిషేధం, ఆరోగ్య పరిరక్షణ' చట్టాన్ని ఎప్పుడు రూపొందించింది?
ఎ) 2001 బి) 2002 సి) 2003 డి) 2004

**26.** రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లు ఎవరి ఆమోదంతో చట్టంగా మారి గెజిట్‌లో అచ్చు అవుతుంది?
ఎ) ముఖ్యమంత్రి బి) రాష్ట్రపతి
సి) గవర్నర్ డి) అడ్వకేట్ జనరల్

**27.** ఏ సంవత్సర జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుత లోక్‌సభ, రాష్ట్రాల విధానసభల సభ్యుల సంఖ్యను నిర్ణయించారు?
ఎ) 2011 బి) 2001 సి) 1991 డి) 1971

**28.** రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర శాసనసభ సమావేశాలు సంవత్సరానికి ఎన్నిసార్లు జరగాలి?
ఎ) 2 బి) 3 సి) 6 డి) 7

**29.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) విధానసభను దిగువ సభ, ప్రజా ప్రతినిధుల సభ, అనిశ్చిత సభ అంటారు.
బి) విధాన పరిషత్‌ను శాశ్వత సభ, శాసన మండలి, పెద్దల సభ అంటారు.
సి) విధాన పరిషత్ పదవీకాలం 6 సంవత్సరాలు
డి) విధానసభ సభ్యుడి పదవీకాలం సాధారణంగా 5 సంవత్సరాలు

**30.** ఆంధ్రప్రదేశ్ విధానసభకు సంబంధించి సరైన దాన్ని గుర్తించండి.
ఎ) విధానసభలో మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 175
బి) షెడ్యూల్డు కులాల వారికి రిజర్వ్ చేసిన సీట్లు 29
సి) షెడ్యూల్డు తెగల వారికి రిజర్వ్ చేసిన సీట్లు 7
డి) పైవన్నీ సరైనవే

**31.** వివిధ రాజకీయ పార్టీలు తాము ఎన్నికల్లో గెలుపొందితే ప్రజలకు ఏం చేయాలనుకుంటున్నారో తెలియజేసే వాగ్దానాలను ఏమంటారు?
ఎ) ఎలక్షన్ మానిఫెస్టో బి) వాగ్దానాల నివేదిక
సి) రాజకీయ పత్రం డి) ప్రజల హామీ పత్రం

**32.** సాధారణ ఎన్నికల అనంతరం ఏ పార్టీకైనా సగం కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు రాకపోతే రెండు లేదా అంత కంటే ఎక్కువ రాజకీయ పక్షాలు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని ఏమంటారు.?
ఎ) మిశ్రమ ప్రభుత్వం బి) సంకీర్ణ ప్రభుత్వం
సి) మైనార్టీ ప్రభుత్వం డి) సమ్మిళిత ప్రభుత్వం

**33.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) విధాన సభకు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు 25 సంవత్సరాలు
బి) విధాన పరిషత్‌కు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు 30 సంవత్సరాలు
సి) గవర్నర్‌గా పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు 30 సంవత్సరాలు
డి) గవర్నర్‌గా పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు 35 సంవత్సరాలు

**34.** ముఖ్యమంత్రి నాయకత్వంలోని రాష్ట్ర మంత్రి మండలి ఎవరికి సమష్టి బాధ్యత వహించాలి?
ఎ) గవర్నర్ బి) విధానసభ
సి) విధాన పరిషత్ డి) హైకోర్టు

**35.** ఆంధ్రప్రదేశ్ విధానసభకు గవర్నర్ నామినేట్ చేసిన ఆంగ్లో ఇండియన్ ఎవరు?
ఎ) ఫిలిఫ్ సి. థాంచర్ బి) రిజర్ట్‌హై
సి) జార్జిబకెర్ డి) స్టీఫెన్‌సన్

**36.** ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్‌కు సంబంధించి సరైన దాన్ని గుర్తించండి.
ఎ) 1958 లో ఏర్పాటు చేశారు
బి) 1985 లో తొలగించారు
సి) 2007 లో పునరుద్ధరించారు డి) పైవన్నీ

**37.** విధానపరిషత్‌కు రాష్ట్ర గవర్నర్ ఎంతమంది సభ్యులను నామినేట్ చేస్తారు?
ఎ) $1/3$ బి) $1/6$ సి) $1/4$ డి) $2/3$

**38.** విధాన పరిషత్‌కు వివిధ వర్గాల నుంచి ఎన్నికయ్యే సభ్యులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) $1/3$ వ వంతు సభ్యులను విధానసభ సభ్యుల ద్వారా
బి) $1/3$ వ వంతు సభ్యులను స్థానిక సంస్థల ప్రతినిధుల ద్వారా
సి) $1/12$ వ వంతు సభ్యులను పట్టభద్రుల ద్వారా
డి) $1/3$ వ వంతు సభ్యులను ఉపాధ్యాయుల ద్వారా

**39.** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎంతమంది విధాన పరిషత్ సభ్యులు పదవీ విరమణ చేస్తే వారి స్థానంలో కొత్తవారు ఎన్నికవుతారు?
ఎ) $1/3$ వ వంతు బి) $2/3$ వ వంతు
సి) $1/2$ వ వంతు డి) $1/4$ వ వంతు

**40.** రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాన్ని గుర్తించండి.
ఎ) రాష్ట్ర కేబినేట్‌కు అధ్యక్షత వహిస్తారు
బి) ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తారు
సి) శాసనసభకు నాయకుడిగా వ్యవహరిస్తారు
డి) పైవన్నీ సరైనవే

**41.** విధాన పరిషత్‌లో ఒక బిల్లు ఆర్థిక బిల్లా, కాదా అనే విషయాన్ని ఎవరు ధ్రువీకరిస్తారు?
ఎ) స్పీకర్ బి) ఛైర్మన్
సి) ఆర్థికమంత్రి డి) గవర్నర్

**42.** విధానసభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లులను విధాన పరిషత్ ఎన్ని రోజుల్లోగా తప్పనిసరిగా ఆమోదించాలి?
ఎ) 7 బి) 14 సి) 30 డి) 180

**43.** రాష్ట్ర శాసనసభ సమావేశాలను దీర్ఘకాలం పాటు వాయిదా వేసేది ఎవరు?
ఎ) గవర్నర్ బి) ముఖ్యమంత్రి సి) స్పీకర్ డి) ఛైర్మన్

**44.** రాష్ట్ర గవర్నర్‌కు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.
ఎ) రాష్ట్రపతి నియమిస్తారు, రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకూ కొనసాగుతారు
బి) రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు
సి) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు
డి) రాష్ట్ర సంఘటిత నిధి నుంచి నెలకు రూ. 1,10,000/- వేతనం పొందుతారు

**45.** కిందివారిలో రాష్ట్ర గవర్నర్ నియమించని వారు ఎవరు?
ఎ) హైకోర్ట్ న్యాయమూర్తులు
బి) అడ్వకేట్ జనరల్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్
సి) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులు
డి) రాష్ట్ర మహిళా కమిషన్, మైనార్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు

| జవాబులు | | | | |
|---|---|---|---|---|
| 1–బి | 10–డి | 19–సి | 28–ఎ | 37–బి |
| 2–సి | 11–డి | 20–బి | 29–సి | 38–డి |
| 3–డి | 12–బి | 21–బి | 30–డి | 39–ఎ |
| 4–సి | 13–ఎ | 22–డి | 31–ఎ | 40–డి |
| 5–డి | 14–డి | 23–డి | 32–బి | 41–ఎ |
| 6–డి | 15–డి | 24–సి | 33–సి | 42–బి |
| 7–సి | 16–సి | 25–బి | 34–బి | 43–ఎ |
| 8–బి | 17–బి | 26–సి | 35–ఎ | 44–బి |
| 9–సి | 18–ఎ | 27–డి | 36–డి | 45–ఎ |

## సోషల్ స్టడీస్

★ గుంటూరు జిల్లాలోని తెనాలి పురపాలక సంఘానికి సంబంధించి సరైంది?

1) పురుష పారిశుధ్య కార్మికులను 'స్ట్రీట్ డెకరేటర్స్' అంటారు
2) మహిళా పారిశుధ్య కార్మికులను 'నగర దీపికలు' అంటారు
3) పొడి చెత్తను విక్రయించడం ద్వారా సంవత్సరానికి రూ. 15 లక్షల వార్షికాదాయం సమకూరుతోంది
4) పైవన్నీ

జవాబు: 4

COLLECTED BY CHEYUTHA FOUNDATION

# 'గ్రామసభ'లో సభ్యులుగా ఎవరుంటారు?

### తెగలు - సామాజిక నిర్ణయాధికారం, ప్రజాస్వామ్య ప్రభుత్వం, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక ప్రభుత్వాలు

**1.** 1940లో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఫ్యూరర్ హైమన్ డార్ఫ్ ఎవరి గురించి అధ్యయనం చేశారు?
1) గోండ్లు 2) చెంచులు 3) కొండరెడ్లు 4) పైవన్నీ

**2.** గోండు తెగల పంచాయతీని ఏమని పిలుస్తారు?
1) పాల 2) పంచ్ 3) పహాణి 4) ఫతే సమాఖ్య

**3.** గోండు సమూహంలో గ్రామ పెద్దను ఏమంటారు?
1) పట్లా 2) ఫతేదార్ 3) ప్రధం 4) అధ్యక్ష

**4.** గోండుల గ్రామ పంచాయతీ సమావేశాలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.
1) సంవత్సరానికి 3 సార్లు జరుగుతాయి
2) సంవత్సరానికి 5 సార్లు జరుగుతాయి
3) సంవత్సరానికి 6 సార్లు జరుగుతాయి
4) పంచాయతీ సమావేశాలు క్రమబద్ధంగా జరగవు

**5.** గోండు పంచాయతీ ఏ అంశంపై నిర్ణయం తీసుకుంటుంది?
1) వివాహం, విడాకులు, వివాదాల పరిష్కారం
2) కర్మకాండల విధి విధానాలు నిర్ణయించడం
3) ప్రధాన పండుగల తేదీల నిర్ణయం
4) పైవన్నీ

**6.** గోండు తెగల ప్రజలు సంవత్సరానికి ఎన్ని రోజుల పాటు గ్రామ పెద్ద పొలంలో పనిచేస్తారు?
1) 12 రోజులు 2) 6 రోజులు
3) 3 రోజులు 4) 1 రోజు

**7.** గోండుల గ్రామ పెద్ద తన అధికారాన్ని ఎలా పొందుతాడు?
1) వారసత్వంగా 2) పంచాయతీ ద్వారా
3) కుస్తీ పోటీలో నెగ్గడం ద్వారా
4) భగవంతుడి ఆదేశం ద్వారా

**8.** ఏ జనాభా లెక్కల ప్రకారం కులాలు, తెగల వర్గీకరణలో గోండు తెగలను పొట్టకూటి కోసం నాట్యం చేసే వాళ్లుగా, పాటలు పాడేవాళ్లుగా గణించారు?
1) 1861-62 2) 1871-72
3) 1881-82 4) 1891-92

**9.** గోండు తెగల గ్రామాల మధ్య సమస్యలు వచ్చినప్పుడు ఎలా పరిష్కరిస్తారు?
1) అన్ని పంచాయతీల సమావేశాల నిర్వహణ ద్వారా
2) గిరిజన దేవత తీర్పు ద్వారా
3) దసుర్భాణోత్సవం ద్వారా
4) అతిపెద్ద పంచాయతీ గ్రామ పెద్ద తీర్పు ద్వారా

**10.** గోండు తెగల ప్రాభవం క్షీణించడానికి ప్రధానమైన కారణాన్ని గుర్తించండి.
1) మరాఠావారు, తెలుగువారు ఆ ప్రాంతాలకు వలస రావడం
2) విభేదాల పరిష్కారానికి ప్రజలు పోలీస్‌స్టేషన్లు, న్యాయస్థానాలను ఆశ్రయించడం
3) పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రారంభం కావడం
4) పైవన్నీ

**11.** ప్రజాస్వామ్యానికి సంబంధించి కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) ప్రజాస్వామ్యంలో అధికారానికి మూలం ప్రజలు
2) ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అమెరికా
3) ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్
4) ప్రభుత్వ రూపాల్లో అత్యున్నతమైంది 'ప్రజాస్వామ్య ప్రభుత్వం'

**12.** ఎన్నికల ముందు వివిధ అభ్యర్థులు లేదా పార్టీలు తాము ఎన్నికైతే ఏంచేస్తామో తెలియజేస్తూ ఓటర్లకు ఇచ్చే హామీలను ఏమంటారు?
1) ఎలక్షన్ మేనిఫెస్టో
2) ఎన్నికల ప్రవర్తనా నియమావళి
3) ఎన్నికల షెడ్యూల్ 4) ఎలక్షన్ ఎఫెక్ట్

**13.** ఎన్నికైన ప్రజాప్రతినిధుల మీద నియంత్రణ ఎలా ఉంటుంది?
1) న్యాయస్థానాల ద్వారా 2) వార్తాపత్రికల ద్వారా
3) ప్రజల సమావేశాలు, టెలివిజన్ ఛానల్ చర్చల ద్వారా
4) పైవన్నీ

**14.** 'ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కోసం నడిచే ప్రభుత్వం ప్రజాస్వామ్యం' అని ఎవరు పేర్కొన్నారు?
1) రూజ్‌వెల్ట్ 2) అబ్రహాం లింకన్
3) గాంధీజీ 4) అరిస్టాటిల్

**15.** కిందివాటిలో 'రాజరిక ప్రభుత్వ' లక్షణం కానిది ఏది?
1) రాజులు, రాణులు అనుకున్నదే చట్టం, వారు చెప్పిందే న్యాయం
2) రాజుల నిర్ణయాన్ని ధిక్కరిస్తే కఠిన శిక్షలు విధించేవారు
3) ప్రజాభిప్రాయానికి రాజరికం ప్రాధాన్యమిస్తుంది
4) రాజులు రాజ్య పరిపాలన కంటే రాజ్య విస్తరణ పైనే ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తారు

**16.** కిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1) ఈ రోజుల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలన్నీ ప్రాతినిధ్య ప్రభుత్వాలే
2) మన దేశంలో ప్రజలు తమ ప్రతినిధులను 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకుంటారు
3) 18 సంవత్సరాలు నిండి, ఓటరుగా నమోదైనవారు ఎన్నికల్లో ఓటువేస్తారు
4) పైవన్నీ

**17.** మన దేశంలో వివిధ స్థాయుల్లో లేని ప్రభుత్వాన్ని గుర్తించండి.
1) స్థానిక ప్రభుత్వం 2) ప్రాంతీయ ప్రభుత్వం
3) రాష్ట్ర ప్రభుత్వం
4) కేంద్ర లేదా జాతీయ ప్రభుత్వం

**18.** స్థానిక ప్రభుత్వాల ఆవశ్యకతను గుర్తించండి.
1) ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి
2) స్థానిక పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తాయి
3) స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాన్ని అన్వేషిస్తాయి.
4) పైవన్నీ

**19.** 'గ్రామసభ'లో సభ్యులుగా ఎవరుంటారు?
1) గ్రామ పంచాయతీలోని ప్రజలందరూ
2) గ్రామ పంచాయతీలోని ఓటర్లందరూ
3) గ్రామ పెద్దలందరూ
4) సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

**20.** 'గ్రామసభ' చేసే పనిని గుర్తించండి.
1) గ్రామ పంచాయతీ పనులను పర్యవేక్షిస్తుంది
2) గ్రామ పంచాయతీ తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది
3) వివిధ పనులను ఆర్థికంగా తక్కువ ఖర్చుతో ఎలా చేయాలో చర్చిస్తుంది
4) పైవన్నీ

**21.** 'అమ్మపేట' అనే గ్రామ పంచాయతీకి సర్పంచ్, ఉపసర్పంచ్‌లుగా ఎన్నికైన యశస్విని, శ్రీలేఖ అనే మహిళల కనీస వయసు ఎంత ఉండొచ్చు? (వరుసగా)
1) 25 సంవత్సరాలు, 21 సంవత్సరాలు
2) 25 సంవత్సరాలు 18 సంవత్సరాలు
3) 21 సంవత్సరాలు, 21 సంవత్సరాలు
4) 25 సంవత్సరాలు, 25 సంవత్సరాలు

**22.** స్థానిక సంస్థలలో పురుషాధిక్యాన్ని నివారించేందుకు స్త్రీలకు ఎంత శాతం స్థానాలను కేటాయిస్తూ భారత పార్లమెంట్ చట్టం చేసింది?
1) 1/3 వ వంతు 2) 1/2 వ వంతు
3) 2/3 వ వంతు 4) 1/4 వ వంతు

**23.** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సరైంది?
1) 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి
2) ప్రతివార్డులో నివసించే ఓటరు 2 ఓట్లు వేస్తారు
3) గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది
4) పైవన్నీ



రచయిత:
బంగారు సత్యనారాయణ
విషయ నిపుణులు

**24.** గ్రామ పంచాయతీలో ఉండే కనిష్ఠ వార్డుల సంఖ్య 5. గరిష్ఠ వార్డుల సంఖ్య ఎంత?
1) 15 2) 17 3) 21 4) 25

**25.** ఎక్కువ జనాభా ఉండే మేజర్ గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం నియమించే పరిపాలనా పరమైన ఉద్యోగి ఎవరు?
1) కార్యదర్శి 2) కార్యనిర్వాహక అధికారి
3) పరిపాలనాధికారి 4) గ్రామాధికారి

**26.** గ్రామ పంచాయతీ విధులేవి?
1) గ్రామ రహదారుల నిర్వహణ, తాగునీటి సరఫరా
2) వీధుల శుభ్రత, వీధి దీపాల ఏర్పాటు, చౌక ధరల దుకాణాల నిర్వహణ
3) పాఠశాల, అంగన్‌వాడీ, స్త్రీ, శిశు సంక్షేమ పథకాల పర్యవేక్షణ
4) పైవన్నీ

**27.** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ గ్రామ పంచాయతీలకు సంబంధించి సరికానిది ఏది?
1) జేగురుపాడు - తూర్పుగోదావరి
2) అమ్మపేట - విశాఖపట్నం
3) పాండురంగాపురం - కర్నూలు
4) రావులపాలెం - తూర్పు గోదావరి

**28.** దేవదీవెన కుమారి సర్పంచ్‌గా పనిచేసిన జేగురుపాడు గ్రామ పంచాయతీ పొందిన అవార్డు ఏది?
1) నిర్మల్ గ్రామీణ పురస్కార్, గూగుల్ సంస్థ నుంచి ఉత్తమ గ్రామం అవార్డు
2) రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు
3) భారతరత్న రాజీవ్‌గాంధీ అవార్డు
4) పైవన్నీ

**29.** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికకు సంబంధించి సరికానిది?
1) వార్డు సభ్యుడి ఎన్నిక ప్రత్యక్షం
2) ఉపసర్పంచ్ ఎన్నిక ప్రత్యక్షం
3) సర్పంచ్ ఎన్నిక ప్రత్యక్షం
4) ఉపసర్పంచ్ ఎన్నిక పరోక్షం

**30.** గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్‌కు తుది రూపాన్ని ఇచ్చేదెవరు?
1) గ్రామ పంచాయతీ 2) గ్రామసభ
3) మండల పరిషత్ 4) జిల్లా పరిషత్

**31.** ఏ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మొత్తం 29 రకాల అధికారాలు, విధులను బదిలీ చేసింది?
1) కేరళ 2) కర్ణాటక 3) పశ్చిమ్ బంగ 4) పైవన్నీ

**32.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు బదిలీ చేయని అంశమేది?
1) సంత/ మార్కెట్ మీద అధికారం, భూమి అభివృద్ధి, అటవీ ఉత్పత్తి
2) కుటీర పరిశ్రమలు, విద్యుత్తు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ
3) పేదలకు గృహ సౌకర్యాలు, పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు
4) పైవన్నీ

**33.** గ్రామ పంచాయతీ ఆర్థిక వనరు కానిది ఏది?
1) భూమి శిస్తు 2) ఇంటిపన్ను
3) అమ్మకం పన్ను
4) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లభించే నిధులు

**34.** భారత ప్రభుత్వం ఏ రంగంలో నూరు శాతం ప్రగతి సాధించిన స్థానిక సంస్థలకు 'నిర్మల్ గ్రామీణ పురస్కార్' ప్రకటిస్తుంది?
1) సంపూర్ణ అక్షరాస్యత
2) సంపూర్ణ మద్యపాన నిషేధం
3) సంపూర్ణ పారిశుద్ధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు
4) పూర్తిస్థాయి శాంతి భద్రతలు

**35.** కిందివాటిలో సరికానిది ఏది?
1) 73వ సవరణ చట్టం (1992) - పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రత
2) 74వ సవరణ చట్టం (1992) - పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రత
3) గ్రామ పంచాయతీల ఏర్పాటును నిర్దేశిస్తున్న ఆర్టికల్ - 40
4) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - ఏప్రిల్ 24

**36.** భారతదేశంలో 'స్థానిక స్వపరిపాలన సంస్థల పితామహుడి'గా పేరుగాంచింది?
1) లార్డ్ మేయో 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ కర్జన్ 4) లార్డ్ డఫ్రిన్

**37.** పాండురంగాపురంలో గ్రామసభ ద్వారా ఎన్ని కమిటీలను ఏర్పాటు చేసి ప్రాతినిధ్య ప్రభుత్వానికి మంచి ఉదాహరణగా నిలిచారు?
1) 18 2) 19 3) 20 4) 21

**38.** ఆంధ్రప్రదేశ్‌లో కింద పేర్కొన్న పదవుల ఎన్నికకు సంబంధించి సరికానిది ఏది?
1) మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (M.P.T.C.) ఎన్నిక ప్రత్యక్షం
2) జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (Z.P.T.C.) ఎన్నిక ప్రత్యక్షం
3) మండల పరిషత్ అధ్యక్షుడి (M.P.P.) ఎన్నిక ప్రత్యక్షం
4) జిల్లా పరిషత్ అధ్యక్షుడి (Z.P. ఛైర్మన్) ఎన్నిక పరోక్షం

**39.** కిందివాటిలో సరికానిది ఏది?
1) మూడంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సిఫారసు చేసింది బల్వంతరాయ్ మెహతా కమిటీ
2) రెండంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సిఫారసు చేసింది అశోక్‌మెహతా కమిటీ
3) మూడంచెల పంచాయతీరాజ్ విధానాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం రాజస్థాన్
4) రెండంచెల పంచాయతీరాజ్ విధానాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం మహారాష్ట్ర

**40.** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే సంబంధిత స్థానిక సంస్థ ఓటర్ల జాబితాలో పేరు నమోదై ఉండాలి.
2) స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి వారి జనాభా ఆధారంగా సీట్లు రిజర్వ్ చేస్తారు
3) స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50% సీట్లు రిజర్వ్ చేసిన తొలి రాష్ట్రం బిహార్
4) పైవన్నీ

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 10-4 | 19-2 | 28-4 | 37-1 |
| 2-2 | 11-2 | 20-4 | 29-2 | 38-3 |
| 3-1 | 12-1 | 21-3 | 30-2 | 39-4 |
| 4-4 | 13-4 | 22-1 | 31-4 | 40-4 |
| 5-4 | 14-2 | 23-4 | 32-4 | |
| 6-4 | 15-3 | 24-3 | 33-3 | |
| 7-2 | 16-4 | 25-2 | 34-3 | |
| 8-2 | 17-2 | 26-4 | 35-3 | |
| 9-1 | 18-4 | 27-2 | 36-2 | |

# ఓటుకు రాజ్యాంగ రక్షణ

**ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ పాలిటీ**

**ప్రజాస్వామ్యంలో ప్రజలే అధికార నిర్ణేతలు. ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని సక్రమంగా వినియోగించుకునేలా చేసేదే ఎన్నికల కమిషన్. భారత్‌లో ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘం విధివిధానాలు, అధికారాలు, నియమాల గురించి పోటీపరీక్షార్థులు తెలుసుకోవాలి.**



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి, కమిషనర్‌లు

## కేంద్ర ఎన్నికల సంఘం

భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పరిగణించే ఎన్నికలను ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్వహించేందుకు రాజ్యాంగ నిర్మాతలు స్వయంప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఇది పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి సంబంధించిన ఎన్నికలను నిష్పక్షపాతంగా, విశ్వసనీయతతో నిర్వహిస్తుంది.

**రాజ్యాంగ వివరణ:** భారత రాజ్యాంగంలోని XVవ భాగంలో ఆర్టికల్ 324 నుంచి 329 మధ్య కేంద్ర ఎన్నికల సంఘం నిర్మాణం, అధికారాలు, విధులను వివరించారు. మనదేశంలో 1950, జనవరి 25 నుంచి కేంద్ర ఎన్నికల సంఘం అమల్లోకి వచ్చింది. న్యూదిల్లీలోని 'నిర్వాచన్ సదన్' దీని ప్రధాన కార్యాలయం.




**రచయిత**

బంగారు సత్యనారాయణ

విషయ నిపుణులు


### జాతీయ ఓటర్ల దినోత్సవం

కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పడి 2011, జనవరి 25 నాటికి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓటర్ల దినోత్సవాన్ని ప్రారంభించారు. యువత ఓటర్ల జాబితాలో చేరడాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో దీన్ని నిర్వహిస్తున్నారు. 'Proud to be Voter - Ready to Vote' అనేది ఓటర్ల దినోత్సవ నినాదం.

**ఓటర్ల ప్రతిజ్ఞ:** 'భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని... కుల, మత, జాతి, వర్గ, భాష లాంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని' ప్రతిజ్ఞ చేస్తున్నాం.

### ఏకసభ్య-బహుళ సభ్య ఎన్నికల సంఘం

1950, జనవరి 25 నుంచి 1989, అక్టోబరు 15 వరకు కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో ఏకసభ్య ఎన్నికల సంఘంగా కొనసాగింది. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1989, అక్టోబరు 16న కేంద్ర ఎన్నికల సంఘాన్ని 'బహుళ సభ్య ఎన్నికల సంఘం'గా మార్చింది. దీనిలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు ఇద్దరు ఇతర ఎన్నికల కమిషనర్లు కూడా ఉంటారు. 1990 జనవరిలో విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని తిరిగి ఏకసభ్య ఎన్నికల సంఘంగా మార్చగా పి.వి.నరసింహారావు ప్రభుత్వం 1993, అక్టోబరు 1న బహుళ సభ్య ఎన్నికల సంఘంగా మార్చింది.

**ఆర్టికల్ 325:** ఎన్నికల నిర్వహణ విషయంలో ఓటర్ల జాబితాను తయారుచేసేటప్పుడు పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాల్లో ఎలాంటి భేదాలు లేకుండా ఒకే జాబితాను రూపొందించాలి.

**ఆర్టికల్ 326:** లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు జరిగే ఎన్నికలన్నీ సార్వజనీన వయోజన ఓటుహక్కు ప్రాతిపదికపై జరుగుతాయి. 1950, జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు వయోజన ఓటుహక్కు వయోపరిమితి 21 సంవత్సరాలు. దీన్ని రాజీవ్ గాంధీ ప్రభుత్వం 61వ రాజ్యాంగ సవరణ చట్టం - 1988 ద్వారా 18 సంవత్సరాలకు తగ్గించింది. ఇది 1989, మార్చి 28 నుంచి అమల్లోకి వచ్చింది.

**ఆర్టికల్ 327:** రాజ్యాంగ నియమాలకు లోబడి పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు సంబంధించిన ఎన్నికల నియమ నిబంధనలను పార్లమెంటు రూపొందిస్తుంది.

**ఆర్టికల్ 328:** శాసనసభలకు సంబంధించిన ఎన్నికల చట్టాలను పార్లమెంటు రూపొందించనప్పుడు రాష్ట్ర శాసనసభలు రూపొందించుకోవచ్చు.

**ఆర్టికల్ 329:** ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత న్యాయస్థానాలు జోక్యం చేసుకోకూడదు. ప్రాదేశిక నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన శాసనాల రాజ్యాంగ బద్ధత, వివిధ నియోజకవర్గాల సీట్ల కేటాయింపును న్యాయస్థానంలో సవాలు చేయకూడదు.

### డిపాజిట్ కోల్పోవడం

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థులు రూ.15000ను డిపాజిట్‌గా జమచేయాలి. లోక్‌సభకు పోటీచేసే జనరల్, ఓబీసీ అభ్యర్థులు రూ.25000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12500; రాష్ట్ర శాసనసభకు పోటీచేసే జనరల్, ఓబీసీ అభ్యర్థులు రూ.10,000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5000ను డిపాజిట్‌గా జమచేయాలి. ఎన్నికల్లో పోలై చెల్లుబాటైన ఓట్లలో కనీసం 1/6వ వంతు ఓట్లు పొందిన అభ్యర్థికి మాత్రమే డిపాజిట్‌ను చెల్లిస్తారు. అంతకంటే తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థికి డిపాజిట్ తిరిగి ఇవ్వరు. దీన్నే 'డిపాజిట్ కోల్పోవడం' అంటారు.

**వ్యయపరిమితి:** అభ్యర్థుల ఎన్నికల వ్యయపరిమితిని లోక్‌సభ ఎన్నికల్లో పెద్ద రాష్ట్రాల్లో రూ.70 లక్షలు, చిన్న రాష్ట్రాల్లో రూ.54 లక్షలుగా; రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో పెద్ద రాష్ట్రాల్లో రూ.28 లక్షలు, ఈశాన్య రాష్ట్రాల్లో రూ.20 లక్షలుగా నిర్ణయించారు. ఈ ఎన్నికల వ్యయపరిమితికి 2014, ఫిబ్రవరి 28న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

**తొలగింపు:** ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించే విధానంలో అంటే పార్లమెంటు 2/3వ వంతు ప్రత్యేక మెజార్టీ ద్వారా మాత్రమే తొలగిస్తారు. ఇతర ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫారసు మేరకు రాష్ట్రపతి తొలగిస్తారు.

## అధికారాలు, విధులు

- ఆర్టికల్ 324 ప్రకారం ఏర్పడిన కేంద్ర ఎన్నికల సంఘం పరిపాలనా, సలహారూపకమైన, అర్ధన్యాయ సంబంధమైన అధికారాలు, విధులను కలిగి ఉంటుంది.
- కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను రూపొందిస్తుంది, సవరణ చేస్తుంది.
- పార్లమెంటు రూపొందించిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ చట్టం ప్రకారం దేశంలోని లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల భౌగోళిక పరిధిని నిర్ణయించడం.
- వివిధ రాజకీయ పార్టీలను గుర్తించి, వాటికి ఎన్నికల గుర్తులను కేటాయించడం. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడం, ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ తేదీలను నిర్ణయించడం.
- ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీలు అనుసరించాల్సిన ఎన్నికల నియమావళిని రూపొందించి, అమలుచేయడం.
- పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ్యుల అనర్హతకు సంబంధించి రాష్ట్రపతి, గవర్నర్లకు సూచనలు, సలహాలు ఇవ్వడం.
- వివిధ రాజకీయ పార్టీల మధ్య వచ్చే వివాదాలను విచారించి, పార్టీల వాదనలు విని పరిష్కరించడం.

### సుప్రీంకోర్టు తీర్పులు

**మక్కాల్ శక్తి కచ్చి Vs కేంద్ర ఎన్నికల సంఘం:** ఈ కేసులో ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసిన తర్వాత ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు తేదీలను నిర్ణయించే అధికారం పూర్తిగా ఎన్నికల సంఘం పరిధిలో ఉంటుందని వీటిని న్యాయస్థానాల్లో సవాలు చేయకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది.

**మహేందర్‌సింగ్ గిల్ Vs భారత ప్రభుత్వం:** ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టాలను పార్లమెంటు లేదా శాసనసభలు రూపొందించకపోతే ఎన్నికల నిర్వహణకు అవసరమైన నియమ నిబంధనలను రూపొందించుకునే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఉంటుందని తెలిపింది.

### ఎన్నికల యంత్రాంగం

కేంద్ర ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, రాష్ట్రపతి నిర్ణయించే సంఖ్యలో ఇతర ఎన్నికల కమిషనర్‌లు ఉంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. వీరి పదవీకాలం 6 సంవత్సరాలు లేదా 65 ఏళ్ల వయసు వరకు. జీతభత్యాలు సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమానంగా ఉంటాయి. రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసుకుంటుంది. వర్గ స్థాయిలో ఉన్నత స్థాయి ప్రభుత్వోద్యోగి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా; పోలింగ్‌బూత్ స్థాయిలో ప్రభుత్వోద్యోగి ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు.

## అభ్యర్థులను ఓటర్లు బలపరచడం

- రాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థిని ఎలక్టోరల్ కాలేజీలోని కనీసం 50 మంది సభ్యులు ప్రతిపాదించి, మరో 50 మంది బలపరచాలి.
- ఉపరాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థిని ఎలక్టోరల్ కాలేజీలోని కనీసం 20 మంది సభ్యులు ప్రతిపాదించి, మరో 20 మంది బలపరచాలి.
- జాతీయ లేదా రాష్ట్ర పార్టీల తరపున టికెట్ పొందిన వ్యక్తి లోక్‌సభ లేదా శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేయాలంటే కనీసం ఒక ఓటరు బలపరచాలి.
- స్వతంత్ర లేదా గుర్తింపు లేని పార్టీ తరపున లోక్‌సభ లేదా శాసనసభకు పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ పత్రానికి సంబంధిత నియోజకవర్గంలోని కనీసం పది మంది ఓటర్ల మద్దతు ఉండాలి.
- లోక్‌సభకు పోటీ చేయాలంటే దేశంలోని ఏదో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో; రాష్ట్ర శాసనసభకు పోటీ చేసే అభ్యర్థి రాష్ట్రంలోని ఏదో ఒక నియోజకవర్గంలో ఓటరుగా నమోదై ఉండాలి.
- రాష్ట్ర శాసనసభకు గవర్నర్ నామినేట్ చేసే వ్యక్తి తప్పనిసరిగా అదే రాష్ట్రానికి చెంది ఉండాలి.

## మాదిరి ప్రశ్నలు

1. కేంద్ర ఎన్నికల సంఘం గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో వివరించారు?
   1) XIVవ భాగం, ఆర్టికల్ 324 - 329
   2) XVవ భాగం, ఆర్టికల్ 324 - 329
   3) XVIవ భాగం, ఆర్టికల్ 324 - 329
   4) XVIIవ భాగం, ఆర్టికల్ 324 - 330
2. మన దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
   1) 1950, జనవరి 25 2) 1951, జనవరి 25
   3) 1951, జనవరి 26 4) 1950, జనవరి 26
3. ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఏ నినాదంతో నిర్వహిస్తున్నారు?
   1) Proud to be voter - Cast to vote
   2) Cast ot vote - Ready to voter
   3) Proud to be voter - Ready to vote
   4) Proud to be voter - Proud to be Indian
4. రాష్ట్రపతి నియమించే కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన, ఇతర కమిషనర్‌ల పదవీ కాలం?
   1) 5 సంవత్సరాలు లేదా 60 ఏళ్ల వయసు వరకు
   2) 6 సంవత్సరాలు లేదా 65 ఏళ్ల వయసు వరకు
   3) 5 సంవత్సరాలు లేదా 65 ఏళ్ల వయసు వరకు
   4) 5 సంవత్సరాలు లేదా 70 ఏళ్ల వయసు వరకు
5. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఎవరిని తొలగించే పద్ధతిలో తొలిగిస్తారు?
   1) సుప్రీంకోర్టు న్యాయమూర్తి 2) అటార్నీ జనరల్
   3) అడ్వకేట్ జనరల్ 4) ఉపరాష్ట్రపతి
6. 1989, అక్టోబరు 16న కేంద్ర ఎన్నికల సంఘాన్ని బహుళ సభ్య ఎన్నికల సంఘంగా మార్చిన ప్రధాని ఎవరు?
   1) విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ 2) పి.వి.నరసింహారావు
   3) చంద్రశేఖర్ 4) రాజీవ్‌గాంధీ
7. బహుళ సభ్య ఎన్నికల సంఘాన్ని అప్పటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ఎప్పుడు ఏకసభ్య ఎన్నికల సంఘంగా మార్చారు?
   1) 1990 జనవరి 2) 1991 జనవరి
   3) 1989 జనవరి 4) 1992 జనవరి

### సమాధానాలు

1-2; 2-1; 3-3; 4-2; 5-1; 6-4; 7-1.

# స్వతంత్ర భారత్‌లో మొదటి పంచాయతీ ఏది?

**పాలిటీకి సంబంధించి 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలకు పరీక్షల రీత్యా ప్రాధాన్యం ఉంది. దీంతోపాటు పంచాయతీ సంస్థల్లోని రిజర్వేషన్లు, నిర్మాణం, పదవీకాలాలు, అర్హతలు, అధికారాలు కూడా ముఖ్యమే. 73వ రాజ్యాంగ సవరణ వర్తించని రాష్ట్రాల వివరాలనూ అభ్యర్థులు గుర్తుంచుకోవాలి.**



ఆర్‌ఆర్‌బీ, ఆర్‌పీఎఫ్ ప్రత్యేకం

## ఇండియన్ పాలిటీ

### 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు

- లక్ష్మీ మాల్ సింఘ్వీ కమిటీ (ఎల్.ఎం. సింఘ్వీ 1986), సర్కారియా కమిషన్‌ల (1987) సూచనల మేరకు రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1988లో పి.కె. తుంగన్ నేతృత్వంలో ఒక పార్లమెంటరీ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.
- ఈ ఉపసంఘం సూచనల మేరకు 1989, మే 15న పంచాయతీరాజ్ వ్యవస్థకు 64వ రాజ్యాంగ సవరణ, నగరపాలక వ్యవస్థకు 65వ రాజ్యాంగ సవరణ బిల్లుల ద్వారా రాజ్యాంగ బద్ధత కల్పించేందుకు పార్లమెంటులో వాటిని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 2/3వ వంతు మెజారిటీ పొందినప్పటికీ రాజ్యసభలో 2 ఓట్లు తగ్గడం వల్ల ఈ బిల్లులు వీగిపోయాయి.
- 1990, సెప్టెంబరు 7న వి.పి. సింగ్ ప్రభుత్వం పంచాయతీలు, పురపాలక సంఘాలకు సంబంధించి ఉమ్మడి బిల్లును 74వ రాజ్యాంగ సవరణ బిల్లుగా లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే వి.పి. సింగ్ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ద్వారా రద్దవడంతో ఈ బిల్లు చర్చకు నోచుకోలేదు.



రచయిత: అయితరాజు లక్ష్మణ్
విషయ నిపుణులు

- పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1991, సెప్టెంబరు 16న పంచాయతీలు, మున్సిపాలిటీలకు (పురపాలక) సంబంధించిన బిల్లులను వేర్వేరుగా పార్లమెంటులో ప్రవేశపెట్టింది.
- ఈ బిల్లులను పార్లమెంటరీ కమిటీకి నివేదించగా వాటిని 1992, డిసెంబరు 22న లోక్‌సభ, డిసెంబరు 23న రాజ్యసభ, 17 మెజారిటీ రాష్ట్ర శాసనసభలు ఆమోదించాయి.
- భారత రాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ 1993, ఏప్రిల్ 20న బిల్లులపై సంతకం చేశారు. దీంతో 73, 74వ రాజ్యాంగ సవరణ బిల్లులకు రాజ్యాంగ ప్రతిపత్తి లభించింది.
- పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ 1993, ఏప్రిల్ 24న అమల్లోకి వచ్చింది. ప్రతి ఏటా ఏప్రిల్ 24న పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
- పట్టణ మున్సిపాలిటీలకు సంబంధించిన 74వ రాజ్యాంగ సవరణ 1993, జూన్ 1న అమల్లోకి వచ్చింది.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992లో అమల్లోకి వచ్చిన తర్వాత 1993, మే 10న కర్ణాటకలో మొదటిసారిగా పంచాయతీరాజ్‌ను అమలు చేశారు. పంచాయతీలకు తొలిసారిగా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రం కర్ణాటక.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి అనుగుణంగా నూతన పంచాయతీ వ్యవస్థ నిర్మాణం 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలకు వర్తించదు. అవి:
  1) జమ్మూకశ్మీర్ 2) ఢిల్లీ 3) నాగాలాండ్
  4) మేఘాలయ 5) మిజోరాం
  6) పశ్చిమ్ బంగలోని డార్జిలింగ్
  7) అరుణాచల్‌ప్రదేశ్‌కు మూడంచెల విధానం వర్తించదు

### ప్రకరణ 243: నిర్వచనాలు

- ప్రకరణ 243లో కొన్ని పదాలకు నిర్వచనాలను కింది విధంగా పేర్కొన్నారు.

**జిల్లా:** ఒక రాష్ట్రంలోని జిల్లా అని అర్థం.

**గ్రామసభ:** గ్రామస్థాయిలో పంచాయతీ పరిధిలోని ఓటర్ల జాబితాలో రిజిస్టర్ అయిన వ్యక్తుల సమూహాన్ని గ్రామసభ అంటారు.

**మాధ్యమిక స్థాయి:** జిల్లాకి, గ్రామస్థాయికి మధ్య ఉన్న స్థాయినే మాధ్యమిక స్థాయి అంటారు. ఒక విభాగానికి సంబంధించి దేన్ని మాధ్యమిక స్థాయిగా పరిగణించాలో గవర్నర్ పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా నోటిఫై చేస్తారు.

పంచాయతీ అంటే గ్రామీణ ప్రాంతాల్లో 243B ప్రకరణ కింద ఏర్పాటైన స్థానిక స్వపరిపాలన సంస్థ.

**పంచాయతీ ఏరియా:** ఒక పంచాయతీ ప్రాదేశిక ప్రాంతం.

**జనాభా:** చివరిగా జనాభా లెక్కల సేకరణ జరిగి ప్రచురించిన జాబితాలో ఉన్నవారు అని అర్థం.

**గ్రామం:** గవర్నర్ నోటిఫై చేసిన ప్రాంతం. అనేక గ్రామాలను కలిపి గ్రామంగా నోటిఫై చేయవచ్చు.

ప్రకరణ **243A:** గ్రామసభ: గ్రామ స్థాయిలో గ్రామసభలను, అధికార బాధ్యతలను శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహిస్తుంది. ప్రతి గ్రామానికి ఒక గ్రామ సభ ఉంటుంది. గ్రామంలోని ఓటర్లు గ్రామసభ సభ్యులు. దీన్ని సంవత్సరానికి రెండుసార్లు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నాలుగు సార్లు సమావేశపరుస్తున్నారు.

- 2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సంవత్సరానికి ఆరుసార్లు (2 నెలలకు ఒకసారి) ఏర్పాటు చేస్తున్నారు.

ప్రకరణ **243B:** మూడంచెల పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు
- ఎ) కింది స్థాయిలో - గ్రామ పంచాయతీ
- బి) మధ్యస్థ స్థాయిలో - పంచాయతీ సమితి
- సి) పై స్థాయిలో - జిల్లా పరిషత్

**243 B(2) -** ఒక రాష్ట్ర జనాభా 20 లక్షల కంటే తక్కువ ఉంటే మూడంచెల పంచాయతీ వ్యవస్థ అవసరం లేదు. గోవా, సిక్కిం, మణిపూర్, పుదుచ్చేరి, లక్షద్వీప్,
దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూ ప్రాంతాల్లో రెండంచెల పంచాయతీ వ్యవస్థ విధానం అమల్లో ఉంది.

- జమ్మూకశ్మీర్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఒక అంచె విధానాన్ని అమలు చేస్తున్నారు.

ప్రకరణ **243C:** ఇది పంచాయతీల నిర్మాణం, ఎన్నికల నిర్వహణ గురించి తెలియజేస్తుంది.

- స్థానిక ప్రభుత్వాలు ప్రత్యక్ష, పరోక్ష ఎన్నిక పద్ధతిని అమలు చేస్తున్నాయి. అదే విధంగా కొంతమంది కోఆప్ట్ సభ్యులను కూడా నియమిస్తారు.

ఎ) **ప్రత్యక్షంగా ఎన్నికయ్యే వారు:** వార్డు సభ్యులు, సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు.

బి) **పరోక్షంగా ఎన్నికయ్యేవారు:** ఉపసర్పంచ్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఎంపీపీ, జడ్పీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్.

సి) **కోఆప్ట్ సభ్యులు:** ప్రతి అంచెలో ఆయా సభా సభ్యులు కోఆప్ట్ సభ్యులను ఎన్నుకుంటారు. వీరు మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉంటారు.

ప్రకరణ **243D:** పంచాయతీలో రిజర్వేషన్లు

- రాష్ట్ర శాసనసభ నిర్ణయించిన ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు జనాభా రిజర్వేషన్లు ఉంటాయి. ఇవి 202c వరకు అమల్లో ఉంటాయి.
- వెనుకబడిన తరగతుల రిజర్వేషన్‌లను రాష్ట్ర ప్రభుత్వ విచక్షణకు అప్పగించారు.
- 1/3వ వంతు స్థానాలను మహిళలకు కేటాయించి, వీటిలో ఎస్సీ, ఎస్టీలకు కేటగిరి ప్రకారం 1/3వ వంతు స్థానాలు రిజర్వు చేశారు.
- యూపీఏ ప్రభుత్వం 2009, నవంబరు 26న మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించే 110వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది.
- మహిళలకు 50% సీట్లను రిజర్వ్ చేసిన మొదటి రాష్ట్రం బిహార్, రెండో రాష్ట్రం - మధ్యప్రదేశ్.
- ప్రస్తుతం 10 రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్‌లు కల్పిస్తున్నారు. అవి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బిహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్.

ప్రకరణ **243E:** పంచాయతీల పదవీకాలం

- స్థానిక సంస్థల పదవీ కాలం 5 సంవత్సరాలు. తప్పనిసరి పరిస్థితుల్లో పదవీ కాలం పూర్తి కాక ముందే పంచాయతీలను రద్దు చేయవచ్చు. ఒకవేళ మధ్యలో రద్దయితే తిరిగి ఆరు నెలల్లోపు ఎన్నికలను నిర్వహించాలి. మిగిలిన కాలం ఆరు నెలల కంటే తక్కువ ఉంటే ఉపఎన్నిక అవసరం ఉండదు. కానీ సర్పంచ్ పదవి ఖాళీ అయితే 4 నెలల్లో, వార్డు సభ్యుల పదవి ఖాళీ అయితే 3 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి.
- ఏదైనా సీటు విషయంలో 6 నెలల కాలపరిమితి వర్తిస్తుంది. ఉపసర్పంచ్ పదవి ఖాళీ అయితే ఒక నెల లోపు ఎన్నుకోవాలి.

### స్థానిక స్వపరిపాలన సంస్థలు - స్థాయులు

1) గ్రామీణ ప్రభుత్వాలు (పంచాయతీరాజ్ సంస్థలు) - 73వ రాజ్యాంగ సవరణ - 1992.
2) పట్టణ సంస్థలు (నగరపాలక సంస్థలు) - 74వ రాజ్యాంగ సవరణ, 1992.
3) 73వ రాజ్యాంగ సవరణ చట్టం - 1992, నూతన పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన ప్రకరణలు

- 73వ రాజ్యాంగ సవరణ చట్టం - 1992ను రాజ్యాంగంలోని IXవ భాగంలో XIవ షెడ్యూల్ 243(A) - 243(O) వరకు 16 ప్రకరణలతో పొందుపరిచారు.
- 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు 29 అధికారాలను కేటాయించారు.

### గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

**1.** స్త్రీలకు పంచాయతీల్లో ఎంత శాతం రిజర్వేషన్ కల్పించారు? (వీఆర్‌ఓ - 2012)
1) 1/2వ వంతు 2) 1/3వ వంతు
3) 2/3వ వంతు 4) 1/4వ వంతు

**2.** ఏ భారత రాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించింది? (వీఆర్‌ఓ - 2014)
1) 71వ 2) 72వ 3) 73వ 4) 74వ

**3.** భారత రాజ్యాంగంలో 11వ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎన్ని కార్యాత్మక విధులు ఉంటాయి? (వీఆర్‌ఏ - 2014)
1) 27 2) 28 3) 29 4) 30

**4.** గ్రామ పంచాయతీల గురించి రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో ప్రస్తావించారు? (వీఆర్‌ఏ - 2012)
1) 39వ 2) 42వ 3) 40వ 4) 41వ

**5.** భారతదేశంలో ఎన్ని రకాల స్థానిక ప్రభుత్వాలు ఉన్నాయి? (వీఆర్‌ఏ - 2012)
1) 8 2) 9 3) 3 4) 4

**6.** పంచాయతీరాజ్ సంస్థలను ఎవరు ఏర్పాటు చేస్తారు? (వీఆర్‌ఏ - 2012)
1) జిల్లా కలెక్టర్ 2) లోక్‌సభ
3) రాష్ట్ర శాసనసభ 4) తహసీల్దారు

**7.** 73వ రాజ్యాంగ సవరణ దేనికి సంబంధించింది? (గ్రూప్ - IV, 1996)
1) పంచాయతీలు 2) మున్సిపాలిటీలు
3) రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు 4) ఎన్నికల సంఘం

**8.** నగరపాలక బిల్లును మొదటిసారిగా ఎవరి హయాంలో ప్రవేశపెట్టారు? (జూనియర్ డ్రగ్ కంట్రోలర్ - 2011)
1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్
3) చంద్రశేఖర్ 4) పి.వి. నరసింహారావు

**9.** 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీల కాలవ్యవధి ఎంత? (ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ - 2017 గ్రూప్ - III)
1) 4 ఏళ్లు 2) 3 ఏళ్లు 3) 6 ఏళ్లు 4) 5 ఏళ్లు

**10.** స్వతంత్ర భారతంలో మొదటి పంచాయతీ? (ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ - 2017 గ్రూప్ - III)
1) శంషాబాద్: ఆంధ్రప్రదేశ్ (ఇప్పుడు తెలంగాణ)
2) నాగౌర్: రాజస్థాన్
3) జేగురుపాడు: ఆంధ్రప్రదేశ్
4) బార్మర్: రాజస్థాన్

**సమాధానాలు**

1) 1 2) 3 3) 3 4) 3 5) 3
6) 3 7) 1 8) 1 9) 4 10) 2

# గ్రామ అభివృద్ధి ఎవరి బాధ్యత..?

## జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం


వీరంరెడ్డి గోపీకృష్ణ

డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




## గ్రామీణాభివృద్ధి

**1. గ్రామ పంచాయతీలకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1) గ్రామ పంచాయతీ అనేది పరిపాలనా వ్యవస్థలో అతిచిన్న యూనిట్
2) గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు
3) గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్యను జనాభా ఆధారంగా పంచాయతీ రాజ్ కమిషనర్ నిర్ణయిస్తారు
4) గ్రామ పరిపాలన సాగించడానికి చట్ట ప్రకారం ఉండే ప్రజా ప్రతినిధుల సంఘ నాయకుడిగా సర్పంచ్ ఉంటారు

**2. పంచాయతీ ఓటర్ల జాబితాను ఆయా అసెంబ్లీ నియోజక వర్గ ఓటర్ల జాబితా ప్రాతిపదికన ఎవరు తయారు చేస్తారు?**

1) జిల్లా పంచాయతీ అధికారి 2) గ్రామ సర్పంచ్
3) పంచాయతీ కార్యదర్శి
4) గ్రామ విస్తరణ అధికారి

**3. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి కింది వాటిలో ఏ అంశం మినహా మిగతావన్నీ అనర్హతలుగా భావించవచ్చు?**

1) ఆ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి కావడం
2) సంబంధిత గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో తన పేరు నమోదు కాకుండా ఉండడం
3) ఆ వ్యక్తి వయసు 25 ఏళ్లు నిండకపోవడం
4) జిల్లా సెషన్స్ కోర్టు ఆ వ్యక్తిని నేరస్థుడిగా నిర్ధారించడం

**4. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం ఏ పదవికి ఎన్నిక పరోక్ష పద్ధతిలో ఉంటుంది?**

1) గ్రామ సర్పంచ్ 2) వార్డు సభ్యుడు
3) ఉప సర్పంచ్ 4) పైవన్నీ

**5. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసేం దుకు ఎవరు అనర్హులు?**

1. గ్రామసభను ఏడాదికి రెండుసార్లు జరపని కారణంగా పదవిని కోల్పోయినవారు
2. ఆడిట్‌ను ఏడాదిలోగా జరపని కారణంగా పదవిని కోల్పోయినవారు
3. ఎన్నికల దావాలోని తీర్పు ప్రకారం అవినీతి చర్యలకు పాల్పడినట్లు రికార్డు చేసినవారు
4. గత ఎన్నికల ఖర్చు అకౌంట్‌ను గడువులోపు దాఖలు చేయక అనర్హత వేటు పడినవారు

1) 1, 2, 3, 4 2) 2, 3, 4
3) 1, 2, 3 4) 1, 3, 4

**6. స్థానిక సంస్థలకు జరిగే ప్రతి సాధారణ ఎన్నికలకు ముందు నిర్ణయించిన రిజర్వేషన్ వివరాలను ప్రకటించే అంశానికి సంబంధించి సరిగా జత పరచినది?**

1. గ్రామ పంచాయతీ - మండల గెజిట్
2. మండల పరిషత్ - జిల్లా గెజిట్
3. జిల్లా పరిషత్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గెజిట్

1) 2, 3 2) 1
3) 3 4) 1, 2, 3

**7. స్థానిక సంస్థల ఎన్నికల్లో షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల్లో షెడ్యూల్డ్ తెగలవారికి ఎన్ని సీట్లు రిజర్వ్ చేస్తారు?**

1) గ్రామ పంచాయతీలోని మొత్తం వార్డుల్లో సగానికి తగ్గకుండా
2) గ్రామ పంచాయతీలోని మొత్తం షెడ్యూల్డ్ తెగల జనాభా శాతానికి సమానంగా
3) గ్రామ పంచాయతీలోని అధిక జనాభా శాతం గల షెడ్యూల్డ్ తెగ జనాభా శాతానికి సమానంగా
4) షెడ్యూల్డ్ ప్రాంతంలోని గ్రామ పంచాయతీలోగల మొత్తం వార్డులను షెడ్యూల్డ్ తెగలవారికే ఇవ్వాలి

**8. ప్రతి గ్రామ పంచాయతీలో వెనుకబడిన తరగతులవారికి ఎన్ని వార్డులు కేటాయించాలో నిర్ణయించేది ఎవరు?**

1) పంచాయతీరాజ్ కమిషనర్ 2) జిల్లా కలెక్టర్
3) జిల్లా పంచాయతీ అధికారి
4) రెవెన్యూ డివిజనల్ అధికారి

**9. గ్రామసభ ఏర్పాటును తెలిపే భారత రాజ్యాంగ ఆర్టికల్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సెక్షన్ వరసగా?**

1) ఆర్టికల్ 243, సెక్షన్ 6
2) ఆర్టికల్ 243 ఎ, సెక్షన్ 6
3) ఆర్టికల్ 243, సెక్షన్ 1
4) ఆర్టికల్ 243 ఎ, సెక్షన్ 1

**10. గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్లందరూ సభ్యులుగా గల గ్రామసభకు సంబంధించి సరికానిది?**

1) గ్రామసభను సర్పంచ్ ఆదేశం మేరకు పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేస్తారు
2) సర్పంచ్ లేనపుడు ఉప సర్పంచ్ గ్రామ సభకు అధ్యక్షత వహిస్తాడు
3) గ్రామసభ సభ్యులు కోరితే అధ్యక్షుడు సభను వాయిదా వేయవచ్చు
4) ఏటా ఏప్రిల్ 14, అక్టోబరు 2న గ్రామసభను ఏర్పాటు చేయాలి



**11. గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్లందరూ సభ్యులుగా గల గ్రామసభకు సంబంధించి సరికానిది?**

1) కనీసం 50 మంది లేదా 10% మంది గ్రామసభ సభ్యులు కోరితే సర్పంచ్ గ్రామసభను ఏర్పాటు చేయాలి
2) గ్రామసభకు హాజరైన సభ్యులు హాజరు రిజిస్టరులో సంతకాలు, వేలిముద్రలు వేయాలి
3) గ్రామసభకు కోరం (సమావేశం జరగడానికి కావాల్సిన సభ్యుల సంఖ్య) 5 మంది సభ్యులు
4) గ్రామసభ కార్యక్రమాలన్నీ గ్రామ ముఖ్య భాషలోనే నిర్వహించాలి.

**12. గ్రామసభ నిర్వహణకు సంబంధించి సరైంది?**

1. గ్రామ పంచాయతీ ఆవరణలోనే కాకుండా అందరికీ అనువుగా ఉండే స్థలంలో కూడా గ్రామసభను నిర్వహించవచ్చు
2. గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కువ నివాస ప్రాంతాలు (హాబిటేషన్స్) ఉంటే ఆ గ్రామాల్లో రొటేషన్ పద్ధతిలో సభలు నిర్వహించవచ్చు.
3. గ్రామసభను సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం మధ్యలో ఎప్పుడైనా నిర్వహించవచ్చు.

1) 1, 2 2) 2, 3 3) 1, 3 4) అన్నీ సరైనవే

**13. గ్రామసభలో ఏ అంశాలను చర్చించవచ్చు?**

1. గ్రామ పంచాయతీ భూముల ద్వారా వచ్చే ఆదాయం
2. గ్రామ పంచాయతీ బడ్జెట్
3. గ్రామంలో పని కల్పించాల్సిన శ్రామికుల జాబితా
4. కొత్త పన్నుల విధింపు లేదా అమల్లో ఉన్న పన్నుల పెంపు

1) 1, 2, 3 2) 2, 3, 4
3) 1, 3, 4 4) 1, 2, 3, 4

**14. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం ఏడాదికి రెండుసార్లు గ్రామసభను నిర్వహించకపోతే తన పదవి కోల్పోయే గ్రామ సర్పంచ్ తిరిగి ఎంతకాలంపాటు ఎన్నికకు అనర్హుడు?**

1) ఆర్నెల్లు 2) ఏడాది
3) రెండేళ్లు 4) ఆరేళ్లు

**15. ప్రజాస్వామిక పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన గ్రామ సభకి సంబంధించి కిందివాటిలో సరికానిది?**

1) పరిపాలనలో పారదర్శకతకు మారుపేరుగా గ్రామసభను చెప్పవచ్చు
2) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
3) గ్రామంలోగల వయోజనులందరూ ఓటుహక్కుతో సంబంధం లేకుండా గ్రామసభలో సభ్యులే
4) గ్రామ పంచాయతీ కమిటీ గత ఆర్నెల్ల కాలంలో చేసిన పనులు, కార్యక్రమాలను సమీక్షించే వేదికగా గ్రామసభ వ్యవహరిస్తుంది.

**16. గ్రామ సమగ్ర అభివృద్ధి ఎవరి బాధ్యత?**

1) గ్రామ సర్పంచ్ 2) పంచాయతీ కార్యదర్శి
3) గ్రామసభ 4) గ్రామ పంచాయతీ

**17. గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కల్పించడం ఎవరి ప్రధాన విధి?**

1) గ్రామ పంచాయతీ 2) గ్రామసభ
3) మండల పరిషత్ 4) గ్రామ సర్పంచ్

**18. కింది వాటిలో గ్రామ పంచాయతీ ఐచ్ఛిక విధి?**

1) గ్రంథాలయాల స్థాపన 2) అంటువ్యాధుల నివారణ
3) పారిశుధ్య సేవలు 4) వీధి దీపాల ఏర్పాటు

**19. కింది వాటిలో గ్రామ పంచాయతీ ఐచ్ఛిక విధి కానిది?**

1) మేలిరకం విత్తనాల పంపిణీ
2) మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం
3) అస్పృశ్యతా నిర్మూలన కార్యక్రమాలు చేపట్టడం
4) భూసార పరిరక్షణ చర్యలు చేపట్టడం

**20. గ్రామ సర్పంచ్ అధ్యక్షుడుగాగల గ్రామ పంచాయతీ విధులకు సంబంధించి కింది వాటిలో సరైంది?**

1. గ్రామంలో విచ్చలవిడిగా తిరిగే పందులు, కుక్కలను నిర్మూలించడం సాధారణ విధి
2. ప్రజల ఆరోగ్యాన్ని హరించే మత్తు పానీయాల వినియోగాన్ని నిషేధించడం ఐచ్ఛిక విధి

1) 1 2) 2 3) రెండూ సరైనవే
4) రెండూ సరికావు

**21. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకొనే గ్రామ సర్పంచ్ చట్ట పరమైన అధికారానికి విరుద్ధమైంది ఏది?**

1) ఉప సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడిన నెల రోజుల లోపు ఎన్నికకు ఏర్పాట్లు చేయడం
2) గ్రామంలోని ఓటర్లు సభ్యులుగా గల గ్రామసభకు అధ్యక్షత వహించడం
3) పంచాయతీ కార్యదర్శి లేని చోట అతని బాధ్యతలు నిర్వహించలేకపోవడం
4) తుపాను, భూకంపాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఆమోదం లేకుండానే పంచాయతీ కార్యదర్శితో సంప్రదించి ప్రజాక్షేమం దృష్ట్యా అత్యవసర పనికి ఆదేశించడం

**22. కింది వాటిలో గ్రామ పంచాయతీ ఐచ్ఛిక విధింపు ద్వారా పొందే ఆదాయ వనరు ఏది?**

1) ఇంటి పన్ను 2) ప్రకటనలపై పన్ను
3) కాటా రుసుం 4) ఖాళీ స్థలాలపై పన్ను

**23. కింది వాటిలో గ్రామ పంచాయతీ ఐచ్ఛికంగా విధించే పన్ను?**

1) వ్యవసాయ భూములపై పన్ను 2) డ్రైనేజీ పన్ను
3) నీటి పన్ను 4) లైబ్రరీ పన్ను

**24. గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ మార్కెట్లు, మండల పరిషత్ మార్కెట్లు, జిల్లా పరిషత్ మార్కెట్ల నుంచి వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయతీకి చెందే వాటా వరుసగా?**

1) 100%, 75%, 50% 2) 100%, 65%, 37.5%
3) 100%, 50%, 25% 4) 100%, 90%, 75%

**25. పండుగలు, ఉత్సవాలను గ్రామ పంచాయతీ నిర్వహిస్తే దాని నుంచి వచ్చే ఆదాయం?**

1) 100% గ్రామ పంచాయతీకే చెందుతుంది
2) 90% గ్రామ పంచాయతీకి, 10% మండల పరిషత్‌కి చెందుతుంది
3) 75% గ్రామ పంచాయతీకి, 25% మండల పంచాయతీకి చెందుతుంది
4) 50% గ్రామ పంచాయతీకి, 50% మండల పంచాయతీకి చెందుతుంది

**26. ఒక గ్రామ పంచాయతీలో పండుగలు, ఉత్సవాలను మండల పరిషత్ నిర్వహిస్తే దాని నుంచి వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయతీ వాటా ఎంత?**

1) 100% 2) 75% 3) 50% 4) 25%

**27. ఒక గ్రామ పంచాయతీలో పండుగలు, ఉత్సవాలను జిల్లా పరిషత్ నిర్వహిస్తే దాని నుంచి వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయతీ వాటా?**

1) 25% 2) 37.5% 3) 50% 4) 75%

**28. పాఠశాల స్థాయి విద్య సర్వతోముఖాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1998 ప్రకారం ఏర్పాటు చేసిన పంచాయతీ విద్యా కమిటీకి ఎవరు ఛైర్మన్‌గా ఉంటారు?**

1) గ్రామ సర్పంచ్ 2) పంచాయతీ కార్యదర్శి
3) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు
4) గ్రామ ఉపసర్పంచ్

**29. విచక్షణా రహితంగా వృక్షాలను నరకడం, అనవ సరంగా అధిక భూగర్భ జలాలు ఉపయోగిం చడం వంటి చర్యలను నివారించి సహజ వన రుల సంరక్షణ కోసం భారతదేశంలోనే మొదటగా ఆంధ్రప్రదేశ్ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టా న్ని (ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం) ఎప్పుడు చేశారు?**

1) 2001 2) 2002 3) 2003 4) 2004

**30. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన 'రాష్ట్ర ఆర్థిక సంఘం' గురించి కింది వాటిలో సరికానిది?**

1) పంచాయతీ రాజ్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేశారు
2) పంచాయతీ రాజ్ సంస్థలు తమ విధుల నిర్వహణలో భాగమైన నిధులను ప్రభుత్వం నుంచి ఏ మేరకు పొందవచ్చో సూచిస్తుంది.
3) రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని అయిదేళ్లకోసారి గవర్నర్ ఏర్పాటు చేస్తారు.
4) 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు నిరంతరాయంగా అయిదేళ్లకోసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 7. 1 | 13. 4 | 19. 2 | 25. 1 |
| 2. 1 | 8. 4 | 14. 2 | 20. 3 | 26. 3 |
| 3. 3 | 9. 2 | 15. 3 | 21. 3 | 27. 2 |
| 4. 3 | 10. 4 | 16. 4 | 22. 4 | 28. 1 |
| 5. 1 | 11. 3 | 17. 1 | 23. 1 | 29. 2 |
| 6. 3 | 12. 4 | 18. 1 | 24. 2 | 30. 4 |

# 'శాంతి భద్రతలు' ఏ జాబితాలో ఉంది..?

## ఇండియన్ పాలిటీ

## జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం



1. ప్రజాస్వామ్య విజయం దేనిమీద ఆధారపడి ఉంటుంది?
   1) విమర్శించే హక్కు
   2) సంఘం ఏర్పరచుకొనే హక్కు
   3) వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు   4) ఆస్తి హక్కు
2. భారత రాజ్యాంగ ప్రకరణ 3నకు సంబంధించి కింది వాటిలో సరైంది?
   1. రెండు లేదా మూడు రాష్ట్రాలను కలిపి కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయవచ్చు
   2. రాష్ట్ర సరిహద్దులను మార్చవచ్చు
   3. పార్లమెంట్ ఒక చట్టం ద్వారా భారత భూభాగంలోకి కొత్త ప్రాంతాలను చేర్చుకోవచ్చు
   4. రాష్ట్రాల పేర్లను మార్చవచ్చు
   1) అన్నీ సరైనవి   2) 1, 2, 3
   3) 1, 2, 4   4) 1, 4
3. ప్రజాస్వామ్యం, హక్కుల మధ్య సంబంధానికి సంబంధించి కింది వాటిలో ఏది అధికంగా చెల్లుబాటు అవుతుంది?
   1. ప్రజాస్వామికమైన ప్రతి దేశం తన పౌరులకు హక్కులను ఇస్తుంది
   2. పౌరులకు హక్కులు ఇచ్చే ప్రతి దేశం ప్రజాస్వామిక దేశం అవుతుంది
   1) 1   2) 2   3) రెంటికీ అధిక చెల్లుబాటు ఉంది
   4) రెండూ చెల్లుబాటు కావు
4. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయ ఉద్దేశాన్ని ఎక్కడ పొందుపరిచారు?
   1) ప్రకరణ - 14   2) ప్రకరణ - 15
   3) ప్రకరణ - 16   4) ప్రవేశిక
5. ఇంతకు పూర్వం ఒక లోక్‌సభ సభ్యుడు ఒక రోజుకు 10 ప్రశ్నలు అడిగే అవకాశం ఉండేది. కానీ ఇటీవల లోక్‌సభ కార్యాలయం జారీ చేసిన ప్రకటన ప్రకారం ప్రస్తుతం రోజుకి ఎన్ని ప్రశ్నలు మాత్రమే అడిగే అవకాశం ఉంది?
   1) రెండు ప్రశ్నలు   2) అయిదు ప్రశ్నలు
   3) ఆరు ప్రశ్నలు   4) ఏడు ప్రశ్నలు
6. ఒక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటరుగా రిజిస్టరై ఉన్నాడు. అయితే అతను?
   1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏదైనా నియోజక వర్గం నుంచి మాత్రమే లోక్‌సభకు పోటీ చేసేందుకు అర్హులు
   2. రాజస్థాన్ రాష్ట్రంలోని ఏదైనా ఒక నియోజక వర్గం నుంచి లోక్‌సభకు పోటీ చేయవచ్చు
   3. అత్యంత తక్కువ జనాభా గల సిక్కింలోని ఒక స్వయం ప్రతిపత్తి జిల్లా నుంచి లోక్‌సభకు పోటీ చేయవచ్చు
   4. భారతదేశంలోని కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి మినహా భారతదేశంలోని ఏ రాష్ట్రం నుంచి అయినా లోక్‌సభకు పోటీ చేయవచ్చు.
   1) 4   2) 2   3) 2, 3, 4   4) 1
7. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ వయసును ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు?
   1) 61వ రాజ్యాంగ సవరణ
   2) 63వ రాజ్యాంగ సవరణ
   3) 65వ రాజ్యాంగ సవరణ
   4) 69వ రాజ్యాంగ సవరణ
8. రాజకీయ ఫిరాయింపులు నిరోధించేందుకు చేసిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు?
   1) 39వ రాజ్యాంగ సవరణ
   2) 42వ రాజ్యాంగ సవరణ
   3) 52వ రాజ్యాంగ సవరణ
   4) 91వ రాజ్యాంగ సవరణ
9. జాతీయ సమగ్రతా మండలికి ఎవరు అధ్యక్షునిగా ఉంటారు?
   1) భారత రాష్ట్రపతి   2) భారత ఉప రాష్ట్రపతి
   3) భారత ప్రధానమంత్రి
   4) భారత ప్రధాన న్యాయమూర్తి
10. 'శాంతి భద్రతలు' అంశం రాజ్యాంగంలోని ఏ జాబితాలో చేర్చారు?
    1) కేంద్ర జాబితా   2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా   4) ఏదీ కాదు
11. పంచాయతీలకు సంబంధించి 11వ షెడ్యూల్, మున్సిపాలిటీలకు సంబంధించి 12వ షెడ్యూల్‌లో ఉండే అంశాల సంఖ్య (వరసగా)?
    1) 28 అంశాలు, 19 అంశాలు
    2) 18 అంశాలు, 29 అంశాలు
    3) 29 అంశాలు, 18 అంశాలు
    4) 19 అంశాలు, 28 అంశాలు
12. ఒక రాష్ట్ర విధాన సభ, విధాన పరిషత్‌ల్లో ఉండాల్సిన కనీస సభ్యుల సంఖ్య (వరసగా)?
    1) 60, 40   2) 60, 50
    3) 50, 40   4) 40, 60
13. రాష్ట్రాల మధ్య గల వివాద పరిష్కారమనే అంశం సుప్రీంకోర్టు ఏ అధికార పరిధిలోకి వస్తుంది?
    1) ప్రాథమిక అధికార పరిధి
    2) అప్పిలేట్ న్యాయ అధికార పరిధి
    3) సలహా పూర్వక అధికార పరిధి
    4) రిట్ న్యాయ అధికార పరిధి
14. ఒక హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ఏ విధంగా పెంచవచ్చు?
    1) రాష్ట్ర శాసన సభ చట్టం ద్వారా
    2) పార్లమెంట్ చట్టం ద్వారా
    3) గవర్నర్ ప్రకటన ద్వారా
    4) రాష్ట్రపతి ప్రకటన ద్వారా
15. అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరవాత ప్రాథమిక హక్కులను అమలు పరచమని సుప్రీం కోర్టును సంప్రదించే పౌరుల హక్కు ఎవరి ద్వారా తాత్కాలికంగా రద్దు చేస్తారు?
    1) భారత రాష్ట్రపతి   2) భారత ప్రధానమంత్రి
    3) భారత ప్రధాన న్యాయమూర్తి
    4) పౌరుల హక్కులు తాత్కాలికంగా రద్దు కావు
16. భారత రాష్ట్రపతి ఒక హైకోర్టు న్యాయమూర్తులను మరో హైకోర్టుకు ఎవరితో సంప్రదించిన తరవాత బదిలీ చేసే అవకాశం ఉంది?
    1) సంబంధిత రాష్ట్రాల గవర్నర్లను సంప్రదించిన తరవాత
    2) సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించిన తరవాత
    3) భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన తరవాత
    4) సంబంధిత రాష్ట్ర హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను సంప్రదించిన తరవాత
17. 73వ రాజ్యాంగ సవరణ (1992), 74వ రాజ్యాంగ సవరణ (1992)లు ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయి?
    1) 1992 ఏప్రిల్ 24, 1993 ఏప్రిల్ 24
    2) 1993 ఏప్రిల్ 24, 1993 జూన్ 1
    3) 1993 జూన్ 1, 1993 ఏప్రిల్ 24
    4) 1993 ఏప్రిల్ 24, 1994 జూన్ 1
18. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీల ప్రాతిపదికపై జరగాలని మొదట సూచించిన కమిటీ?
    1) బల్వంత్‌రాయ్ కమిటీ   2) అశోక్ మెహతా కమిటీ
    3) ఎల్.ఎం సింఘ్వీ కమిటీ   4) దివాకర్ కమిటీ
19. అశోక్ మెహతా కమిటీ, కింది వాటిలో దేని ఏర్పాటును సిఫారసు చేసింది?
    1) పంచాయతీ సమితి   2) గ్రామ పంచాయతీ
    3) నగర పంచాయతీ   4) మండల పంచాయతీ
20. భాషా పరంగా మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక స్థాయిలో విద్యా బోధన మాతృభాషలో జరగాలని తెలిపే రాజ్యాంగ నిబంధన?
    1) 350   2) 350 (ఎ)
    3) 350 (బి)   4) 351
21. రాజ్యాంగంలోని ఏ నిబంధన 'ఉమ్మడి పౌరస్మృతి' గురించి తెలియజేస్తుంది?
    1) 41   2) 42   3) 43   4) 44
22. కింది వాటిలో 'సమాఖ్య' లక్షణం కానిది?
    1) లిఖిత రాజ్యాంగం   2) అధికార విభజన
    3) బలమైన కేంద్రం   4) స్వతంత్ర న్యాయవ్యవస్థ
23. కింది వాటిలో వేటికి రాజ్యాంగ బద్ధత లేదు?
    1) అంతర్రాష్ట్ర మండళ్లు
    2) అంతర్రాష్ట్ర జలాల ట్రిబ్యునళ్లు
    3) జోనల్ మండళ్లు   4) పైవన్నీ
24. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా 'అంతర్గత కల్లోలాలు' అనే పదం స్థానంలో ఏ పదాన్ని చేర్చారు?
    1) సాయుధ తిరుగుబాటు   2) ప్రజల తిరుగుబాటు
    3) ప్రతిపక్ష నాయకుల తిరుగుబాటు
    4) ప్రభుత్వ ఉద్యోగుల తిరుగుబాటు
25. జాతీయ అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో ఏ ప్రకరణ లోని ప్రాథమిక హక్కులు వాటంతట అవే తాత్కాలికంగా రద్దయినట్లుగా భావించాలి?
    1) ప్రకరణ 21   2) ప్రకరణ 20
    3) ప్రకరణ 19   4) పైవన్నీ
26. భారత రాష్ట్రపతికి లేని వీటో అధికారం?
    1) అబ్సల్యూట్ వీటో   2) క్వాలిఫైడ్ వీటో
    3) సస్పెన్సివ్ వీటో   4) పాకెట్ వీటో
27. కింది వాటిలో స్వంత హైకోర్టు ఉన్న కేంద్ర పాలిత ప్రాంతమేంది?
    1) లక్షద్వీప్   2) ఢిల్లీ
    3) చండీగఢ్   4) పుదుచ్చేరి
28. షెడ్యూల్ ప్రాంతాలు, షెడ్యూల్ తెగల పరిపాలన, నియంత్రణకు సంబంధించిన షెడ్యూల్?
    1) 3   2) 4   3) 5   4) 6
29. యూపీఎస్సీ తన వార్షిక నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
    1) ప్రధానమంత్రి   2) రాష్ట్రపతి
    3) పార్లమెంట్   4) కేంద్ర హోంశాఖ
30. 1956 రాష్ట్రాల పునర్విభజన చట్టం ప్రకారం భారతదేశాన్ని విభజించిన అయిదు ప్రాంతీయ మండలాల్లో లేనిది?
    1) ఉత్తర ప్రాంతీయ మండలి
    2) దక్షిణ ప్రాంతీయ మండలి
    3) మధ్య ప్రాంతీయ మండలి   4) ఈశాన్య మండలి


పేరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




31. భారతదేశం, 'ఉమ్మడి జాబితా' అంశాన్ని ఏ దేశం నుంచి గ్రహించింది?
    1) ఐర్లాండ్   2) బ్రిటన్
    3) ఆస్ట్రేలియా   4) అమెరికా
32. భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ బిరుదులను రద్దు చేస్తుంది?
    1) ప్రకరణ - 17   2) ప్రకరణ - 18
    3) ప్రకరణ - 23   4) ప్రకరణ - 26
33. భారత రాజ్యాంగంలోని ఏ భాగం సహకార సంఘాల గురించి తెలియజేస్తుంది?
    1) IX   2) IX - A
    3) IX - B   4)X
34. స్వరణ్ సింగ్ కమిటీ ఎన్ని ప్రాథమిక విధులను సూచించింది?
    1) 10   2) 11   3) 9   4) 8
35. ఒక బిల్లును ద్రవ్య బిల్లు అని కిందివారిలో ఎవరు నిర్ణయిస్తారు?
    1) రాష్ట్రపతి   2) ఆర్థికమంత్రి
    3) లోక్‌సభ స్పీకర్   4) రాజ్యసభ ఛైర్మన్
36. ప్రజా పద్దుల సంఘం ఛైర్మన్‌ను ఎవరు నియమిస్తారు?
    1) లోక్‌సభ స్పీకర్   2) రాజ్యసభ ఛైర్మన్
    3) రాష్ట్రపతి   4) ప్రధానమంత్రి
37. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ఏవిధంగా పెంచవచ్చు?
    1) రాజ్యాంగ సవరణ ద్వారా
    2) పార్లమెంట్ చట్టం చేయడం ద్వారా
    3) రాష్ట్రపతి ఆదేశం ద్వారా
    4) సుప్రీంకోర్టు కొలీజియం ద్వారా
38. ఎవరి సిఫారసులు లేకుండా ఎన్నికల కమిషనర్‌ని పదవి నుంచి తొలగించలేరు?
    1) రాష్ట్రపతి   2) పార్లమెంట్
    3) సుప్రీంకోర్టు
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
39. ఎన్నికల జాబితా తయారీ ఎవరి బాధ్యత ?
    1) పార్లమెంట్   2) రాష్ట్రపతి
    3) రాష్ట్ర ప్రభుత్వం   4) ఎన్నికల సంఘం
40. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?
    1) రాష్ట్రపతి   2) గవర్నర్
    3) రాష్ట్ర శాసన సభ   4) పార్లమెంట్
41. భారతదేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1687   2) 1801
    3) 1799   4) 1887
42. కింది వాటిలో దేనికి సంబంధించి భారత రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధన లేదు?
    1) ఆర్థిక సంఘం   2) అంతర్ రాష్ట్ర మండలి
    3) నూతన అఖిల భారత సర్వీసు
    4) జాతీయాభివృద్ధి మండలి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 10. 2 | 19. 4 | 28. 3 | 37. 2 |
| 2. 3 | 11. 3 | 20. 2 | 29. 2 | 38. 4 |
| 3. 1 | 12. 1 | 21. 4 | 30. 4 | 39. 4 |
| 4. 2 | 13. 1 | 22. 3 | 31. 3 | 40. 2 |
| 5. 2 | 14. 4 | 23. 3 | 32. 2 | 41. 1 |
| 6. 2 | 15. 1 | 24. 1 | 33. 3 | 42. 4 |
| 7. 1 | 16. 3 | 25. 3 | 34. 4 | |
| 8. 3 | 17. 2 | 26. 2 | 35. 3 | |
| 9. 3 | 18. 2 | 27. 2 | 36. 1 | |

# రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరితే..

## జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

## ఇండియన్ పాలిటీ

1. కింది ఏ చట్ట ఉల్లంఘనకు సంబంధించిన విషయాలను జాతీయ హరిత ట్రిబ్యునల్ విచారించదు?
   1) అటవీ (సంరక్షణ) చట్టం 1980, పర్యావరణ (పరి రక్షణ) చట్టం 1986
   2) భారత అటవీ చట్టం 1927, వన్యప్రాణి (సంరక్షణ) చట్టం 1972
   3) నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం 1974 & వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
   4) పర్యావరణ (పరిరక్షణ) చట్టం 1986, జీవ వైవిధ్య చట్టం 2002
2. రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంట్ ఏ సందర్భంలో చట్టం చేస్తుంది?
   1) లోక్‌సభలో ఆ తీర్మానం సాధారణ మెజారిటీతో ఆమోదం పొందినపుడు
   2) లోక్‌సభలో ఆ తీర్మానం ప్రత్యేక మెజారిటీతో ఆమోదం పొందిన పక్షంలో
   3) రాస్యసభలో ఆ తీర్మానం సాధారణ మెజారిటీతో ఆమోదం పొందినపుడు
   4) రాజ్యసభలో ఆ తీర్మానం ప్రత్యేక మెజారిటీతో ఆమోదం పొందినప్పుడు
3. కింది వాటిలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు అవరోధంగా ఉండేది?
   1) కేంద్రీకరణ 2) వికేంద్రీకరణ
   3) సరళీకరణ 4) జాతీయీకరణ
4. కింది వాటిలో దేన్ని లౌకిక రాజ్యంగా పిలుస్తారు?
   1) ఒక ప్రత్యేక మతాన్ని పాటించే రాజ్యం
   2) మతాన్ని వ్యతిరేకించే రాజ్యం
   3) మతాల మధ్య వివక్ష చూపించని రాజ్యం
   4) అన్ని మతాలను రాజ్య మతాలుగా అంగీకరించే రాజ్యం
5. ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినపుడు ఏడు ప్రాథమిక హక్కులు ఉండేవి
   2) 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ఈ జాబితా నుంచి తొలగించారు
   3) 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ - 21 ఏ ను రాజ్యాంగానికి చేర్చారు
   4) జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో ప్రాథమిక హక్కులన్నీ సస్పెండ్ అవుతాయి.
6. గోవులు, ఇతర పెంపుడు జంతువుల వధను నిషేధించాలని తెలిపే భారత రాజ్యాంగ ప్రకరణ?
   1) 47 2) 48 3) 48 ఎ 4) 49
7. కింది వాటిలో ఏ విషయంలో లోక్‌సభకు ప్రత్యేక అధికారం ఉంది?
   1. అత్యవసర పరిస్థితి విధించటం
   2. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం
   3. ద్రవ్య బిల్లును ప్రవేశపెట్టడం
   4.రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం
   1) 1, 2 2) 2, 3 3) 3, 4 4) 1, 2, 3
8. భారత ప్రధానమంత్రి?
   1) ఎన్నుకుంటారు 2) నియమిస్తారు
   3) ఎంపికౌతారు 4) నామినేట్ అవుతారు
9. లోక్‌సభ నైతిక విలువల కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1. ఈ కమిటీలోని సభ్యుల సంఖ్య 15 మందికి మించరాదు (ఛైర్ పర్సన్ కాకుండా)
   2. ఈ కమిటీ కాల పరిమితి ఏడాదికి మించకూడదు
   1) 1 2) 2 3) రెండూ సరైనవే
   4) రెండూ సరికావు
10. అత్యవసర ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి మంత్రి నుంచి అధికార ప్రకటనను రాబట్టడం కోసం ఉపయోగించే తీర్మానం ఏది?
    1) వాయిదా 2) ప్రత్యేక హక్కుల
    3) సావధాన 4) అవిశ్వాస
11. భారత సుప్రీంకోర్టు నిర్మాణం ఎలా ఉంటుంది?
    1) ఒక ప్రధాన న్యాయమూర్తి, 30 మందికి మించకుండా ఇతర న్యాయమూర్తులు
    2) ఒక ప్రధాన న్యాయమూర్తి, కనీసం 30 మంది ఇతర న్యాయమూర్తులు
    3) ఒక ప్రధాన న్యాయమూర్తి, 30 మంది ఇతర న్యాయమూర్తులు
    4) ఒక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్రపతి నిర్ణయించిన సంఖ్యలో ఇతర న్యాయమూర్తులు
12. ఒక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తికి పెన్షన్ ఏ నిధి నుంచి చెల్లిస్తారు?
    1) రాష్ట్ర ప్రభుత్వ ఖాతా 2) రాష్ట్ర సంఘటిత నిధి
    3) భారత ప్రభుత్వ ఖాతా
    4) భారత సంఘటిత నిధి
13. ఏ రాష్ట్ర గవర్నర్ ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఇద్దరు మహిళలను నామినేట్ చేస్తారు?
    1) సిక్కిం 2) మణిపూర్
    3) నాగాలాండ్ 4) జమ్ము కశ్మీర్
14. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేముందు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి మెజారిటీ నిరూపించుకునే అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?
    1) ఎస్ఆర్ బొమ్మై కేసు 2) గోలక్‌నాథ్ కేసు
    3) సజ్జన్ సింగ్ కేసు 4) శంకరీ ప్రసాదు కేసు



15. రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికల ఫిర్యాదులను విచారించే అధికారం ఎవరికి ఉంది?
    1) సుప్రీంకోర్టు 2) పార్లమెంటు
    3) ఎన్నికల సంఘం 4) ఆ రాష్ట్ర హైకోర్టు
16. కింది వాటిలో న్యాయ సమీక్ష అధికారాన్ని కుదించని చట్టంగా దేనిని భావిస్తారు
    1) 1వ రాజ్యాంగ సవరణ చట్టం (1951)
    2) 24వ రాజ్యాంగ సవరణ చట్టం (1971)
    3) 39వ రాజ్యాంగ సవరణ చట్టం (1975)
    4) 44వ రాజ్యాంగ సవరణ చట్టం (1978)
17. భారత ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు బదిలీ చేసిన వనరులను ఏ సందర్భంలో చట్ట బద్ధమైనవిగా భావిస్తారు?
    1) రుణాల రూపంలో బదిలీ అయితే
    2) గ్రాంటుల రూపంలో బదిలీ అయితే
    3) ప్రణాళికా సంఘ సిఫారసుల ప్రకారం బదిలీ అయితే
    4) ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం బదిలీ అయితే
18. భారత రాజ్యాంగంలోని 352 ప్రకరణ ప్రకారం దేశంలో అత్యవసర పరిస్థితి విధించినట్లయితే కేంద్ర - రాష్ట్ర ఆదాయాల పంపిణీ విషయంలో మార్పులు చేసే అధికారం ఎవరికి ఉంది?
    1) రాష్ట్రపతి 2) పార్లమెంట్
    3) ప్రధానమంత్రి 4) సంబంధిత రాష్ట్ర గవర్నర్
19. కింది వాటిలో ఏక పార్టీ వ్యవస్థ ఉన్న దేశం?
    1) బ్రిటన్ 2) అమెరికా
    3) రష్యా 4) చైనా
20. కేంద్ర విచారణ సంస్థ (సీబీఐ)కి సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) ఈ సంస్థ ఏర్పాటుకు మూలాధారం 1946 నుంచి


వీరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




అమల్లో ఉన్న ఢిల్లీ ప్రత్యేక పోలీస్ స్థాపన చట్టం
    2) ఈ సంస్థ 1963 ఏప్రిల్ 1న చేసిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీర్మానం ద్వారా ఏర్పాటైంది.
    3) ఒక రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిపై విచారణ జరపాలంటే ఆ రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంత సాధారణ సమ్మతి సీబీఐకి అవసరం.
    4) సీబీఐకి సాధారణ సమ్మతిని ఉపసంహరించుకొన్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
    1) 2 2) 3, 4 3) 3 4) అన్నీ సరైనవే
21. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఛైర్మన్, సభ్యుల పదవీకాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు
    2) రాష్ట్ర లేదా ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యుల పదవీకాలం ఆరేళ్లు. పదవీ విరమణ 62 ఏళ్లు
    3) భారత రాజ్యాంగం ప్రకారం యూపీఎస్సీ విధులను విస్తరించే అధికారం పార్లమెంట్‌కి ఉంటుంది.
    4) యూపీఎస్సీ, జెఎస్‌పీఎస్సీలు తమ వార్షిక నివేదికలను రాష్ట్రపతికి ఎస్‌పీఎస్సీ తన వార్షిక నివేదికను గవర్నర్‌కి సమర్పిస్తాయి
22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చట్టం - 2003 ప్రకారం ఏర్పాటైంది.
    2. ఒక ఛైర్మన్, అయిదుగురికి మించకుండా ఇతర సభ్యులు ఉండాలి. సభ్యుల్లో ఒక మహిళ ఉండాలి
    3. ఛైర్మన్, ఇతర సభ్యులు అందరూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారై ఉండాలి
    1) 1 2) 2 3) 3 4) అన్నీ సరైనవే
23. కింది వాటిలో ఏది ప్రభావిత వర్గ లక్షణం కాదు?
    1) చురుకుగా రాజకీయ పార్టీల్లో చేరడం
    2) సభ్యుల సంఖ్య అధికంగా ఉంటుంది
    3) దీని సభ్యులు అనేక వర్గాల్లో చేరవచ్చు
    4) ఇవి బయటి నుంచి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తాయి
24. భారత సమాఖ్య వ్యవస్థ ఏ స్వభావాన్ని జాతీయ సమగ్రతా మండలి ప్రతిబింబిస్తుంది?
    1) సమాఖ్య స్వరూపం 2) ఏకత్వ స్వరూపం
    3) పోటీ స్వరూపం 4) సంస్థ స్వరూపం
25. కింది వాటిలో సరిగా జతపరచనిది?
    1) అవామీలీగ్ - షేక్ హసీనా
    2) పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ - మెహబూబా ముఫ్తీ
    3) జాతీయ మహిళా పార్టీ - శ్వేతా శెట్టి
    4) బహుజన సమాజ్ పార్టీ - మమతా బెనర్జీ
26. భారత రాజ్యాంగ మొదటి నిబంధన భారత దేశాన్ని 'రాష్ట్రాల కలయిక'గా అభివర్ణించింది. అంటే?
    1. భారతదేశం వివిధ రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పంద ఫలితంగా ఏర్పడింది
    2. భారతదేశంలోని రాష్ట్రాలకు సమాఖ్య నుంచి విడిపోయే స్వాతంత్ర్యం లేదు
    1) 1 2) 2 3) రెండూ సరికాదు
    4) రెండూ సరైనవి
27. కింద పేర్కొన్నవాటిలో ఏది ప్రాథమిక హక్కులో భాగం కాదు?
    1) ఆంధ్రప్రదేశ్ కార్మికులు తెలంగాణకు వెళ్లి అక్కడ పనిచేయడం
    2) తల్లిదండ్రుల ఆస్థి పిల్లలకు సంక్రమించడం
    3) అల్ప సంఖ్యాక మత వర్గం పాఠశాలను నిర్వహించడం
    4) ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీ, పురుషులకు సమాన జీతం లభించడం
28. వ్యక్తులు మారవచ్చు కానీ నియమ నిబంధనలు మారకూడదు అనే నియమం దేనికి సంబంధించింది?
    1) గణతంత్ర రాజ్యం 2) అలిఖిత రాజ్యాంగం
    3) రాజ్యాంగబద్ధ ప్రభుత్వం 4) రాచరిక ప్రభుత్వం
29. భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన స్వాతంత్ర్యపు హక్కుపై ఏ పరిమితులు సమంజసం?
    1. భద్రత దృష్ట్యా దేశంలోని కొన్ని సరిహద్దు ప్రాంతాలను సందర్శించేందుకు భారతీయ పౌరులకు అనుమతి కావాలి
    2. స్థానిక ప్రజల ప్రయోజనాలు కాపాడటానికి కొన్ని ప్రాంతాల్లో బయటి వారు ఆస్తులు కొనడాన్ని నిషేధించవచ్చు.
    3. రాబోయే ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే పుస్తక ప్రచురణను ప్రభుత్వం నిషేధించవచ్చు.
    1) 1, 2 2) 2, 3
    3) 1, 3 4) అన్నీ సమంజసం
30. 1964 ఫిబ్రవరి 11న కేంద్ర ప్రభుత్వ తీర్మానం ద్వారా ఏర్పాటైన కేంద్ర నిఘా సంఘం ఏ చట్టం ద్వారా చట్టపరమైన సంస్థగా మారింది?
    1) కేంద్ర నిఘా సంఘ చట్టం 2001
    2) కేంద్ర నిఘా సంఘ చట్టం 2002
    3) కేంద్ర నిఘా సంఘ చట్టం 2003
    4) కేంద్ర నిఘా సంఘ చట్టం 2004
31. రాజ్యాంగం అమల్లోకి రాకముందు కుదిరిన ఒక ఒప్పందం గురించి రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరినపుడు?
    1. సుప్రీంకోర్టు తప్పకుండా సలహా ఇవ్వాలి
    2. సుప్రీంకోర్టు సలహా ఇవ్వనవసరం లేదు
    3. సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాని రాష్ట్రపతి తప్పకుండా పాటించాలి
    4. సుప్రీంకోర్టు ఇచ్చిన సలహాని రాష్ట్రపతి పాటించక పోవచ్చు.
    1) 1, 3 2) 1, 4 3) 2
    4) రాజ్యాంగం అమల్లోకి రాకముందు జరిగిన ఒప్పందాల గురించి సుప్రీంకోర్టుని అడిగే సలహా పూర్వక అధికారం రాష్ట్రపతికి లేదు
32. భారత రాష్ట్రపతికి ఇచ్చిన అధికారాలు ఎవరి అధికారాలకు దగ్గరగా ఉంటాయి?
    1) బ్రిటన్ రాజు/ రాణి 2) బ్రిటన్ ప్రధానమంత్రి
    3) అమెరికా అధ్యక్షుడు 4) కెనడా అధ్యక్షుడు
33. కేంద్ర పాలనా ట్రిబ్యునల్‌కి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
    1. పాలనా ట్రిబ్యునల్ చట్టం 1985 ప్రకారం ఏర్పాటైంది
    2. రాజ్యాంగ ప్రకరణ - 323 ఏ ప్రకారం ఈ ట్రిబ్యునల్ నిర్ణయాలను సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చు
    3. చంద్రకుమార్ కేసు 1997 తరవాత ఈ ట్రిబ్యునల్ నిర్ణయాలను హైకోర్టు, సుప్రీంకోర్టులో సవాలు చేసే అవకాశం లేదు
    1) 2 2) 3 3) 1, 3 4) 2, 3

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 8. 2 | 15. 4 | 22. 4 | 29. 1 |
| 2. 4 | 9. 2 | 16. 4 | 23. 1 | 30. 3 |
| 3. 1 | 10. 3 | 17. 4 | 24. 2 | 31. 2 |
| 4. 3 | 11. 1 | 18. 1 | 25. 4 | 32. 1 |
| 5. 4 | 12. 4 | 19. 4 | 26. 2 | 33. 2 |
| 6. 2 | 13. 4 | 20. 2 | 27. 2 | |
| 7. 2 | 14. 1 | 21. 4 | 28. 3 | |

# మానవ హక్కుల రక్షణ చట్టాన్ని ఎప్పుడు ఆమోదించారు?

## జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం




వీరంరెడ్డి గోపీకృష్ణ

డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్


## ఇండియన్ పాలిటీ

**1. లోక్‌సభ స్థానాల ఆధారంగా కింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి**
**పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు**

1) ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు
4) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు

**2. ప్రతి రాష్ట్రంలో ఉండే రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ అధిపతి ముఖ్య పోషకుడు ఎవరు?**

1) ఆ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) ఆ రాష్ట్ర గవర్నర్ 3) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి
4) హైకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి

**3. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పదవికి సంబంధించి కింది వాటిలో సరైంది?**

1. రాష్ట్రపతి తన ముద్రతో స్వయంగా సంతకం చేసిన ఆదేశం ద్వారా కాగ్‌ను నియమిస్తాడు
2. అవినీతి, అసమర్థత అనే కారణాలపై రాష్ట్రపతి తన ఏకగ్రీవ తీర్మానంతో తొలగిస్తాడు
3. పదవీ విరమణ తరవాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కింద పనిచేయరాదు

1) 3 2) 2 3) 2, 3 4) 1, 3

**4. భారతదేశంలోని హైకోర్టులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1) రాజ్యాంగ ప్రకరణ - 214 ప్రకారం ఏర్పాటవుతాయి
2) ఆంధ్రప్రదేశ్‌లోది భారతదేశంలో ఏర్పాటు చేసిన 25వ హైకోర్టు
3) 2019 జనవరి 1కి ముందు చివరగా ఏర్పాటు చేసిన మూడు హైకోర్టులు ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్నాయి
4) 42వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించిన హైకోర్టుకు గల కేంద్ర చట్టాల రాజ్యాంగ బద్ధత విచారణ అధికారాన్ని మరల 44వ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు.

**5. రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంట్ ఏ సందర్భంలో చట్టం చేయగలదు?**

1) రాజ్యసభ ప్రత్యేక మెజారిటీతో తీర్మానం చేసినపుడు
2) జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో
3) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర శాసన సభలు, పార్లమెంటును కోరినపుడు
4) పై అన్ని సందర్భాల్లో చట్టం చేయగలదు

**6. కింది వాటిలో వేటిని భారత ప్రభుత్వం, మైనారిటీ కమ్యూనిటీలుగా ప్రకటించలేదు?**

1. బౌద్ధులు 2. సిక్కులు
3. జైనులు 4. నంబూద్రీలు

1) 4 2) 2, 4 3) 3, 4 4) పైవన్నీ

**7. అధ్యక్ష తరహా ప్రభుత్వంలో కార్య నిర్వాహక శాఖలోని సభ్యులు?**

1) దిగువ సభలోని సభ్యులు
2) ఎగువ సభలోని సభ్యులు
3) రెండు సభల్లోని సభ్యులు
4) రెండు సభల సభ్యులూ కాదు

**8. ఏ దేశంలో ఆర్థిక బిల్లులను ఎగువ సభలోనే ప్రవేశపెడతారు?**

1) ఫ్రాన్స్ 2) ఆస్ట్రేలియా
3) జర్మనీ 4) జపాన్

**9. కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపొందించిన మెమొరాండం (1977) ఏ సూచనలను చేయలేదు?**

1. భారత రాజ్యాంగంలో గల 'యూనియన్' అనే పదాన్ని 'సమాఖ్య' గా మార్చాలి
2. ప్రభావిత రాష్ట్ర శాసన సభ ఆమోదించిన తరవాత మాత్రమే కేంద్ర నూతన రాష్ట్రాలను ఏర్పాటు చేయాలి.
3. అవశిష్ట అధికారాలపై చేసే చట్టాల్లో కేంద్ర రాష్ట్రాలకు 50:50 నిర్ణయాధికారం ఉండాలి
4. ఆర్థిక సంఘం సిపారసులతో సంబంధం లేకుండా పన్నుల ఆదాయంలో 90 % రాష్ట్రాలకు పంపాలి

1) 2, 4 2) 3, 4
3) 1, 3 4) 2, 3, 4

**10. మహిళల జాతీయ కమిషన్ నెలకోసారి ప్రచురించే న్యూస్ లెటర్?**

1) రాష్ట్ర మహిళ 2) ఆదర్శ మహిళ
3) నవీన మహిళ 4) నేటి మహిళ

**11. లోక్‌సభ స్థానాల ఆధారంగా కింది రాష్ట్రాలను అరోహణ క్రమంలో అమర్చండి**
**హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, చత్తీస్‌గఢ్, జమ్ము కశ్మీర్, ఒడిశా**

1) జమ్ము కశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా
2) హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్, ఉత్తరాఖండ్, చత్తీస్‌గఢ్, ఒడిశా
3) హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము కశ్మీర్, చత్తీస్‌గఢ్, ఒడిశా
4) ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్, చత్తీస్‌గఢ్, ఒడిశా

**12. కింది వాటిలో సరిగా లేని దాన్ని ఎంపిక చేయండి**

1) జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యుల పదవీ కాలం అయిదేళ్లు. పదవీ విరమణ వయసు 70 ఏళ్లు
2) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల పదవీ కాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 70 ఏళ్లు
3) కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ పదవీకాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు
4) ఎలక్షన్ కమిషనర్ల పదవీకాలం ఆరేళ్లు. పదవీ విరమణ వయసు 65 ఏళ్లు

**13. రాష్ట్ర శాసన సభ సభ్యుల (ఎమ్మెల్యే) పదవికి పోటీ చేయాలనుకొనే అభ్యర్థుల అర్హతకు సంబంధించి సరికానిది?**

1) భారతదేశ పౌరుడై ఉండి నామినేషన్ దాఖలు చేసే రోజుకి 25 ఏళ్లు నిండి ఉండాలి
2) అభ్యర్థి పోటీచేసే నియోజకవర్గంలో కచ్చితంగా ఓటరుగా నమోదై ఉండాలి
3) ఏదేని రాజకీయ పార్టీ అభ్యర్థులైతే నలుగురు, స్వతంత్ర అభ్యర్థులైతే పదిమంది అదే నియోజకవర్గానికి చెందిన ఓటర్లు బలపరచాలి
4) ముందస్తు నిర్బంధ చట్టం కింద రెండేళ్లు జైలు శిక్ష అనుభవించి ఉండాలి

**14. షెడ్యూల్డ్ ప్రాంతాలకు సంబంధించి ఎవరు చేసిన శాసనాన్ని రాష్ట్రపతి ఆమోదంతో గవర్నర్ ఆ ప్రాంతానికి వర్తింపకుండా చేయవచ్చు?**

1) పార్లమెంట్ చేసిన శాసనం
2) రాష్ట్ర శాసన సభ చేసిన శాసనం 3) 1, 2
4) వర్తింపకుండా చేసే అధికారం గవర్నర్‌కు లేదు

**15. 2007 ఏప్రిల్ 27న కేంద్ర ప్రభుత్వం నియమించిన మదన్ మోహన్ పూంచీ కమిషన్ సిపారసు కానిది?**

1) అఖిల భారత సర్వీసులను నిషేధించాలి
2) రాష్ట్రపతిని అభిశంశించే ప్రక్రియనే గవర్నర్‌కు కూడా వర్తింపజేయాలి
3) రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ఆర్నెల్లలోగా నిర్ణయం తీసుకోవాలి
4) అంతర్రాష్ట్ర మండలి ఉమ్మడి జాబితాలోని అంశాల్లో తరచుగా ఆడిటింగ్ పాత్ర ఉండాలి.

**16. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలతో నేరుగా అనుసంధానం కావడం కోసం ఇటీవల 'వెబ్ కాస్ట్'ను ప్రారంభించింది?**

1) జాతీయ మహిళా కమిషన్
2) జాతీయ మైనారిటీ కమిషన్
3) జాతీయ మానవ హక్కుల కమిషన్
4) జాతీయ కమిషన్

**17. భారత న్యాయవ్యవస్థకు సంబంధించి కింది వాటిలో సరైంది?**

1. భారత న్యాయ వ్యవస్థను సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తూ నియంత్రిస్తుంది
2. భారతదేశంలోని హైకోర్టులకు అమెరికా హైకోర్టులకు ఉన్నంత స్వతంత్ర ప్రతిపత్తి లేదు
3. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు హైకోర్టు నుంచి, హైకోర్టు న్యాయమూర్తులు దిగువ కోర్టుల నుంచి నియమితులౌతున్నారు.

1) 1, 3 2) 1 3) 2, 3 4) అన్నీ సరైనవే



**18. LGGTQ వర్గాల వివక్షకు కారణమౌతున్న ఇండియన్ పీనల్ కోడ్‌లోని ఏ సెక్షన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు వ్యతిరేకించింది?**

1) ఐపీసీ 377 2) ఐపీసీ 497
3) ఐపీసీ 498 ఏ 4) ఐపీసీ 198

**19. దేశంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ఉదాహరణ?**

1) గ్రామ సభ 2) మండల పరిషత్
3) జిల్లా పరిషత్ 4) నగర పంచాయతీ

**20. అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటును ఏ కమిటీ/ కమిషన్ సూచించలేదు?**

1) పాలనా సంస్కరణల కమిషన్
2) రాజమన్నార్ కమిటీ 3) సర్కారియా కమిషన్
4) పూంచీ కమిషన్

**21. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1. 1993లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరమైన సంస్థ
2. ఈ కమిషన్‌లో జాతీయ వెనకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ పదవి రీత్యా సభ్యుడు
3. ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియమితులౌతారు.

1) 1, 2 2) 2, 3
3) 1, 3 4) పైవన్నీ సరికాదు

**22. జోనల్ మండళ్లకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

1. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం - 1956 ద్వారా ఏర్పాటయ్యాయి
2. వీటికి ప్రధానమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు
3. దక్షిణ జోనల్ మండలి ప్రధాన కార్యాలయం చెన్నైలో ఉంది
4. ఈశాన్య మండలి 1971 నుంచి అమల్లోకి వచ్చింది

1) 4 2) 1, 3 3) 2, 4 4) 1, 2, 3

**23. లోక్‌పాల్, లోకాయుక్తల చట్టం 2013 గురించి సరికానిది?**

1) 2014 జనవరి 1న రాష్ట్రపతి ఆమోదం పొందింది
2) ఈ చట్టం భారతదేశం మొత్తానికి వర్తిస్తుంది
3) ప్రజా కార్యకర్తలపై విచారణ కోసం కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్త వ్యవస్థల ఏర్పాటుకు ఉద్దేశించారు.
4) భారతదేశంలో లోకాయుక్త వ్యవస్థను మొదటగా ఏర్పాటు చేసిన రాష్ట్రం మహారాష్ట్ర.

**24. కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌తో ఎవరు పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు?**

1) రాష్ట్రపతి 2) సమాచార, ప్రసార శాఖా మంత్రి
3) భారత ప్రధాన న్యాయమూర్తి 4) లోక్‌సభ స్పీకర్

**25. భారతదేశంలో మానవ హక్కుల రక్షణ చట్టాన్ని ఎప్పుడు ఆమోదించారు?**

1) 1992 2) 1993 3) 1986 4) 2002

**26. భాషాపరమైన మైనారిటీల కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించవచ్చని రాజ్యాంగంలోని ఏ ప్రకరణ తెలియజేస్తుంది?**

1) ప్రకరణ 350 2) ప్రకరణ 350 - ఎ
3) ప్రకరణ 350 - బి 4) ప్రకరణ 351

**27. జమ్ము కశ్మీర్ రాజ్యాంగం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**

1) 1950 జనవరి 26 2) 1953 జనవరి 26
3) 1956 జనవరి 26 4) 1957 జనవరి 26

**28. రాష్ట్ర మంత్రుల జీత భత్యాలను ఏ విధంగా నిర్ణయిస్తారు?**

1) పార్లమెంట్ ద్వారా 2) రాష్ట్ర శాస సభ ద్వారా
3) కేంద్ర ఆర్థిక శాఖ ద్వారా
4) కేంద్ర హోం శాఖ ద్వారా

**29. ఒక రాష్ట్ర మంత్రి మండలిలోని మంత్రులను ఎవరు నియమిస్తారు?**

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) ముఖ్యమంత్రి 4) రాష్ట్ర గవర్నర్

**30. కింది వాటిలో విధాన పరిషత్ లేని రాష్ట్రం?**

1) ఆంధ్రప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) బీహార్

**31. ఒక రాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్య గరిష్టంగా ఎంత ఉండవచ్చు?**

1) 400 2) 500 3) 550 4) 60

**32. రాష్ట్రంలోని ఒక జిల్లా న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు?**

1) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 2) ఆ రాష్ట్ర గవర్నర్
3) ఆరాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) భారత రాష్ట్రపతి

**33. పంచాయతీరాజ్ వ్యవస్థను ఏ జాబితాలో చేర్చారు?**

1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) దేనిలోనూ లేదు

**34. సమాజ అభివృద్ధి పథకాల్లో ప్రజల భాగస్వామ్యం ఉండాలని సూచించిన కమిటీ ఏది?**

1) బల్వంత్ రాయ్ మెహతా కమిటీ
2) అశోక్ మెహతా కమిటీ
3) జీ.వీ.కే.రావు కమిటీ
4) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 8. 3 | 15. 1 | 22. 3 | 29. 4 |
| 2. 1 | 9. 2 | 16. 3 | 23. 2 | 30. 3 |
| 3. 4 | 10. 1 | 17. 4 | 24. 1 | 31. 2 |
| 4. 4 | 11. 3 | 18. 1 | 25. 2 | 32. 2 |
| 5. 4 | 12. 2 | 19. 1 | 26. 3 | 33. 2 |
| 6. 1 | 13. 2 | 20. 4 | 27. 4 | 34. 1 |
| 7. 4 | 14. 3 | 21. 4 | 28. 2 | |

# లోక్‌సభ నియోజకవర్గ ప్రాంతాన్ని నిర్ణయించేది..?

## ఇండియన్ పాలిటీ

1. కిందివారిలో ఎవరిని భారత రాష్ట్రపతి నియమించరు?
   1) ఆర్మీ చీఫ్ 2) ఎయిర్ స్టాఫ్ చీఫ్
   3) లోక్‌సభ స్పీకర్ 4) అటార్నీ జనరల్

2. కోత తీర్మానాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1. విధాన కోత - డిమాండ్ మొత్తం నుంచి రూ.100 తగ్గించడం
   2. ఆర్థిక కోత - డిమాండ్ మొత్తాన్ని నిర్ణయించిన మొత్తానికి తగ్గించడం
   3. నామ మాత్రపు కోత - డిమాండ్ మొత్తాన్ని ఒక రూపాయికి తగ్గించడం
   1) 1, 3 2) 2, 3 3) 1 4) అన్నీ సరైనవే

3. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామక విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే 'కొలీజియం వ్యవస్థ'?
   1) మౌలిక రాజ్యాంగంలో పేర్కొన్నారు
   2) 44వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు
   3) మూడవ జడ్జి కేసు (1998) ఫలితంగా ఏర్పాటైంది
   4) నాల్గవ జడ్జి కేసు (2014) ఫలితంగా ఏర్పాటైంది

4. కిందివాటిలో సరైంది?
   1. హైకోర్టు న్యాయమూర్తుల జీత భత్యాత గురించి రాజ్యాంగ ప్రకరణ - 221 తెలుపుతోంది
   2. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తుత వేతనం - రూ.2.5 లక్షలు
   3. హైకోర్టు న్యాయమూర్తుల ప్రస్తుత వేతనం - రూ.2,25 లక్షలు
   1) 1, 2 2) 2, 3 3) 1, 3 4) అన్నీ సరైనవి

5. కింది వాటిలో సరిగా జతపరచనిది?
   1) పశ్చిమ బెంగాల్ మెమొరాండం - రాజ్యసభకు లోక్‌సభతో సమాన అధికారాలు ఉండాలి
   2) పాలనా సంస్కరణల కమిషన్ - మొరార్జీ దేశాయ్ తరవాత ఎం.సి. సెతల్వాద్ దీనికి అధ్యక్షుడిగా వ్యవహరించాడు.
   3) సర్కారియా కమిషన్ - ఉమ్మడి జాబితాలోని అంశంపై చట్టం చేసేముందు కేంద్రం రాష్ట్రాలను సంప్రదించాలి
   4) పూంచీ కమిషన్ - అంతర్రాష్ట్ర మండలికి ఉమ్మడి జాబితాలోని అంశాల విషయంలో ఆడిటింగ్ పాత్ర ఉండాలి.

6. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పదవికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1. రాష్ట్రపతి నియమించినప్పటికీ రాష్ట్రపతి, పార్లమెంట్ అభీష్టంతో సంబంధం లేకుండా అధికారంలో ఉంటాడు. అంటే దీనర్థం ఒకసారి నియమితులైతే ఆరేళ్లు పూర్తయ్యేవరకు అతనిని ఎవరూ పదవి నుంచి తొలగించలేరు
   2. తాను పదవికి రాజీనామా చేయాలనుకుంటే ఎప్పుడైనా తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించవచ్చు.
   3. ఇతను పదవిలో ఉన్నంతకాలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమానంగా వేతనం చెల్లించాలి.
   1) 2 2) 1, 3 3) 2, 3 4) పైవన్నీ సరి కావు

7. కింది వ్యాఖ్యానాల్లో సరికానిది?
   1) ఒక ప్రాంతాన్ని షెడ్యూల్డ్ ప్రాంతంగా రాష్ట్రపతి ప్రకటిస్తారు
   2) షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనా బాధ్యత గవర్నర్‌కి ఉంటుంది
   3) షెడ్యూల్డ్ ప్రాంతాల సరిహద్దులను గవర్నర్ మార్చవచ్చు
   4) షెడ్యూల్డ్ ప్రాంతాల పాలనా వ్యవహారాలకు సంబంధించిన వార్షిక నివేదికను గవర్నర్ రాష్ట్రపతికి సమర్పిస్తారు.

8. కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ)కి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1) సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం 2005 అక్టోబరు 12 నుంచి అమల్లోకి వచ్చింది
   2) ఈ కమిషన్‌లో ప్రధాన సమాచార కమిషనర్, పది మందికి మించకుండా ఇతర సమాచార కమిషనర్లు ఉంటారు.
   3) ప్రధాన సమాచార కమిషనర్, ఇతర సమాచార కమిషనర్ల పదవీకాలం నాలుగేళ్లు
   4) ప్రస్తుత ప్రధాన సమాచార కమిషనర్ సుధీర్ భార్గవ

9. కింది వ్యాఖ్యానాల్లో సరికానిది?
   1) ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు
   2) ఎన్నికల కమిషన్ తన విచక్షణ అధికారం ద్వారా పార్లమెంట్ సభ్యుల అనర్హతలను నిర్ణయిస్తుంది
   3) సాయుధ దళాలకు చెందిన ఓటర్లు ప్రతినిధి ద్వారా ఓటు వేయవచ్చు
   4) ప్రధాన ఎన్నికల అధికారిని పార్లమెంట్ అభిశంసన ద్వారా తొలగిస్తారు

10. కింది వాటిలో రాజ్యాంగపరమైన సంస్థ కానిది?
   1. జోనల్ మండళ్లు
   2. జాతీయ సమగ్రతా మండలి
   3. అంతర్రాష్ట్ర మండలి
   4. అంతర్రాష్ట్ర జల వివాద ట్రిబ్యునల్
   1) 1, 2 2) 4 3) 1, 3 4) 1, 4



11. క్రిప్స్ ప్రతిపాదనలు (1942) కి సంబంధించి కింది వాటిలో సరైన అంశాలు?
   1. రెండో ప్రపంచ యుద్ధం తరవాత భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇస్తారు
   2. రాష్ట్ర శాసన సభలు ఎన్నుకొన్న స్వదేశీ రాజులు నియమించిన సభ్యులతో రాజ్యాంగ పరిషత్ ఏర్పాటవుతుంది
   3. భారత జాతీయ కాంగ్రెస్, ముస్లిం లీగ్ రెండూ ఈ ప్రతిపాదనలను తిరస్కరించాయి.
   1) 1, 2 2) 1
   3) 1, 3 4) అన్నీ సరైనవే

12. రాజ్యాంగ ప్రకరణ - 17 ప్రకారం అస్పృశ్యత రద్దయింది. అయితే 'అస్పృశ్యత' అనే పదానికి నిర్వచనం ఏ ప్రకరణ /చట్టంలో ఇచ్చారు?
   1) రాజ్యాంగ ప్రకరణ - 17
   2) రాజ్యాంగ ప్రకరణ - 23
   3) అస్పృశ్యతా నేర చట్టం - 1955
   4) పైవేవీ కాదు

13. భారత రాజ్యాంగంలో గల ప్రాథమిక విధుల్లో పేర్కొన్న అంశం?
   1) లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం
   2) శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకోవడం
   3) ప్రభుత్వానికి క్రమం తప్పకుండా పన్నులు చెల్లించడం
   4) విధుల నిర్వహణలో ఉన్నపుడు ప్రజా సేవకులపై ఎటువంటి దాడి చేయకూడదు

14. భారత సమాఖ్య, అమెరికా సమాఖ్యల సహజ లక్షణం?
   1) ఏక పౌరసత్వం 2) ద్వంద్వ న్యాయ వ్యవస్థ
   3) రాజ్యాంగంలోని మూడు జాబితాలు
   4) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే ఫెడరల్ సుప్రీంకోర్టు

15. షెడ్యూల్డ్ తెగలు, ఇతర సంప్రదాయ అటవీ నివాసుల చట్టాన్ని ఎప్పుడు చేశారు?
   1) 2004 2) 2005 3) 2006 4) 2008

16. అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించిన మొదటి దేశం? (1893)
   1) అమెరికా 2) ఆస్ట్రేలియా
   3) సోవియట్ రష్యా 4) న్యూజిలాండ్

17. 17వ లోక్‌సభ ఎన్నికల్లో ఉపయోగించిన ఎం3 రకం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తయారు చేసిన సంస్థలు?
   1) ECIL & BEL 2) BHEL & BEL
   3) BDL & ECIL 4) HAL & BEL

18. కింది ఏ రాష్ట్రాలకు సమాన సంఖ్యలో లోక్‌సభ స్థానాలు లేవు?
   1) ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ 2) అస్సాం, ఝార్ఖండ్
   3) గుజరాత్, కర్ణాటక 4) నాగాలాండ్, మిజోరాం

19. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1. ఈ కమిషన్‌ను 2003లో ఏర్పాటు చేశారు
   2. ఛైర్మన్, ఇతర సభ్యుల పదవీ కాలం మూడేళ్లు
   3. ఛైర్మన్, ఇతర సభ్యులను రెండు పర్యాయాల కంటే ఎక్కువసార్లు నియమించేందుకు వీలు లేదు
   4. విభక్త ఆంధ్రప్రదేశ్‌లో ఈ కమిషన్ మొదటి ఛైర్మన్ కారెం శివాజి

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**
**ప్రత్యేకం**

   1) 1 2) 2 3) 3 4) అన్నీ సరైనవే

20. రాజ్యాంగ సవరణ బిల్లులకి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1. ఈ బిల్లును ప్రైవేటు మెంబర్ బిల్లుగా ప్రవేశ పెట్టేందుకు వీలు లేదు
   2. చట్ట సభల్లో ప్రవేవపెట్టేముందు రాష్ట్రపతి అనుమతి అవసరం లేదు
   3. బిల్లు ఆమోద ప్రక్రియలో చట్టసభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే సంయుక్త సమావేశంలో ఆమోదం పొందుతుంది
   4. రాజ్యాంగ సవరణకు సంబంధించి రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చు
   1) 3 2) 1, 3 3) 1, 3, 4 4) అన్నీ సరికాదు

21. జోనల్ మండళ్లకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం - 1956 ద్వారా ఏర్పాటయ్యాయి
   2. వీటికి ప్రధానమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు
   3. దక్షిణ జోనల్ మండలి ప్రధాన కార్యాలయం చెన్నైలో ఉంది
   4. ఈశాన్య మండలి 1971 నుంచి అమల్లోకి వచ్చింది
   1) 4 2) 1, 3 3) 2, 4 4) 1, 2, 3

22. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై నియమించిన రాజమన్నార్ కమిటీ (1969 - 71) చేసిన సూచనల్లో సరికానిది?
   1) పన్నుల విషయంలో అవశిష్ట అధికారాలు రాష్ట్రాల శాసన సభలకు ఉండాలి
   2) జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రానికి రాజ్యసభలో సమాన ప్రాతినిధ్యం ఉండాలి
   3) ప్రస్తుతమున్న ప్రణాళికా సంఘాన్ని యధావిధిగా కొనసాగించాలి
   4) రాజ్యాంగ ప్రకరణ - 263 పేర్కొనే అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి.



ఏరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్

23. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల కోసం ఒక ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం ఏ విధంగా సాధ్యమవుతుంది?
   1) పార్లమెంట్ చట్టం ద్వారా
   2) రాష్ట్రపతి ఆదేశం ద్వారా
   3) రెండు రాష్ట్రాలు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల ఒప్పందం ద్వారా
   4) కేంద్ర కార్య నిర్వాహక ఆదేశం ద్వారా

24. 2018 సెప్టెంబరు 27న నియమించిన 'లోక్‌పాల్ అన్వేషణ కమిటీ'కి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1. దీనికి రంజనా ప్రకాష్ దేశాయ్ నేతృత్వం వహించారు. ఇందులోని సభ్యుల సంఖ్య 1 + 7
   2. ఈ అన్వేషణ కమిటీ ప్రతిపాదించిన పేర్లను రాష్ట్రపతి నేతృత్వం వహించే ఎంపిక కమిటీ పరిశీలిస్తుంది
   1) 1 2) 2 3) రెండూ సరైనవి
   4) రెండూ సరి కావు

25. కింద పేర్కొన్న వాటిలో ఏ స్వేచ్ఛ భారత పౌరులకు లేదు?
   1) ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ
   2) ప్రభుత్వాన్ని మార్చే ఉద్యమాన్ని చేపట్టే స్వేచ్ఛ
   3) సాయుధ విప్లవంలో పాల్గొనే స్వేచ్ఛ
   4) రాజ్యాంగ మౌలిక విలువలను వ్యతిరేకించే స్వేచ్ఛ
   1) 1, 2, 3 2) 4 3) 3, 4 4) 2, 3, 4

26. సాధారణ ఎన్నికల కోసం ఒక లోక్‌సభ నియోజక వర్గ ప్రాంతాన్ని ఎవరు నిర్ణయిస్తారు?
   1) భారత ఎన్నికల సంఘం 2) భారత రాష్ట్రపతి
   3) జనాభా లెక్కల కమిషన్
   4) హద్దుల నిర్ణాయక కమిషన్

27. ప్రాతినిధ్య తరహా ప్రభుత్వం, అధ్యక్ష తరహా ప్రభుత్వంతో ప్రధానంగా ఏ అంశంలో విభేధిస్తుంది?
   1) సమాఖ్య స్వభావం 2) రాజ్యాంగ దృఢత్వం
   3) యజమాని - ఉద్యోగి సంబంధాలు
   4) శాసన - కార్య నిర్వాహక సంబంధాలు

28. కింది వారిలో ఎవరు రాజ్యసభ సభ్యుడిగా ఉండి, రాజ్యసభతోపాటు లోక్‌సభలో కూడా ప్రసంగించవచ్చు?
   1) రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్
   2) రాజ్యసభ సభ్యుడైన మంత్రిమండలి సభ్యుడు
   3) రాజ్యసభకి నామినేట్ చేసిన సభ్యులు
   4) రాజ్యసభ నాయకుడు

29. శాసన మండలి ఛైర్మన్ పదవికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
   1) రాజ్యాంగ ప్రకరణ - 182 శాసన మండలి ఛైర్మన్ ఎన్నిక గురించి తెలుపుతుంది
   2) ఇతనిచేత రాష్ట్ర గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు
   3) రాజ్యసభ ఛైర్మన్ వలె శాసన మండలి ఛైర్మన్ పదవీ కాలం కూడా అయిదేళ్లు
   4) ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రస్తుత ఛైర్మన్ 'మహ్మద్ అహ్మద్ షరీఫ్'

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 7. 3 | 13. 2 | 19. 4 | 25. 4 |
| 2. 1 | 8. 3 | 14. 4 | 20. 3 | 26. 4 |
| 3. 3 | 9. 2 | 15. 3 | 21. 3 | 27. 4 |
| 4. 4 | 10. 1 | 16. 4 | 22. 3 | 28. 2 |
| 5. 2 | 11. 4 | 17. 1 | 23. 1 | 29. 3 |
| 6. 2 | 12. 4 | 18. 3 | 24. 1 | |

# అంతా ఆయన సలహా ప్రకారమే!

## జనరల్ స్టడీస్

### ఇండియన్ పాలిటీ

**భారత రాజ్యాంగంలో కార్యనిర్వహణాధికారం రాష్ట్రపతి పేరు మీద సాగినప్పటికీ ఆచరణలో అంతా ప్రధానమంత్రి సలహా మేరకే జరుగుతుంది. దేశానికి సంబంధించిన జయాపజయాలన్నింటికీ ఆయనే బాధ్యత వహిస్తారు. అందుకే రాజ్య పాలనలో ఆయన పాత్ర అత్యంత కీలకం.**



### ప్రధానమంత్రి

భారత ప్రధానమంత్రి ప్రభుత్వ అధిపతి, జాతి ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం, కేంద్ర ప్రభుత్వ విజయాలకు, వైఫల్యాలకు, సమర్థతకు బాధ్యుడు. రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికారం అంతా రాష్ట్రపతికి ఉన్నప్పటికీ ఆచరణలో ప్రధానమంత్రి సలహా ప్రకారమే నడుచుకోవాలి.

**రాజ్యాంగం:** భారత రాజకీయ వ్యవస్థలో ప్రధానమంత్రి అధికారాలు, విధులు, పాత్ర కేవలం 74, 75, 78 నిబంధనల్లో మాత్రమే ప్రస్తావించారు. కానీ వెస్ట్ మినిస్టర్ పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం ప్రధానమంత్రి తిరుగులేని అధికారాలు, విధులు, ప్రాధాన్యాన్ని కలిగి ఉన్నారు.

**అర్హతలు:** పార్లమెంటు సభ్యుడై ఉండాలి. లేదా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నిక కావడానికి కావాల్సిన అర్హత ఉండాలి. అయితే నియమితులైన తరువాత 6 నెలల్లోగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదాయాన్ని పొందే పదవిలో ఉండకూడదు. 102 (1) నిబంధన కింద అనర్హతకు గురై ఉండకూడదు.

**పదవీకాలం:** సాధారణంగా ప్రధానమంత్రి లోక్‌సభ విశ్వాసం పొందగలిగితే లోక్‌సభ కాలపరిమితితో పాటు 5 సంవత్సరాలు పదవిలో కొనసాగగలరు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పి.వి.నరసింహారావు, ఎ.బి.వాజ్‌పేయీ, మన్మోహన్‌సింగ్ మాత్రమే తమ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తిచేశారు. రాజీనామా చేయదలచుకుంటే తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించాలి. ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి అది లోక్‌సభలో నెగ్గితే కూడా ప్రధానమంత్రి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అదే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభ తిరస్కరించినా లేదా కోత తీర్మానాన్ని తిరస్కరించినా లేదా రాష్ట్రపతికి ధన్యవాద తీర్మానం వీగిపోయినా, సవరణ ప్రతిపాదన ఆమోదం పొందినా లేదా ప్రభుత్వం వ్యతిరేకించినప్పటికీ పార్లమెంటు ఆమోదించినప్పుడు ప్రధానమంత్రి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి రాజీనామా చేస్తే మంత్రిమండలి లేదా ప్రభుత్వం మొత్తం రాజీనామా చేసినట్లవుతుంది. పదవీకాలం పూర్తి కాకుండానే (గుల్జారీలాల్ నందా తాత్కాలిక ప్రధానిగా 1964 మే 27 నుంచి జూన్ 9 వరకు, 1966 జనవరి 11 నుంచి 24 వరకు) లాల్‌బహదూర్ శాస్త్రి మరణం కారణంగా మొరార్జీ దేశాయ్, చరణ్‌సింగ్, వి.పి.సింగ్, పి.చంద్రశేఖర్, ఎ.బి.వాజ్‌పేయీ, హెచ్.డి.దేవెగౌడ లోక్‌సభ విశ్వాసాన్ని కోల్పోవడం వల్ల అర్ధాంతరంగా రాజీనామా చేశారు.




రచయిత

డా. ముప్పాల భాస్కరరాజు

అసిస్టెంట్ ప్రొఫెసర్


**పదవీ స్వీకార ప్రమాణం:** రాజ్యాంగంలోని 75 (4) అధికరణ ప్రకారం ప్రధానమంత్రితో సహా మంత్రులందరూ IIIవ షెడ్యూల్‌లో సూచించిన విధంగా ప్రమాణం చేయాలి. ఇది రెండు రకాలుగా ఉంటుంది. 1. అధికారాలను సక్రమంగా నిర్వర్తించడం. 2. అధికార రహస్యాలను కాపాడతానని ప్రమాణం చేయడం.

**అధికారాలు, విధులు:** రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి ఉన్న అధికారాలను రాష్ట్రపతి పేరు మీద ఆచరణలో ప్రధానమంత్రి నిర్వహిస్తారు.

1. ప్రధానమంత్రి కేంద్ర మంత్రిమండలికి నాయకుడు. ఈయన సిఫారసు మేరకు రాష్ట్రపతి మంత్రులను నియమించి, శాఖలను కేటాయిస్తారు. ఒక శాఖ నుంచి మరో శాఖకు బదిలీ చేయగలరు. అవసరమైతే ప్రధాని సిఫారసుపై మంత్రులను మంత్రివర్గం నుంచి తొలగించగలరు.

   కేబినెట్, మంత్రిమండలికి నాయకుడిగా కొనసాగడం లేదా రద్దు కావడం అనేది ప్రధానమంత్రి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. కేబినెట్, మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహించడమే కాకుండా సమావేశాల అజెండాను నిర్ణయిస్తారు. మంత్రివర్గంలోని వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం చేస్తారు. ప్రధానమంత్రి ఇష్టాయిష్టాలకు వ్యతిరేకంగా మంత్రిమండలి, కేబినెట్ ఎలాంటి తీర్మానం చేయదు.
2. పరిపాలనకు అవసరమైన అనేక ఉన్నతాధికార పదవులకు ప్రధాని సిఫారసులపై రాష్ట్రపతి నియామకాలు చేస్తారు. అటార్నీ జనరల్, సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన, సాధారణ న్యాయమూర్తులను, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు సాధారణ ఎన్నికల కమిషనర్లను, ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులు, నీతి ఆయోగ్ సభ్యులను, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులను, అన్ని రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పరిపాలకులు, త్రివిధ దళాల అధ్యక్షులను, విదేశీ రాయబారులను, కామన్వెల్త్ దేశాలకు హైకమిషనర్లను, వివిధ రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులను ప్రధాని సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమిస్తారు.
3. రాష్ట్రపతి, మంత్రిమండలి మధ్య వారధిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. 78వ అధికరణ ప్రకారం మంత్రివర్గ నిర్ణయాలకు, కేంద్ర ప్రభుత్వ పాలనకు సంబంధించిన ముఖ్య విషయాలను, పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లుల ప్రతిపాదనలను రాష్ట్రపతికి తెలియజేయాలి. అంతేకాకుండా రాష్ట్రపతి కోరిన సమాచారాన్ని ప్రధాని అందజేయాలి. రాష్ట్రపతి నిర్ణయాలు, సూచనలను మంత్రివర్గానికి ప్రధాని వివరిస్తారు. మంత్రివర్గ సభ్యుడు తమ మంత్రిత్వ శాఖ నిర్ణయాలను నేరుగా రాష్ట్రపతికి వివరించడం సాధ్యం కాదు.
4. ప్రధానమంత్రి సలహా ప్రకారమే పార్లమెంటు నాయకుడిగా రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు, ప్రోరోగ్ చేస్తారు. సమావేశాల అజెండా రూపకల్పన, నిర్వహణను సభాధిపతులతో చర్చించి తగిన సహకారాన్ని అందిస్తారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను పార్లమెంటులో అధికారికంగా ప్రకటిస్తారు. లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా సూచిస్తే రాష్ట్రపతి రద్దు చేస్తారు (85(2)b అధికరణ ప్రకారం).
5. ప్రభుత్వ ముఖ్య అధికార ప్రతినిధి ప్రధానమంత్రి. లోక్‌సభకు ప్రధాని, మంత్రిమండలి సమష్టి బాధ్యత వహిస్తారు. ప్రభుత్వ విధానాలు, పథకాల రూపకల్పన, అమలు ప్రధానమంత్రి అభిప్రాయాలకు అనుగుణంగా రూపొందించి అమలుచేస్తారు. కాబట్టి ప్రభుత్వ విజయాలు, వైఫల్యాలకు ప్రధానమంత్రి కారకుడు.
6. భారత విదేశాంగ విధానం ప్రధానమంత్రి అభిప్రాయాలకు అనుగుణంగా ఉంటుంది. అంతర్జాతీయ సంస్థలైన ఐక్యరాజ్యసమితి, అలీనోద్యమం, సార్క్, బ్రిక్స్ మొదలైన సంస్థల శిఖరాగ్ర సమావేశాలకు భారత అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తారు. అంతర్జాతీయంగా దేశ గౌరవ ప్రతిష్ఠలు, వర్తక, వాణిజ్య సంబంధాలు, దేశ ప్రగతి ప్రధాని సమర్థతపై ఆధారపడి ఉంటాయి.
7. భారతదేశ జాతి నాయకుడు. ప్రధాని అభిప్రాయం దేశ ప్రజల అభిప్రాయం. యుద్ధం, శాంతి ఒప్పందాలకు సంబంధించిన నిర్ణయాలను ప్రధానమంత్రి తీసుకుంటారు. అందుకే వీటికి సంబంధించిన మంచి, చెడులకు ప్రధాని బాధ్యత వహిస్తారు. దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించడానికి ప్రధాని అధ్యక్షతన ఉన్న కేబినెట్ లిఖితపూర్వక తీర్మానాన్ని రాష్ట్రపతికి తెలియజేయాల్సి ఉంటుంది.
8. నీతి ఆయోగ్ (NITI Ayog)కు పదవిరీత్యా ప్రధాని ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. సహకార విధానానికి చిహ్నంగా పనిచేసే ఈ సంస్థ పోటీ సమాఖ్య వాతావరణాన్ని ఏర్పర్చడంతో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి అభివృద్ధిలో పోటీపడుతున్నాయి. అన్ని రాష్ట్రాలతో చర్చించి దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక విధాన నిర్ణయాలను తీసుకుంటారు.

**ప్రధానమంత్రి కార్యాలయం:** ప్రధానమంత్రి కార్యాలయం దిల్లీలో ఉంది. ఇది ప్రధానమంత్రికి సచివాలయంగా పని చేస్తుంది. 1977కు ముందు దీన్ని ప్రధానమంత్రి సచివాలయం అని పిలిచేవారు. ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయంగా పిలుస్తున్నారు. ఇందులో అనేక విభాగాలు ఉంటాయి. ఉదాహరణకు అవినీతి నిరోధక విభాగం, ప్రజా సమస్యల పరిష్కార విభాగం మొదలైనవి. ఈ కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రెటరీ అధ్యక్షతన పనిచేస్తుంది.

### నియామకం

ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అయితే అందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను రాజ్యాంగంలో ఎక్కడా వివరించలేదు. లోక్‌సభ సాధారణ లేదా మధ్యంతర ఎన్నికలు జరిగిన తర్వాత లోక్‌సభలో మెజారిటీ స్థానాలను పొందిన, పార్టీ సూచించిన నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. ఏ ఒక్క పార్టీకి మెజారిటీ రాకపోతే లోక్‌సభ విశ్వాసం పొందగలరు అని భావించిన వ్యక్తిని ప్రధానిగా నియమిస్తారు. సాధారణంగా ఎన్నికలకు ముందే ఒక కూటమిగా ఏర్పడి పోటీచేసి లోక్‌సభలో మెజారిటీ స్థానాలు పొందినట్లయితే ఆ కూటమికి చెందిన నాయకుడిని ప్రధానమంత్రిగా నియమిస్తారు. ఏ సంకీర్ణ కూటమి మెజారిటీ సాధించలేకపోతే లోక్‌సభలో అత్యధిక స్థానాలు పొందిన పార్టీ నాయకుడిని ప్రధానమంత్రిగా నియమిస్తారు. లేదా రాష్ట్రపతి దృష్టిలో మెజారిటీ పొందగలడని భావించిన వ్యక్తిని ప్రధానిగా నియమిస్తారు.

### ప్రధానమంత్రులు - కొన్ని ప్రత్యేకతలు

- భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఈయన 'భారత రత్న' అవార్డు (1955) పొందిన మొదటి ప్రధాని. అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగారు. పదవిలో ఉండగా మరణించిన మొదటి ప్రధాని నెహ్రూ.
- తాత్కాలిక ప్రధానిగా పనిచేసిన ఏకైక వ్యక్తి గుల్జారీలాల్ నందా.
- విదేశీ పర్యటనలో ఉండగా మరణించిన ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి. మరణానంతరం భారతరత్న అవార్డు (1966) పొందిన మొదటి ప్రధాని. 'జై జవాన్, జై కిసాన్' నినాదాన్ని అందించారు.
- మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ. ఈమె హయాంలోనే పోఖ్రాన్ - I అణు పరీక్షలను నిర్వహించారు. ప్రధాని పదవిలో ఉండి అరెస్టయ్యారు.
- మొరార్జీ దేశాయ్ తొలి కాంగ్రెసేతర ప్రధాని. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. పాకిస్థాన్ ప్రభుత్వ 'నిషాన్-ఇ-పాకిస్థాన్' అవార్డ్ పొందిన ఏకైక భారత ప్రధాని.
- పార్లమెంటులో ప్రధానిగా అడుగు పెట్టని ప్రధానమంత్రి చరణ్‌సింగ్.
- అతి చిన్న వయసులో ప్రధానిగా నియమితులైన వ్యక్తి రాజీవ్‌గాంధీ. ఓటుహక్కు పొందడానికి కనీస వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు.
- దక్షిణ భారతదేశం నుంచి మొదటిసారిగా ప్రధాని అయిన వ్యక్తి పి.వి.నరసింహారావు. మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి పదవీకాలం కొనసాగించారు.
- పోఖ్రాన్ - II అణు పరీక్షలు జరిపిన ప్రధాని ఎ.బి. వాజ్‌పేయి. ఈయన సంకీర్ణ ప్రభుత్వాన్ని మొదటిసారిగా పూర్తి పదవీకాలం కొనసాగించారు.
- ప్రధాని ఐ.కె. గుజ్రాల్ వరల్డ్ స్టేట్స్‌మన్ అవార్డు గ్రహీత, గుజ్రాల్ డాక్ట్రిన్ సిద్ధాంతకర్త. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఏర్పడిన తొలి సంకీర్ణ ప్రభుత్వ ప్రధాని.
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించి ప్రధానమంత్రి అయిన మొదటి వ్యక్తి నరేంద్ర మోదీ.



ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోదీ

# సామాజిక న్యాయ సాధనకు న్యాయపరమైన మార్గం ఏది?




బి. కృష్ణారెడ్డి
డైరెక్టర్
క్లాస్-1 స్టడీ సర్కిల్,
హైదరాబాద్.


**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**
**ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

1. పార్లమెంట్ సభ్యుల అనర్హతలకు సంబంధించి కింది వాటిలో కారణం కానిది ఏది?
   1) లాభదాయక పదవుల్లో ఉండటం
   2) విదేశాలకు విధేయత చూపడం
   3) ద్వంద్వ సభ్యత్వం
   4) పన్ను బకాయిపడటం
2. కింది వాటిలో లోక్‌సభ స్థానాలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
   1) 31వ సవరణ 2) 42వ సవరణ
   3) 84వ సవరణ 4) పైవన్నీ
3. పౌర సమాజంలో అంతర్భాగం కానిది?
   1) స్వచ్ఛంద సంస్థలు
   2) కుల సంఘాలు
   3) శాసనసభ 4) కుటుంబం
4. జిల్లా ప్రణాళికా కమిటీ అనేది ఒక..?
   1) రాజ్యాంగపరమైన సంస్థ
   2) చట్టపరమైన సంస్థ
   3) రాజ్యాంగేతర సంస్థ
   4) సలహా సంస్థ
5. కింది వాటిలో జిల్లా స్థాయిలో సామాజిక న్యాయ కమిటీలను సూచించింది ఏది?
   1) బి.పి.ఆర్. విఠల్ కమిటీ
   2) జలగం వెంగళరావ్ కమిటీ
   3) డి.కె. సమరసింహారెడ్డి కమిటీ
   4) హనుమంతరావు కమిటీ
6. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసింది?
   1) 2002 2) 1996
   3) 2004 4) 2006
7. స్థానిక సంస్థల ఎన్నికల్లో 'కంపల్సరీ ఓటింగ్' పద్ధతిని ప్రతిపాదించిన రాష్ట్రం ఏది?
   1) గుజరాత్ 2) ఆంధ్రప్రదేశ్
   3) పశ్చిమ బెంగాల్
   4) తమిళనాడు
8. బ్లాక్ వ్యవస్థను రద్దు చేయడం, జిల్లా పరిషత్‌కు కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించడం, బ్యూరోక్రసి పాత్రను తగ్గించడం తదితర సూచనలు చేసిన కమిటీ ఏది?
   1) దంత్‌వాలా కమిటీ
   2) అశోక్ మెహతా కమిటీ
   3) సి.హెచ్. హనుమంతరావు కమిటీ
   4) జి.వి.కె. రావ్ కమిటీ
9. 'స్థానిక సంస్థలు అనేవి విఫలమైన భగవంతుడు కాదు' అని పేర్కొన్న కమిటీ ఏది?
   1) అశోక్ మెహతా కమిటీ
   2) జి.వి.కె. రావ్ కమిటీ
   3) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ
   4) పైవేవీ కాదు
10. ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా 21(ఎ) నిబంధనలో చేర్చారు?
    1) 86వ రాజ్యాంగ సవరణ, 2000
    2) 85వ రాజ్యాంగ సవరణ, 2002
    3) 86వ రాజ్యాంగ సవరణ, 2002
    4) 86వ రాజ్యాంగ సవరణ, 2010
11. కింది వాటిలో పంచాయతీ విధి కానిది?
    1) పారిశుద్ధ్యం
    2) శ్మశానాల నిర్వహణ
    3) విద్యుచ్ఛక్తి
    4) పర్యావరణ పరిరక్షణ
12. కింది వారిలో ఎవరిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అవకాశం లేదు?
    1) సర్పంచ్ 2) ఉప సర్పంచ్
    3) మండల ఉపాధ్యక్షుడు
    4) పై వారందరూ
13. ప్రధానమంత్రులు - వారి నినాదాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
    1) బికారీ హటావో - రాజీవ్‌గాంధీ
    2) గరీబీ హటావో - ఇందిరాగాంధీ
    3) జై విజ్ఞాన్ - అటల్ బిహారీ వాజ్‌పాయ్
    4) బోండ్స్ బచావో - చంద్రశేఖర్
14. గవర్నర్‌కు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
    1) పదవీ భద్రత లేదు
    2) అభిశంసన చేయడానికి వీలు లేదు
    3) మంత్రిమండలి సలహాను పాటించాలి
    4) పైవన్నీ
15. డీ ఫాక్టో, డీ జ్యూర్ అధిపతులు అనే భావన ఎందులో ఉంటుంది?
    1) పార్లమెంటరీ వ్యవస్థ
    2) అధ్యక్ష వ్యవస్థ
    3) సమాఖ్య వ్యవస్థ 4) పైవన్నీ
16. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ఏ విషయంలో పోలికలున్నాయి?
    1) తొలగింపు 2) రాజీనామా
    3) స్వతంత్ర ప్రతిపత్తి 4) పైవన్నీ
17. కింది వాటిలో భారతదేశంలో స్వతహాగా ఏర్పాటు చేసుకున్న అంశం ఏది?
    1) అఖిల భారత సర్వీసులు
    2) పంచాయతీరాజ్ వ్యవస్థ
    3) రక్షిత వివక్ష 4) పైవన్నీ
18. జతపరచండి.

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| i) 1960 | ఎ) బెరూబారి కేసు |
| ii) 1973 | బి) కేశవానంద భారతి కేసు |
| iii) 1975 | సి) ఇందిరాగాంధీ - రాజ్‌నారాయణ కేసు |
| iv) 1980 | డి) మినర్వామిల్స్ కేసు |

    1) i-ఎ, ii-బి, iii-సి, iv-డి
    2) i-బి, ii-ఎ, iii-డి, iv-సి
    3) i-సి, ii-ఎ, iii-డి, iv-బి
    4) i-ఎ, ii-బి, iii-డి, iv-సి
19. ఒక వ్యక్తి నిర్బంధం చట్టబద్ధమైందా, కాదా అని విచారించడానికి అమలు చేసే న్యాయ బద్ధమైన పరిహారం (రిట్) ఏది?
    1) హెబియస్ కార్పస్ 2) సెర్షియోరరీ
    3) మాండమస్ 4) కోవారెంటో
20. కింది వాటిలో పంచాయతీ వ్యవస్థ ఉద్దేశం కానిది ఏది?
    1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
    2) భాగస్వామ్య ప్రజాస్వామ్యం
    3) స్థానిక నాయకత్వాన్ని పెంపొందించడటం
    4) సామాజిక న్యాయాన్ని అందించడం
21. గ్రామ సభకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
    1) నిర్ణీత కోరం ఉండదు
    2) సంవత్సరానికి కనీసం రెండు పర్యాయాలు సమావేశం కావాలి
    3) గ్రామ సభకు సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు
    4) పైవన్నీ
22. న్యాయ సమీక్షాధికారం ఎవరికి ఉంది?
    1) సుప్రీంకోర్టు 2) హైకోర్టు
    3) రాష్ట్రపతి 4) 1, 2
23. అత్యంత ముఖ్యమైన కేబినెట్ కమిటీ ఏది?
    1) రాజకీయ వ్యవహారాల కమిటీ
    2) నియామకాల కమిటీ
    3) ఆర్థిక కమిటీ
    4) పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ
24. మంత్రులకు పోర్ట్‌ఫోలియోను కేటాయించేది ఎవరు?
    1) ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నర్
    2) గవర్నర్ సలహా మేరకు ముఖ్యమంత్రి
    3) ముఖ్య కార్యదర్శి
    4) పైవారెవరూ కాదు
25. రాష్ట్రంలో పరిపాలనా యూనిట్ ఏది?
    1) జిల్లా 2) రెవెన్యూ డివిజన్
    3) మండలం 4) రెవెన్యూ గ్రామం
26. రాజ్యాంగ ప్రకరణలు - వివరించే అంశాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) ప్రకరణ 168 - రాష్ట్ర శాసనసభ
    2) ప్రకరణ 201-గవర్నర్ ఆర్థిక అధికారాలు
    3) ప్రకరణ 163 - రాష్ట్ర మంత్రిమండలి
    4) ప్రకరణ 166 - పరిపాలనా ఆదేశాలు
27. న్యాయ సమీక్షాధికారం గురించి ప్రత్యక్షంగా ఎన్నో నిబంధనలో పేర్కొన్నారు?
    1) 12 2) 13 3) 14 4) 15
28. లోక్‌సభ రద్దు అయితే బిల్లులపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?
    1) లోక్‌సభ పరిగణనలో ఉన్న బిల్లులు రద్దవుతాయి
    2) లోక్‌సభలో ఆమోదం పొంది, రాజ్యసభ పరిగణనలో ఉన్న బిల్లులు రద్దవుతాయి
    3) రాజ్యసభ పరిగణనలో ఉండి, లోక్‌సభ ఆమోదానికి రాక బిల్లులు రద్దు కావు
    4) పైవన్నీ
29. పార్లమెంట్ సార్వభౌమాధికార సంస్థ కాదు. కారణం ఏమిటి?
    1) లిఖిత రాజ్యాంగం
    2) సమాఖ్య వ్యవస్థ
    3) న్యాయ సమీక్షాధికారం
    4) పైవన్నీ
30. నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేసే విషయంలో అంతిమ అధికారం ఎవరికి ఉంటుంది?
    1) రాష్ట్రపతి 2) రాజ్యసభ
    3) పార్లమెంట్ 4) పైవేవీకాదు
31. కింది వాటిలో భిన్నమైంది ఏది?
    1) అవిశ్వాస తీర్మానం
    2) విశ్వాస తీర్మానం
    3) వాయిదా తీర్మానం
    4) అభిశంసన తీర్మానం
32. కింది వాటిలో భారతదేశం స్వతహాగా ఏర్పాటు చేసుకున్న పద్ధతి ఏది?
    1) సావధాన తీర్మానం
    2) జీరో అవర్
    3) పాయింట్ ఆఫ్ ఆర్డర్
    4) 1, 2
33. సాధారణంగా ప్రాథమిక హక్కులన్నీ స్వయంగా అమల్లోకి వస్తాయి. కానీ కొన్ని నిబంధనల్లో ప్రస్తావించిన హక్కుల అమలు కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాలు చేయాల్సి ఉంటుంది. కింది వాటిలో అలాంటి నిబంధన ఏది?
    ఎ. 17 బి. 21 సి. 23 డి. 24
    1) ఎ మాత్రమే 2) ఎ, సి, డి
    3) సి, డి మాత్రమే 4) ఎ, సి, డి
34. ఆర్థిక ప్రజాస్వామ్యం దేని/ వేటి ద్వారా సాధ్యమవుతుంది?
    1) ప్రాథమిక హక్కులు
    2) ప్రాథమిక విధులు
    3) రాజ్యాంగ పీఠిక 4) ఆదేశిక సూత్రాలు
35. కింది వారిలో మైనారిటీ వర్గం పరిధిలోకి రానిది ఎవరు?
    1) పార్శీలు 2) బౌద్ధులు
    3) జైనులు 4) పై ఎవరూ కాదు
36. లోక్‌సభలో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు అతడిని మాట్లాడవద్దని చెప్పి, మరో సభ్యుడిని మాట్లాడాల్సిందిగా ఆదేశించడాన్ని ఏమంటారు?
    1) క్రాసింగ్ ది ఫ్లోర్
    2) ఈల్డింగ్ ద ఫ్లోర్
    3) ఇంటర్‌ఫెలేషన్
    4) మిడిలింగ్ విత్
37. కింద పేర్కొన్న ఏ బిల్లులను బడ్జెట్‌తో కలిపి లోక్‌సభలో ప్రవేశపెడతారు?
    1) ఆర్థిక బిల్లు, ఆగంతుక బిల్లు
    2) ద్రవ్య బిల్లు
    3) ఆర్థిక బిల్లు, అనుమతి ఉపక్రమణ బిల్లు
    4) పైవేవీ కాదు
38. ఆదివాసీలకు 'గిరిజనులు' అనే పేరు సూచించింది ఎవరు?
    1) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
    2) మహాత్మా గాంధీ
    3) బాబూ జగ్జీవన్‌రామ్
    4) మహాత్మా జ్యోతిబా పూలే
39. సభా కార్యక్రమాలు నియమ, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో, లేదో తెలుసుకోవడానికి ఉద్దేశించిన పద్ధతి ఏది?
    1) సావధాన తీర్మానం
    2) ఫిలబస్టర్
    3) పాయింట్ ఆఫ్ ఆర్డర్ 4) బాయ్‌కాట్
40. రాజభరణాలను రద్దు చేసిన రాజ్యాంగ సవరణ ఏది?
    1) 26వ సవరణ 2) 25వ సవరణ
    3) 32వ సవరణ 4) 38వ సవరణ
41. కాంగ్రెస్ పార్టీ ఎన్నో లోక్‌సభలో అధిక సీట్లు సాధించింది?
    1) 5 2) 6 3) 8 4) 7
42. కింది వాటిలో సరైంది ఏది?
    1) ఎస్సీలకు ఉప ప్రణాళిక - 1999
    2) ఎస్సీ, ఎస్టీ అకృత్యాల నిరోధక చట్టం - 1989
    3) ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల వర్తింపు - 1951
    4) పైవన్నీ
43. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మొదటి లా కమిషన్ అధ్యక్షుడు - లార్డ్ మెకాలే
    2) మొదటి లా కమిషన్ అధ్యక్షుడు (స్వాతంత్ర్యానంతరం) - ఎం.సి. సెతల్వాద్
    3) 21వ లా కమిషన్ అధ్యక్షుడు - జస్టిస్ బల్బీర్‌సింగ్ చౌహాన్
    4) పైవేవీ కాదు
44. సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డుకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
    1) దీన్ని 1953లో ఏర్పాటు చేశారు
    2) మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖలో ఇది అటానమస్ సంస్థ
    3) దీనికి మొట్టమొదటి అధ్యక్షురాలు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్
    4) పైవన్నీ
45. సిటిజన్ చార్టర్ పద్ధతిని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
    1) 1997 2) 1999
    3) 2001 4) 2004
46. మహిళా సాధికారతకు సంబంధించి జాతీయ విధానాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
    1) 2001 2) 2004
    3) 2006 4) 2005
47. కింది వాటిలో రెగ్యులేటరీ సంస్థ కానిది?
    1) సెబీ 2) ఐఆర్‌డీఏ
    3) ట్రాయ్ 4) పైవేవీ కాదు
48. బడ్జెట్ తయారీలో భాగస్వామ్యం కలిగి ఉన్న వారు/ ఉన్నది?
    1) నీతి ఆయోగ్
    2) వివిధ శాఖామాత్యులు
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) 1, 2, 3
49. సామాజిక న్యాయ సాధనకు న్యాయపరమైన మార్గం ఏది?
    1) ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం
    2) ట్రైబ్యునళ్లు
    3) లోక్ అదాలత్‌లు
    4) వినియోగదారుల కోర్టులు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 4 | 3) 3 | 4) 1 | 5) 2 |
| 6) 4 | 7) 1 | 8) 4 | 9) 1 | 10) 3 |
| 11) 3 | 12) 1 | 13) 4 | 14) 4 | 15) 1 |
| 16) 4 | 17) 4 | 18) 1 | 19) 1 | 20) 4 |
| 21) 4 | 22) 4 | 23) 1 | 24) 1 | 25) 1 |
| 26) 2 | 27) 2 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 4 | 32) 4 | 33) 4 | 34) 4 | 35) 4 |
| 36) 2 | 37) 3 | 38) 1 | 39) 3 | 40) 1 |
| 41) 3 | 42) 4 | 43) 4 | 44) 4 | 45) 1 |
| 46) 3 | 47) 4 | 48) 4 | 49) 1 | |



### ఈ మూడు అపోహల్ని వదిలేయండి

మీ ఎదుగుదలకు అడ్డుపడుతున్న మూడు ప్రధాన అపోహలేంటో తెలుసా..?

1. సంపదను కాలక్రమంలో కాకుండా ఒక్కసారిగా సృష్టించుకోవచ్చనుకోవడం.
2. అదృష్టం ఉంటేనే డబ్బు సంపాదించగలమని భ్రమపడటం.
3. ఇతరులు వారి ఆస్తిని మీకు ఇచ్చేస్తారని ఆశపడటం. ఇలాంటి ఆలోచనా ధోరణిని కలిగి ఉన్నన్నాళ్లూ జీవితంలో మీకు చేదు ఫలితాలే ఎదురవుతాయి.

–డియర్మైడ్
మెక్‌మెనమిన్,
ఇన్వెస్ట్‌మెంట్ మెంటార్

# సివిల్ కోర్టులకు సమానంగా..!

**ఇండియన్ పాలిటీ విభాగంలో లోక్‌పాల్, లోకాయుక్త అంశాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. లోకాయుక్త ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్యోద్దేశం.. దాని పరిధిలోని అంశాలు.. అధికారాలు.. విధులు.. ఏయే రాష్ట్రాలు లోకాయుక్తను ఏర్పాటు చేశాయి.. మొదలైన అంశాలను వివిధ పోటీ పరీక్షల అభ్యర్థులు గుర్తుంచుకోవాలి.**



### ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ పాలిటీ

### లోకాయుక్త

★ రాష్ట్రస్థాయిలోని అత్యున్నత వ్యక్తుల అవినీతి, అక్రమాలను విచారించే స్వయం ప్రతిపత్తి ఉన్న వ్యవస్థను 'లోకాయుక్త' అంటారు. మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాల్లో లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటుచేశారు.

★ మన దేశంలో మొదటిసారిగా ఒడిశా 1970లో లోకాయుక్త చట్టాన్ని రూపొందించింది. కానీ అది 1983 నుంచి అమల్లోకి వచ్చింది.




రచయిత

బంగారు సత్యనారాయణ
విషయ నిపుణులు


★ మహారాష్ట్ర 1971లో లోకాయుక్త చట్టాన్ని రూపొందించి అమలు చేసింది. ఈ చట్టాన్ని అమలుచేసిన మొదటి రాష్ట్రం మహారాష్ట్ర.

★ ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్త చట్టం 1983, సెప్టెంబరు 23 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం మన దేశంలో 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతమైన న్యూఢిల్లీలో లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటుచేశారు.

### ఏపీ, తెలంగాణలో లోకాయుక్త విచారణ పరిధిలోకి వచ్చే అంశాలు

★ ప్రభుత్వ అధికార దుర్వినియోగం.

★ ప్రభుత్వ ఉద్యోగుల అవినీతి కార్యకలాపాలు.

★ బాధితులు ఎవరైనా తమ అభియోగాలను లోకాయుక్త దృష్టికి తీసుకురావచ్చు.

★ లోకాయుక్తకు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు, విధులు ఉంటాయి.

★ ఆరు సంవత్సరాల్లోపు జరిగిన సంఘటనలను మాత్రమే ఫిర్యాదులుగా స్వీకరిస్తుంది. లోకాయుక్త ఫిర్యాదులను విచారించి, నివేదికను తయారుచేసి నిందితుడిపై చర్యలు తీసుకోవాలని అతడు పనిచేసే శాఖాధికారికి సిఫారసు చేస్తుంది. ఈ సిఫారసులపై సంబంధిత అధికారి మూడు నెలల్లోగా చర్యలు తీసుకుని ఆ సమాచారాన్ని లోకాయుక్తకు తెలియజేయాలి.

★ లోకాయుక్త వివిధ ఫిర్యాదుల ప్రాథమిక విచారణను రహస్యంగా చేయాలి. లోకాయుక్త సిఫారసులు కేవలం సలహా పూర్వకమైనవి. వీటిని తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

### నియామకం - పదవీకాలం

★ హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తిని లేదా మాజీ ప్రధాన న్యాయమూర్తిని 'లోకాయుక్త'గా నియమిస్తారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోని ఎంపిక కమిటీ సిఫారసుల మేరకు గవర్నర్ లోకాయుక్తను నియమించి ప్రమాణస్వీకారం చేయిస్తారు.

★ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పంపిన 5 మంది జిల్లా న్యాయమూర్తుల్లో ఒకరిని 'ఉప లోకాయుక్త'గా గవర్నర్ నియమిస్తారు.

★ లోకాయుక్త పదవీకాలం 5 సంవత్సరాలు లేదా 65 ఏళ్ల వయసు వరకు. పదవీకాలం అనంతరం తిరిగి ఈ పదవులు పొందడానికి వీరు అనర్హులు.

### లోకాయుక్తను ఏర్పాటు చేసిన రాష్ట్రాలు

| క్ర.సం. | రాష్ట్రం | లోకాయుక్త ఏర్పాటైన సంవత్సరం |
|---|---|---|
| 1 | ఒడిశా | 1970 |
| 2 | మహారాష్ట్ర | 1971 |
| 3 | రాజస్థాన్ | 1973 |
| 4 | బిహార్ | 1974 |
| 5 | ఉత్తర్ ప్రదేశ్ | 1975 |
| 6 | మధ్యప్రదేశ్ | 1981 |
| 7 | ఆంధ్రప్రదేశ్ | 1983 |
| 8 | హిమాచల్‌ప్రదేశ్ | 1983 |
| 9 | కర్ణాటక | 1985 |
| 10 | అసోం | 1985 |
| 11 | గుజరాత్ | 1986 |
| 12 | పంజాబ్ | 1995 |
| 13 | న్యూఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) | 1995 |
| 14 | కేరళ | 1999 |
| 15 | ఝార్ఖండ్ | 2001 |
| 16 | ఛత్తీస్‌గఢ్ | 2002 |
| 17 | హరియాణ | 2002 |
| 18 | ఉత్తరాఖండ్ | 2002 |
| 19 | గోవా | 2011 |
| 20 | తెలంగాణ | 2014 |

★ లోకాయుక్త పాలనాధిపతి 'రిజిస్ట్రార్'. ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు హోదాలో విచారణ సంచాలకుడు ఉంటాడు. ఇతడికి సహాయకులుగా నలుగురు ఉప సంచాలకులు, ముగ్గురు విచారణాధికారులు ఉంటారు.

★ లోకాయుక్తకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమానంగా, ఉప లోకాయుక్తకు హైకోర్టు ఇతర న్యాయమూర్తులతో సమానంగా జీతభత్యాలు ఉంటాయి.

★ లోకాయుక్త, ఉప లోకాయుక్తలు తమ రాజీనామాను గవర్నర్‌కు సమర్పించాలి.

### లోకాయుక్తను ఏర్పాటుచేయని రాష్ట్రాలు

1) అరుణాచల్‌ప్రదేశ్ 2) జమ్ముకశ్మీర్
3) మణిపూర్ 4) మేఘాలయ
5) మిజోరం 6) నాగాలాండ్
7) సిక్కిం 8) తమిళనాడు
9) త్రిపుర 10) పశ్చిమ్‌బంగ

### నిర్మాణాత్మక వ్యత్యాసాలు

★ లోకాయుక్త వ్యవస్థల నిర్మాణం అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా లేదు.

★ రాజస్థాన్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో లోకాయుక్తతోపాటు, ఉప లోకాయుక్త వ్యవస్థను కూడా ఏర్పాటుచేశారు.

★ ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో ఇప్పటికీ లోకాయుక్తను 'లోక్‌పాల్'గా పిలుస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో లోకాయుక్తను 'లోక్ ఆయోగ్'గా పిలుస్తున్నారు.

★ ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, అసోం రాష్ట్రాలు తమ శాసన సభ్యులను లోకాయుక్త పరిధిలోకి తీసుకువచ్చాయి.

★ మహారాష్ట్రలో మాజీ మంత్రులు, సివిల్ సర్వెంట్స్‌ను లోకాయుక్త పరిధిలోకి తీసుకువచ్చారు.

★ లోకాయుక్త తన కేసులకు సంబంధించిన విచారణలో రాష్ట్ర దర్యాప్తు సంస్థల సహకారాన్ని తీసుకుంటుంది.

### సుప్రీంకోర్టు తీర్పు

★ లోకాయుక్త నియామకంలో రాష్ట్ర మంత్రి మండలి సలహాలను గవర్నర్ తప్పనిసరిగా పాటించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. గుజరాత్ లోకాయుక్తగా జస్టిస్ ఏఆర్ మెహతాను అప్పటి గవర్నర్ కమలా బేణీవాల్ నియమించిన వివాదంలో ఈ తీర్పును వెలువరించింది.

---

ఆనందమానందమాయె!

# పుస్తకం... ఆస్వాదిద్దాం!



మనకంటూ ఒకరోజు ఉండాలి కదూ. ఆ రోజున మనకు నచ్చిన పని చేస్తే ఎంత బాగుంటుందనీ. అందులోనూ మనకిష్టమైన పుస్తకం చేతుల్లోకి తీసుకుని బెడ్ మీద మనం ఒక్కరమే పడుకుని అందులోని పాత్రలతో లీనమైపోయే అనుభవం మరీ బాగుంటుంది. ఆ సమయంలో మన ప్రశాంతత, ఏకాగ్రతలకి భంగం కలిగించే ఫోన్ పక్కన అసలే ఉండకూడదు. బెడ్ పక్కనే ఉన్న లైటు వెలుగులో పుస్తకంలోని అక్షరాల్నీ అందులోని హాస్యభరిత డైలాగుల్నీ ఆస్వాదిస్తూ చదవండి. అప్పుడు మధ్యమధ్యలో పేజీలు తిప్పుతున్న శబ్దం మాత్రమే వినిపిస్తుంటుంది. ఆ నిశ్శబ్దంలో ఈ శబ్దం... అత్యంత మధురమైన అనుభవం. వీనులవిందుని కలిగిస్తుంది. మనల్ని ప్రశాంత స్థితిలోకి తీసుకెళుతుంది. కొత్త ఆలోచనలకు ప్రేరణనిస్తుంది. అంతేనా... ఈ రకమైన పుస్తక పఠనం... ఒత్తిడి, ఆందోళనల్ని మాయం చేసే మహత్తరసాధనం... ఆనందాన్ని అందించే అమృతభాండం... అని ఇలినాయ్ యూనివర్సిటీ అధ్యయనంలోనూ తేలింది మరి!

# పంచాయతీరాజ్ వ్యవస్థకు పునాదులు

**పాలిటీలోని 73, 74వ రాజ్యాంగ సవరణల గురించి అధ్యయనం చేసేటప్పుడు ముందుగా ఇందుకోసం వేసిన కమిటీలు, సిఫారసులపై అవగాహన పెంచుకోవాలి. స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి సమాజ వికాస కార్యక్రమంతో ప్రారంభించి తదనంతరం ఏర్పాటైన కమిటీలు, వాటి కాలాలు, అవి చేసిన వివిధ రికమండేషన్లపై పరీక్షల్లో ప్రశ్నలు వస్తాయి.**

## స్థానిక స్వపరిపాలన - కమిటీలు - సిఫారసులు

### అశోక్ మెహతా కమిటీ (1977)

1977, డిసెంబరు 12న జనతా ప్రభుత్వం మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించిన మూడంచెల పంచాయతీ వ్యవస్థను సమీక్షించి తగిన సిఫారసులు చేయమని 'అశోక్ మెహతా' అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ (కేరళ), ఎం.జి. రామచంద్రన్ (తమిళనాడు) ఈ కమిటీలోని సభ్యులు.




రచయిత:
అయితరాజు లక్ష్మణ్
విషయ నిపుణులు


- అశోక్ మెహతా కమిటీ 1978, ఆగస్టు 21న 132 సిఫారసులతో ఒక నివేదికను సమర్పించింది.

ముఖ్యాంశాలు:

రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ అంటే..

1) పై స్థాయిలో - జిల్లా పరిషత్
2) కింది స్థాయిలో - మండల పరిషత్



- గ్రామ పంచాయతీలను రద్దు చేసి వాటి స్థానంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించింది.
- రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలను రద్దు చేయకూడదు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలను నిర్వహించాలి. వీటిని పర్యవేక్షించడానికి ఒక పంచాయతీరాజ్ శాఖా మంత్రిని నియమించాలి.
- 15,000 - 20,000 జనాభాకు ఒక మండల పంచాయతీని ఏర్పాటు చేయాలి.
- గ్రామసభకు ప్రాముఖ్యం ఇవ్వాలి.
- పంచాయతీ వ్యవస్థల పదవీ కాలం నాలుగు సంవత్సరాలు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పాల్గొనాలి.
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పంచాయతీరాజ్ వ్యవస్థలకు ఎన్నికలను నిర్వహించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు సొంతంగా ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి పన్నులు వసూలు చేసే అధికారాన్ని కల్పించాలి.
- జిల్లా పరిషత్‌ను కార్యనిర్వాహక వ్యవస్థగా రూపొందించి, దానికి ప్రణాళికను తయారు చేసే అధికారాన్ని కల్పించాలి. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలి.
- ఈ కమిటీ సిఫారసులను కేంద్రం పూర్తి స్థాయిలో అమలుచేసినప్పటికీ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ్ బంగ రాష్ట్రాలు కొన్ని మార్పులతో అమలుచేశాయి.
- ఈ కమిటీ సూచించిన మండల వ్యవస్థను మొదట కర్ణాటకలో 1985, అక్టోబరు 2న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే అమలుచేశారు.
- మండల వ్యవస్థను అమలుచేసిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దీన్ని 1986, జనవరి 13న ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారు.
- బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం ఏర్పాటైన పంచాయతీ వ్యవస్థలను 'మొదటి తరం' పంచాయతీలని పేర్కొంటారు.
- అశోక్ మెహతా కమిటీ సిఫారసుల ఆధారంగా (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ్ బంగ) ఏర్పాటైన పంచాయతీ వ్యవస్థలను 'రెండోతరం' పంచాయతీలని పేర్కొంటారు.

### పి.కె. తుంగన్ క్యాబినేట్ సబ్ కమిటీ (1988)



గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంట్ సంప్రదింపుల కమిటీకి చెందిన ఉప కమిటీ చైర్మన్ అయిన పి.కె. తుంగన్ అధ్యక్షతన దీన్ని 1988లో ఏర్పాటుచేశారు.

సిఫారసులు:

- స్థానిక సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి.
- జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ప్రణాళికను అభివృద్ధి ఏజెన్సీగా పరిగణించాలి.
- రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ, తుంగన్ కమిటీ సూచనల ఆధారంగా 64, 65వ రాజ్యాంగ సవరణ బిల్లుల్ని రూపొందించింది.
- 64వ సవరణ బిల్లు పంచాయతీరాజ్ సంస్థలకు, 65వ సవరణ బిల్లు పట్టణ, నగర పాలక సంస్థలకు సంబంధించింది. కానీ ఇవి అమలుకాలేదు.

### జి.వి.కె. రావు కమిటీ (1985)

ప్రణాళికా సంఘం 1985లో 'గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన - పరిపాలన ఏర్పాట్లు' అనే అంశాన్ని పరిశీలించడానికి జి.వి.కె. రావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

సిఫారసులు:

- ప్రణాళికాభివృద్ధికి జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలి.
- బ్లాక్ వ్యవస్థను రద్దు చేయాలి.
- జిల్లా పరిషత్‌లను పటిష్ఠపరచాలి.
- నైష్పత్తిక ప్రాతినిధ్యంతో కూడిన ఉప కమిటీలను జిల్లా స్థాయిలో ఏర్పాటుచేయాలి.
- జిల్లా యూనిట్‌లకు ప్రణాళికా విధులను బదలాయించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించాలి.
- జిల్లా అభివృద్ధి అధికారి పేరుతో ఒక పదవిని ఏర్పాటు చేసి, జిల్లా పరిషత్‌కు సంబంధించిన అతి ముఖ్య కార్యనిర్వాహక బాధ్యతలను అతడికి అప్పగించాలి.
- జిల్లా పరిషత్‌కు కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించాలి.

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**

### ఆర్.ఎస్. సర్కారియా కమిషన్ (1988)



- క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించాలి.
- స్థానిక సంస్థలను రద్దు చేయడానికి సంబంధించి అన్ని రాష్ట్రాల్లో ఒకేరకమైన చట్టాన్ని అమలు చేయాలి.
- పంచాయతీరాజ్ అధికారాలను రాష్ట్రాలకు అప్పగించాలి.
- స్థానిక సంస్థలను ఆర్థికంగా, విధుల పరంగా పటిష్ఠ పరచాలి.
- ఈ కమిషన్ దేశానికంతటికీ అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించాలని పేర్కొంది.

### దంత్‌వాలా కమిటీ (1978)



బ్లాక్ స్థాయిలో ప్రణాళికీకరణపై అధ్యయనం చేయడానికి 'దంత్‌వాలా' కమిటీని ఏర్పాటుచేశారు.

సిఫారసులు:

- గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి.
- మధ్యస్థ వ్యవస్థకు (బ్లాక్ స్థాయి) ప్రాధాన్యం ఇవ్వాలి.
- జిల్లా ప్రణాళికలో కలెక్టర్ ప్రధానపాత్ర పోషించాలి.
- బ్లాక్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని ప్రణాళికలను రూపొందించాలి.

### సి.హెచ్. హనుమంతరావు కమిటీ (1984)

- జిల్లా స్థాయి ప్రణాళికీకరణపై ఈ కమిటీని ఏర్పాటు చేశారు.
- జిల్లా ప్రణాళికా సంఘాన్ని కలెక్టర్ లేదా మంత్రి అధ్యక్షతన ఏర్పాటుచేయాలి. దీనికి కలెక్టర్ సమన్వయ కర్తగా ఉండాలి.
- బ్లాక్ అభివృద్ధి అధికారి పోస్టును రద్దు చేయాలి.

### ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ (1986)



1986లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో పంచాయతీలను బలోపేతం చేసి, అవసరమైన సిఫారసులు చేయడానికి ఎల్.ఎమ్. సింఘ్వీ అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.

సిఫారసులు:

- స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి, వాటిని పరిరక్షించాలి.
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులను అందించాలి.
- కొన్ని గ్రామ సముదాయాలకు న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.
- గ్రామ పంచాయతీలు సక్రమంగా పనిచేయాలంటే గ్రామాలను పునర్‌వ్యవస్థీకరించాలి.
- ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికైన గ్రామసభను ఏర్పాటు చేయాలి.
- క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించాలి.
- పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక 'జ్యుడీషియల్ ట్రైబ్యునల్'ను ఏర్పాటు చేయాలి.

### గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

**1.** 'గ్రామ స్వరాజ్' అనే భావనను రూపకల్పన చేసినవారు? **(పంచాయతీ సెక్రటరీ, 2016)**
1) జయప్రకాశ్ నారాయణ్
2) ఆచార్య వినోబాభావే
3) మహాత్మా గాంధీ
4) స్వామి దయానంద

**2.** స్థానిక స్వపరిపాలన సంస్థలకు ఎన్నికలను నిర్వహించేది? **(పంచాయతీ సెక్రటరీ, 2012)**
1) భారత ఎన్నికల సంఘం
2) రాష్ట్ర ఎన్నికల కమిషన్
3) జిల్లా కలెక్టర్
4) పంచాయతీరాజ్ శాఖ

**3.** అశోక్ మెహతా కమిటీ దేనికి సంబంధించింది? **(ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ - 2012)**
1) పంచాయతీరాజ్ సంస్కరణలు
2) ఆర్థిక సంస్కరణలు
3) విద్యా సంస్కరణలు
4) పారిశ్రామిక సంస్కరణలు

**4.** జి.వి.కె. రావు కమిటీ దేనికి సంబంధించింది? **(ఏసీఎఫ్, 2012)**
1) గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం
2) మున్సిపల్ ఆర్థిక వ్యవహారాలు
3) పంచాయతీరాజ్ సంస్కరణలు
4) కార్పొరేట్ ఆర్థిక వ్యవహారాలు

**5.** కిందివాటిలో పంచాయతీరాజ్‌తో సంబంధం ఉన్న కమిటీ? **(ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, 2012)**
1) ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ
2) జి.వి.కె. రావు కమిటీ
3) బల్వంతరాయ్ మెహతా కమిటీ
4) పైవన్నీ

**6.** కిందివాటిలో బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసులకు సంబంధించింది? **(ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, 2012)**
1) బ్లాక్ విధాన ఏర్పాటు
2) గ్రామ పంచాయతీల ఏర్పాటు
3) జిల్లా స్థాయిలో ప్రజాస్వామిక వికేంద్రీకరణ
4) జిల్లా కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు

**7.** కిందివాటిలో పంచాయతీరాజ్‌తో సంబంధం ఉన్న కమిటీ? **(సివిల్ సర్జన్, 2012)**
1) అశోక్ మెహతా కమిటీ
2) ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ
3) కె. సంతానం కమిటీ
4) పైవన్నీ

**8.** కిందివాటిలో పంచాయతీరాజ్ వ్యవస్థపై ఏర్పాటు చేసిన కమిటీ?
1) అబిద్ హుస్సేన్ కమిటీ
2) ఖుస్రో కమిటీ
3) అశోక్ మెహతా కమిటీ
4) చక్రవర్తి కమిటీ

**9.** 1979లో అశోక్ మెహతా కమిటీ వేటిని సమీక్షించింది? **(గ్రూప్ I, 1991)**
1) కేంద్ర, రాష్ట్ర సంబంధాలు
2) పంచాయతీరాజ్ సంస్థలు
3) గవర్నర్ల పాత్ర
4) ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

**10.** ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం? **(గ్రూప్ I, 1999)**
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంత్‌రావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

**సమాధానాలు**

1-3; 2-2; 3-1; 4-1; 5-4; 6-2; 7-4; 8-3; 9-2; 10-2.

# కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటే ఏమిటి?

## న్యాయ వ్యవస్థ



**1.** భారత రాజ్యాంగానికి సంరక్షకులు?
1) పార్లమెంటు 2) సుప్రీంకోర్టు
3) రాష్ట్రపతి 4) అటార్నీ జనరల్

**2.** భారత్‌లో న్యాయ వ్యవస్థను అభివృద్ధిపరచి 'న్యాయవ్యవస్థకు పితామహుడి'గా పేరొందినవారు?
1) కారన్‌వాలీస్ 2) వారన్ హేస్టింగ్స్
3) నానీ పాల్కీవాలా 4) డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్

**3.** మన దేశంలో 1774లో తొలి సుప్రీంకోర్టును ఏ చట్టం ప్రకారం కలకత్తాలో ఏర్పాటుచేశారు?
1) 1793 చార్టర్ చట్టం
2) 1773 రెగ్యులేటింగ్ చట్టం
3) 1784 పిట్స్ ఇండియా చట్టం
4) 1858 భారత ప్రభుత్వ చట్టం

**4.** కలకత్తాలో ఏర్పాటైన సుప్రీంకోర్టుకు తొలి ప్రధాన న్యాయమూర్తి?
1) సర్‌జాన్ హైడ్ 2) రాబర్ట్ చాంబర్స్
3) సీజర్ లైమెస్టర్ 4) సర్ ఎలిజాఇంపే

**5.** 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం కలకత్తాలో ఉన్న సుప్రీంకోర్టును 'ఫెడరల్ కోర్టు'గా మార్పు చేసి ఎక్కడ ఏర్పాటుచేశారు?
1) ముజీరాబాద్ 2) న్యూఢిల్లీ
3) ముంబయి 4) చెన్నై




రచయిత
బంగారు సత్యనారాయణ
విషయ నిపుణులు


**6.** న్యూఢిల్లీ కేంద్రంగా ప్రస్తుత సుప్రీంకోర్టు ఎప్పటి నుంచి పనిచేస్తుంది?
1) 1950, జనవరి 28 2) 1951, జనవరి 28
3) 1952, జనవరి 28 4) 1954, జనవరి 28

**7.** మన దేశంలో సుప్రీంకోర్టును రాజ్యాంగ నిర్మాతలు ఏ ఉద్దేశంతో ఏర్పాటుచేశారు?
1) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించేందుకు
2) రాజ్యాంగానికి అర్థవివరణ ఇచ్చేందుకు
3) రాజ్యాంగ ఆధిక్యతను కాపాడేందుకు
4) పైవన్నీ

**8.** భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో సుప్రీంకోర్టు గురించి పేర్కొన్నారు?
1) V వ భాగం - ఆర్టికల్ 124-147
2) VI వ భాగం - ఆర్టికల్ 134-149
3) VII వ భాగం - ఆర్టికల్ 232-239
4) IX వ భాగం - ఆర్టికల్ 243-254

**9.** న్యాయవ్యవస్థకు సంబంధించి 'కొలీజియం' అంటే?
1) రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఉన్న 5 మంది న్యాయమూర్తుల మండలి
2) అటార్నీ జనరల్‌తో కూడిన 5 మంది న్యాయమూర్తుల మండలి
3) భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన 5 మంది న్యాయమూర్తుల మండలి
4) ప్రధానమంత్రితో కూడిన 5 మంది న్యాయమూర్తుల మండలి

**10.** 'కొలీజియం' వ్యవస్థ ప్రధాన విధి/ సిఫారసు?
1) న్యాయమూర్తుల నియామకం
2) న్యాయమూర్తుల బదిలీలు
3) న్యాయమూర్తులపై క్రమశిక్షణా చర్యలు
4) పైవన్నీ

**11.** కిందివాటిలో సరికానిది?
1) సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి - హరిలాల్ జె. కానియా
2) సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి - రంజన్ గొగోయ్
3) సుప్రీంకోర్టు మొదటి దళిత ప్రధాన న్యాయమూర్తి - కె.జి. బాలకృష్ణన్
4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎక్కువ కాలం పనిచేసినవారు - ఎస్.ఎం. సిక్రీ

## ఆర్ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ పాలిటీ

**12.** సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను పార్లమెంటు ఎంత మెజార్టీతో తొలగించగలదు?
1) $\frac{1}{3}$వ వంతు 2) $\frac{2}{3}$వ వంతు
3) $\frac{1}{2}$వ వంతు 4) $\frac{1}{4}$వ వంతు

**13.** ఆర్టికల్ 125 ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల వేతనాలను ఎవరు నిర్ణయిస్తారు?
1) సుప్రీంకోర్టు 2) రాష్ట్రపతి
3) కొలీజియం 4) పార్లమెంటు

**14.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు?
1) 60 సంవత్సరాలు 2) 62 సంవత్సరాలు
3) 65 సంవత్సరాలు 4) 66 సంవత్సరాలు

**15.** సుప్రీంకోర్టులో నియమితులయ్యే తాత్కాలిక న్యాయమూర్తుల పదవీకాలం?
1) ఒక సంవత్సరం 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అయిదేళ్లు

**16.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే శాసనాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయవ్యవస్థ తీర్పు ఇవ్వడాన్ని ఏమంటారు?
1) న్యాయ సమీక్ష 2) కొలీజియం
3) పునః సమీక్ష 4) రెమిషన్

**17.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తలెత్తే వివాదాలను సుప్రీంకోర్టు ఏ అధికారాల్లో భాగంగా విచారిస్తుంది?
1) ఒరిజినల్/ ప్రారంభ విచారణాధికారాలు
2) అప్పీళ్ల విచారణాధికారాలు
3) ప్రత్యేక అధికారాలు
4) సలహారూపక అధికారాలు

**18.** సుప్రీంకోర్టు 'కోర్ట్ ఆఫ్ రికార్డ్' గురించి రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ వివరిస్తుంది?
1) ఆర్టికల్ 126 2) ఆర్టికల్ 127
3) ఆర్టికల్ 128 4) ఆర్టికల్ 129

**19.** 'కోర్ట్ ఆఫ్ రికార్డ్' అంటే?
1) సుప్రీంకోర్టు ఏర్పాటుకు సంబంధించిన రికార్డులు
2) సుప్రీంకోర్టు వివిధ కేసుల్లో ఇచ్చిన తీర్పులను రికార్డుల రూపంలో భద్రపరచడం
3) సుప్రీంకోర్టు కంటే ముందు ఉన్న ఫెడరల్ కోర్టు రికార్డులు
4) సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన వివిధ కమిటీల నివేదికల రికార్డు

**20.** భారత రాష్ట్రపతి ఏ ఆర్టికల్ ప్రకారం సుప్రీంకోర్టు న్యాయ సలహాను పొందవచ్చు?
1) ఆర్టికల్ 143 2) ఆర్టికల్ 144
3) ఆర్టికల్ 145 4) ఆర్టికల్ 146

**21.** మన రాజ్యాంగ నిర్మాతలు 'న్యాయ సమీక్ష' (Judicial Review) అధికారాన్ని ఏ దేశం నుంచి గ్రహించారు?
1) బ్రిటన్ 2) జర్మనీ
3) అమెరికా 4) జపాన్

**22.** సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి?
1) ఫాతిమా బీబీ 2) గిరిజా మిశ్రా
3) అమరేశ్వరి 4) రీతూ మీనన్

**23.** ప్రజా ప్రయోజన వ్యాజ్యం (Public Interest litigation) అనే భావనను తొలిసారిగా ఏ దేశ న్యాయ వ్యవస్థలో ప్రవేశపెట్టారు?
1) భారత్ 2) బ్రిటన్
3) అమెరికా 4) ఫ్రాన్స్

**24.** మన దేశంలో ప్రజాప్రయోజన వ్యాజ్యాలను అంగీకరించిన తొలి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు?
1) ఎస్.హెచ్. కపాడియా, పి.ఎన్. భగవతి
2) పి.ఎన్. భగవతి, వి.ఆర్. కృష్ణయ్యర్
3) కె.జి. బాలకృష్ణన్, వి.కె.ఖరే
4) హెచ్.ఎల్.దత్తు, పి.ఎన్. భగవతి

**25.** ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించాలని పేర్కొంటున్న ఆర్టికల్?
1) ఆర్టికల్ 36(A) 2) ఆర్టికల్ 37(A)
3) ఆర్టికల్ 38(A) 4) ఆర్టికల్ 39(A)

**26.** సుప్రీంకోర్టు ఏ ఆర్టికల్ ప్రకారం ప్రాథమిక హక్కుల సంరక్షణ కోసం 5 రకాల రిట్లు జారీ చేస్తుంది?
1) ఆర్టికల్ 32 2) ఆర్టికల్ 33
3) ఆర్టికల్ 34 4) ఆర్టికల్ 35

**27.** భారత ప్రభుత్వానికి ప్రధాన న్యాయ సలహాదారు?
1) రాష్ట్రపతి
2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) అటార్నీ జనరల్
4) అడ్వకేట్ జనరల్

**28.** 1861 ఇండియన్ కౌన్సిల్ చట్టం ప్రకారం 1862లో మన దేశంలో తొలి హైకోర్టును ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) ముంబయి 2) కలకత్తా
3) మద్రాస్ 4) న్యూఢిల్లీ

### సమాధానాలు

1-2; 2-1; 3-2; 4-4; 5-2; 6-1; 7-4; 8-1; 9-3; 10-4; 11-4; 12-2; 13-4; 14-3; 15-2; 16-1; 17-1; 18-4; 19-2; 20-1; 21-3; 22-1; 23-3; 24-2; 25-4; 26-1; 27-3; 28-2.



### నిలకడ లేమితో దీర్ఘ కాలంలో అపార నష్టం

నిలకడ లేమి వల్ల దీర్ఘకాలంలో చాలా నష్టపోతాం. రోజుకు 30 నిమిషాల చొప్పున సమయం వృథా చేస్తే.. ఏడాదికి 182 గంటలకుపైగా విలువైన ఉత్పాదకతను కోల్పోతాం. వారానికి ఒక రోజు చొప్పున వ్యాయామానికి దూరంగా ఉంటే.. మరింత ఫిట్‌గా మారడానికి ఏడాదికి 52 అవకాశాలను మనం దూరం చేసుకున్నట్లవుతుంది. జంక్‌ఫుడ్ కోసం రోజుకు రూ.50 చొప్పున ఖర్చు చేస్తే.. ఏడాదికి రూ.18,250 తగలేసినట్లవుతుంది. నాసిరకం జీవితం, వైఫల్యాలు అనేవి నిలకడ లేమితో మనకు మనం కొనితెచ్చుకునేవే.

– టైలర్ డానియెల్,
లైఫ్ కోచ్



### నడక ఆపనివారే గమ్యాన్ని చేరుతారు

జీవితమంటే 'ఏ' నుంచి 'బీ'కి నేరుగా చేసే సాఫీ ప్రయాణం కాదు. ఎన్నో మలుపులు, అడ్డంకులతో ఎంత దూరం నడిచినా గమ్యం కనిపించని పరిస్థితులు ఎదురవుతుంటాయి. సరైన దారిలోనే వెళ్తున్నామా అన్న అనుమానం వస్తుంటుంది. తప్పుదోవ పట్టించే మనుషులూ తారసపడుతుంటారు. సగం దూరం నడిచాక ఇక ఓపిక లేక వెనక్కి వెళ్లిపోదాం అనిపిస్తుంటుంది. కొన్నిసార్లు ప్రయాణం ముగుస్తోందనగా, అది సరైన దారి కాదని తెలిసి మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి రావొచ్చు. అయితే ఇవన్నీ ప్రయాణంలో భాగమే అని తెలుసుకొని నడకను ఆపనివారే గమ్యాన్ని చేరుకోగలరు.

– జేమ్స్ క్లియర్, రచయిత



### నిశ్శబ్దంలో ఉత్తమ ఆలోచనలు

ఫోన్ వద్దు, పరధ్యానం వద్దు. కేవలం అలా కూర్చోండి చాలు. ఈమెయిల్‌లను చూసుకోవడానికి, ఎస్ఎంఎస్‌లను పంపడానికి లేదా వచ్చినవి చూసుకోడానికి వీల్లేని పరిస్థితిని సృష్టించుకోండి. ఆ అసౌకర్యాన్ని అనుభవించండి, విసుగు చెందండి. ఎందుకంటే విసుగు అనేది శూన్యం కాదు. అది ఒక ప్రవేశద్వారం. దూరంగా ఉన్న ఆలోచనలవైపు మీ మనస్సు సంచరించడానికి, నిశ్చలంగా కనిపించే ఆలోచనలను ప్రేరేపించడానికి అది ఉపకరిస్తుంది. ప్రపంచం నిరంతరం మిమ్మల్ని శబ్దంలోకి లాగుతుంది. కానీ, మీరు వినడానికి తగినంత నిశ్శబ్దం ఉన్నప్పుడు ఉత్తమ ఆలోచనలు వస్తాయి.

–చార్లీ స్వానెపోయెల్,
డిజిటల్ మార్కెటింగ్ కన్సల్టెంట్

# స్వేచ్ఛాయుతం..పారదర్శకం!

**దేశవ్యాప్తంగా ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అనేక సంస్కరణలను ప్రవేశపెట్టింది. ఈవీఎం, వీవీప్యాట్, నోటా లాంటి కొత్త విధానాలతో ఓటర్లకు భరోసానిచ్చింది. పోటీపరీక్షార్థులు పాలిటీ అధ్యయనంలో ఈ సంస్కరణలపై అవగాహన పెంచుకోవాలి.**



## ఎన్నికల సంస్కరణలు

ప్రజాస్వామ్యం విజవంతం కావాలంటే ఎన్నికలు సమర్థంగా పారదర్శకంగా జరగాలి. మన ఎన్నికల సంఘం దీని కోసం ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టింది. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల నుంచి 2019లో జరిగిన 17వ సార్వత్రిక ఎన్నికల వరకు నిర్వహణ ప్రక్రియ, అభ్యర్థుల ఎంపికలో అనేక మార్పులు చేసింది.




రచయిత

బంగారు సత్యనారాయణ

విషయ నిపుణులు


## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)

ఈవీఎంను మనదేశంలో 1980లో ఎం.బి.హనీఫ్ రూపొందించారు. వీటిని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ (బెల్), బెంగళూరు; ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్), హైదరాబాద్‌లో తయారుచేస్తున్నారు. ఈవీఎంలోని ఒక్కో బ్యాలెట్ యూనిట్‌లో ఎన్నికల్లో పోటీచేసే 16 మంది అభ్యర్థుల వివరాలను మాత్రమే నమోదు చేయవచ్చు. ప్రతి ఈవీఎంలో ఇలాంటి బ్యాలెట్ యూనిట్లను గరిష్ఠంగా నాలుగింటిని మాత్రమే అనుసంధానం చేసే వీలుండటం వల్ల 64 మంది అభ్యర్థుల వివరాలను మాత్రమే నమోదు చేయవచ్చు. ఒక నియోజకవర్గం నుంచి 64 మంది కంటే ఎక్కువ అభ్యర్థులు పోటీ చేస్తే ఈవీఎంకు బదులు బ్యాలెట్ పేపరు పద్ధతిని ఉపయోగించాలి.

ఈవీఎంలను మన దేశంలో తొలిసారిగా 1981లో కేరళలోని నార్త్ పారవర్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో 50 పోలింగ్ కేంద్రాల్లో వినియోగించారు. ఒక్కో ఈవీఎంలో గరిష్ఠంగా 3840 ఓట్లను నమోదు చేయవచ్చు. వీటిని ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించుకోవడానికి వీలుగా 1951 నాటి భారత ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని 1989లో సవరించగా ఆ ఏడాది మార్చి 15 నుంచి అమల్లోకి వచ్చింది. 1998 నవంబరులో మధ్యప్రదేశ్ (5), రాజస్థాన్ (5), ఢిల్లీ (6) శాసనసభలకు జరిగిన 16 పోలింగ్ కేంద్రాల్లో ఉపయోగించారు. 1999లో గోవా శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించారు.

## ఓటరు వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్




ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, ఈవీఎంలలో నిక్షిప్తమైన సాఫ్ట్‌వేర్‌పై అనేకమంది సందేహాలు వెల్లడించారు. దీంతో ఓటరు తాను అనుకున్న అభ్యర్థికి ఓటు వేశాడా? లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఓటువేసిన తర్వాత దాని ప్రింట్‌ను చూసుకోవడానికి వీలుగా వీవీప్యాట్‌ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా అక్రమ ఓటింగ్, ఈవీఎంల ట్యాంపరింగ్‌ను నివారించి ఓటర్ల ప్రయోజనాలను పరిరక్షించవచ్చు. వీటిని తొలిసారిగా 2013 సెప్టెంబరులో నాగాలాండ్‌లోని నోక్సన్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో ఉపయోగించారు.

**ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ పాలిటీ**

## ఓటర్ల ప్రాథమిక హక్కు

అసోసియేషన్ ఫర్ డెమోక్రసీ రిఫార్మ్స్ సంస్థ కేసులో 2002, మే 2న సుప్రీంకోర్టు తీర్పునిస్తూ పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నేరచరిత్ర, వారి ఆస్తులు, అప్పులు, విద్యార్హతల సమాచారం తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు అని పేర్కొంది. దీని ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రంతోపాటు వ్యక్తిగత వివరాలతో కూడిన అఫిడవిట్‌ను దాఖలు చేయాలి.

## ఎన్నికల వ్యయం

ఎన్నికల ఫలితాలు వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేయాలి. లేకపోతే 1951 నాటి భారత ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం మూడేళ్లు ఎన్నికల్లో పాల్గొనకుండా ఎన్నికల సంఘం నిషేధం విధిస్తుంది.

## నోటా

పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (PUCL) Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రతి వ్యక్తికి మాట్లాడే హక్కు, విమర్శించే హక్కు, విభేదించే హక్కు ఉంది. ప్రజలు భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు కలిగి ఉండవచ్చు. ఓటు వేసేటప్పుడు ఓటర్లకు తిరస్కార హక్కును కల్పించకపోవడమంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించినట్లేనని ఈవీఎంలలో నోటా (None of the above - పై ఎవరూ కాదు) అనే అంశాన్ని చేర్చాలని జస్టిస్ పి. సదాశివం నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2013, సెప్టెంబరు 27న తీర్పునిచ్చింది.

- ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నచ్చకపోయినా, సరైన అభ్యర్థి లేరని భావించినా ఓటర్లు ఈవీఎంలోని నోటా బటన్‌ను వినియోగించుకోవచ్చు.
- మన దేశంలో నోటాను తొలిసారిగా 2013లో ఢిల్లీ, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రవేశపెట్టారు. నోటాను ప్రవేశపెట్టిన 14వ దేశం భారత్.
- 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికల్లో పోలైన నోటా ఓట్లు 59,97,504.
- 2014 లోక్‌సభ ఎన్నికల్లో తెలుపు రంగు, శాసనసభ ఎన్నికల్లో గులాబీ రంగులో నోటాను ఈవీఎంలపై ముద్రించారు.
- నోటా ఓట్లు ఎక్కువగా పోలైనప్పటికీ వాటితో సంబంధం లేకుండా ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారినే విజేతలుగా ప్రకటిస్తారు.

## ఎన్నికల నిబంధనలు

1996 నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల పరిశీలకులను నియమిస్తుంది. 1997 నుంచి ఒక అభ్యర్థి రెండు కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో పోటీచేయరాదని నిర్దేశించింది. 1999లో చేర్చిన నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే వ్యక్తులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసే వెసులుబాటు, 2003 నుంచి సైన్యంలో పనిచేసేవారికి ప్రాక్సీ ఓటింగ్ (వారి తరఫున ఇతరులు ఓటువేయడం) అవకాశాన్ని కల్పించింది.

1962 నుంచి ఏకసభ్య నియోజకవర్గాలను ఏర్పాటు చేశారు. అంతకుముందు ద్విసభ్య నియోజకవర్గాలుండేవి. 1997 నుంచి రెండేళ్లు అంతకంటే ఎక్కువ కాలం క్రిమినల్ నేరంపై జైలు శిక్షకు గురైన వ్యక్తులను ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులుగా నిర్ణయించారు. అలాగే నామినేషన్లు ఉపసంహరించుకున్న తర్వాత ఎన్నికల ప్రచార సమయాన్ని 21 నుంచి 14 రోజులకు తగ్గించారు.

## మాదిరి ప్రశ్నలు

**1.** EVM ను విస్తరించండి.
1) Election Voting Machine
2) Electronic Voting Machine
3) Evaluation Voting Machine
4) Electronic Verifying Machine

**2.** మన దేశంలో ఈవీఎంలను తొలిసారిగా (1981) ఏ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఉపఎన్నికల్లో వినియోగించారు?
1) గోవా 2) కర్ణాటక 3) సిక్కిం 4) కేరళ

**3.** మన దేశంలో 1980లో ఈవీఎంలను రూపొందించినవారు?
1) ఎం.బి.హనీఫ్ 2) ఎం.ఎస్.ఖాన్
3) ఏపీజే అబ్దుల్ కలాం 4) ఎం.ఎస్.ఖురేషి

**4.** 1999లో ఏ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించారు?
1) కేరళ 2) మిజోరం
3) గోవా 4) మహారాష్ట్ర

**5.** VVPAT అంటే?
1) Voter Verifiable Paper Audit Trial
2) Voting Very Paper Audit Trial
3) Voting Vertical Pamper Access Target
4) Voter Vertical Paper Audit Trial

**6.** వీవీప్యాట్‌లను దేశంలో తొలిసారిగా (2013) ఏ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికల్లో ప్రవేశపెట్టారు?
1) కర్ణాటక 2) కేరళ
3) నాగాలాండ్ 4) జమ్ముకశ్మీర్

**7.** NOTAను విస్తరించండి.
1) None one the above
2) None of the above
3) None one the access
4) None only the above

**8.** నోటాను ప్రవేశపెట్టిన దేశాల్లో భారత్ ఎన్నోది?
1) 12 2) 13 3) 14 4) 15

**9.** మన దేశంలో నోటాను ఢిల్లీ, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 2009 2) 2011
3) 2013 4) 2016

**10.** పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నేరచరిత్రతో సహా వారి మొత్తం సమాచారం తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు ఎప్పుడు తీర్పునిచ్చింది?
1) 2001, మే 2 2) 2002, మే 2
3) 2003, మే 2 4) 2004, మే 2

**11.** ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని ఫలితాలు వెలువడిన తేదీ నుంచి ఎన్ని రోజుల్లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేయాలి?
1) 7 2) 15
3) 21 4) 30

**12.** మన దేశంలో 2003 నుంచి ఎవరికి ప్రాక్సీ ఓటింగ్‌ను కల్పించారు?
1) సైన్యంలో పనిచేసేవారికి
2) ప్రవాస భారతీయులకు
3) ద్వంద్వ పౌరసత్వం లేనివారికి
4) విదేశీయులకు

**13.** మన దేశంలో ద్విసభ్య నియోజకవర్గాలు ఎప్పటి వరకు కొనసాగాయి?
1) 1956 2) 1960
3) 1962 4) 1971

**14.** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎప్పటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే వెసులుబాటును కల్పించారు?
1) 1995 2)1999
3) 2001 4) 2003

**15.** ప్రస్తుతం నామినేషన్ల ఉపసంహరణ తేదీ నుంచి ఎన్నికల ప్రచార సమయాన్ని ఎన్ని రోజులు కొనసాగిస్తున్నారు?
1) 5 2) 9 3) 14 4) 21

### సమాధానాలు

1-2; 2-4; 3-1; 4-3; 5-1; 6-3; 7-2; 8-3; 9-3; 10-2; 11-4; 12-1; 13-3; 14-2; 15-3.




2024 DSC పౌర శాస్త్రానికి సంబంధించిన
మిగిలిన మొత్తం పూర్తి పేజీలు 5000 లకు పైగా
డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ గ్రూప్ PDF
పుస్తకంలో అందుబాటులో ఉన్నాయి.
గ్రూప్‌లో చేరేందుకు
CHEYUTHA DSC WHATSAPP GROUP
నెంబర్ 9177720100 కు
హాయ్ చెప్పండి

చేయూత ఫౌండేషన్